శనివారం 20-1-2018

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 20+24 వెల: ₹ 5.00

సంపుటి: 10 సంచిక: 299

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



'సామాన్యులకు వైద్యం ఏనాడూ ఖరీదుగా ఉండకూడదు. అందుకే అందరికీ ఆరోగ్యశ్రీ'



నిఫ్టీ ఆల్‌టైం రికార్డు..

ఇంట్రాడేలో తొలిసారి 10,900 పాయింట్లు దాటిన సూచీ -17లో



విమానాల్లోనూ మొబైల్

కొన్ని షరతులతో ఇవ్వొచ్చన్న టెలికం నియంత్రణ ప్రాధికార సంస్థ -16లో

ఎస్‌బీఐలో

8,301

పోస్టులకు నోటిఫికేషన్ విడుదల

- వివరాలు 15లో

మనుషులను అక్రమ రవాణా చేస్తున్న ముఠా గుట్టు రట్టు

తెలుగు రాష్ట్రాల్లో పదేళ్లుగా సాగుతున్న దందా



డర్టీ డజన్!


ఉద్యోగాల ఆశ చూపి అరబ్ దేశాలకు తరలింపు

- అక్కడికి వెళ్లాక అంగడి బొమ్మలవుతున్న మహిళలు
- షేక్‌ల సమక్షంలో వేలం పాటలు.. లైంగిక దాడులు
- వారికి ఎదురుతిరిగితే బెదిరింపులు
- వ్యభిచారంలోకి దింపి నరకం చూపుతున్న వైనం
- పురుషులతో వెట్టి చాకిరీ
- 12 మంది నిందితుల్లో ఏడుగురు అరబ్ దేశాల్లో తిష్ట
- ఐదుగురిని అరెస్టు చేసిన రాచకొండ పోలీసులు

సాక్షి, హైదరాబాద్

దుబాయ్‌లో జాబ్ అంటారు.. వేలల్లో జీతమని నమ్మబలుకుతారు.. మాయమాటలు చెప్పి లక్షల్లో గుంజుతారు.. తీరా వారి మాటల్ని నమ్మి వెళ్తే నరకకూపంలో దిగినట్టే! మహిళలు, యువతులు అరబ్ షేక్‌ల ముందు అంగడి బొమ్మలై ఏళ్లకేళ్లుగా వ్యభిచార కూపంలో మగ్గిపోతారు. పురుషులు బానిస సంకెళ్లలో బందీ అయిపోయి దేశంకాని దేశంలో నానా అగచాట్లు పడతారు. గత పదేళ్లుగా అమాయకులపై ఇలా వల విసిరి మనుషుల

మిగతా 2వ పేజీలో ▶



20 మంది ఎమ్మెల్యేల

అనర్హత!

ఆప్ ఎమ్మెల్యేలపై ఎన్నికల సంఘం సిఫార్సు

- వేటు సమంజసమేనని రాష్ట్రపతికి నివేదిక
- ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన ఆప్
- మోదీ రుణం తీర్చుకున్నారని సీఈసీ జోతిపై ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపణ
- కేజ్రీవాల్ రాజీనామాకు బీజేపీ, కాంగ్రెస్ డిమాండ్

- వివరాలు 14లో



ఏకకాలంలో ఎన్నికలు!

లోక్‌సభ, అసెంబ్లీలకు ఎన్నికలు పండుగలా జరగాలి

- జీ న్యూస్ ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ
- ఒక్కరోజుతో ఆ క్రతువు ముగిసిపోవాలి
- ఏడాది పొడవునా ఎన్నికలుంటే యంత్రాంగం బిజీ
- విమర్శలను పట్టించుకుంటే ముందుకెళ్లలేం
- ప్రధానిని కాదు.. 125 కోట్ల భారతీయుల ప్రతినిధిని
- దేశంలో నెలకొన్న కుల రాజకీయాలు ప్రమాదకరం

- వివరాలు 14లో



శుక్రవారం జపాన్‌లో కుదుర్చుకున్న ఒప్పంద పత్రాలతో మంత్రి కేటీఆర్, భారత రాయబారి సుజయ్ చినోయ్, జయేశ్ రంజన్. చిత్రంలో వివేక్ తదితరులు

ఘనవ్యర్థాల నిర్వహణపై ఒప్పందం

కేటీఆర్ సమక్షంలో టోక్యో క్లీన్ అథారిటీతో ఎంవోయూ

సాక్షి, హైదరాబాద్: టోక్యో క్లీన్ అథారిటీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ బృందం జపాన్ పర్యటనలో భాగంగా శుక్రవారం ఈ మేరకు ఒప్పందం కుదిరింది. ఘన వ్యర్థాల భస్మీకరణ, నిర్వహణకు సంబంధించి సాంకేతిక సహకారాన్ని టోక్యో క్లీన్ అందించనుంది. పౌల్ట్రీ రంగంలో సాంకేతిక సహకారానికి సంబంధించి ఐఎస్ఈ పుడ్స్‌తో కూడా ఓ అవగాహనకు వచ్చింది. కోడిగుడ్ల ఉత్పత్తిలో కొత్త సాంకేతికతను వినియోగించుకోనుంది. ఈ మేరకు ప్రభుత్వం ప్రత్యేకంగా సోలార్ పార్కును రాష్ట్రంలో ఏర్పాటు చేయనుంది. కాగా, కేటీఆర్ బృందం జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జెట్రో) ప్రతినిధులతో సమావేశమైంది. అంతకుముందు జెట్రో ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్రం–ఇండియా ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ సెమినార్‌లో పాల్గొన్న ప్రతినిధులను ఉద్దేశించి కేటీఆర్ ప్రసంగించారు. ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు, టీఎస్ఐపాస్, పెట్టుబడిదారులకు సింగిల్ విండో క్లియరెన్స్ తదితర అంశాలను ఆయన వివరించారు.

✦ ఆదిలాబాద్ @5 డిగ్రీలు

రాష్ట్రవ్యాప్తంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు..

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో అనేకచోట్ల రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గాయి. గత 24 గంటల్లో ఆదిలాబాద్‌లో కనిష్ట ఉష్ణోగ్రత 5 డిగ్రీలు నమోదైంది. అలాగే ఐదు డిగ్రీలు తక్కువగా రామగుండంలో 11, ఖమ్మంలో 13 డిగ్రీల చొప్పున రాత్రి ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. భద్రాచలంలో 4 డిగ్రీలు తక్కువగా 13 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. మెదక్‌లో 12, హైదరాబాద్‌లో 14, హాకీంపేట, హన్మకొండ, నిజామాబాద్‌లలో 15 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 17, నల్లగొండలో 19 డిగ్రీల చొప్పున రాత్రి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక పగటి ఉష్ణోగ్రతలు మాత్రం అనేకచోట్ల సాధారణం కంటే ఒకట్రెండు డిగ్రీలు ఎక్కువగా రికార్డయ్యాయి. శనివారం ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో చలిగాలుల తీవ్రత ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

✦ జనవరి 31లోగా చెల్లించాలి

- హజ్ యాత్రికుల తొలి వాయిదా రూ.81 వేలు
- హజ్ కమిటీ ప్రత్యేక అధికారి షుకూర్



సాక్షి హైదరాబాద్: హజ్ యాత్ర–2018కు ఎంపికైన వారు ప్రయాణానికయ్యే ఖర్చులో తొలి వాయిదా రూ. 81 వేలను ఈ నెలాఖరులోగా చెల్లించాలని హజ్ కమిటీ ప్రత్యేక అధికారి ఎస్.ఎ.షుకూర్ శుక్రవారం తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోని ఏశాఖ నుంచి అయినా కేంద్ర హజ్ కమిటీ పేరుతో చలానా తీయవచ్చన్నారు. రుసుమును ఆన్‌లైన్‌లో కూడా చెల్లించవచ్చన్నారు. హజ్ కమిటీ కేటాయించిన నంబర్, బ్యాంక్ నిర్ధారణ, పాన్‌కార్డు నంబర్లను చలానా తీసేటప్పుడు పేర్కొనాలని చెప్పారు. నగదు రసీదుతో పాటు డ్రాఫ్ట్ ద్వారా ఎంపికైన వారు తమ ఒరిజినల్ పాస్‌పోర్టు, ఫొటోలు, మెడికల్ సర్టిఫికెట్‌ను రాష్ట్ర హజ్ కార్యాలయంలో ఇవ్వాలన్నారు.

✦ ఏసీజే ముందుకు ట్రాన్స్‌కో పోస్టుల భర్తీ కేసు

వెయిటేజీపై వేర్వేరు తీర్పుల నేపథ్యంలో సింగిల్ జడ్జి నిర్ణయం

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ట్రాన్స్‌కోలో సబ్ ఇంజనీర్లు, ఎలక్ట్రికల్ పోస్టుల భర్తీని సవాల్ చేసిన కేసులో హైకోర్టు వేర్వేరు తీర్పులు వెలువరించిన దృష్ట్యా ఈ వ్యాజ్యాన్ని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) ముందుంచాలని సింగిల్ జడ్జి నిర్ణయించారు. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రీకి ఆదేశాలు జారీ చేశారు. ట్రాన్స్‌కోలోని సబ్ ఇంజనీర్లు, ఎలక్ట్రికల్ పోస్టుల భర్తీకి జారీ చేసిన నోటిఫికేషన్‌లో కాంట్రాక్టు ఉద్యోగులకు 20 మార్కులు వెయిటేజీ ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ నిజామాబాద్ జిల్లాకు చెందిన సి.క్రాంతికిరణ్, వరంగల్ జిల్లాకు చెందిన ఎం.రఘుమోహన్ రిట్ పిటిషన్లు దాఖలు చేశారు. ఒక ధర్మాసనం వెయిటేజీ ఇవ్వొచ్చని తీర్పు చెప్పగా, మరో ధర్మాసనం.. ఇద్దరికీ సమాన మార్కులు వచ్చినప్పుడే వెయిటేజీని పరిశీలనలోకి తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో వ్యాజ్యాలను శుక్రవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎస్.రామచంద్రరావు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి ముందుంచాలని హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించారు.

✦ ఖైదీ ఆత్మహత్య

- ఎర్రగడ్డ మానసిక ఆస్పత్రిలో ఘటన
- చంచల్‌గూడ జైలులో శిక్ష అనుభవిస్తున్న సత్యం



సత్యం

హైదరాబాద్: మానసిక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చంచల్‌గూడ జైలు ఖైదీ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మహబూబ్‌నగర్ జిల్లా యాంకి గ్రామానికి చెందిన కుమ్మరి సత్యం (38) కూలిపనులకోసం భార్యతో కలిసి కొన్నేళ్ల క్రితం మహారాష్ట్రలోని పుణెకు వలస వెళ్లాడు. ఇంటిగొడవల కారణంగా భార్యను హత్య చేసిన కేసులో పుణె కోర్టు 2017లో అతడికి జీవితఖైదు విధించింది. అప్పట్నుంచి చంచల్‌గూడ జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. కొంతకాలంగా అతడి మానసిక పరిస్థితి సరిగా లేకపోవడంతో జైలు అధికారులు ఎర్రగడ్డ మానసిక ఆస్పత్రిలో వైద్యం చేయిస్తున్నారు. ఈ నెల 9న అతడిని ఆస్పత్రిలో చేర్పించగా శుక్రవారం ఉదయం 12.30 గంటల సమయంలో బాత్‌రూమ్‌లో ఉన్న ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. సిబ్బంది నుంచి ఈ సమాచారం అందుకున్న ఆస్పత్రి ఆర్ఎంఒ మోహన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు గాంధీ ఆస్పత్రికి తరలించారు. పంచనామా తర్వాత మృతదేహాన్ని జైలు అధికారులకు అప్పగిస్తామని ఎస్సై మహేందర్ చెప్పారు.

డర్టీ డజన్ గ్యాంగ్!



శుక్రవారం మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడిస్తున్న రాచకొండ కమిషనర్ మహేశ్ భగవత్. చిత్రంలో నిందితులు

▶ మొదటి పేజీ తరువాయి

అక్రమ రవాణాకు పాల్పడుతున్న అంతర్జాతీయ ముఠా గుట్టును రాచకొండ స్పెషల్ ఆపరేషన్ టీమ్ (ఎస్‌వోటీ) పోలీసులు రట్టు చేశారు. గ్యాంగ్‌లోని ఐదుగురిని పట్టుకున్నారు. మరో ఏడుగురు దుబాయ్‌లో ఉండటంతో వారికోసం విదేశీ మంత్రిత్వ శాఖ సహకారం తీసుకోవాలని నిర్ణయించారు. ఈ 'డర్టీ డజన్'గ్యాంగ్ గడిచిన పదేళ్ల కాలంలో దాదాపు 100 మందిని అరబ్ దేశాలకు అక్రమ రవాణా చేసినట్లు రాచకొండ పోలీసు కమిషనర్ మహేశ్ మురళీధర్ భగవత్ శుక్రవారం వెల్లడించారు. వీరిలో దాదాపు 30 మంది మహిళలు ఉన్నట్టు తెలుస్తోంది.

ముఠా నాయకుడు.. దుబాయ్ శ్రీను

మనుషుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఈ ముఠా సూత్రధారి పోతుల శ్రీనుబాబు అలియాస్ దుబాయ్ శ్రీను. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఇతడు అమలాపురం నుంచి వెళ్లి దుబాయ్‌లో స్థిరపడ్డాడు. ఈ దందా కోసం అక్కడా, ఇక్కడా మొత్తం 11 మంది దళారులను ఏర్పాటు చేసుకున్నాడు. తన ప్రాంతానికే చెందిన మరియమ్మ, అల్ప శ్రీను, సత్యవతి, శ్రీనివాస్ గౌడ్‌లతో పాటు కేరళకు చెందిన కరీంను శ్రీనుబాబు అరబ్ దేశాలకు పిలిపించుకున్నాడు. వీరిని దుబాయ్, మస్కట్, కువైట్, ఖతార్‌ల్లో ఉంచి.. ఆయా చోట్ల మ్యాన్‌పవర్ కన్సల్టెన్సీలతో సంబంధాలు ఏర్పాటు చేశాడు. ఈ ఏడుగురికి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన యు.త్రిమూర్తులు, ఎం.తాతాజీ, పి.దాసు, జి.రామారావు (మరియమ్మ భర్త), ఎస్.మురళి సహకరిస్తున్నారు. వీరంతా తమ చుట్టుపక్కల ప్రాంతాల్లో చిన్న చిన్న పనులు చేస్తున్న వారిలో అరబ్ దేశాలకు వెళ్లాలన్న ఆసక్తి ఉన్న వారిని గుర్తిస్తారు. వారి వివరాలను దుబాయ్ శ్రీనుకు చేరవేస్తారు. అరబ్ దేశాల్లో ఇంటి సహాయకురాలు, కుక్, క్లీనర్స్, కేర్ టేకర్స్ తదితర ఉద్యోగాలు ఉన్నాయని, నెలకు రూ.20 వేల నుంచి రూ.40 వేల వరకు సంపాదించుకోవచ్చని బాధితులకు ఎర వేస్తారు. అక్కడకు పంపడానికి అన్ని ఖర్చులూ కలిపి రూ.3 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు అవుతాయని చెప్పి అందినకాడికి వసూలు చేస్తారు. ఆపై అరబ్ దేశాల్లో ఉన్న మ్యాన్‌పవర్ కన్సల్టెన్సీల సాయంతో బోగస్ ఉద్యోగ ఆఫర్ లెటర్స్ పంపించి నమ్మిస్తారు.

ఓ జంట ఇచ్చిన ఫిర్యాదుతో..

తూర్పు గోదావరి జిల్లాకు చెందిన భార్యాభర్తలు ప్రస్తుతం ఘట్‌కేసర్‌లోని అన్నోజీగూడలో నివసిస్తున్నారు. వీరిని సంప్రదించిన త్రిమూర్తులు దుబాయ్ పంపుతానంటూ వారితో ఒప్పందం కుదుర్చుకున్నాడు. గతేడాది వచ్చిన దుబాయ్ శ్రీను ఈ జంట నుంచి అదనంగా మరో రూ.లక్ష డిమాండ్ చేసి.. రూ.70 వేలు తీసుకున్నాడు. గతేడాది ఫిబ్రవరి 12న భార్యను, పది రోజుల తర్వాత భర్తను దుబాయ్ పంపాడు. వేర్వేరు ప్రాంతాల్లో ఉద్యోగాల్లో పెట్టడంతో పాటు అక్కడున్న పరిస్థితుల్ని గమనించిన వీరు తిరిగి వెళ్లిపోతామంటూ గొడవ చేశారు. దీంతో తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న వీరి బంధువు నుంచి మరో రూ.70 వేలు వసూలు చేసి, ఆ తర్వాత టికెట్లు కొని పంపారు. అక్కడ్నుంచి తిరిగొచ్చిన ఈ జంట గతేడాది జూన్‌లో ఘట్‌కేసర్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసును దర్యాప్తు చేసిన మల్కాజ్‌గిరి జోన్ ఎస్‌వోటీ పోలీసులు త్రిమూర్తులు, తాతాజీ, దాసు, రామారావు, మురళీలను అరెస్టు చేసింది. వీరి నుంచి రూ.1.6 లక్షల నగదు, వివిధ బోగస్ పత్రాలు, విజిట్ వీసా కాపీలు స్వాధీనం చేసుకుంది. దుబాయ్ శ్రీను సహా పరారీలో ఉన్న మిగిలిన ఏడుగురిని పట్టుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు.

మహిళల వేలం పాట

ముఠా సభ్యులు.. తమ మాటల్ని నమ్మి డబ్బు చెల్లించిన వారిలో కొందరికి విజిట్ వీసా, మరికొందరికి జాబ్ వీసాలు ఇప్పిస్తున్నారు. దుబాయ్‌కి వెళ్లాక పురుషులతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారు. ఇక మహిళల్ని స్థానికంగా ఉన్న మ్యాన్‌పవర్ ఏజెన్సీలకు అప్పగిస్తున్నారు. ఈ ఏజెన్సీలు అరబ్ షేక్‌లకు అనుబంధంగా పనిచేసే కన్సల్టెన్సీల సహకారంతో వేలంపాట నిర్వహిస్తుంటాయి. అరబ్ షేక్‌ల సమక్షంలో జరిగే ఈ వేలంపాటల్లో ఆకర్షణీయంగా ఉన్న వారికి గరిష్టంగా రూ.5 లక్షల నుంచి రూ.8 లక్షల వరకు చెల్లిస్తున్నారు. ఇలా ఆ షేక్‌ల కబంధ హస్తాల్లో చిక్కిన తర్వాత ఆ మహిళల నుంచి పుస్తెలతాడు, మెట్టెలు తీయించేస్తున్నారు. తమ ఇళ్లకు తీసుకువెళ్లి బుర్ఖాలు ధరించాలని ఒత్తిడి చేస్తూ బానిసలుగా చూస్తున్నారు. లైంగిక దాడులకు పాల్పడటమే కాకుండా కొన్ని సందర్భాల్లో వ్యభిచార కూపంలోకి దింపుతున్నారు. పాస్‌పోర్టులు సైతం షేక్‌ల అధీనంలోనే ఉండడంతో వారంతా ఆ నరకాల్లో మగ్గుతున్నారు. విజిట్ వీసాతో వచ్చి పని చేస్తున్నందున బయటకెళ్తే పోలీసులు అరెస్టు చేస్తారని బెదిరించి తమ ఇళ్లలోనే బందీ చేస్తున్నారు. ఎవరైనా మరీ గొడవ చేస్తే వారిని తిరిగి 'దుబాయ్ శ్రీను అండ్ కో'కు అప్పగించేస్తున్నారు. ఆ ముఠా.. ఇక్కడున్న బాధితుల సంబంధీకుల నుంచి మళ్లీ డబ్బు వసూలు చేసి, టికెట్లు కొని పంపిస్తున్నారు.

సైనిక సంక్షేమానికి రూ.1.06 కోట్లు

గవర్నర్‌కు అందించిన ఎస్‌బీఐ అధికారులు

సాక్షి,హైదరాబాద్: ఆర్మీ ఫ్లాగ్ డే (డిసెంబరు 7) సందర్భంగా మాజీ సైనిక సంక్షేమానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేకరించిన రూ.1.06 కోట్ల విరాళాన్ని శుక్రవారం ఎస్‌బీఐ అధికారులు గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ సీజీఎమ్ జె.స్వామినాథన్, జీఎం మణికందన్, డీజీఎం వీరశేఖర్, సైనిక సంక్షేమ విభాగం డైరెక్టర్ కల్నల్ పి.రమేశ్ కుమార్, కెప్టెన్ మారియో ఇస్సక్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డదారి కానిస్టేబుళ్లకు అరదండాలు

- 2009 నాటి కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్‌పై సీఐడీ ఉచ్చు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 13 మంది అరెస్టు

సాక్షి ప్రతినిధి, నల్లగొండ: తాము రాయాల్సిన పరీక్షను వేరొకరితో రాయించి (ఫైలెటింగ్) కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారిపై ఉచ్చు బిగుసుకుంది. 2009లో నిర్వహించిన రిక్రూట్‌మెంట్‌లో అడ్డదారిలో కొలువులు దక్కించుకున్న 13 మంది కానిస్టేబుళ్లను సీఐడీ తాజాగా అరెస్ట్ చేసింది. వీరంతా ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందినవారు. రెండో జాబితాలో మరికొంత మంది ఉన్నారని ప్రచారం జరుగుతుండడంతో పైలెటింగ్‌తో వచ్చిన కానిస్టేబుళ్లకు వణుకు పుడుతోంది.

తీగ లాగితే డొంక..

2010 అక్టోబర్ 19న నల్లగొండ జిల్లా తిప్పర్తి పోలీస్‌స్టేషన్‌లో ఓ కేసు నమోదైంది. ఇదే మండలానికి చెందిన ఓ అభ్యర్థి రిక్రూట్‌మెంట్ టెస్టు ఉన్న రోజు కబడ్డీ పోటీల్లో పాల్గొనడం.. ఆ తర్వాత అతడికి ఉద్యోగం రావడంతో అనేక అనుమానాలు వ్యక్తమయ్యాయి. నాటి సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఎన్.లక్ష్మీనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. అప్పటి నకిరేకల్ సీఐ బి.రాములు నాయక్ తొలుత 14 మందిని అరెస్టు చేశారు. ఈ కేసు సీఐడీకి బదిలీ అయింది. తర్వాత మరికొందరిని అరెస్టు చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ఎక్కువ మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు సీఐడీ నిర్ధారించుకుంది. గత జూన్‌లో 23 మంది జాబితాతో కూడిన కానిస్టేబుళ్ల వివరాలు కావాలంటూ సీఐడీ నల్లగొండ, యాదాద్రి, సూర్యాపేట జిల్లాల ఎస్పీలకు లేఖ రాసింది. సదరు కానిస్టేబుళ్లు సెలవు పెట్టినప్పుడు పెట్టిన సంతకం, బ్యాంకు ఖాతాల్లో పెట్టిన సంతకం తదితర వివరాలు ఈ లేఖలో అడిగింది. వీటిని 3 జిల్లాల ఎస్పీలు పంపిన తర్వాత.. కొందరు కానిస్టేబుళ్లను అదుపులోకి తీసుకొని విచారించింది. ఈ నెల 17న 10 మందిని, 18న ముగ్గురిని అరెస్టు చేసినట్లు సీఐడీ అధికారులు ప్రకటించారు.

అరెస్టు అయింది వీరే..: సీఐడీ అరెస్టు చేసినవారిలో బుర్రి వెంకటేశ్వర్లు (కోదాడ రూరల్ పీఎస్), చెవుల నాగరాజు (వాడపల్లి పీఎస్), దొంగరి సందీప్ (మిర్యాలగూడ వన్‌టౌన్), మండవ నాగేశ్వరరావు (కోదాడ టౌన్ పీఎస్), వడ్డే ఉపేందర్ (కొండ మల్లేపల్లి పీఎస్), ఎండీ అఫ్సర్ (సూర్యాపేట టౌన్ పీఎస్), మర్తనపల్లి వెంకట సత్యనారాయణ (భువనగిరి పీఎస్), గుండు వీరప్రసాద్ (8వ బెటాలియన్ కొండాపూర్) బుడిజం నాగేశ్వరరావు (మఠంపల్లి పీఎస్), ధన్యాకుల శ్రీకాంత్ (రాజాపేట పీఎస్), అట్టూరి సత్యనారాయణరెడ్డి (కరీంనగర్ పీటీసీ), కైగురి రమేశ్ (స్పెషల్ పార్టీ నల్లగొండ), వెంబడి రమేశ్ (మోత్కూరు పీఎస్) ఉన్నారు. వీరిని నాంపల్లిలోని కోర్టులో ప్రవేశపెట్టారు. తదుపరి విచారణ నిమిత్తం చంచల్‌గూడ జైలుకు తరలించాలని న్యాయమూర్తి ఆదేశాలిచ్చారు. మరికొందరిని త్వరలోనే అరెస్టు చేసే అవకాశం ఉంది.

'సీతారామ'కు తొలి దశ అనుమతి

- అటవీ భూముల సేకరణకు ఓకే చెప్పిన కేంద్ర అటవీ శాఖ చెన్నై విభాగం
- అనుమతులపై మంత్రి హరీశ్‌రావు హర్షం

సాక్షి, హైదరాబాద్

సీతారామ ఎత్తిపోతల పథకం పనులకు తొలి దశ (స్టేజ్–1) అటవీ అనుమతులు లభించాయి. ప్రాజెక్టు పరిధిలో 1,531 హెక్టార్ల (3,827.5 ఎకరాలు) అటవీ భూముల సేకరణకు సంబంధించిన అనుమతులను కేంద్ర అటవీ శాఖ చెన్నై ప్రాంతీయ కార్యాలయం మంజూరు చేసింది. శుక్రవారం చెన్నైలో జరిగిన అటవీ, పర్యావరణ సాధికార కమిటీ సమావేశంలో సీతారామ ప్రాజెక్టు ప్రతిపాదనలపై ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ సుధాకర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. డాక్టర్ ఎం.ఆర్.జి.రెడ్డి చైర్మన్‌గా ఉన్న ఈ కమిటీ.. సీతారామ ప్రాజెక్టు ప్రతిపాదనలను క్షుణ్నంగా పరిశీలించి కేంద్రానికి సానుకూలంగా సిఫారసు చేసింది. దీంతో అటవీ భూములను ఇరిగేషన్ శాఖకు బదిలీ చేయడానికి లైన్ క్లియర్ అయింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు, పాల్వంచ, కొత్తగూడెం అటవీ డివిజన్లలోని 1,201 హెక్టార్లు, ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, ఖమ్మం అటవీ డివిజన్లలోని 330 హెక్టార్ల అటవీ భూమిని ఇరిగేషన్ శాఖకు బదలాయించేందుకు కేంద్రానికి అటవీ, పర్యావరణ ప్రాంతీయ కార్యాలయం సిఫార్సు చేస్తుంది. ప్రాజెక్టులోని పైపులైన్లు, గ్రావిటీ కాల్వలు, వాటిపై నిర్మాణాలు, విద్యుత్ లైన్లు, డిస్ట్రిబ్యూటరీలు, టన్నెళ్లు నిర్మించడానికి ఈ అటవీ భూములు అవసరమవు తున్నాయి.

175 ఎకరాలు తగ్గింపు..

సీతారామ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ప్రాజెక్టుగా పరిగణిస్తోంది. ఈ కాలువ నిర్మాణం కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల పరిధిలో 114 కిలోమీటర్ల మేర అటవీ భూముల నుంచి వెళ్తోంది. ఇందుకోసం 1,602 హెక్టార్ల అటవీ భూమిని ప్రాజెక్టుకు బదలాయించాలని సాగునీటి పారుదల శాఖ తొలుత కోరింది. దీనిపై అదనపు ప్రధాన అటవీ సంరక్షణాధికారి శోభతో పాటు అధికారుల బృందం ఇటీవల వారంపాటు క్షేత్ర స్థాయిలో పర్యటించింది. 9 అటవీ డివిజన్ల పరిధిలో భూములు, ప్రాజెక్టు కాలువ అలైన్‌మెంట్, వన్య ప్రాణులు సంచరించే ప్రాంతాలు, అటవీ సంపదపై ప్రభావాన్ని పరిశీలించింది. అలైన్‌మెంట్, టన్నెళ్ల ప్రకారం లెక్కలు వేసిన అధికారులు బదలాయించే అటవీ భూమిని 1,531 హెక్టార్లుగా నిర్ధారించారు. ఫలితంగా బదలాయించే అటవీ భూమి 71 హెక్టార్లు (175 ఎకరాలు) తగ్గింది.

పనులు వేగిరం: హరీశ్



సీతారామ ప్రాజెక్టుకు అనుమతులు లభించడంపై ఇరిగేషన్ మంత్రి హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. రెండో దశ అనుమతుల ప్రక్రియకు కృషి చేయాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఎకో సెన్సిటివ్ జోన్‌లోని 275 హెక్టార్లకు (688 ఎకరాలు) కేంద్ర వన్యప్రాణి బోర్డు అనుమతి కోసం కేంద్ర మంత్రి హర్షవర్ధన్‌కు విజ్ఞప్తి చేశామని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు చెందిన భూసేకరణ, అటవీ, పర్యావరణ, వన్యప్రాణి అనుమతులు, పంప్ హౌజ్‌లు, కెనాల్స్, ఇతర పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని చెప్పారు. 6.74 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో తలపెట్టిన సీతారామ ప్రాజెక్టు పనులు ఇంకా వేగంగా జరగాలని సూచించారు. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే 3,45,534 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరగనుందని చెప్పారు. ఈ ప్రాజెక్టు కోసం సేకరిస్తున్న అటవీ భూములకు ప్రత్యామ్నాయంగా 4,050 ఎకరాలను కొత్తగూడెం, ఖమ్మం, జగిత్యాల జిల్లాల్లో గుర్తించామని, ఈ మేరకు ఆయా జిల్లా కలెక్టర్లు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు ఇచ్చారని తెలిపారు. ప్రత్యామ్నాయ అటవీ భూముల్లో అడవులు పెంచేందుకు అవసరమయ్యే నిధులను అంచనా వేసి ఇరిగేషన్ శాఖకు వెంటనే సమర్పించాలని అటవీ శాఖను కోరారు.

27 నుంచి వెరిఫికేషన్

ఎక్సైజ్ పోస్టుల భర్తీపై టీఎస్‌పీఎస్సీ

సాక్షి, హైదరాబాద్: ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీలో భాగంగా ధ్రువపత్రాల పరిశీలనను ఈ నెల 27 నుంచి వచ్చే నెల 2 వ రకు మాసబ్‌ట్యాంక్ సాంకేతిక విద్యాభవన్‌లో నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ ఓ ప్రకటనలో తెలిపింది. మరిన్ని వివరాలకు తమ వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చని పేర్కొంది.

24న ఇంటర్వ్యూలు

అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టుల భర్తీపై టీఎస్‌పీఎస్సీ

సాక్షి, హైదరాబాద్: కాలుష్య నియంత్రణ మండలిలో అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టులకు నాంపల్లిలోని తమ కార్యాలయంలో ఈ నెల 24న ఇంటర్వ్యూలను నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ ఓ ప్రకటనలో తెలిపింది. ఇంటర్వ్యూకు ఎంపికైన వారి జాబితాను తమ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు తెలిపింది.

సాగు, మౌలిక రంగాలకు ప్రాధాన్యం: గడ్కరీ

ముంబై: త్వరలో ప్రవేశపెట్టబోయే వార్షిక బడ్జెట్‌లో సాగు, మౌలిక రంగాలకు ప్రాధాన్యం ఉంటుందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. రహదారులు, నౌకాయానం, ఓడరేవులు, జల రవాణా రంగాల్లో ఈ ఏడాది మార్చి నాటికి సుమారు రూ.8లక్షల కోట్లను ప్రభుత్వం వెచ్చించనుందన్నారు.సాగునీటి ప్రాజెక్టులకు ఒక్క మహారాష్ట్రకే రూ.లక్ష కోట్లు కేటాయించామన్నారు.

బీటీ–3పై ఏం చేయాలి?

పర్యవసానాలు, క్షేత్రస్థాయి పరిస్థితులపై కేంద్రం ఆరా

సాక్షి, హైదరాబాద్: జీవ వైవిధ్యానికి ప్రమాదకరమైన బీటీ–3 పత్తి విత్తనాన్ని ఏం చేయాలన్న దానిపై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. ఈ అంశంపై ఏర్పాటు చేసిన 'క్షేత్రస్థాయి తనిఖీ, శాస్త్రీయ మూల్యాంకన కమిటీ (ఎఫ్ఐఎస్ఈసీ)'పరిశీలన ముమ్మరం చేసింది. పత్తి అధికంగా సాగుచేసే గుజరాత్, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో.. అనుమతిలేని బీటీ–3 విత్తనం ఏమేరకు వ్యాప్తి చెందిందో అధ్యయనం చేస్తోంది. అందులో భాగంగా 12 మంది సభ్యుల బృందం గురు, శుక్రవారాల్లో తెలంగాణలోని గద్వాల, మంచిర్యాల, వికారాబాద్ జిల్లాల్లో పర్యటించింది. రాష్ట్ర విత్తన సేంద్రియ ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్ కె.కేశవులు నేతృత్వంలో రైతులను కలసి విచారించింది. ఆయా జిల్లాల్లో పత్తి పంటలను, జిన్నింగ్ మిల్లులను, విత్తన శుద్ధి ప్లాంట్లను పరిశీలించి, విత్తన నమూనాలను సేకరించింది. బీటీ–3కి అనుమతి లేకున్నా పలు చోట్ల ఆ విత్తనాన్ని వేశారని గుర్తించింది. అనంతరం హైదరాబాద్‌లో విత్తన కంపెనీలు, డీలర్లు, విత్తనోత్పత్తిదారులతో సమావేశమైంది.

దిశా నిర్దేశం చేయండి

అనధికార, పర్యావరణ కాలుష్య కారకమైన బీటీ–3 పత్తి విత్తనాలను అరికట్టడంపై స్పష్టమైన నిబంధనలతో అన్ని రాష్ట్రాలకు దిశానిర్దేశం చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి సి.పార్థసారథి కేంద్ర బృందాన్ని కోరారు. తగిన ముందు జాగ్రత్తలు చేపట్టాలని, ఆ విత్తనాలను క్రమబద్ధీకరించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. కొన్నేళ్లుగా అనధికార బీటీ–3 పత్తి విత్తనాలు విక్రయిస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోలేదని జాతీయ, రాష్ట్ర విత్తన సంఘాల ప్రతినిధులు, విత్తనోత్పత్తిదారులు కేంద్ర బృందానికి స్పష్టం చేశారు. అనధికార పత్తి విత్తనాలను పూర్తిగా నియంత్రించాలని డిమాండ్ చేశారు. కొందరు విత్తనోత్పత్తిదారులు చేసిన తప్పులకు విత్తన డీలర్లు ఇబ్బందులపాలు కావాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఈ సమస్యను అధిగమించటానికి తగిన నిబంధనలు రూపొందించాలని.. విత్తనాల గుర్తింపుపై డీలర్లకు, రైతులకు శిక్షణ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. దేశానికి కావలసిన పత్తి విత్తనాల్లో 40 శాతం వరకు రాష్ట్రం నుంచే సరఫరా చేస్తున్నామని.. అనుమతి లేని బీటీ–3 పత్తి విత్తనాల వల్ల వాతావరణం కలుషితమవుతుందని రాష్ట్ర విత్తన సేంద్రియ ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్ కె.కేశవులు పేర్కొన్నారు. బీటీ–3 పత్తిలో హెచ్‌టీ లక్షణాన్ని కనుగొని విత్తన ధ్రువీకరణ చేయటానికి ప్రైవేటు పత్తి సంకరజాతి రకాల నోటిఫికేషన్ అడ్డంకిగా ఉందని కేంద్ర ప్రభుత్వ జీవ సాంకేతిక విభాగం ముఖ్య శాస్త్రీయ అధికారి వి.ఎస్.రెడ్డి చెప్పారు.

కేంద్ర బృందానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ సూచనలివీ..

- ✦ చట్టవిరుద్ధ బీటీ–3 పత్తి విత్తనోత్పత్తిని, అమ్మకాలను నియంత్రించే చర్యలు చేపట్టాలి.
- ✦ అన్ని రాష్ట్రాల లాఎన్‌ఫోర్స్‌మెంట్ అథారిటీలు చేపట్టాల్సిన తక్షణ చర్యలను గుర్తించి మార్గదర్శకాలు రూపొందించాలి.
- ✦ బీటీ–3 పత్తి విత్తనోత్పత్తిపై, గ్లైఫోసేట్ అమ్మకాలపై పర్యవేక్షణకు మార్గదర్శకాలు రూపొందించాలి.
- ✦ విత్తన ఉత్పత్తిదారుల వద్ద లేదా ప్రాసెసింగ్ ప్లాంట్లలో బీటీ–3 పత్తి విత్తనాలను తనిఖీ చేసి వెంటనే నాశనం చేసేలా విధివిధానాలు రూపొందించాలి.
- ✦ బీటీ–3 పత్తి వాడకం, గ్లైఫోసేట్ దుష్ప్రభావాలపై రైతులకు అవగాహన కల్పించాలి.
- ✦ బీటీ–3లో హెచ్‌టీ లక్షణం పరీక్ష కోసం ప్రొటోకాల్స్ రూపొందించాలి.

ఇదండీ సంగతి



అన్యాయం!
పాపం మీరెప్పుడు మౌనం వీడారని...!:!

ప్రదీప్ డ్రైవింగ్ లైసెన్స్ రద్దు

మద్యం తాగి వాహనం నడిపిన కేసులో నాంపల్లి కోర్టు తీర్పు

- లైసెన్స్ మూడేళ్లు రద్దు.. రూ.2,100 జరిమానా
- జనాలను తాగొద్దని.. మీరు మాత్రం తాగుతారా?
- ప్రదీప్‌ను నిలదీసిన న్యాయమూర్తి
- తప్పు అంగీకరించిన ప్రదీప్
- డ్రైవర్ రాకపోవడంతో నడిపానని వివరణ
- మళ్లీ ఇలా చేయబోనని విన్నపం



కోర్టు నుంచి బయటకు వస్తున్న ప్రదీప్

సాక్షి, హైదరాబాద్:

మద్యం తాగి వాహనం నడిపిన కేసులో టీవీ యాంకర్ మాచిరాజు ప్రదీప్‌కు కోర్టు గట్టి షాకిచ్చింది. ఆయన డ్రైవింగ్ లైసెన్స్‌ను మూడేళ్ల పాటు రద్దు చేసింది. రూ.2,100 జరిమానా విధించింది. ఈ మేరకు నాంపల్లి కోర్టు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. డిసెంబర్ 31న అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకల్లో మద్యం తాగిన ప్రదీప్.. అనంతరం కారు నడుపుతూ జూబ్లీహిల్స్‌లో పోలీసులు నిర్వహించిన డ్రంకెన్ తనిఖీల్లో పట్టుబడిన విషయం తెలిసిందే. బ్రీత్ ఎనలైజర్ పరీక్షలో ఆయన 'బ్లడ్ ఆల్కాహాల్ కౌంట్ (బీఏసీ) ఏకంగా 178 పాయింట్లుగా నమోదైంది. దీంతో ఆయన కారును సీజ్ చేసిన పోలీసులు.. ప్రదీప్‌పై కేసు నమోదు చేశారు. అనంతరం పోలీసులు నిర్వహించే కౌన్సెలింగ్‌కు ప్రదీప్ హాజరుకావాల్సి ఉన్నా.. కొద్ది రోజులపాటు కనబడకుండా పోయారు. అయితే ముందే నిర్ణయమైన మేరకు షూటింగులలో పాల్గొనాల్సి వచ్చిందని.. పోలీసులు, కోర్టుల ఆదేశాల మేరకు నడుచుకుంటానని ఒక వీడియో విడుదల చేశారు. తర్వాత ఈ నెల 8న గోషామహల్‌లోని ట్రాఫిక్ ట్రెనింగ్ ఇనిస్టిట్యూట్‌లో పోలీసుల కౌన్సెలింగ్‌కు తన తండ్రితో కలసి హాజరయ్యారు. తాజాగా శుక్రవారం కోర్టులో విచారణకు హాజరయ్యారు.

తప్పు అంగీకరించిన ప్రదీప్

శుక్రవారం ఉదయం సాధారణ డ్రంకెన్ డ్రైవ్ కేసులను విచారించిన నాంపల్లి కోర్టు న్యాయమూర్తి.. 150 పాయింట్లకన్నా ఎక్కువ బీఏసీ నమోదైన కేసులను మధ్యాహ్నం విచారించారు. దీంతో ప్రదీప్ సుమారు రెండు గంటల సమయంలో కోర్టుకు వచ్చారు. కోర్టు హాల్‌లోకి వెళ్లగానే న్యాయమూర్తికి నమస్కారం చేశారు. మీ పేరు, తండ్రి పేరు ఏమిటని న్యాయమూర్తి ప్రశ్నించగా.. ప్రదీప్ సమాధానాలు చెప్పారు. ''మద్యం తాగి కారు నడిపారా, మీకు డ్రైవింగ్ లైసెన్స్ ఉందా?''అని న్యాయమూర్తి అడగగా.. ప్రదీప్ ''నాకు డ్రైవింగ్ లైసెన్స్ ఉంది. మద్యం తాగి కారు నడిపాను..''అని అంగీకరించారు. దీంతో న్యాయమూర్తి స్పందిస్తూ... ''మీరు మద్యం తాగి వాహనాలు నడపవద్దని ప్రచారం చేశారని చెబుతున్నారు.. మీరే మద్యం తాగి కారు నడపడం ఏమిటి..?''అని ప్రశ్నించారు. దీంతో ప్రదీప్ న్యాయమూర్తికి నమస్కరిస్తూ.. ''తప్పు జరిగింది. మళ్లీ ఇలాంటి తప్పు చేయను. నా కారుకు డ్రైవర్ ఉన్నారు. కానీ ఘటన జరిగిన రోజున డ్రైవర్ రాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో నేనే కారు నడపాల్సి వచ్చింది..''అని వివరణ ఇచ్చారు. అనంతరం న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. ప్రదీప్ డ్రైవింగ్ లైసెన్స్‌ను మూడేళ్లపాటు రద్దు చేయడంతోపాటు రూ.2,100 జరిమానా విధించారు.

మళ్లీ తప్పు చేయను: ప్రదీప్

కోర్టు నుంచి బయటకు వచ్చిన ప్రదీప్ మీడియాతో మాట్లాడారు. 'పోలీసుల కౌన్సెలింగ్ తర్వాత కోర్టుకు హాజరుకావాలని ఆదేశించడంతో కోర్టుకు వచ్చాను. న్యాయవాదిని పెట్టుకోలేదు. న్యాయమూర్తి నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ముందుగానే నిర్ణయించుకున్నాను. మద్యం తాగి వాహనం నడిపానని న్యాయమూర్తి ముందు ఒప్పుకున్నాను. మళ్లీ ఇలాంటి తప్పు జరగకుండా చూసుకుంటా..'' అని పేర్కొన్నారు.

ఫిబ్రవరిలో సెట్స్ నోటిఫికేషన్లు!

వెబ్‌సైట్లలో మాక్ టెస్టులు • రెండు సెషన్లుగా ఎంసెట్, ఎడ్‌సెట్, ఐసెట్, ఈసెట్

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో వివిధ వృత్తి, సాంకేతిక విద్యా కోర్సుల ఉమ్మడి ప్రవేశ పరీక్షల(సెట్స్)కు వచ్చేనెల తొలి వారంలో నోటిఫికేషన్లు జారీ చేయాలని ఉన్నత స్థాయి సమావేశం నిర్ణయించింది. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ తుమ్మల పాపిరెడ్డి అధ్యక్షతన శుక్రవారం వివిధ సెట్స్ కన్వీనర్లు, టీఎస్‌టీఎస్–టీసీఎస్ ప్రతినిధులతో ఆన్‌లైన్ పరీక్షల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. అనంతరం వివరాలను పాపిరెడ్డి వెల్లడించారు. ఫిబ్రవరి మొదటి వారంలో నోటిఫికేషన్లను సెట్స్ కన్వీనర్లు జారీ చేస్తారని వెల్లడించారు. విద్యామండలి వెబ్‌సైట్‌తోపాటు ఆయా సెట్స్ వెబ్‌సైట్లను అందుబాటులోకి తేవాలని, వాటిల్లో ఆన్‌లైన్ మాక్ టెస్టుల లింకులను అందుబాటులో ఉంటాయని చెప్పారు. వెబ్‌సైట్లతో ఆరేడు పరీక్షల నమూనా పేపర్లను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఇంటర్మీడియెట్ బోర్డు గ్రామీణ, ప్రభుత్వ కాలేజీల విద్యార్థుల కోసం ఆన్‌లైన్ మాక్‌టెస్టుల నిర్వహణకు చర్యలు చేపడుతోందన్నారు. ఈసారి ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించనున్నందున ఫీజులు స్వల్పంగా పెరుగుతాయన్నారు. సెట్ కమిటీల సమావేశాల్లో ఫీజులు నిర్ణయిస్తారని, నోటిఫికేషన్లలో వాటి వివరాలుంటాయని పేర్కొన్నారు. పరీక్షాకేంద్రాలను అన్ని పాత జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సెట్స్ కన్వీనర్లు కేంద్రాలను పరిశీలించాలని, అన్ని సదుపాయాలు కల్పించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆన్‌లైన్‌లో తలెత్తే సాంకేతిక సమస్యలు, పరిష్కారాలపైనా చర్చించినట్లు తెలిపారు. 25 వేల కంటే ఎక్కువ మంది విద్యార్థులు హాజరయ్యే పరీక్షలను రోజూ 2 సెషన్లుగా నిర్వహిస్తామని, వీటిల్లో ఎంసెట్, ఎడ్‌సెట్, ఐసెట్, ఈసెట్ పరీక్షలు ఉంటాయన్నారు. ఎంసెట్ పరీక్షలను 5 రోజులపాటు నిర్వహిస్తామని, రోజు ఉదయం 10 నుంచి 1 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి 6 గంటల వరకు పరీక్షలు ఉంటాయని వివరించారు. ఇంగ్లిషు, తెలుగుల్లో ఆన్‌లైన్ పరీక్ష పేపర్లు ఉంటాయని, గతంలో ఆఫ్‌లైన్‌లో ఓఎంఆర్ షీట్‌లో బబుల్ చేసే విద్యార్థులు ఆన్‌లైన్‌లో టిక్ చేయాల్సి ఉంటుందని వెల్లడించారు.

సెట్ పరీక్షలో మార్పులు

హైదరాబాద్: స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సెట్) పరీక్షలో మార్పులు చేయనున్నట్లు టీఎస్‌సెట్ సభ్యకార్యదర్శి ప్రొఫెసర్ యాదగిరి స్వామి శుక్రవారం తెలిపారు. ఈసారి మూడు పేపర్లకు బదులు రెండు పేపర్లే ఉంటాయన్నారు. మొదటి పేపర్ జనరల్ స్టడీస్‌లో 50 ప్రశ్నలకు 100 మార్కులు, రెండో పేపర్‌లో 100 ప్రశ్నలకు 200 మార్కులు ఉంటాయని తెలిపారు. ఈ నెలాఖరున లేదా ఫిబ్రవరి మొదటి వారంలో టీఎస్ సెట్–2018 నోటిఫికేషన్ విడుదల చేస్తామని పేర్కొన్నారు.

రాజ్యాంగాన్ని గౌరవిస్తే హింస తగ్గుముఖం



ప్రొఫెసర్ హరగోపాల్

హైదరాబాద్: పాలకులు రాజ్యాంగాన్ని గౌరవించి సక్రమంగా అమలు చేసినప్పుడే హింస తగ్గుతుందని ప్రొఫెసర్ జి.హరగోపాల్ అన్నారు. శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నిర్వహించిన చంద్రపుల్లారెడ్డి శతజయంతి ముగింపుసభలో మాట్లాడారు. దేశంలో ప్రజాస్వామ్యం పనికిరాదనేలా పాలకులు వ్యవహరిస్తున్నారని, హిందూ రాజ్యాన్ని స్థాపించాలనే భ్రమలో ఉన్నారని విమర్శించారు. 'విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం ఎంతవరకు సమంజసం, అందుకేనా ఆనాడు మహాత్మాగాంధీ విదేశీ వస్తువులను బహిష్కరించాలని పోరాటం చేసింది' అని ప్రశ్నించారు. సమానత్వం కోసం పుల్లారెడ్డి చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమైనదని కొనియాడారు. పుల్లారెడ్డి మార్గం ఆదర్శనీయమని, విప్లవజీవితంలో ఆయన సఫలీకృతుడయ్యారని సీనియర్ జర్నలిస్ట్ మల్లెపల్లి లక్ష్మయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో పుల్లారెడ్డి ఉద్యమబాట పట్టారని పేర్కొన్నారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ తెలంగాణ కార్యదర్శి వెంకటేశ్వరరావు, మహారాష్ట్ర కార్యదర్శి అశోక్ గాయల్, ఏపీ కార్యదర్శివర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గోవర్ధన్, ఏఐకేఎంఎస్ అధ్యక్షుడు అచ్యుతరామారావు, ఏపీ అధ్యక్షుడు రాజారావు, పుల్లారెడ్డి కుమారుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఐఎఫ్‌టీయూ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, పీడీఎస్‌యూ జాతీయ కన్వీనర్ రామకృష్ణ పాల్గొన్నారు. అనంతరం పుల్లారెడ్డి జీవితచరిత్ర పుస్తకాన్ని బచ్చల రమేశ్ ఆవిష్కరించారు.



కొత్త వేరుశనగ వంగడం

అభివృద్ధి చేసిన ఇక్రిశాట్

సాక్షి, హైదరాబాద్: మన భూములకు అనుగుణంగా అభివృద్ధి చేసిన స్పానిష్, వర్జీనియా రకపు వేరుశనగ విత్తనాన్ని త్వరలో రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామని ఇక్రిశాట్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది.

9న దక్షిణాది 'ఆర్థిక' కార్యదర్శుల సమావేశం

సాక్షి, హైదరాబాద్: దక్షిణాది రాష్ట్రాల ఆర్థిక శాఖ కార్యదర్శుల సమావేశం వచ్చే నెల 9వ తేదీన హైదరాబాద్‌లో జరగనుంది. ఎంసీహెచ్‌ఆర్‌డీ లేదా హోటల్ కాకతీయలో ఈ సమావేశం నిర్వహించనున్నారు. సమావేశానికి దక్షిణాది రాష్ట్రాల ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో పాటు 15వ ఆర్థిక సంఘం చైర్మన్ ఎన్‌కే సింగ్ హాజరుకానున్నారు. ఆయా రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులు, కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, ఆదాయ వ్యయాల తీరు, భవిష్యత్తు అంచనాలు, ప్రణాళికలు తదితర అంశాలపై చర్చించనున్నారు.









సాక్షి

శనివారం, జనవరి, 20

మరో సంక్షోభంలో ఆప్

వివాదాలూ, ఘర్షణలు ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు కొత్త కాదు. కానీ ఈసారి కేంద్ర ఎన్నికల సంఘం రూపంలో వచ్చిన సంక్షోభం వాటన్నిటినీ మించిపోయింది. ఆయన ప్రభుత్వం పార్లమెంటరీ సెక్రటరీలుగా నియమించిన 20మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్‌కు శుక్రవారం కేంద్ర ఎన్నికల సంఘం చేసిన సిఫార్సుతోనే షాక్ తిన్న ఆయన ప్రభుత్వానికి ఢిల్లీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించకపోవడం మరో షాక్. 70మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీలో 65మంది బలం ఉన్న కేజ్రీవాల్ ప్రభుత్వానికి ఈ చర్యవల్ల వెనువెంటనే ఏర్పడగల ముప్పేమీ లేకపోవచ్చు. కానీ ఎన్నికల సంఘం సిఫార్సును రాష్ట్రపతి ఆమోదిస్తే, దాన్ని న్యాయస్థానాలు సబబేనని తేల్చి చెబితే వచ్చే సమస్యలు అన్నీ ఇన్నీ కాదు. ఆ ఇరవైచోట్లా మళ్లీ ఉప ఎన్నికలు నిర్వహిస్తే, అందులో మెజారిటీ సీట్లు తిరిగి సాధించలేకపోతే ఏమైనా జరగొచ్చు. ఆ సంగతలా ఉంచి ఎన్నికల సంఘం సిఫార్సులోని సహేతుకతపై కూడా విమర్శలు రాక తప్పదు. ఆప్ ప్రభుత్వం 2015 మార్చి 13న చేసిన ఈ నియామకాలను ఆ మరుసటి సంవత్సరం సెప్టెంబర్‌లో ఢిల్లీ హైకోర్టు చెల్లుబాటు కావంటూ కొట్టేసింది. కోర్టు కొట్టేశాక ఇక ఫిర్యాదు స్వీకరించడమేమిటని ఆప్ అభ్యంతరపెట్టినా ఎన్నికల సంఘం ఖాతరు చేయలేదు. ఆ కొన్నాళ్లపాటూ 'లాభదాయక పదవుల్లో' ఉన్నారు గనుక విచారణ జరుపుతామని చెప్పింది.

వాస్తవానికి 'లాభదాయక పదవులు' అనే మాటను ఏ చట్టమూ నిర్వచించడం లేదు. అయితే చట్టసభల సభ్యుల అనర్హతను నిరోధించే చట్టం ఉంది. అందులో అనర్హత పరిధిలోనికి రాని ప్రభుత్వ పదవులేమిటన్న వివరాలు మాత్రమే ఉన్నాయి. రాజ్యాంగంలోని 102వ అధికరణ పార్లమెంటు సభ్యుల అనర్హత గురించీ, 191వ అధికరణ అసెంబ్లీ సభ్యుల అనర్హత గురించీ మాట్లాడుతున్నాయి. 103(2) అధికరణ ప్రకారం చట్టసభల సభ్యులపై అనర్హత వేటు విషయంలో తుది నిర్ణయం రాష్ట్రపతిదే. అయితే ఆయన ఎన్నికల సంఘం అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని దాని ఆధారంగా తుది నిర్ణయం తీసుకోవాలని ఆ అధికరణ నిర్దేశిస్తోంది. 1982లో అన్నాడీఎంకే ఎంపీ ఆర్. మోహనరంగంను అప్పటి ఎంజీఆర్ ప్రభుత్వం ఢిల్లీలో ప్రత్యేక ప్రతినిధిగా నియమించినప్పుడు ఆయన రాజ్యసభ సభ్యత్వం పోయింది. ప్రముఖ నటి జయాబచ్చన్ రాజ్యసభ సభ్యురాలిగా ఉంటూ ఉత్తరప్రదేశ్ చలనచిత్ర అభివృద్ధి మండలి చైర్‌పర్సన్‌గా వ్యవహరించడం చెల్లదని 2004లో అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆమె రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దు చేశారు. ఆ నిర్ణయం సబబేనని 2006లో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 2006లో సోనియాగాంధీ జాతీయ సలహా మండలి చైర్‌పర్సన్‌గా వ్యవహరించడంపై అభ్యంతరాలొచ్చినప్పుడు ఆమె అటు మండలి పదవికి, ఇటు లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేసి తిరిగి ఎన్నికల్లో పోటీచేసి నెగ్గారు.

నిర్దిష్టమైన చట్టం లేదు గనుక... ఏది లాభదాయక పదవి, ఏది కాదు అని నిర్వచించడానికి సర్వోన్నత న్యాయస్థానం వేర్వేరు సందర్భాల్లో ఇచ్చిన తీర్పులే ఆధారం. ప్రభుత్వం నుంచి జీతం, అలవెన్సులు, ఇతర సౌకర్యాలు పొందితేనే 'లాభదాయక పదవి'గా పరిగణించాలన్నది ఆ తీర్పుల సారాంశం. మొత్తానికి న్యాయస్థానాల నుంచి సమస్యలెదురవుతున్నా, ఎదురవుతాయని తెలిసినా రాష్ట్ర ప్రభుత్వాలు ఆ పని చేస్తూనే ఉన్నాయి. అధికార పక్షం ఎమ్మెల్యేల్లో మంత్రి పదవులు ఆశించేవారు ఎక్కువ కావడం, రాజ్యాంగం అందుకు పరిమితి విధించడంతో ఎటూ పాలుబోని ప్రభుత్వాలు పార్లమెంటరీ సెక్రటరీ పదవులివ్వడాన్ని పరిష్కారంగా భావిస్తున్నాయి. వాటిపై విమర్శలు వెల్లువెత్తి, ఫిర్యాదులు వెళ్లి ఎన్నికల సంఘం కదలడానికి... న్యాయస్థానాల్లో ఎవరైనా సవాలు చేసినా దానిపై తీర్పు వెలువడటానికి సమయం పడుతుంది గనుక ఈ పదవుల పందేరాన్ని ఆపనవసరం లేదని ప్రభుత్వాలు భావిస్తున్నాయి. రాజ్యాంగంలోని 164(1ఏ) అధికరణ ప్రకారం మొత్తం అసెంబ్లీ సంఖ్యాబలంలో 15 శాతానికి మించి మంత్రి పదవులు ఇవ్వడానికి వీల్లేదు. ఢిల్లీ అసెంబ్లీ విషయానికొచ్చేసరికి ఇది 10 శాతం మాత్రమే. 2015లో తెలంగాణకు, పశ్చిమ బెంగాల్‌కు పార్లమెంటరీ సెక్రటరీ పదవుల నియామకాల విషయంలో న్యాయస్థానాల్లో చుక్కెదురైంది. ఇప్పుడు ఆప్ ఎమ్మెల్యేల విషయంలో ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తున్న ప్రధాన రాజకీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్‌లు పాలించే రాష్ట్రాల్లో కూడా అక్కడి ప్రభుత్వాలు సైతం ఇలాంటి నియామకాలు చేశాయి. గుజరాత్, రాజస్థాన్, పంజాబ్‌లతోసహా 11 రాష్ట్రాల్లో పార్లమెంటరీ సెక్రటరీలున్నారు. ఈ విషయంలో వివిధ న్యాయస్థానాల్లో కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అస్సాం తీసుకొచ్చిన చట్టాన్ని నిరుడు అక్టోబర్‌లో సుప్రీంకోర్టు కొట్టేసింది. అప్పటికి ఆ రాష్ట్రంతోపాటు ఈశాన్యంలోని మేఘాలయ, అరుణాచల్‌ప్రదేశ్, మణిపూర్, మిజోరం రాష్ట్రాల్లో మొత్తం 93మంది పార్లమెంటరీ సెక్రటరీలున్నారు. ఆ తీర్పుతో వారందరి పదవులూ ఊడాయి.

ఢిల్లీకి సంబంధించినంతవరకూ 1997నాటి ఎమ్మెల్యేల అనర్హత నిరోధక చట్టంలో మినహాయింపు పొందిన పదవుల జాబితాలో పార్లమెంటరీ సెక్రటరీ పదవి లేదు. అలా లేనంతమాత్రాన ఆ పదవి 'అనర్హత'కు దారితీయదని ఆప్ వాదిస్తోంది. తాము పార్లమెంటరీ సెక్రటరీకి ఎలాంటి జీతభత్యాలు, ఇతర సౌకర్యాలు కల్పించలేదంటున్నది. పనిలో పనిగా నిరుడు ఎందుకైనా మంచిదని 1997నాటి అనర్హత నిరోధక చట్టానికి సవరణలు తెస్తూ బిల్లు తీసుకొచ్చింది. అయితే అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ దాన్ని తోసిపుచ్చారు. ఈ మొత్తం వ్యవహారంలో ఆప్ ఎన్నికల సంఘానికి ఉద్దేశాలు ఆపాదిస్తోంది. అది పెనువేగంతో ఈ కేసును తేల్చిన తీరును ప్రశ్నిస్తోంది. వేరే పార్టీల ప్రభుత్వాలున్నచోట ఇలాగే వ్యవహరించారా అంటున్నది. ఇవన్నీ అడగాల్సిన ప్రశ్నలే. కానీ విలువలతో కూడిన పాలన అందిస్తానని, ఉన్నత ప్రమాణాలు పాటిస్తామని చెప్పిన ఆప్ కూడా సగటు రాజకీయ పక్షాల దారిలో అసంతృప్త ఎమ్మెల్యేలను బుజ్జగించడానికి దొడ్డిదోవన పదవుల పందేరానికి ఎందుకు దిగినట్టు? ఆత్మవిమర్శ చేసుకోవాలి.



చట్ట సమానత్వం అనేది మానవుల శతాబ్దాల సంస్థాగత నిర్మాణ కృషి ఫలితం.


– హన్నా అరెండ్
అమెరికన్ రాజనీతిజ్ఞురాలు

గ్రహం అనుగ్రహం

శ్రీ హేవిళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు మాఘ మాసం, తిథి శు.తదియ ప.12.01 వరకు, తదుపరి చవితి నక్షత్రం శతభిషం రా.3.29 వరకు, తదుపరి పూర్వాభాద్ర, వర్జ్యం ఉ.9.40 నుంచి 11.20 వరకు, దుర్ముహూర్తం ఉ.6.35 నుంచి 8.04 వరకు, అమృతఘడియలు... రా.7.50 నుంచి 9.32 వరకు.

సూర్యోదయం	: 6.39	10.30 వరకు	
సూర్యాస్తమయం	: 5.44	యమగండం:	
రాహుకాలం:		ప.1.30 నుంచి	
ఉ.9.00 నుంచి		3.00 వరకు	

నమాజ్ వేళలు



ఫజర్	5.34	మగ్రీబ్	6.05
జొహర్	12.27	ఇషా	7.20
అసర్	4.29		

అది పత్రాలు ఇచ్చిన ప్రేరణ



శేఖర్ గుప్తా

తమ కార్యాలయానికి తాళాలు వేయించిన జడ్జికి వ్యతిరేకంగా వచ్చిన వార్తను ప్రచురించకుండా ఒక పత్రిక ఎలా ఉండగలదు? దేశంలో ఉన్న ప్రతి ప్రముఖ న్యాయవాదిని మేం సంప్రతించాం. అంతా చెప్పింది ఒక్కటే– మీరు ఆ వార్తను ప్రచురించలేరు. ఆ వార్త చూస్తే ప్రతీకారంతో ప్రచురించినట్టు కనిపిస్తుందని, కాబట్టి కోర్టు ధిక్కారమవుతుందని చెప్పారు. అప్పుడే బెంజిమన్ బ్రాడ్లీ రాసిన 'ఏ గుడ్ లైఫ్' పుస్తకం చదివాను. అందులో పెంటగాన్ పత్రాల ప్రస్తావన దగ్గర నా చూపు ఆగింది.

ఈ వారం జరిగిన రాజకీయ పరిణామాలతో పాటు, గమనంలోకి తీసుకోవలసిన మరొక అంశం కూడా ఉంది. అది 'ది పోస్ట్' సినిమా. 'ది వాషింగ్టన్ పోస్ట్' పత్రిక, ఆ పత్రికకు పనిచేసిన మహోన్నత సంపాదయ ద్వయం బెంజిమన్ బ్రాడ్లీ, కేథరీన్ గ్రాహం చరిత్ర సృష్టించిన విధం ఎలాంటిదో ఆ చిత్రం చెప్పింది. అలాగే సాహసోపేతమైన పత్రికా రచనకు వారు ఎలాంటి ప్రమాణాలను నెలకొల్పారో కూడా అందులో చిత్రించారు. నిజానికి ఈ గాథంతా ఇంతకు ముందు పుస్తకాలలో ప్రస్తావనకు వచ్చిందే (గ్రాహం, బ్రాడ్లీ అత్యున్నత ప్రమాణాలతో వెలువరించిన వారి ఆత్మకథలలో, 'ఆల్ ది ప్రెసిడెంట్స్ మెన్' పుస్తకంలో కూడా ఉంది). వాటర్‌గేట్, పెంటగాన్ పత్రాలు సాహసోపేతమైన పత్రికా రచనలో అనితర సాధ్యమైన ప్రమాణాలను ప్రవేశపెట్టాయి.

అది జరిగి చెప్పుకోదగినంత కాలం గడచిపోయింది కాబట్టి, ఇప్పుడు నేనొక విషయం చెప్పవచ్చు. 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్'లో మేం పనిచేస్తున్నప్పుడే 2006 శీతాకాలంలో ఆ ఘటన జరిగింది. మేం పెంటగాన్ పత్రాలు ఇచ్చిన ప్రేరణతో ఆనాడు సంప్రదాయ విరుద్ధంగా చేసిన పని గురించి ఇప్పుడు వివరిస్తాను. ఇంకా చెప్పాలంటే ఎలాంటి శషభిషలు లేకుండా 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్', 'ది హిందు' పత్రికల మధ్య ఏం జరిగిందో చెబుతాను. ఈ రెండు పత్రికలకీ మధ్య ప్రధాన మార్కెట్లకు సంబంధించి ఎలాంటి శత్రుత్వం లేదు. కానీ ఆలోచనలలో, తాత్వికతలలో మాత్రం ఆగ్రహం ప్రదర్శించుకునేవి. ఆర్థిక, వ్యూహాత్మక విధానాలకు సంబంధించి ఆ వైరం ఎక్కువగా ఉండేది.


కానీ ఈ పోటీని 'ది పోస్ట్', 'న్యూయార్క్ టైమ్స్' పత్రికల మధ్య వాతావరణంతో పోల్చడం అతి అనిపిస్తుంది, కాబట్టి ఆ జోలికి వెళ్లవద్దు. అమెరికా తరహా ఉదారవాదంతో ఉండే ది పోస్ట్, న్యూయార్క్ టైమ్స్ వలె కాకుండా; ఎక్స్‌ప్రెస్, హిందు పత్రికల తాత్వికత, సిద్ధాంతాలు వేర్వేరు కాబట్టి, సంపాదకీయంలో కనిపించే ప్రాపంచిక దృక్పథం కూడా పరస్పరం భిన్నమైనదన్న సంగతి దగ్గర ఆగిపోదాం. ఎన్.రామ్ సంపాదకత్వంలో ఉండగా వ్యూహాత్మక, ఆర్థికాంశాలలో వామపక్ష భావజాలం వైపు మొగ్గేది. మేం మితవాద వర్గం. కానీ సామాజికంగా ఇరువురం ఉదారవాదులమే.

ఇప్పుడు తెర లేపబోతున్న నాటకంలో అంతర్లీనంగా ఉన్న విషయం బోధ పడాలంటే పైన చెప్పిన సంగతులు అర్థం కావడం అవసరం. ఇందులో కనిపించే ఘనత అంతా రామ్, ది హిందులకే దక్కుతుంది. ఇంకొక విషయాన్ని ప్రస్తావించాలి. ఈ వారం సంచలన వార్తలకి కేంద్రంగా నిలిచిన ఓ పెద్ద వ్యవస్థ కూడా ఈ కథలో ఉంది. అదే సుప్రీంకోర్టు కొలీజియం.

ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో పరిశోధనాత్మక జర్నలిస్ట్‌గా పనిచేస్తున్న రీతు సెరీన్ 2006 నవంబర్ ప్రాంతంలో మొదటి పేజీలో రెండు చిన్న చిన్న వార్తా కథనాలను ప్రచురించింది. నిజానికి ఆమె మొత్తం భారతీయ మీడియాలోనే పరిశోధనాత్మక జర్నలిస్టుగా పేరు పొందింది. అప్పుడు ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న జస్టిస్ విజేందర్ జైన్‌ను పంజాబ్–హరియాణా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పంపడానికి నాటి రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం నిరాకరించారు. కొందరు కొలీజియం సభ్యులకు ఉన్న అభ్యంతరాల కారణంగానే కలాం ఆ పదోన్నతికి నిరాకరించారన్నది ఒక వార్తా కథనం. ఈ అంశం మీద సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వైకే సభర్వాల్‌ను సంప్రతించవలసిందిగా ప్రతిసారి నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ రాష్ట్రపతిని కోరేవారు. ఆయన ఈ నియామకం గురించి పరిశీలించాలని గట్టిగా భావించారు.

కలాం మాత్రం తన వైఖరిని సడలించలేదు. ఈ నియామకానికి సంబంధించిన ఫైలును మూడోసారి కూడా ఆయన తిప్పి పంపించారు. ఈసారి మాత్రం చరిత్రలో ఇంతవరకు ఏ అధ్యక్షుడు చేపట్టని చర్యను తీసుకున్నారు. ఆ తరువాత కూడా ఎవరూ అలాంటి చర్య చేపట్టినట్టు చెప్పలేను (http://www.thehindu.com/todays-paper/tp-national/President-Kalams-file-noting-on-Vijender-Jain-appointment/article15741494.ece). తన అభ్యంతరాలను ఉటంకిస్తూ క్లుప్తంగా రెండు పేరాలు రాశారు.

జాతిహితం



తను సంప్రతించినప్పుడు ముగ్గురు సీనియర్ న్యాయమూర్తులు ఈ నియామకం మీద సందేహాలు వ్యక్తం చేశారని కలాం చెప్పారు. అప్పటికీ ఈ నియామకం జరగాలని పట్టుపడితే కొలీజియం సభ్యుల సంఖ్య, మరో న్యాయమూర్తి రాకతో పెరుగుతుంది. ఆయన ఈ విధానానికి వ్యతిరేకి. దీనికి సంబంధించి కలాం రాసిన నోట్‌ను పట్టుకుని రీతు 'స్కూప్'ను కనుగొన్న ఉత్కంఠతో న్యూస్‌రూమ్‌లోకి వచ్చింది. దానిని వార్తగా రూపొందించే క్రమంలో జరిగే హడావిడి అంతా జరిగింది. సంబంధిత ఉన్నత కార్యాలయాల వారు ప్రశ్నలు సంధించారు. ఇక ప్రచురించడానికి అంతా సిద్ధమవుతుండగా అనుకోని అవాంతరం.

ఢిల్లీవాసులకు గుర్తుండే ఉంటుంది. హైకోర్టు కమిటీ ఇచ్చిన ఆదేశంతో నగరంలో పెద్ద ఎత్తున అక్రమ కట్టడాల కూల్చివేత, చట్ట విరుద్ధంగా కడుతున్న వాటిని ఆపించడం వంటివి జరిగిన కాలమది. ఇలాంటి అధికారం ఇస్తూ ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు ధర్మాసనం జస్టిస్ జైన్ నాయకత్వంలో ఏర్పాటయినదే. నగరానికి దక్షిణ దిశగా ఉన్న రెండు భవనాలలో మా కార్యాలయాలు ఉన్నాయి. ఆ ప్రాంతాన్ని కుతుబ్ ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా అంటారు. అక్కడి భూములను ధార్మిక సంస్థలకు, సంస్థలకు చౌక ధరలకు కేటాయించారు. కానీ ఎక్కువ మంది వాటిని అమ్ముకున్నారు. లేకపోతే అనుమతులను అతిక్రమించి భవంతులు కట్టారు. లేదా అద్దెలకు ఇచ్చుకున్నారు. అదేశాలను అమలు చేయడానికి కోర్టు అధికారులు నవంబర్ 18 మధ్యాహ్నం వచ్చారు. ఏడు భవనాలకు సీలు వేశారు. ఈ భవనాల మీద ఆధిపత్యం చేతులు మారింది. మరో రెండు భవనాలకు కూడా తరువాత సీలు వేశారు. అందులో మా కార్యాలయాలు ఉన్నాయి. మేం నిర్వాసితులమయ్యాం.

ఇంతకంటే దారుణం ఏమిటంటే, కలాం నోట్‌తో వార్తను ప్రచురించలేకపోతున్నామన్న వాస్తవం. తమ కార్యాలయానికి తాళాలు వేయించిన జడ్జికి వ్యతిరేకంగా వచ్చిన వార్తను ప్రచురించకుండా ఒక పత్రిక ఎలా ఉండగలదు? దేశంలో ఉన్న ప్రతి ప్రముఖ న్యాయవాదిని మేం సంప్రతించాం. అంతా చెప్పింది ఒక్కటే– మీరు ఆ వార్తను ప్రచురించ లేరు. ఆ వార్త చూస్తే ప్రతీకారంతో ప్రచురించినట్టు కనిపిస్తుందని, కాబట్టి కోర్టు ధిక్కారమవుతుందని చెప్పారు. అప్పుడే బెంజిమన్ బ్రాడ్లీ పుస్తకం 'ఏ గుడ్ లైఫ్'పుస్తకం చదివాను. అందులో పెంటగాన్ పత్రాల ప్రస్తావన దగ్గర నా చూపు ఆగింది. ఆ తరువాత ఆ వార్తా కథనం ప్రచురించడానికి ఒక మార్గం ఉందని నాకూ, నా సహచరోద్యోగులకూ ఆలోచన వచ్చింది. మేం మా పాత కార్యాలయానికి వెళ్లడం కాదు, ఆ కథనాన్నే బయటకు తీసుకురావాలని ఆలోచించాం.

చెన్నైలో ఉన్న ఎన్.రామ్‌కు నేను ఫోన్ చేశాను. కుశల ప్రశ్నల తరువాత నేను ఒక మాట అడిగాను. అదేమిటంటే– పెంటగాన్ పత్రాల రహస్యాల గురించి నీల్ షీహన్స్ రాసిన స్కూప్‌లు ప్రచురించరాదని న్యూయార్క్ టైమ్స్ మీద ఒక న్యాయమూర్తి ఆంక్షలు విధించినప్పుడు ఏం జరిగిందో మీకు గుర్తుందా? అని. ఆ వార్తా కథనాలనే తరువాత ది వాషింగ్టన్ పోస్ట్‌లో ధారావాహికంగా ప్రచురించారు. ఎందుకంటే ది వాషింగ్టన్ పోస్ట్ మీద అలాంటి నిషేధాజ్ఞలు లేవు కదా! అన్నారు రామ్. సరిగ్గా మనం అలాంటి స్థితిలోనే ఉన్నామని నేను చెప్పాను. అలాంటి ఒక వార్తాకథనం ప్రచురణకి నోచుకోకుండా మిగిలిపోకుండా ఉండేందుకు మేం ఒక తప్పు పనిలో భాగస్వాములం కావడానికి సిద్ధపడ్డాం.

మణిశంకర్ అయ్యర్ కుమార్తె యామిని పెళ్లి విందుకు తాను ఢిల్లీ వస్తానని, అప్పుడు ఈ వ్యవహారానికి తుది రూపం ఇవ్వవచ్చునని రామ్ నాతో అన్నారు. మేం అయ్యర్ బంగ్లా బయట పచ్చిక బయలులో కలిశాం. నేను ధరించిన జాకెట్ నుంచి గుండ్రంగా చుట్టిన ఒక కాగితాన్ని తీసి రామ్‌కు అప్పగించాను. నిష్కర్షగా వ్యవహరించే పత్రికారంగంలో ఇదొక ద్రోహం కింద లెక్క. కానీ అలాంటి వార్తా కథనం దొరికినప్పుడు దాని ప్రచురించకుండా అట్టే పెట్టడమంటే, దానిని వేరొకరికి ఇవ్వడం కంటే పెద్ద నేరం.

ఆ కథనం మరునాడే ది హిందు మొదటిపేజీలో అచ్చయింది. (http://www.thehindu.com/todays-paper/A-controversial-judicial-ap pointment/article15728178.ece). పైగా కొలీజియంలో పేరు చెప్పడానికి ఇష్టపడని కీలక సభ్యుడొకరు చేసిన వ్యాఖ్యలను కూడా ఆ పేపరు విలేకరి జోడించి, కథనానికి మరింత విలువను తెచ్చాడు. జస్టిస్ జైన్‌ను పంజాబ్–హరియాణా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించే అంశం పరిశీలించాలని ఇప్పటికీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గట్టిగా భావిస్తున్నారు. కానీ ఆ అంశం కలాంకు, ఆయనకు మధ్య ఉండిపోయింది. కానీ ఆ నియామకాన్ని ఆపించాలని మా ఉద్దేశం కాదు. 'విధిగా ప్రచురించాలి' అని రాసిన ఆ వార్త ప్రచురించడం గురించే మా తపన అంతా. ఈ వార్త ప్రచురణ ది హిందు, ఎన్. రామ్‌ల విశాల హృదయానికి నిదర్శనం. ఇక ఇందుకు ప్రేరణ లేదా చొరవ మాత్రం పెంటగాన్ పత్రాల నుంచి వచ్చినదే.

విలేకరి అదృష్టం : విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించిన తొలి భారతీయ మీడియా గ్రూప్ దైనిక్ జాగరణ్. పెట్టుబడులు పెడుతున్న వారిలో మొదటివారు 'ఐరిష్ ఇండిపెండెంట్' అధిపతులు. వారిని పరిచయం చేయడం కోసం 2007లో దైనిక్ జాగరణ్ ఢిల్లీలో ఒక సమావేశం ఏర్పాటు చేసింది. అందులో రెండు ముఖాలు ఇదివరకు చూసినట్టు అనిపించింది నాకు. మొదటి ముఖం అచ్చంగా సీన్ కానరీ ముఖంలా ఉంది. ఆయన కూడా ఐరిష్ ఇండిపెండెంట్ అధిపతుల మండలిలో ఉన్నారు. ఇక రెండో వారి దగ్గరకు వెళ్లి మీరు బెంజిమిన్ బ్రాడ్లీలాగే ఉన్నారని అన్నాను. ''నేను బ్రాడ్లీనే!'' అన్నారాయన. ఆయన కూడా ఐరిష్ జాతీయుడే. ఆయన కూడా ఐరిష్ ఇండిపెండెంట్ అధిపతుల మండలిలో సభ్యుడే. అప్పుడే ఆయనకి ఎక్స్‌ప్రెస్– హిందులో జరిగిన ఉదంతం చెప్పి, ఇందుకు ఆయనే ప్రేరణ అని చెప్పాను. ఆ మరునాడు నా వాక్ ది టాక్ కార్యక్రమంలో పాల్గొనడానికి అంగీకరించేశారు. ఆ సంభాషణకు టీఆర్‌పీ ప్రాధాన్యం లేకున్నా https://www.ndtv.com/video/shows/walk-the-talk/walk-the-talk-with-benjamin-bradlee-aired-april-2007-342429) గుర్తుంచుకోదగిన ముఖాముఖి.

వ్యాసకర్త దప్రింట్ చైర్మన్, ఎడిటర్–ఇన్–చీఫ్
Twitter@ShekarGupta

నిరసన వెనుక దాగిన సత్యం

ఈ నలుగురు న్యాయమూర్తులు.. ఎమర్జెన్సీ నాటి జడ్జీల్లా కాకుండా, తమ ఆత్మలను తాము అమ్మివేసిన ఆరోపణకు గురికావద్దని నిశ్చయించుకున్నారు. కానీ న్యాయవ్యవస్థ, రాజ్యాంగ క్రమం అనేవి జడ్జీలపైనే ఆధారపడి ఉండవు. అంతిమంగా అవి పౌరులందరి అప్రమత్తతపైనే ఆధారపడి ఉంటాయి.

విశ్లేషణ



యోగేంద్ర యాదవ్

సుప్రీంకోర్టుకు సంబంధించి ప్రస్తుతం నెలకొన్న సంక్షోభం అసలు సంక్షోభమే కాదన్న విషయంలో కాస్త స్పష్టత కలిగి ఉందాం. ఇది న్యాయస్థాన పరిధిని దాటి బట్టబయలైన ఉన్నత న్యాయమూర్తుల మధ్య వ్యక్తిగత పెనుగులాట కాదు. ఇది జడ్జి లోయా కేసును, అలాంటి మరి కొన్ని కేసులను ఎవరు విచారించాలన్న అంశానికి సంబంధించిన వివాదం కాదు. ఇది సుప్రీంకోర్టు రోస్టర్‌ని నిర్ణయించే అధికారం, విధి విధానాలకు చెందిన సాంకేతిక వివాదం కూడా కాదు. ఇది మన అత్యున్నత న్యాయస్థానాన్ని ఎత్తిచూపుతున్న తీవ్రమైన అవినీతి ఆరోపణ గురించిన సమస్య కూడా కాదు. వాస్తవానికి ఇది న్యాయవ్యవస్థ అంతర్గత వివాదానికి సంబంధించిన సమస్య కానే కాదు.

నిస్సందేహంగా ఇది ఈ సంక్షోభంలో అదృశ్యంగా ఉండి వెనుక నుంచి వ్యవహారం నడుపుతున్న ఒక పాత్రధారికి చెందిన సమస్య. అదెవరో కాదు మోదీ ప్రభుత్వమే. ఇది న్యాయవ్యవస్థకు, కార్యనిర్వాహక వర్గానికి మధ్య సంబంధాలకు చెందిన సమస్య. ఇది సుప్రీంకోర్టు బెంచ్‌ని ఫిక్స్ చేయడం ద్వారా తేలిగ్గా వంగిపోయే న్యాయవ్యవస్థను గుప్పిట్లో పెట్టుకునే ప్రభుత్వ ప్రయత్నానికి సంబంధించిన సమస్య. ఎమర్జెన్సీకి ముందు, నాటి ప్రధాని ఇందిరా గాంధీ అలా డిమాండ్ చేయటమే కాదు, ప్రభుత్వానికి మద్దతునిచ్చే తరహా న్యాయవ్యవస్థను దాదాపుగా సాధించుకున్నారు. ఇప్పుడు నరేంద్ర మోదీ ప్రభుత్వం కూడా రాజీపడిపోయిన న్యాయవ్యవస్థ ద్వారా ఇదే లక్ష్యాన్ని సాధించాలని ప్రయత్నిస్తోంది. నలుగురు న్యాయమూర్తుల నిరసన... ఈ ప్రాజెక్టులో మోదీ ప్రభుత్వం ఎదుర్కొంటున్న చివరి కీలకమైన ఆవరోధం కావచ్చు.

చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఏ పరిణామానికైనా తోడుగా వచ్చే పుకార్లకు మనం లోనుకాకుండా ఉందాం. జడ్జీలు వారి ఉద్దేశాల మధ్య సంబంధంపై మీడియా, న్యాయవాదులు తీవ్ర అంచనాలు కడుతుంటారు. నిజానికి ఏ మానవ కార్యాచరణ అయినా సరే.. అసూయ, అత్యాశ, అహంభావం అనే లక్షణాలకు దూరంగా ఉండదు. కానీ న్యాయవ్యవస్థ సమగ్రతకు ప్రతిరూపంగా పేరుపడిన నలుగురు న్యాయమూర్తులు కనీవినీ రీతిలో చేపట్టిన సామూహిక చర్య ఇలాంటి అల్పమైన అంశాలకు పరిమితమై ఉండదు. ఈ నలుగురిలో ఏ ఒక్కరూ దీనివల్ల లబ్ధి పొందకపోగా, తమ చర్యకు గానూ ప్రతిదాన్నీ నష్టపోవలసి ఉంటుంది. జస్టిస్ గొగోయ్ తదుపరి చీఫ్ జస్టిస్‌గా పదవిని చేపట్టే అవకాశం కోల్పోయే ప్రమాదముంది. ఇక మిగిలిన ముగ్గురు జడ్జీలు చాలా మంది రిటైర్డ్ జడ్జీలు చేజిక్కించుకునే పదవీ విరమణ అనంతర ప్రయోజనాలను కోల్పోవచ్చు కూడా. పైగా, వీరి ప్రెస్ కాన్ఫరెన్స్ భారీ కుట్ర ద్వారా పకడ్బందీగా కాకుండా అకస్మిక ఘటనగా పరిణమించింది. కాబట్టి వీరు తమ అంతరాత్మ ప్రబోధానుసారమే మాట్లాడారనే విషయాన్ని మనం నమ్మకుండా ఉండాల్సిన పనిలేదు. ఏ సందర్భంలోనైనా వారు రాజీపడాలనుకుని ఉంటే, రాజ్యాంగ బెంచ్ నుంచి వారిని మినహాయించే పనిని చీఫ్ జస్టిస్ తలపెట్టి ఉండకపోవచ్చు కూడా.

సుప్రీం జడ్జీలు తమ అసమ్మతి వ్యక్తం చేయడానికి ఇది సరైన మార్గమేనా అనే వివాదంలో మనం చిక్కుకోకుండా జాగ్రత్త పడదాం. నిజంగానే న్యాయమూర్తులు మీడియా ద్వారా కాకుండా, వారి తీర్పుల ద్వారానే మాట్లాడాలని అందరూ భావిస్తారు. కానీ మన జడ్జీలు ఈ సమస్య ప్రజల దృష్టికి తప్పక తీసుకుపోయి తీరవలసిన అంశంగా ఆలోచించారు. జాతి రుణాన్ని తీర్చుకుంటున్నామని చెప్పడం ద్వారా వారు దాన్నే సూచించి ఉంటారు. అయితే పథకం ప్రకారం అల్లిన కథలు, లీక్ చేసిన ఉత్తరాలు వంటి నిజాయితీ రహిత రూపంలో కాకుండా బహిరంగంగా ప్రజల ముందే తమ అభిప్రాయాన్ని వ్యక్తీకరించినందుకు వీరికి మనం నిజంగానే కృతజ్ఞత తెలపాలి.



ఈ సందర్భంగా సుప్రీంకోర్టు రోస్టర్‌ని ఎవరు, ఎలా నిర్ణయించాలి అనే సాంకేతిక వివాదానికి మనం పరిమితం కావద్దు. ప్రస్తుత ఏర్పాటు ప్రకారం ప్రధాన న్యాయమూర్తే రోస్టర్‌ని నిర్ణయిస్తారనడంలో వివాదమే లేదు. కానీ కోర్టులు ప్రతిరోజూ బడాబాబులకు చెబుతున్న– అవును, మీకు అధికారముంది, కానీ దాన్ని మీరు ఇష్టమొచ్చినట్లుగా ఉపయోగించకూడదు– అనే మాటలను చీఫ్ జస్టిస్ గుర్తుంచుకోవలసిన అవసరముంది. న్యాయవ్యవస్థకు కూడా కొన్ని విధి విధానాలు, సంప్రదాయాలు, ప్రమాణాలు ఉన్నాయి. తీవ్రమైన, సున్నితమైన అన్ని కేసులనూ సీనియర్ జడ్జీలకే ఇవ్వాలని ఎవరూ చెప్పడం లేదు. ఉన్న అభ్యంతరమల్లా ఏమిటంటే, కొందరు అగ్రశ్రేణి లేదా అనుకూలంగా ఉండని జడ్జీలను ప్రభుత్వ ప్రయోజనాలతో ముడిపడిన కేసులనుంచి పద్ధతి ప్రకారం దూరం పెట్టడం లేదా తొలగించడమే. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఆదేశాలమేరకు ఇద్దరు లేదా ముగ్గురితో కూడిన చిన్న బెంచ్‌లతో నడుస్తోంది. చీఫ్ జస్టిస్ చలాయిస్తున్న ఈ అధికారమే కేసును తేల్చేస్తుంది లేక అడ్డుకుంటుంది. అందుకే ఇప్పుడు అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం చీఫ్ జస్టిస్‌ను ప్రసన్నుడిని చేసుకోవాలని లేదా గట్టిగా నొక్కి పట్టుకోవాలని భావిస్తూండవచ్చు.

అందుచేత, జడ్జి లోయా కేసుకు మాత్రమే మన దృష్టిని పరిమితం చేయవద్దు. నిజంగానే ఇది చాలా కీలకమైన కేసు, దేశంలోనే రెండో అత్యంత శక్తిమంతుడైన వ్యక్తిని ఇది చిక్కుల్లో పెట్టగలదనడంలో సందేహం లేదు. ఇందుకు సంబంధించిన సాక్ష్యాధారం ప్రస్తుతానికి సందేహాస్పదంగా ఉంది. అది తన తార్కిక ముగింపునకు చేరుకోవాల్సి ఉంది. కానీ అసమ్మతి తెలుపుతున్న నలుగురు జడ్జీలు ఈ కేసునే కాక, ఇటీవలి గతానికి చెందిన ఇతర కేసులను కూడా ఎత్తి చూపుతున్నారు. ఈ ఏడాది తమ ముందుకు రానున్న కేసుల గురించి వారు ఆందోళన చెందుతున్నారు. సార్వత్రిక ఎన్నికలు జరగనున్న సందర్భంగా అయోధ్య వివాదంతో సహా కొన్ని కేసుల ఫలితాల మీద పాలకపార్టీ ఎన్నికల వ్యూహం ఆధారపడి ఉండబోతోంది. అందుకే మునుపెన్నటి కంటే కేంద్రప్రభుత్వానికి ఇప్పుడు స్నేహపూర్వకంగా ఉండే చీఫ్ జస్టిస్ కావాలి.

ఈ నలుగురు న్యాయమూర్తులు– జస్టిస్ చలమేశ్వర్, జస్టిస్ గోగోయ్, జస్టిస్ లోకుర్, జస్టిస్ మాథ్యూలు ఎమర్జెన్సీ నాటి జడ్జీలలా కాకుండా, తమ ఆత్మలను తాము అమ్మివేసిన ఆరోపణకు గురికావద్దని స్పష్టపర్చుకున్నారు. కానీ న్యాయవ్యవస్థ, రాజ్యాంగ క్రమం అనేవి కేవలం జడ్జీలపై ఆధారపడి ఉండవు. అంతిమంగా అవి పౌరులందరి అప్రమత్తతపైనే ఆధారపడి ఉంటాయి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం కోసం జరుగుతున్న ఈ సమరంలో ప్రజలు కూడా తమ వంతు సన్నాహకాలకు సిద్ధంగా ఉండేలా చేయాలి.

వ్యాసకర్త స్వరాజ్ అభియాన్, జైకిసాన్ సంస్థల్లో సభ్యులు
మొబైల్ : 98688 88986

గొంగళి అక్కడే ఉంది

పోలవరం, క్యాపిటల్, ప్యాకేజీ యవ్వారం, ఇతరములు అన్నీ వేసిన చోటే ఉన్నాయన్నది నిజం. భేటీలో ఇద్దరికీ శృతి కలవలేదన్నది నిజం. పారదర్శకత లేకపోతే ఇంతే.



శ్రీరమణ

''పారదర్శకత''– అది కదా మన నినాదం. పారదర్శకత అంటే స్పష్టంగా కనిపించడం, స్పష్టంగా వినిపించడం. ఇంకా చెప్పిందే చేస్తూ ఉండటం, చేసిందే చెప్తూ ఉండటం. ఆ మధ్య ఇవాంక భాగ్యనగరానికి వచ్చినప్పుడు అంతా క్లియర్‌గా ఉంది. ఆఖరికి మోదీ ఇచ్చిన విందులో వడ్డించిన వెయ్యిన్నొక్క చిత్రాలున్నాయి, భోజ్యాలు, భక్ష్యాలు, చోష్యాలు, లేహ్యాలు చక్కగా జనప్రజకు కళ్లకు కట్టించారు. మొన్న మనక్కావలసిన ఓ విదేశీ ప్రముఖుడు వచ్చినప్పుడు, మోదీ రాచరికం పక్కనపెట్టి రాజమర్యాదలు చేశారు. ఆలింగనంతో ఆహ్వానం పలికి దేశమంతా తిప్పి చూపించారు. కనులారా చూసి మురిసిపోయాం. మొన్న కనుమ పండుగ రోజు సుప్రీం తెలుగు న్యాయమూర్తి సహపాటిలందరికీ అద్భుతమైన విందు ఇచ్చారు. నేటివిటీని ట్రాన్స్‌పరెన్సీతో రంగరించారు. సొంతూరు నుంచి జున్నుపాలు, నేతి అరిశెలు విమానంలో తెప్పించారు. అందరూ ఇష్టంగా తిన్నారని సమాచారం.

ఇవన్నీ ఇంత పారదర్శకంగా ఉండగా– మొన్నామధ్య మన ముఖ్యమంత్రి మన ప్రధానమంత్రిని మన కాపిటల్‌లో భేటీ అయినపుడు ఏ మాత్రం సడీ చప్పుడూ లేదు. ఒక్క సంగతి బయటకు రాలేదు. అసలు ప్రధానితో సమాగమ సమయం దొరకడమే విశేషమన్నట్టు పత్రికల్లో ముందస్తు వార్తలొచ్చాయ్. అత్యంత ఆత్మీయమైన మిత్ర పక్షం నేతతో ప్రధాని అమావాస్యకి పున్నమికి కలుసుకోవచ్చు. హాయిగా మనసు విప్పి ఇష్టా గోష్ఠి, కష్టా గోష్ఠి సాగించవచ్చు. ఎక్కడో కొంచెం సత్సంబంధాలు బీటవారినట్టు నిత్య సందేహాలకు సందేహంగా ఉంది. రాక రాక వచ్చావు రెండ్రోజులు నా నివాసంలో ఉండాల్సిందేనని ప్రధాని బలవంతం చేసినట్టు లేదు. అంతా కలిసి నలభై నిమిషాల్లో 'భేటీ' ముగించేశారు. ఇందులో శాలువా కప్పడం, పూలగుచ్ఛ ప్రదానం, గొంతులు సరిచేసుకోవడం, తొలి పలుకులు అయ్యేసరికి పది నిమిషాలు గోవిందా. ఇక మిగిలిన ముప్ఫై నిమిషాల్లో రాష్ట్ర ఆర్థిక, రాజకీయ, సాంఘిక, విద్య, జల, పారిశుధ్యాది సమస్యల మీద రెండేళ్లుగా పేరుకుపోయిన సంగతుల్ని చంద్రబాబు టెలిగ్రాం భాషలో చెప్పినా వ్యవధి చాలదు. అసలు విషయాలు బయటకు రాకుండా సుహృద్భావ వాతావరణంలో భేటీ జరిగిందనీ, ప్రధాని సానుకూలంగా స్పందించారనీ తెలుగు తమ్ముళ్లు చెప్పుకున్నారు. అసలు సానుకూల స్పందనకీ, సుహృద్భావ వాతావరణానికీ అధికారిక అర్థాలు, నిర్వచనాలు తేల్చి చెప్పాలని ప్రజల పక్షాన కోరుతున్నా. బయటకు వచ్చాక ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఆచితూచి (దీనిక్కూడా అఫీషియల్ మీనింగ్ కావాలి) మాట్లాడారు. ప్యాకేజీ వ్యవహారంలో అవసరమైతే న్యాయ స్థానాన్ని ఆశ్ర యిస్తామన్నారు.

అక్షర తూణీరం



అక్కడ తేలిపోయింది కథ. గుట్టు విప్పకపోయేసరికి రకరకాల కబుర్లు నమ్మకంగా వినవస్తున్నాయి. నేతలిద్దరూ అనేక విషయాలమీద మాటలతో షటిల్ ఆడుకున్నారని కొందరు, ఎన్నికల పొత్తు విషయంలో ఇద్దరూ తలలు పట్టు కుని మౌనంగా చర్చించారని ఇంకొందరు చూసినట్టే చెబుతున్నారు. ఇచ్చిన సొమ్ముకి లెక్కలు సరిచూడమన్నారనీ, అజ్ఞాతవాసిని తనకు వదిలేస్తే తను హ్యాండిల్ చేసుకుంటానన్నారనీ కొన్ని కథనాలు వినవస్తున్నాయ్. పోలవరం, క్యాపిటల్, ప్యాకేజీ యవ్వారం, ఇతరములు అన్నీ వేసిన చోటే ఉన్నాయన్నది నిజం. భేటీలో ఇద్దరికీ శృతి కలవలేదన్నది నిజం. ట్రిబుల్ తలాక్ బిల్లుపై, టీడీపీ శీతకన్ను వేయడంతో, మోదీ రామబాణం సంధించారనీ అంటున్నారు. పారదర్శకత లేకపోతే ఇలాగే ఉంటుంది.

(వ్యాసకర్త ప్రముఖ కథకుడు)



Real brilliance.

INSPIRON 7000 LAPTOP

The visually stunning Inspiron 7000 laptop features a sweeping thin-bezel screen. With 8th Gen Intel® Core™ i7 processor and Full HD IPS display, you'll be drawn into a world of breathtaking views.

Additional 2 years warranty upgrade offers available#.

Visit dell.co.in/newinspiron to know more.	Easy financing with 0% interest#.	Dell Inspiron PC's range starting from Rs. 23390.00**.

Powered by 8th Gen Intel® Core™ i7 processor.

Toll-free: 1800 3070 4014 | Mon-Fri 9am - 6pm

To locate your nearest Dell store, SMS Dell near <your location> to 90084 90084.

Dell Express Ship Affiliate: www.compuindia.com

Dell Exclusive Stores: Hyderabad Himayat Nagar 7331134963, Banjara Hills 9849160216,040-66562879, Parklane,CTC opp Modi Pearls 9248091703, Kukatpalli JNTU 9246822838, Khairtabad 700000490, Ameerpet 9030959030, Parklane,CTC ,Opp Golden Dragon restaurent 9966934563, Attapur near pillar no143 9030007761, Malakpet 8019999284, Dilsukh Nagar 9248091729, Mehadipatnam 9908578351, Nallakunta 8801381886, Shaikpet 8686076368,LB nagar 9849160216.

Available at: Ameerpet Compage Computers 8885565107, VSL Computers9885526346, Alpha Computers 9885659589, Hari Shri computers 8008110333, Dotcom 9866644463, CTC Arun Computers 9246548162, Computer Bazaar 9248091745, Shwetha Computer Bazar 9032587096, Lath Computers 9949467676, Kopal Computers 66382266, PL Computers 66382400, Obel 9848921902, Ganapathi marketing 66383137, Systron Systems 9705934548,Vandana Computers 9989636047, Prime Distibutors 9494929363, Computer world9849000376, Dell inoftech 9849555605, Supreme Infotech 9849555605, S.V. Electronics 9394710262, Shweta Computers & Peripherals 9248091728, Vishal Peripherals 66140470, Virtual Computers 9849002300, Kukatpally Prodigy Computers 9246822838, DILSHUKHNAGAR Compage Computers 9849160216, Zaheerabad Shree Ganesh Computers 9849055545.

Available in Select croma & Reliance digital stores

For Dealer enquiry please contact: Pathan_Afsar@Dell.com or call 8106610001

8th Gen Intel® Core™ processors: Designed for what's coming next

#Offer valid till 31st January 2018. **Featured price is excludes of taxes with validity till 31st January 2018. *Subject to T&Cs. For more details, see http://www.dell.co.in/tnc. **Mistakes:** While all efforts are made to check pricing and other errors, inadvertent errors do occur from time to time and Dell reserves the right to decline orders arising from such errors. **More information:** Go to http://www.dell.co.in/details. **Trademarks:** Dell and Inspiron are trademarks of Dell Inc. Ultrabook, Celeron, Celeron Inside, Core Inside, Intel, Intel Logo, Intel Atom, Intel Atom Inside, Intel Core, Intel Inside, Intel Inside Logo, Intel vPro, Itanium, Itanium Inside, Pentium, Pentium Inside, vPro Inside, Xeon, Xeon Phi, and Xeon Inside are trademarks of Intel Corporation or its subsidiaries in the U.S. and/or other countries. Microsoft and Windows are trademarks of the Microsoft group of companies Inc. All other trademarks are the property of their respective owners.

✦ ఎవరి లెక్క వారిదే!

కృష్ణా జలాల వినియోగంపై ఏపీ, తెలంగాణ, బోర్డు లెక్కల్లో తేడాలు

సాక్షి, హైదరాబాద్: కృష్ణా బేసిన్ ప్రాజెక్టుల కింద నీటి వినియోగంపై ఎవరి లెక్కలు వారివే అన్న చందంగా ఉన్నాయి. నీటి వినియోగంపై ఎప్పటికప్పుడు సంయుక్తంగా ప్రకటన విడుదల చేస్తున్నా, లెక్కల్లో మాత్రం తేడాలుంటున్నాయి. తాజా లెక్కల్లోనూ ఇలాంటి తేడాలే కనిపించాయి. కృష్ణా బేసిన్‌లో ప్రస్తుతం 354.96 టీఎంసీల వినియోగాన్ని తెలంగాణ చూపితే, 357.06 టీఎంసీల వినియోగం జరిగిందని ఏపీ చెబుతోంది. ఈ రెంటికీ విరుద్ధంగా 354.51 టీఎంసీల వినియోగం జరిగిందని బోర్డు లెక్కేసింది. పోతిరెడ్డిపాడు కింద తెలంగాణ, బోర్డు లెక్కలు దగ్గరగా ఉన్నా, ఏపీ చెప్పిన లెక్కలతో బోర్డు లెక్కలను సరిపోలిస్తే 1.73 టీఎంసీల మేర ఏపీ అధికంగా వినియోగించినట్లు తెలుస్తోంది. మరోవైపు జూరాల పరిధిలో తెలంగాణ వినియోగం 25.81 టీఎంసీలుగా ఉండగా బోర్డు ఇదే విషయాన్ని చెబుతుండగా, ఏపీ మాత్రం 27.53 టీఎంసీల మేర వినియోగం జరిగినట్లుగా తెలిపింది. ఇక్కడ కూడా 1.72 టీఎంసీల మేర తేడా వస్తోంది. నాగార్జునసాగర్ ఎడమ కాల్వ పరిధిలో బోర్డు, తెలంగాణ 8.33 టీఎంసీల మేర వినియోగాన్ని చూపగా, ఏపీ మాత్రం 2.96 టీఎంసీల తేడాతో 5.37 టీఎంసీల వినియోగాన్ని చూపింది. నీటి వినియోగంలోని తేడాలపై కృష్ణాబోర్డు శుక్రవారం ఇరు రాష్ట్రాల దృష్టికి తీసుకొచ్చింది. సాగర్ ఎడమ కాల్వ కింద సరఫరా, ఆవిరి నష్టాలు, మొత్తంగా కేటాయించిన నీటిలో 20 శాతం సరఫరా నష్టాల కింద చూడాలన్న అంశంపై వివిధ కమిటీలు తమ నివేదికలు సమర్పిస్తే తేడాలను సరిదిద్దుకోవచ్చని బోర్డు అభిప్రాయపడింది.

✦ తెలంగాణ అభివృద్ధిలో కేసీఆర్ పాత్ర ఏమిటి?



సీపీఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి

సాక్షి, హైదరాబాద్: ఏపీ నుంచి విడిపోయి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక అభివృద్ధి జరిగిందని సీఎం కేసీఆర్ చెబుతున్నారని, ఈ అభివృద్ధిలో ఆయన తన పాత్ర ఏంటో చెప్పాలని సీపీఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సగటు ఆదాయం పెరిగిందన్న మాటల్లో వాస్తవం ఉంటే అది ప్రజలకు పంచుతారా అని ప్రశ్నించారు. మఖ్దూం భవన్‌లో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్ చుట్టుపక్కలున్న నాలుగు జిల్లాల్లో మాత్రమే అభివృద్ధి జరిగితే సరిపోదని, మిగిలిన జిల్లాల్లోనూ జరగాలని, అప్పుడే అభివృద్ధి అయినట్టని అన్నారు. ఈ నెల 8, 9, 10 తేదీల్లో జాతీయ సమితి సమావేశమై రాజకీయ తీర్మానాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా ఉన్న సెక్యులర్ శక్తులను ఏకం చేస్తామని తెలిపారు. బీజేపీ వ్యతిరేక శక్తులు, విభిన్న శక్తులను కూడగట్టుకొని ఎన్డీయే సాగిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను అడ్డుకుంటామని వివరించారు. రాజ్యాంగాన్ని కూడా మార్చేస్తామంటున్న బీజేపీ ప్రయత్నాలను అడ్డుకోవాలన్నారు. గుజరాత్ ఎమ్మెల్యే జిగ్నేష్ మేవానిని సమర్థిస్తామని, మేవాని కూటమికి తమ మద్దతు ఉంటుందన్నారు. జడ్జీలను నియమించే అధికారం ప్రధానికివ్వాలన్న కుట్ర ఎన్డీయే అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ మొదలైందన్నారు.

✦ గ్రామాల్లో దంత వైద్య శిబిరాలు

వైద్య మంత్రి లక్ష్మారెడ్డి



సాక్షి, హైదరాబాద్: ఆరోగ్య తెలంగాణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని వైద్య, ఆరోగ్య మంత్రి సి.లక్ష్మారెడ్డి అన్నారు. వైద్యాన్ని మారుమూల గ్రామాలకే కాదు, సామాన్య ప్రజల చెంతకూ తీసుకెళుతున్నామని చెప్పారు. ఉస్మానియా మెడికల్ కాలేజీ పరిధిలోని డెంటల్ కాలేజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ డెంటల్ హాస్పిటల్‌ను లక్ష్మారెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభించారు. వాహనం లోపలి సదుపాయాలను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లా డారు. 'మొబైల్ డెంటల్ హాస్పిటల్ వాహనాన్ని మారుమూల గ్రామాలకు పంపి దంత వైద్య శిబిరాలు నిర్వహిస్తాం. వాహనంలో ఏసీతో పాటు రెండు ఆపరేషన్ థియేటర్లు ఉన్నాయి. దంత సమస్యలను పరీక్షించి, ఎక్స్ రే తీసి అవసరమైన చికిత్స అందించవచ్చు. ఇద్దరు వైద్యులు, సిబ్బంది, పరికరాలు, మందులు వాహనంలోనే ఉంటాయి. దేశంలో ఎక్కడా లేనివిధంగా మొబైల్ వాహనాలను, బైక్ అంబులెన్స్ లను, రెక్కల వాహనాలను, టీకా బండ్లను ప్రారంభించాం. వచ్చే బడ్జెట్‌లోనూ వైద్య శాఖకు మరిన్ని నిధులు ఇవ్వడానికి సీఎం కేసీఆర్ అంగీకరించారు' అని చెప్పారు.

✦ రైల్వే లైన్‌పై సీఎం నిర్లక్ష్యం: నంది ఎల్లయ్య



సాక్షి, హైదరాబాద్: నాగర్‌కర్నూల్‌కు రైల్వే లైన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఎంపీ నంది ఎల్లయ్య విమర్శించారు. ఈ లైన్ కోసం 2016లోనే రైల్వే శాఖ బడ్జెట్ మంజూరు చేసిందని గుర్తుచేశారు. శుక్రవారం ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడారు. రైల్వే శాఖ నుంచి ఈ ప్రాజెక్టు అనుమతి కోసం చాలా కష్టపడ్డామన్నారు. కేంద్రం నుంచి అనుమతి లభించి రెండేళ్లయినా, రాష్ట్ర ప్రభుత్వ వాటా విడుదల విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. దీనికోసం ఇప్పటికే సీఎంకు 8 లేఖలు రాసినట్టుగా వెల్లడించారు.

✦ రాజకీయ లబ్ధికే పంచాయతీరాజ్ చట్టం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు గట్టు శ్రీకాంత్ రెడ్డి



సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచీ సీఎం కేసీఆర్ తీసుకున్న అనేక నిర్ణయాలను ఉన్నత న్యాయస్థానాలు తప్పుపడుతూనే వస్తున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు గట్టు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన సాక్షితో మాట్లాడుతూ.. టీఆర్ఎస్ సర్కారు అధికారాన్ని అడ్డం పెట్టుకొని, రాజకీయ లబ్ధి కోసం నూతన పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకొస్తుందన్నారు. దీన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కేసీఆర్ ఎన్నికల సందర్భంగా అనేక సభల్లో తండాలను, గూడేలను పంచాయతీలుగా మారుస్తానని ప్రగల్భాలు పలికారన్నారు. కానీ ఇప్పుడు మాత్రం ఆ హామీని మరచి ప్రజల దృష్టిని మరల్చటానికి పంచాయతీ ఎన్నికలను ఫిబ్రవరిలో నిర్వహించాలని హడావుడి చేస్తున్నారని తెలిపారు. కొత్త చట్టంతో సర్పంచ్‌ను పరోక్షంగా ఎన్నుకోవాలనుకోవడం క్యాంపు రాజకీయాలకు, ధన రాజకీయాలకు తెర లేపటమే అవుతుందన్నారు. సర్పంచ్‌ను ప్రత్యక్షంగా ఎన్నుకుంటేనే బాగుంటుందన్నారు. అదేవిధంగా పంచాయతీల్లో కో–ఆప్షన్ సభ్యులను నియమించవద్దని, ఒకవేళ నియమిస్తే వారికి ఓటు హక్కు కల్పించవద్దని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సూచిస్తోందని గట్టు తెలిపారు.

✦ రాష్ట్రాల మధ్య చిచ్చు పెడతారా?

కాంగ్రెస్ నేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ, ఏపీల మధ్య చిచ్చుపెట్టేలా నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు రాజీవ్‌కుమార్ వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ నేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లోని ఆంధ్రా వాళ్లు ఏపీలోనే పన్నులు చెల్లిస్తే అక్కడి ఆర్థిక పరిస్థితి బాగుపడుతుందంటూ రాజీవ్ వ్యాఖ్యానించడం సరికాదన్నారు. రాజీవ్ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌ను మొత్తం సీఎం కేసీఆర్ అభివృద్ధి చేసినట్టుగా చెప్పుకోవడం బాధాకరమన్నారు. ఇక్కడ కేసీఆర్, అక్కడ చంద్రబాబు ఎవరికి వారు సొంత డబ్బా కొట్టుకుంటున్నారని విమర్శించారు.

✦ అవినీతి లేకుంటే లోక్‌పాల్ బిల్లు తెస్తారా?



పీసీసీ ప్రధాన కార్యదర్శి దాసోజు శ్రవణ్

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో అవినీతి లేదని చెబుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్, అదే నిజమైతే కర్ణాటక తరహాలో రాష్ట్రంలో లోక్‌పాల్ బిల్లును తీసుకురాగలరా అని పీసీసీ ప్రధాన కార్యదర్శి దాసోజు శ్రవణ్ సవాల్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో నీతివంతమైన పాలన అందిస్తున్నామని చెప్పుకుంటున్న సీఎం కేసీఆర్, పచ్చి అబద్ధాలు, అవాస్తవాలను ప్రచారం చేసుకుంటూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. తమ అవినీతిని, అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రశ్నించే గొంతుకలను నొక్కుతున్నారని ఆరోపించారు. ధర్నా చౌక్ లేకుండా చేయడమేకాక, ప్రజాస్వామిక నిరసనలకు అవకాశం లేకుండా నియంతృత్వ ధోరణిని కనబరుస్తున్నారని అన్నారు. తెలంగాణ ఏర్పాటయ్యే నాటికి రూ.60 వేల కోట్ల అప్పులుంటే గడిచిన మూడేళ్లలోనే రూ.90 వేల కోట్లు అప్పు చేశారన్నారు. తెలుగుతల్లి లేదని చెప్పిన కేసీఆర్, అదే తెలుగు భాష కోసం రూ.200 కోట్లు ఎందుకు ఖర్చు పెట్టారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణలో ఉంటున్న సీమాంధ్ర పెట్టుబడిదారులకు సన్మానాలు చేస్తున్నారని విమర్శించారు. అలాగే ఉద్యమ కాలంలో కబ్జాకోరులుగా ఉన్న సినిమా నిర్మాతలు, నటులు తెలంగాణ రాష్ట్రంలో సన్మానాలు చేయించుకుంటున్నారని అన్నారు.

1,200 ఏళ్ల కిందటే.. మందుల్లో పాదరసం!

వినియోగించిన సిద్ధ నాగార్జునుడు

- పాలమూరులో వెలుగుచూసిన పరిశోధనశాల
- వెయ్యేళ్లకు పూర్వమే శస్త్రచికిత్సలు
- 800 ఏళ్ల కిందటే ప్రత్యేక ప్రసూతి ఆసుపత్రి
- మన శాసనాలు చెబుతున్న ఘనతలెన్నో
- అంతర్జాతీయ పురావస్తు సదస్సులో వెల్లడి







డాక్టర్ ప్రసాద్



డాక్టర్ రాజారెడ్డి

సాక్షి, హైదరాబాద్

మందుల్లో పాదరసాన్ని వినియోగించడం ఇప్పుడు ఆశ్చర్యం కాకపోవచ్చు.. కానీ 1,200 ఏళ్ల కిందటే ఈ ప్రక్రియ జరిగితే!!! ఆకు పసర్లు, మూలికలే మందులుగా ఉండే కాలంలో ఇంత పరిజ్ఞానం ఎలా సాధ్యమని ఆశ్చర్యపోతాం. కానీ 9వ శతాబ్దంలోనే సిద్ధ నాగార్జునుడు అనే వైద్య ప్రముఖుడు దీన్ని ఆచరించి చూపాడు. ఇది ఎక్కడో కాదు.. తెలంగాణ గడ్డమీదే. మహబూబ్‌నగర్ జిల్లా ఏలేశ్వరంలో జరిపిన తవ్వకాల్లో ఆయన వినియోగించిన పరిశోధనశాల వెలుగు చూసింది. అప్పట్లో ఆయన రాసిన రసేంద్ర మంగళం గ్రంథాన్ని ఉటంకిస్తూ పద్మనాయకుల హయాంలో రాసిన తాళపత్ర గ్రంథాల్లో ఈ విషయం వెల్లడైంది. ఇలా ఇదొక్కటే కాదు ప్రపంచానికి తొలి శాస్త్రీయ వైద్యాన్ని అందించిన ఆయుర్వేదంలో ఇలాంటి అద్భుతాలెన్నో. ఇవన్నీ పుక్కిటి పురాణాలుగా కొట్టేసే విషయాలు కాదు. ఆధారాలతో సహా ఉన్నాయన్న సంగతి అంతర్జాతీయ పురావస్తు సదస్సులో ప్రధానాకర్షణగా నిలిచింది. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శుక్రవారం ప్రారంభమైన అంతర్జాతీయ సదస్సులో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్‌లో సహాయ సంచాలకులు డాక్టర్ గోలి పెంచల ప్రసాద్ తన పరిశోధనల వివరాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు, చరిత్రకారులు డాక్టర్ రాజారెడ్డి దీనికి అనుబంధంగా పలు విషయాలను వెల్లడించారు. వివరాలు వారి మాటల్లోనే..

అగ్గలాంగే గగ్గలమ్

''నేను చికిత్స చేసే క్రమంలో మందులతో జబ్బును తగ్గించేందుకు ప్రయత్నిస్తా. అవసరమైతే శస్త్రచికిత్స చేస్తా''11వ శతాబ్దంలో చాళుక్యుల హయాంలో ప్రముఖ వైద్యుడిగా వెలుగొందిన అగ్గలయ్య మాట ఇది. ఈయన ఫిజీషియన్‌గా, సర్జన్‌గా అప్పట్లో వెలుగొందారు. ఏ వైద్యుడూ నయం చేయలేని జబ్బు మాయం చేస్తాడన్నది అప్పట్లో ఆయన ఘనతను చెప్పుకొనేవారట. 'అగ్గలాంగే గగ్గలమ్' అంటూ ఆయనను పిలిచేవారు. ఈయన తొలుత ఓ గ్రామ పెద్దగా 'గౌండ్'హోదాను, ఆ తర్వాత సామంత రాజు హోదాను దక్కించుకున్నారు. ఈ విషయాలు సైదాపూర్‌లో వెలుగుచూసిన ఓ శాసనం వెల్లడిస్తోంది. ఆయన 'వైద్య రత్నాకర ప్రాణాచార్య' బిరుదు కూడా అందుకున్నారు. నాటి ఓ జైన ఆలయానికి వైద్య రత్నాకర జినాలయం అనే పేరు పెట్టారు. ఆయన పేరుతో స్తూపంపై నాటి రాజు జయసింహ–2 శాసనమే చెక్కించారు.

జ్వరాలయం.. ఓ మెడికల్ కాలేజీ

ఒకటి, రెండు శతాబ్దాల్లో నాగార్జున కొండ వద్ద విహారే ముఖ్య జ్వరాలయం కొనసాగింది. ఇది నాటి మెడికల్ కళాశాల. అందులో జ్వరాలకు ప్రత్యేక విభాగం ఉండేది. 1920లో జరిగిన తవ్వకాల్లో వెలుగుచూసిన శాసనం దీన్ని పేర్కొంటోంది. 2, 3 శతాబ్దాల్లో సూర్యాపేట జిల్లా ఫణిగిరిలో కూడా ఇలాంటి అంశమే వెలుగుచూసింది. అక్కడ నిలబెట్టిన ధర్మ చక్రం ఓ వైద్యుడికి ఉన్న ప్రాధాన్యాన్ని తెలుపుతోంది. అత్యంత ఉన్నత స్థానంలో ఉన్నవారే ఆ స్థూపాన్ని నిలపాల్సి ఉంటుంది. నాటి రాజు ధేమసేన ఆస్థాన వైద్యుడుగా కొనసాగుతున్న రాజవైద్యుడితో దాన్ని నిలబెట్టించారు. నల్లగొండ జిల్లా రామన్నపేట సమీపంలోని తుమ్మలగూడెంలో లభించిన శాసనంలో విష్ణుకుండినులు–5కు చెందిన గోవిందవర్మన్ నాటి వైద్య అవసరాలకు మందుల కొనుగోలుకు గ్రాంటు విడుదల చేసిన అంశం చెక్కి ఉంది.

అశోకుడి కాలంలో జంతువులకూ వైద్యం

12వ శతాబ్దంలో నాటి వైద్యుడు మేడవారి పేదలకు ఉచిత వైద్య సేవలు అందించినందుకు పరహిత బిరుదు పొందినట్టు శాసనంలో ఉంది. ఉచిత వైద్యం అందించిన వారికి భూమిని కూడా అందించినట్టు శాసనంలో పేర్కొన్నారు. 800 ఏళ్ల కిందట చోళ రాజు వీర రాజేంద్ర–2 ప్రజల వైద్య అవసరాల కోసం 15 పడకల ప్రసూతి ఆసుపత్రిని నిర్మించి అందులో ఒక ఫిజీషియన్, ఒక సర్జన్, చాలినంత మంది సిబ్బందిని వినియోగించినట్టు తిరుమక్కదల్ శాసనం వెల్లడిస్తోంది. ఇక అశోకుడి కాలంలో మనుషులకే కాకుండా జంతువులకు కూడా వైద్యం చేయించేందుకు ఏర్పాట్లు చేసినట్టు చారిత్రక ఆధారాలు వెల్లడిస్తున్నాయి.

వచ్చే నెల 28లోగా పరిష్కరించండి

- ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులపై అధికారులకు సర్కారు ఆదేశం
- మళ్లీ గడువు పొడిగింపు ఉండదని స్పష్టీకరణ



సాక్షి, హైదరాబాద్: లే అవుట్ రెగ్యులేషన్ పథకం (ఎల్‌ఆర్‌ఎస్) కింద వచ్చిన దరఖాస్తులన్నింటినీ వచ్చే నెల 28వ తేదీలోగా పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు గడువు విధించింది. ఆ తర్వాత మళ్లీ గడువు పొడిగింపు ఉండదని స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి అరవింద్ కుమార్ ఉత్త ర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను తప్పనిసరిగా అమలు చేయాలని జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, కుడా, డీటీసీపీతోపాటు రాష్ట్రం లోని అన్ని పురపాలక సంస్థల కమిషనర్లను ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలనలో జరుగుతున్న జాప్యం కారణంగా పెద్ద సంఖ్యలో దరఖాస్తులు అపరిష్కృతంగా ఉండటంపై ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. దరఖాస్తుల పరిశీలన, తనిఖీలకు అధికారులు చాలా సమయాన్ని తీసుకుంటుండడం, అసంపూర్తి దరఖాస్తుల పరిష్కారానికి కావాల్సిన సమాచారాన్ని ఒకేసారి కోరకపోవడం, భూ యాజమాన్య హక్కుల నిర్ధారణ కోసం జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ అధికారులు నిర్దేశిత గడువును పాటించకపోవడంతో జాప్యం జరుగుతోందని ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఈ ఆదేశాలను అమలు చేయాలని కోరింది.

- ❖ పెండింగ్ దరఖాస్తుల పరిశీలన, తనిఖీలను వచ్చే 15 రోజుల్లో పూర్తి చేయాలి.
- ❖ హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ ల్యాండ్ విభాగం అధికారులు తమ వద్దకు దరఖాస్తులు వచ్చిన 10 రోజుల్లో భూయాజమాన్య హక్కుల నిర్ధారణ ప్రక్రియ పూర్తి చేయాలి. దరఖాస్తుదారుల నుంచి అదనపు సమాచారం అవసరమైతే ఈ గడువులోపే తెప్పించుకుని పరిష్కరించాలి.
- ❖ అనర్హులైన దరఖాస్తుదారులకు తిరస్కృతి లేఖలు, ఫీజులను తెలిపే లేఖలను ఫిబ్రవరి 2లోగా జారీ చేయాలి. దరఖాస్తుదారులు మిగులు ఫీజుల చెల్లింపు, లేదా అదనపు సమాచారం అందించేందుకు 15 రోజుల సమయం కేటాయించాలి.
- ❖ బ్యాలెన్స్ ఫీజులు/ డాక్యుమెంట్లను అందించిన వారి దరఖాస్తులను ఫిబ్రవరి 28 లోగా ఆమోదించాలి. 15 రోజుల్లో బ్యాలెన్స్ ఫీజు/డాక్యుమెంట్లు అందించని వారి దరఖాస్తులను తిరస్కరించాలి.

ఫణిగిరి శిల్పాలు.. పట్టించుకోరేమి?


అద్భుత శిల్పరాజాలు దుమ్ముకొట్టుకుపోవాలా?

- మన శిల్పాలే ఇలా ఉంటే 'లండన్'ను ఏమడుగుతాం?
- అంతర్జాతీయ సదస్సులో ఓ పరిశోధకుడి ప్రశ్న

"ప్రపంచాన్నే మెప్పించే అద్భుత శిల్పాలను మనం గౌరవించుకోలేకపోతున్నప్పుడు లండన్ మ్యూజియంలో విరాజిల్లుతున్న అమరావతి శిల్పాలను వెనక్కు ఇవ్వమని ఎలా అడగగలం?"

..ఓ పరిశోధకుడు సంధించిన ప్రశ్న ఇది! దీనికి ప్రభుత్వం, అధికారుల వద్ద సమాధానం ఉందా? ఫణిగిరిలో ఓ చీకటి గదిలో దుమ్ముకొట్టుకుపోతున్న ఫణిగిరి బౌద్ధారామం శిల్పరాజాలను చూస్తే లేదనే సమాధానం వస్తుంది.

– సాక్షి, హైదరాబాద్



ఇది బుద్ధుడి జీవితంలో అత్యంత ముఖ్య ఘట్టాలను సూక్ష్మంగా విశదీకరించిన అద్భుత శిల్పం. ప్రస్తుతం అంతర్జాతీయ ప్రదర్శనలో భాగంగా ముంబయిలోని ఛత్రపతి శివాజీ మ్యూజియంలో సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. త్వరలో ఇది లండన్ మ్యూజియంలోనూ ఠీవీగా నిలవబోతోంది. ఈ శిల్పం సూర్యాపేట జిల్లా ఫణిగిరిలో జరిగిన తవ్వకాల్లో వెలుగుచూసింది. అప్పట్లో దీంతోపాటు ఇంతకంటే ఘనమైన మరెన్నో శిల్పరాజాలు బయల్పడ్డాయి. కానీ ప్రసుతం అవన్నీ ఫణిగిరిలో ఓ చీకటి గదిలో దుమ్ము కొట్టుకుపోతున్నాయి. ఇదే విష యమై శుక్రవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో ప్రారంభమైన రెండ్రోజుల అంతర్జాతీయ పురావస్తు సదస్సులో నమన్ పి.అహూజా అనే పరిశోధకుడు ఆలోచింపచేసే చర్చకు తెరతీశారు. 'కిరీటంలో కలికితురాయి–ఫణిగిరి'పేరుతో పరిశోధన పత్రాన్ని సమర్పించిన ఆయన.. ఫణిగిరి శిల్పాల గొప్పదనాన్ని వివరించారు. బుద్ధుడిగా మారిన యువరాజు.. తలపై ఉన్న పగిడీ తొలగించి, కరవాలంతో స్వయంగా జుత్తు కోసేసి జ్ఞానబోధకు బయ ల్దేరిన తీరును కళ్లకు గట్టిన ఆ శిల్పాలు గొప్ప మ్యూజియంలో ఉండాలని ఆకాంక్షించారు. అంతెత్తు గుట్టపై బౌద్ధ స్తూపం ఉన్న తీరు స్థానికంగా మరెక్కడా కనిపించదన్నారు. ఒకదాన్ని మించింది మరొకటిగా ఉన్న శిల్పాలు ప్రదర్శనకు నోచుకోనప్పుడు లండన్ మ్యూజియంలో అమరావతి బౌద్ధ శిల్పాలు చిక్కుకుపోయాయని బాధపడటంలో అర్థమే లేదన్నారు. ఈ సదస్సులో డాక్టర్ పరుల్ పాండ్యధర్, డాక్టర్ కావూరి శ్రీనివాస్, ప్రొఫెసర్ ఆర్.లక్ష్మీరెడ్డి, ఎస్.ఉదయ్‌భాను తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా కాకతీయ హెరిటేజ్ ట్రస్టు పునర్ముద్రణ 'కాకతీయ డైనాస్టీ' పుస్తకం సహా రెంటినీ ఆవిష్కరించారు. నర్మెట్ట, పాల్మాకుల తవ్వకాల్లో బయల్పడిన వస్తువులు, నాణేలు, శాసనాల ప్రతుల ప్రదర్శన ఆకట్టుకుంది.

న్యూయార్క్ ప్రొఫెసర్ ఆసక్తి

అమెరికాలోని న్యూయార్క్ మెట్రోపాలిటన్ మ్యూజియం ఆఫ్ ఆర్ట్ ప్రొఫెసర్ జాన్ గై చూపిన ఆసక్తి సదస్సులో పలువురిని ఆకట్టుకుంది. బౌద్ధంపై పరిశోధనలో భాగంగా ఆయన సూర్యాపేట జిల్లా ఫణిగిరి గురించి తెలుసుకున్నారు. మూడేళ్ల క్రితం ఫణిగిరి వచ్చి అక్కడి బౌద్ధ స్తూపాన్ని పరిశీలించారు. అక్కడి తవ్వకాల్లో బయల్పడిన శిల్ప సంపద చూసి ఆశ్చర్యపోయారు. ఇతర బౌద్ధ దేశాల్లోని శిల్పాలతో వీటిని పోలుస్తూ పరిశోధన జరిపారు. ఆ పరిశోధన పత్రాన్ని శుక్రవారం సమర్పించారు. ''ఫణిగిరి అద్భుత బౌద్ధ కేంద్రం. మూడేళ్ల క్రితం దాన్ని చూసి తరించా. అక్కడి శిల్పాలను చూస్తే ఆశ్చర్యమనిపిస్తుంది'' అని ఆయన 'సాక్షి'తో అన్నారు.

శాశ్వత పరిష్కారాలపైనే సీఎం దృష్టి

ప్రైవేటు ఉద్యోగుల డైరీ ఆవిష్కరణలో మంత్రి హరీశ్

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు ముందుకు సాగుతున్నారని నీటిపారుదలశాఖ మంత్రి టి. హరీశ్‌రావు తెలిపారు. 24 గంటల విద్యుత్‌సరఫరాతో భవిష్యత్తులో ఇక విద్యుత్ సమస్య గురించి ప్రజలు అడగని పరిస్థితిని సీఎం తీసుకొచ్చారన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ప్రైవేటు ఉద్యోగుల డైరీని హరీశ్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథతో తాగునీటి కష్టాలు శాశ్వతంగా దూరమవుతాయని, సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితే ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. కోటి ఎకరాల మాగాణం తెలంగాణ అనే నినాదం త్వరలోనే సాకారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ వారు ఏ రాష్ట్రానికి వెళ్లినా సీఎం కేసీఆర్ అద్భుత పని తీరు గురించి అక్కడి ప్రజలు చర్చిస్తున్నారన్నారు. గత పాలకులు నిప్పుల మీద నీళ్లు చల్లినట్టు సమస్యలను తాత్కాలికంగా పరిష్కరించే వారని విమర్శించారు.

మీ హయాంలో పవర్ హాలిడే...

24 గంటల విద్యుత్ సరఫరా ఘనత తమదేనంటున్న పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి కాంగ్రెస్ హయాంలో కనీసం మూడు గంటల కరెంటు కూడా ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. 2009 ఎన్నికల మేనిఫెస్టోలో వ్యవసాయానికి 9 గంటల కరెంటు ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే మాట మార్చింది కాంగ్రెస్ కాదా అని నిలదీశారు. దేశమంతా పుష్కలంగా విద్యుత్ ఉంది కాబట్టే తెలంగాణలో 24 గంటల కరెంటు ఇస్తున్నారన్న ఉత్తమ్ వంటి వారు అంటున్నారని, కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటకలో ఎందుకు ఆ పని చేయలేకపోతున్నారో చెప్పాలన్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డి కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన ఉత్తమ్ తెలంగాణలో నాటి కరెంటు కష్టాలపై సమాధానమివ్వాలన్నారు. కాంగ్రెస్ హయాంలో పరిశ్రమలకు పవర్ హాలిడే ఇచ్చేవారని, దీంతో కార్మికులకు సగం జీతం కూడా వచ్చేది కాదన్నారు. అదనపు సమయం పని చేసి అదనంగా డబ్బులు సంపాదిద్దామనుకున్న కార్మికులకు కరెంటు కోతలు నిరాశనే మిగిల్చేవన్నారు. కానీ ప్రస్తుతం కార్మికులకు మేలు జరుగుతోందన్నారు.

ఉద్యమ ఉధృతికి తోడ్పడ్డాయి..

కొత్త సంవత్సర డైరీల ఆవిష్కరణలు తెలంగాణ ఉద్యమ ఉధృతికి సహకరించాయని హరీశ్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం శరవేగంగా పూర్తయ్యేందుకు మంత్రి కేటీఆర్ కృషి చేస్తున్నారని, ఇళ్ల కేటాయింపుల్లో ప్రైవేటు ఉద్యోగులకూ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.



మంత్రి హరీశ్‌కు విరాళాన్ని అందజేస్తున్న ఉద్యోగ సంఘాల ప్రతినిధులు

సైనికుల సంక్షేమానికి ఒక రోజు వేతనం

మంత్రి హరీశ్‌కు అందజేసిన ఉద్యోగ, రిటైర్డ్ ఉద్యోగ సంఘాలు

సాక్షి, హైదరాబాద్: సైనికుల సంక్షేమ నిధికి 3.65 లక్షల మంది రాష్ట్ర ఉద్యోగులు, 2.24 లక్షల మంది రిటైర్డ్ ఉద్యోగులు తమ ఒక రోజు మూలవేతనాన్ని విరాళంగా ఇచ్చారు. శుక్రవారం సచివాలయంలో టీజీవో, టీఎన్జీవో, ఇతర ఉద్యోగ, రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నేతలు మంత్రి హరీశ్‌ను కలసి ఈ మొత్తాన్ని అందజేశారు. సీఎం కేసీఆర్ పిలుపు మేరకు విరాళాన్ని అందజేసినట్లు సంఘాల నేతలు వెల్లడించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రూ. 10 వేల చొప్పున, మంత్రులు రూ. 25 వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయించారని మంత్రి పేర్కొ న్నారు. ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ సమక్షంలో ఆర్మీ అధికారులకు ఈ మొత్తాన్ని చెక్ రూపంలో అందిస్తామన్నారు. సైనిక సంక్షేమం కోసం సుమారు రూ.50 కోట్లు ఇవ్వడం దేశంలో ఇదే మొదటిసారన్నారు. మంత్రిని కలిసిన వారిలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, దేవీప్రసాద్, మమత, సత్యనారాయణ, రవీందర్‌రెడ్డి, రాజేందర్ ఉన్నారు.

సాయం మాకేదీ?

పెట్టుబడి సాయంపై కౌలు రైతుల గగ్గోలు

- రాష్ట్రంలో సుమారు 14 లక్షల మంది కౌలు రైతులు
- వాస్తవంగా సాగుచేసేది మేం.. భూ యజమానులకు సొమ్ము ఇస్తారా?
- 1956 కౌలుదారుల చట్టం ప్రకారం గుర్తింపు ఇవ్వండి

సాక్షి, హైదరాబాద్

రాష్ట్రంలోని వ్యవసాయ భూములు వాస్తవంగా సాగు చేస్తున్నది తామేనని.. తమకు పెట్టుబడి సాయం అందజేయాలని కౌలు రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. 1956 కౌలుదారు చట్టం ప్రకారం కౌలు రైతులకు హక్కులున్నాయని, తమను గుర్తించి, కార్డులు ఇచ్చి ఈ పథకాన్ని వర్తింపజేయాలని కోరుతున్నారు. లేకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నారు.

సాగు చేసేవారికి ఇవ్వరా..?

వచ్చే ఖరీఫ్ నుంచి రాష్ట్రంలోని రైతులకు ఎకరాకు రూ.8 వేల చొప్పున పెట్టుబడి సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. సాగు యోగ్యమైన భూములన్నింటికీ ఈ సాయం అందుతుంది. అయితే ఈ పథకంలో ఆ భూముల యజమానులైన రైతులకే సొమ్ము ఇవ్వనున్నారు. అయితే చాలా మంది పెద్ద రైతులు, ఇతర వృత్తుల్లో ఉన్నవారు తమ భూములను సొంతంగా సాగు చేయకుండా కౌలుకు ఇస్తుంటారు. కానీ ప్రభుత్వ సాయం కౌలురైతులకు అందకుండా.. భూయజమానులకే అందుతుంది. రాష్ట్రంలోని 71.72 లక్షల రైతులకు సంబంధించి 1.42 కోట్ల ఎకరాల భూమి ఉంది. ఇందులో సాగుయోగ్యమైన భూములకు ఎకరాకు ఒక్కో సీజన్‌లో రూ.4 వేల చొప్పున రూ.8 వేల ఆర్థిక సాయం అందుతుంది. దీంతో వాస్తవంగా సాగు చేసే తమకు పెట్టుబడి సాయం అందించకపోవడం అన్యాయమని కౌలు రైతులు గగ్గోలు పెడుతున్నారు.

14 లక్షల మంది..

రాష్ట్ర బ్యాంకర్ల కమిటీ తేల్చిన లెక్కల ప్రకారం తెలంగాణలో 14 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. వారు ఒక్కొక్కరు ఎకరం నుంచి నాలుగైదు ఎకరాల వరకు కౌలుకు తీసుకుని సాగు చేస్తుంటారు. కానీ కౌలు రైతులకు పెట్టుబడి పథకం వర్తింపజేయడం సాధ్యం కాదని ప్రభుత్వం చెబుతుండటంపై విమర్శలు వస్తున్నాయి. 1956 కౌలుదారు చట్టం ప్రకారం కౌలు రైతులకు హక్కులున్నాయని, వారిని గుర్తించి పెట్టుబడి పథకాన్ని వర్తింపచేయాలని డిమాండ్ చేస్తున్నారు.

పథకం స్ఫూర్తి దెబ్బతింటుంది!

వ్యవసాయశాఖ వద్ద ఉన్న లెక్కల ప్రకారం 61.96 శాతం మంది సన్నకారు రైతులే. వారి చేతిలో సరాసరి ఎకరా నుంచి రెండున్నర ఎకరాల భూమి ఉంది. ఇక 23.9 శాతం ఉన్న చిన్నకారు రైతుల చేతిలో రెండున్నర ఎకరాల నుంచి ఐదెకరాల వరకు భూమి ఉంది. అంటే



రాష్ట్రంలో ఉన్న 85.86 శాతం మంది సన్న, చిన్నకారు రైతుల చేతిలో కలిపి 55.45 శాతం భూమి ఉంది. అయితే భూమి తక్కువగా ఉన్న సన్నకారు రైతులు, భూమిలేని వ్యవసాయ కార్మికులు కొందరు కౌలుదారులుగా ఉన్నారు. ఎక్కువ భూమి ఉన్న పెద్ద రైతులు, భూములు సాగు చేయని ధనికులు, వ్యాపారస్తులు, ఇతర రంగాలవారు తమ భూములను కౌలుకు ఇస్తారు. కౌలుదారులే ఆ భూములపై పెట్టుబడి పెట్టి, పంటలు పండిస్తారు. పంట విక్రయించిన అనంతరం భూయజమానికి కౌలు సొమ్ము చెల్లిస్తారు. అంటే వాస్తవంగా పెట్టుబడి సాయం అందాల్సింది కౌలు రైతులకేనని.. సాగు చేయని యజమానులకు ఎందుకని రైతు నేతలు స్పష్టం చేస్తున్నారు. కౌలుదారులకు సాయం ఇవ్వకపోతే పెట్టుబడి పథకం స్ఫూర్తి దెబ్బతింటుందని పేర్కొంటున్నారు.

కౌలుదార్లను గుర్తిస్తేనే సాధ్యం

తమ వద్ద పంట రుణాలు తీసుకునే రైతుల ఆధారంగా బ్యాంకర్లు కౌలు రైతుల సంఖ్యను 14 లక్షలుగా గుర్తించారు. కానీ ప్రభుత్వం కౌలుదారుల చట్టం మేరకు కౌలు రైతులను గుర్తించాల్సి ఉంటుంది. అప్పుడే పెట్టుబడి సాయం అందించడానికి వీలవుతుంది. దీంతో ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించేందుకు చర్యలు చేపట్టాలని రైతు సంఘం నేత సారంపల్లి మల్లారెడ్డి కోరారు. కౌలు రైతులకు పెట్టుబడి సాయం చేయాలనే డిమాండ్‌తో ఆందోళనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కౌలు రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వకపోతే.. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ ఘోరంగా దెబ్బతినాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఆన్‌లైన్‌లో ఎంప్లాయిమెంట్ కార్డు!

- అందుబాటులోకి వెబ్ పోర్టల్
- కొత్త రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్, వివరాల అప్‌డేషన్ సులభతరం



సాక్షి, రంగారెడ్డి జిల్లా: ఎంప్లాయిమెంట్ కార్డు కావాలంటే నిరుద్యోగులు పడే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఇదంతా గతం. ప్రస్తుతం పరిస్థితి మారింది. కూర్చున్న చోటు నుంచే ఎంప్లాయిమెంట్ కార్డు పొందవచ్చు. అది కూడా ఒకటి, రెండు రోజుల్లోనే. ఆన్‌లైన్ విధానంలో నమోదు చేసుకునేలా ఉపాధి, శిక్షణ శాఖ తాజాగా www.employment.telangana.gov.in వెబ్‌సైట్‌ను ప్రత్యేకంగా రూపొందించింది. ఈ నెల 1 నుంచి ఇది అమలులోకి వచ్చింది. ఈ వెబ్‌పోర్టల్ ద్వారా ఎంప్లాయిమెంట్ కార్డు కోసం వివరాలు నమోదు చేసుకోవాలంటే ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, ఈ–మెయిల్ ఐడీలు ఉండాలి. కొత్తగా నమోదు చేసుకునే నిరుద్యోగి ఫొటో, నివాస, విద్యార్హత, కుల ధ్రువీకరణ పత్రాలతోపాటు కాగితంపై సంతకాన్ని సిద్ధం చేసుకోవాలి. ఎంప్లాయిమెంట్ కార్డు రెన్యువల్, అదనపు విద్యార్హత వివరాల నమోదు కూడా ఆన్‌లైన్ ద్వారానే చేసుకోవచ్చు. ఇప్పటికే కార్డున్న వారి వివరాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచారు. వీళ్లు గడువులోగా తమ రిజిస్ట్రేషన్ నంబర్‌ను పోర్టల్ ద్వారా రెన్యువల్ చేసుకుంటే సరిపోతుంది. ఒకసారి కార్డు పొందితే అది మూడేళ్లపాటు చెల్లుబాటు అవుతుంది. సకాలంలో రెన్యువల్ చేసుకోలేకపోయిన వారికి ఆరు నెలల గ్రేస్ పీరియడ్ అదనంగా ఇస్తారు. ఈ సమయంలోనూ రెన్యువల్ చేసుకోకపోతే ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ జాబితా నుంచి అతడిని శాశ్వతంగా తొలగిస్తారు. ఎంప్లాయిమెంట్ కార్డు నమోదుకు ఒకరికి ఒకేసారి అవకాశం కల్పిస్తారు. నిరుద్యోగి స్థానిక జిల్లా తరపునే దరఖాస్తు చేసుకోవాలి. 45 ఏళ్ల లోపున్న నిరుద్యోగులే అర్హులు. ఇప్పటికే ఏదైనా సంస్థలో పనిచేస్తున్న వారు మరింత ఉత్తమ ఉద్యోగం కోసం కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే అతను పని చేస్తున్న సంస్థ నుంచి నిరభ్యంతర పత్రాన్ని సమర్పించాలి.

పరిశోధనలతో పర్యాటకానికి కొత్తశోభ

అంతర్జాతీయ సదస్సు ప్రారంభ సభలో మంత్రి చందూలాల్



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ చారిత్రక, పురావస్తు అంశాలపై జరిగే పరిశోధనలు పర్యాటక రంగానికి కొత్తశోభను తెస్తున్నాయని పర్యాటకశాఖ మంత్రి చందూలాల్ అన్నారు. పరిశోధకులు గుర్తించిన అంశాలను వెలుగులోకి తేవటం ద్వారా పర్యాటకుల్లో ఆసక్తి పెరుగుతుందన్నారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో రెండు రోజులపాటు జరిగే అంతర్జాతీయ పురావస్తు సదస్సును మంత్రి శుక్రవారం ప్రారంభించారు. సదస్సుల్లో సమర్పించే పరిశోధనాపత్రాల వల్ల తెలంగాణలోని చారిత్రక ప్రాంతాలకు మరింత ప్రాచుర్యం లభిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సదస్సులు మరిన్ని నిర్వహించాలని సూచించారు. తెలంగాణలోని వారసత్వ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కొత్త చట్టాన్ని కూడా తెచ్చిందని ప్రభుత్వ ముఖ్యసలహాదారు రాజీవ్‌శర్మ తెలిపారు. గత సంవత్సరం నిర్వహించిన మొదటి అంతర్జాతీయ సదస్సుకు మంచి స్పందన రావటంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నామని, ఇందులో 450 పరిశోధనా పత్రాలు దాఖలు కాగా, సమయాభావం వల్ల కొన్నింటినే ఎంపిక చేశామన్నారు. మూడో సదస్సును మూడు రోజులపాటు నిర్వహించాలని నిర్ణయించినట్టు చెప్పారు. గతంలో చరిత్రకు వక్రభాష్యం చెప్పారని, తెలంగాణలో లభించిన నాణేల వల్ల ఈ ప్రాంతం ప్రత్యేకత జనబాహుళ్యంలోకి వెళ్లిందని సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం అన్నారు. తెలంగాణ చారిత్రక, పురావస్తు ప్రాధాన్య ప్రాంతాలకు నెలవని ప్రభుత్వ సలహాదారు పాపారావు అన్నారు. కార్యక్రమంలో హెరిటేజ్ తెలంగాణ డైరెక్టర్ విశాలాచ్చి, అధికారులు రంగాచార్యులు, రాములునాయక్, నాగరాజు, పద్మనాభ, భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు. తొలిరోజు మూడు సెషన్లలో 16 మంది పరిశోధనాపత్రాలను సమర్పించారు.

వచ్చే ‘నైరుతి’లో వానలకు ఢోకా లేదు!

- ఈసారి ఎల్‌నినో కాదు.. లానినా!
- అంతర్జాతీయ వాతావరణ సంస్థలతోపాటు భారత వాతావరణ విభాగం నిర్ధారణ



సాక్షి, విశాఖపట్నం: ఈ ఏడాది నైరుతి సీజన్ నిరాశనే మిగిల్చింది. వచ్చే నైరుతి రుతుపవనాల సీజనూ ఇదే రీతిలో ఉంటుందని, ఈ ఏడాది ఆగస్టుదాకా ఎల్‌నినో ప్రభావం ఉండనుండడమే దీనికి కారణమంటూ వెలువడుతున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే వచ్చే నైరుతి సీజన్‌పై ఆందోళన అక్కర్లేదని, ఈ ఏడాది ఎల్‌నినో పరిస్థితులుండబోవని, లానినా పరిస్థితులేర్పడి విస్తృతంగా వర్షాలు కురుస్తాయని అంతర్జాతీయ వాతావరణ సంస్థలతోపాటు భారత వాతావరణ విభాగం(ఐఎండీ) తాజాగా నిర్ధారణకు వచ్చాయి. సాధారణంగా ఎల్‌నినో ప్రభావం చూపిన ఏడాది వర్షాభావ పరిస్థితులేర్పడతాయి. అంటే కరువు ఛాయలకు ఆస్కారముంటుంది. పసిఫిక్ మహాసముద్రంలో ఉపరితల ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటే ఆ ఏడాది రుతుపవనాలు అంతగా ప్రభావం చూపవు. వర్షాలు అరకొరగా కురుస్తాయి. దీనినే ఎల్‌నినోగా పిలుస్తారు. పసిఫిక్ మహాసముద్రంలో ఉపరితల ఉష్ణోగ్రతలు తక్కువగా ఉన్నట్లయితే రుతుపవనాల సీజన్‌లో వానలు సమృద్ధిగా కురుస్తాయి. దీనిని లానినాగా పేర్కొంటారు. ఎల్‌నినో ఏర్పడుతోందంటే రైతాంగంతోపాటు వ్యాపార వాణిజ్య, ఆర్థికరంగాలు ఆందోళన చెందుతాయి. ఎల్‌నినో/లానినాల ప్రభావం ఎలా ఉండబోతుందన్న దానిపై రుతుపవనాలకు ఆరేడు నెలల ముందునుంచే వాతావరణ సంస్థలు, నిపుణులు అంచనాలు వేస్తుంటారు. ఈ ఏడాది ఎల్‌నినో పరిస్థితులుండవచ్చంటూ వాతావరణ సంస్థలు కొన్నాళ్లుగా అంచనా వేస్తున్నాయి. పసిఫిక్‌లో ఉపరితల ఉష్ణోగ్రతలు చల్లగానే ఉన్నందువల్ల లానినా ఏర్పడి రానున్న రుతుపవనాల సీజన్‌లో వానలు సంతృప్తికరంగా కురుస్తాయని, కరువు పరిస్థితులకు ఆస్కారం లేదని తేల్చాయి.

లానినాతో వర్షాలే వర్షాలు!: ఐఎండీ తాజా గణాంకాల ప్రకారం... రానున్న మార్చి, ఏప్రిల్, మే నెలల్లో లానినా ప్రభావం బాగా ఉండనుంది. ఆ తర్వాత మరో మూడు నెలలు జూన్, జూలై, ఆగస్టు నెలల్లో సాధారణంగా ఉంటుంది. అంటే నైరుతి రుతుపవనాలు దేశం(కేరళ)లోకి ప్రవేశించే మే నాటికి లానినా అనుకూలంగా ఉన్నందువల్ల సకాలంలో రుతుపవనాల ఆగమనం ఉండవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అనంతరం వచ్చే మూడు నెలలపాటు సాధారణ(న్యూట్రల్ లానినా) పరిస్థితులుండడం వల్ల సాధారణ వర్షాలకు ఆస్కారముంటుందని వారు పేర్కొంటున్నారు. ఐఎండీ తాజా అంచనాలు రైతులతోపాటు వ్యాపార, వాణిజ్య వర్గాలకు ఊరటనివ్వనున్నాయి.

హరితహారం కార్యాచరణను సిద్ధం చేయండి: సీఎస్



సాక్షి, హైదరాబాద్: వర్షాకాలంలో చేపట్టాల్సిన హరితహారం కార్యక్రమానికి సంబంధించిన జిల్లాస్థాయి కార్యాచరణ ప్రణాళికలను వారంలోగా సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సీఎస్ ఎస్పీ సింగ్ కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సచివాలయం నుంచి మిషన్ భగీరథ, భూ రికార్డుల ఆధునికీకరణ, పంచాయతీల పునర్విభజన, జిల్లాల్లో గణతంత్ర వేడుకల నిర్వహణ, హరితహారం పురోగతిపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హరితహారం కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనలో స్థానిక సంస్థలు, పట్టణాభివృద్ధి సంస్థల ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు. హరితహారం కార్యక్రమం విజయవంతం చేసేందుకు నర్సరీల్లో మొక్కల పెంపకం కీలకమని, ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా మొక్కలను అందుబాటులో ఉంచాలన్నారు.

✦ కేసీఆర్ మాటలు బాధించాయి

కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు వ్యాఖ్య



సాక్షి, అమరావతి: అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌తో తెలంగాణకు పోలిక లేదని తెలంగాణ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు బాధించాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రెండవ రోజు శుక్రవారం నాడు కలెక్టర్ల సదస్సులో మాట్లాడుతూ తెలంగాణను ఆంధ్ర పాలకులు ధ్వంసం చేశారని అనడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని అశాస్త్రీయంగా విభజించడం వల్ల ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఒక ఇల్లును పార్టిషన్ చేసినప్పుడు కూడా వివిధ రకాలుగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని, ఆవిధంగా ఆలోచించకుండా రాష్ట్రాన్ని ఇష్టం వచ్చినట్లు విభజించారన్నారు. 1995 ముందు, 1995 తర్వాత హైదరాబాద్ అభివృద్ధిని గమనిస్తే వాస్తవాలు ఏమిటో తెలుస్తాయన్నారు. విభజన గాయం నుంచి కోలుకోవడానికి నవ నిర్మాణ దీక్ష, మహాసంకల్పంతో అందరిలో చైతన్య స్ఫూర్తిని రగిలిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే సమస్యల నుంచి బయటపడుతోందని, మిగిలిన రాష్ట్రాలతో పోటీపడే స్థాయికి చేరాలంటే ముందు నిలదొక్కుకోవాల్సి వుందని పేర్కొన్నారు.

✦ ఆయేషా మీరా హత్య కేసులో తాజా దర్యాప్తు

'సిట్'కు హైకోర్టు ఆదేశం



సాక్షి, హైదరాబాద్: బీ ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసులో హైకోర్టు సంచలన తీర్పును వెలువరించింది. ఈ కేసులో తాజా దర్యాప్తునకు ఆదేశించాలని, దర్యాప్తు తీరును స్వయంగా పర్యవేక్షించాలని కోరుతూ దాఖలైన వ్యాజ్యాలపై న్యాయస్థానం సానుకూలంగా స్పందించింది. ఆయేషా మీరా హత్య కేసులో తాజాగా దర్యాప్తు చేయాలని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఆదేశించింది. దర్యాప్తును తాము స్వయంగా పర్యవేక్షిస్తామని స్పష్టం చేసింది. ఈ ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేయాలని పేర్కొంది. 'సిట్' సభ్యులను తమ అనుమతి లేకుండా మార్చడానికి వీల్లేదని రాష్ట్ర ప్రభుత్వానికి తేల్చిచెప్పింది. దర్యాప్తు నిమిత్తం సిట్‌కు అన్ని సౌకర్యాలు సమకూర్చాలని వెల్లడించింది. కేసు దర్యాప్తు సందర్భంగా బయటి నుంచి ఏవైనా ఒత్తిళ్లు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని సిట్‌కు సూచించింది. దర్యాప్తును తాము పర్యవేక్షిస్తామని, ఎప్పటికప్పుడు తమకు నివేదికలు అందజేయాలని సిట్‌ను ఆదేశించింది. అందులో భాగంగా ఏప్రిల్ 20 నాటికి ఓ నివేదికను సమర్పించాలని తెలిపింది. గతంలో ఈ కేసులో అసలైన నేరస్తులను చట్టం ముందు నిలబెట్టడంలో పోలీసులు విఫలమయ్యారని, ఇందుకు బాధ్యులైన అధికారులపై అపెక్స్ కమిటీ ద్వారా చట్ట ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ రమేశ్ రంగనాథన్, న్యాయమూర్తి జస్టిస్ జె.ఉమాదేవిలతో కూడిన ధర్మాసనం శుక్రవారం తీర్పు వెలువరించింది.

✦ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిగా సిసోడియా

ఉత్తర్వులు జారీచేసిన సీఎస్ దినేశ్‌కుమార్



సాక్షి, అమరావతి: రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిగా (చీఫ్ ఎలక్ట్రోల్ ఆఫీసర్–సీఈవో) రామ్ ప్రకాశ్ సిసోడియాను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్ శుక్రవారం నోటిఫికేషన్ జారీచేశారు. కేంద్ర ఎన్నికల కమిషన్ రెండు రోజుల క్రితమే ఐఏఎస్ సీనియర్ అధికారి అయిన సిసోడియాను రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోల్ ఆఫీసర్‌గా నియమించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసిన విషయం తెలిసిందే. సిసోడియా ప్రస్తుతం గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్నారు. తాజా ఉత్తర్వులతో ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన అన్ని బాధ్యతల నుంచి తప్పుకుంటారు.

✦ గౌతమీ ఎక్స్‌ప్రెస్‌ను లింగంపల్లి వరకు నడపండి

రైల్వే మంత్రికి కాంగ్రెస్ ఎంపీ కేవీపీ విజ్ఞప్తి

సాక్షి, న్యూఢిల్లీ: కాకినాడ–సికింద్రాబాద్ మధ్య నడిచే గౌతమీ ఎక్స్‌ప్రెస్‌ను (12738/12737) లింగంపల్లి వరకు పొడిగించాలని రైల్వే మంత్రి పీయూష్ గోయల్‌కు రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్రారావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన రైల్వే మంత్రికి లేఖ రాశారు. గౌతమీ ఎక్స్‌ప్రెస్‌లో తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన వారు ఎక్కువగా ప్రయాణిస్తుంటారని, వారంతా కూకట్‌పల్లి, లింగంపల్లి ప్రాంతాల్లో నివసిస్తున్నారని తెలిపారు. అయితే ఈ రైలును సికింద్రాబాద్ వరకే నడపడం వల్ల అక్కడి నుంచి 24 కి.మీ దూరంలో ఉన్న లింగంపల్లికి చేరుకోవడానికి ట్రాఫిక్ వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో గౌతమీ ఎక్స్‌ప్రెస్‌ను లింగంపల్లి వరకు నడపాలని కేవీపీ కోరారు.

✦ మీగడ రామలింగస్వామికి నేడు లోక్‌నాయక్ పురస్కార ప్రదానం

పెదవాల్తేరు(విశాఖతూర్పు): లోక్‌నాయక్ ఫౌండేషన్ 14వ వార్షిక పురస్కారాన్ని శనివారం డాక్టర్ మీగడ రామలింగస్వామికి ప్రదానం చేయనున్నట్లు సంస్థ అధ్యక్షుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తెలిపారు. విశాఖలోని సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పిఠాపురం కాలనీలోని కళాభారతిలో శనివారం సాయంత్రం 5 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎల్.రత్తయ్య, ఎన్ఆర్ఐ వైద్యకళాశాల (మంగళగిరి) అధ్యక్షుడు డాక్టర్ ఎం.అప్పారావు, కేఎల్ విశ్వవిద్యాలయం అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ తదితరులు పాల్గొంటారని తెలిపారు. కాగా, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి స్ఫూర్తితో తెలుగు సాహిత్య వికాసంలో విశేష కృషి చేసిన వారికి ఏటా ఈ పురస్కారాల కింద రూ.1.50 లక్షల నగదు అందజేస్తున్నామని తెలిపారు.

తెలంగాణ

వచ్చే నెలలో భూముల సర్వే

- వివాదాస్పద భూముల సంగతి తేల్చాలని నిర్ణయించిన ప్రభుత్వం
- తొలుత అటవీ–రెవెన్యూ శాఖల మధ్య వివాదాలు పరిష్కరించాలని సీఎం ఆదేశం



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళన దాదాపు పూర్తయిన నేపథ్యంలో ప్రభుత్వం భూముల సర్వేపై దృష్టి పెట్టింది. రికార్డుల ప్రక్షాళనలో భాగంగా వివాదాస్పద భూములుగా గుర్తించిన వాటి విషయంలో సమస్యలను పరిష్కరించేందుకు వచ్చే నెలలో సర్వే చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఇటీవల జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారు. ముందుగా అటవీ–రెవెన్యూ శాఖల మధ్య ఉన్న వివాదాలను తొలిదశ సర్వే ద్వారా పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈ నేపథ్యంలో భూముల సర్వే కోసం రెవెన్యూ వర్గాలు సిద్ధమవుతున్నాయి.

మొత్తం 17 లక్షల ఎకరాలకు పైమాటే

గత ఏడాది సెప్టెంబర్ 15 నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు రాష్ట్రంలోని 10,775 రెవెన్యూ గ్రామాల్లో భూ రికార్డుల ప్రక్షాళన చేపట్టారు. వాస్తవానికి డిసెంబర్ 31 నాటికే ప్రక్షాళన ప్రక్రియ పూర్తి కావాల్సి ఉన్నా ఆ కార్యక్రమం ఇప్పుడు కూడా కొన సాగుతోంది. ఈ కార్యక్రమంలో ప్రతి సర్వే నంబర్‌లోని భూముల రికార్డులను పరిశీలించిన రెవెన్యూ యంత్రాంగం, రాష్ట్రం మొత్తం మీద 17 లక్షల ఎకరాలపై వివాదాలున్నాయని తేల్చింది. ఇందులో రెవెన్యూ, అటవీ, వక్ఫ్, దేవాదాయ భూములతో పాటు కొందరు పట్టాదారుల భూములు కూడా ఉన్నాయి. వీటన్నింటినీ పార్ట్–బీ కేటగిరీ కింద చేర్చారు. వీటితో పాటు ప్రభుత్వం అసైన్ చేసిన భూముల్లో ఇతరుల కబ్జాలో ఉన్న భూములను కూడా ఇదే జాబితాలో చేర్చారు. అయితే, అసైనీ భూములు థర్డ్‌పార్టీ చేతుల్లో ఉంటే వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని కబ్జాలో ఉన్న వారికే రీ అసైన్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఆ సమస్యకు పరిష్కారం లభించింది. ఇవి పోను పార్ట్–బీలో ఉన్న మిగిలిన భూముల వ్యవహారం తేల్చాలని ఇటీవలి కలెక్టర్ల సమావేశంలో సీఎం కేసీఆర్ చెప్పినట్టు సమాచారం. అందులో భాగంగా రెవెన్యూ–అటవీశాఖల మధ్య వివాదాల్లో ఉన్న భూములను ఫిబ్రవరిలో సర్వే చేయించాలని, ముందు ఆ భూముల సమస్య పరిష్కారమయ్యాక మిగతా వివాదాస్పద భూముల్లోనూ సర్వే చేసి వాటిని కూడా పరిష్కరించాల్సిందిగా ముఖ్యమంత్రి ఆదేశించారని రెవెన్యూ వర్గాలంటున్నాయి. ఈ నేపథ్యంలో త్వరితగతిన భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని పూర్తి చేసి భూముల సర్వేపై దృష్టి పెడతామని రెవెన్యూ శాఖకు చెందిన ఓ ఉన్నతాధికారి వెల్లడించారు. అయితే, రాష్ట్రంలోని అన్ని భూములను సర్వే చేయబోమని, కేవలం వివాదాల్లో ఉన్న భూములను, (కోర్టుల్లో ఉన్నవి కాకుండా) సర్వే ద్వారా వివాదాలు పరిష్కారమయ్యే అవకాశాలున్న భూములను మాత్రమే సర్వే చేసి వివాదం ముగిస్తే వాటిని కూడా పార్ట్–ఏలో చేరుస్తామని ఆయన వెల్లడించడం గమనార్హం.

కేంద్రం అన్యాయం చేస్తే సుప్రీంకోర్టుకు: చంద్రబాబు

ఇది వైఫల్య గళమా?

రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో పూర్తిగా విఫలం.. నాలుగేళ్లుగా నిమ్మకు నీరెత్తినట్టు బాబు

కేంద్ర సాయం భేష్ అని కీర్తించిన నోటితోనే... ఇప్పుడు సుప్రీంకోర్టుకు వెళ్తామంటూ బీరాలు

విస్తుపోతున్న రాజకీయవర్గాలు

సాక్షి, అమరావతి

కేంద్రం ఆదుకోకుండా రాష్ట్రానికి అన్యాయం చేస్తే అవసరమైతే న్యాయం కోసం సుప్రీంకోర్టుకు వెళ్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించడంపై రాజకీయ వర్గాలలో విస్మయం వ్యక్తమౌతోంది. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాలపై వెనుకబడటం కంటే సుప్రీంకోర్టుకు వెళ్లి సాధించుకుంటామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. కలెక్టర్ల సదస్సులో మాట్లాడుతూ కేంద్రంపై అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్తామని ముఖ్యమంత్రి అన్నారు. తలసరి ఆదాయంలో దక్షిణ భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ అట్టడుగున ఉందని, దీనికి కారణం విభజనతో తలెత్తిన కష్టాలేనని చంద్రబాబు పేర్కొన్నారు. మిగిలిన రాష్ట్రాలతో సమాన స్థాయికి చేరుకునే వరకు ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనన్నారు. నాలుగేళ్లుగా నిమ్మకు నీరెత్తినట్లు ఉన్న ముఖ్యమంత్రి ఇపుడే ఏదో అన్యాయం జరుగుతున్నట్లు, కేంద్రం సహాయం చేయక పోతే ఏదో చేసేస్తానన్నట్లు మాట్లాడడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి ఇదో ఎత్తుగడ అని విమర్శకులంటున్నారు. రాష్ట్రప్రయోజనాలను కాపాడడం కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమైన చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలోనూ విఫలమయ్యారు. అన్ని విధాలుగా పూర్తిగా విఫలమైన సీఎం ఇపుడు ఎన్నికలు ముంచుకొస్తున్న నేపథ్యంలో సుప్రీంకోర్టుకు వెళ్తానంటూ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారని, ఇలా తన వైఫల్య గళాన్ని వినిపిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఆహా.. ఓహో అని కీర్తించిన నోటితోనే

ప్రత్యేక హోదాకు మంగళం పలికేసి విభజన చట్టంలోని హామీలతో అరుణ్‌జైట్లీ చేసిన ప్రకటనను అర్ధరాత్రి విలేకరుల సమావేశం పెట్టి మరీ చంద్రబాబు స్వాగతించారు. ఆ ప్రకటననే ప్రత్యేక ప్యాకేజీగా ప్రచారం చేశారు. అంతటితో ఆయన ఆగలేదు. ఈ నాలుగేళ్లుగా కేంద్ర ప్రభుత్వం ఎంతో సాయం చేస్తున్నట్లు కీర్తిస్తూనే వచ్చారు. ప్రత్యేక హోదా కన్నా ప్రత్యేక ప్యాకేజీ ఉత్తమమైనదని, అది ఇస్తున్న కేంద్రం ఇంకా గొప్పదన్నట్లు చంద్రబాబు, తెలుగుదేశం కేంద్ర మంత్రులు ప్రచారం చేశారు. ప్యాకేజీ వల్ల లక్షల కోట్లు రాబోతున్నట్లు లెక్కలు వేసి మరీ వివరించారు. సన్మాన సభలు జరిపారు. అరుణ్‌జైట్లీ ప్రకటన తర్వాత ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు అక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హోదా కన్నా ప్యాకేజీ మెరుగైనదని, కోడలు మగబిడ్డను కంటానంటే అత్త వద్దంటుందా అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇలా కేంద్రంపై అనేక సందర్భాలలో ప్రశంసలు కురిపిస్తూ వచ్చారు. కేంద్రం బాగా సహకరిస్తోందని కితాబులిచ్చారు.



ఉండవల్లి సీఎం నివాసం వద్ద జరిగిన ఎస్పీలు, కలెక్టర్ల సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు,చిత్రంలో డీజీపీ మాలకొండయ్య, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్

16నెలలుగా ప్రధానిని కలవని సీఎం

విభజన వల్ల రాష్ట్రం నష్టపోయిందని, కేంద్రం ఆదుకుంటే తప్ప అభివృద్ధి సాధ్యం కాదని చంద్రబాబు నాలుగేళ్ల తర్వాత కూడా చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విశ్లేషకులంటున్నారు. ఎంతో అనుభవజ్ఞుడినని చెప్పుకునే ముఖ్యమంత్రి నాలుగేళ్లుగా ఏం చేస్తున్నట్లు అని వారు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రిగా, ఎన్డీయే భాగస్వామిగా ఉన్న చంద్రబాబు 16 నెలలుగా ప్రధానమంత్రిని కలుసుకోవడానికి ఎలాంటి ప్రయత్నాలూ చేయలేదు. ఈనెల 12న ప్రధానిని కలిసి వచ్చిన తర్వాత కూడా ఏం జరిగిందనేది ప్రజలకు స్పష్టంగా వివరించనూ లేదు. అక్కడ ఏమీ మాట్లాడకుండా ఇపుడు అకస్మాత్తుగా కేంద్రంపై ధిక్కారాన్ని ప్రకటిస్తున్నట్లు చంద్రబాబు వ్యాఖ్యలు చేయడం ఆయన వైఫల్య స్వరాన్నే వినిపిస్తోందని విశ్లేషకులంటున్నారు.

వెక్కిరిస్తున్న వైఫల్యాలు

రాజధానికి ఒక్క ఇటుక కూడా వేయలేదు. డిజైన్ల ఖరారు చేయడానికే నాలుగేళ్ల పట్టింది. తాత్కాలిక సచివాలయం కట్టుకుంటే చిన్న వానకే బీటలిచ్చింది. రాజధాని సంగతి సరే.. విజయవాడలో కనీసం కనకదుర్గ ఫ్లైఓవర్‌నే పూర్తిచేయలేకపోవడం పెద్ద వైఫల్యం మాదిరిగా వెక్కిరిస్తోంది. కొత్త రాష్ట్రం పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోయింది. అభివృద్ధి కార్యక్రమాలు లేవు. సంక్షేమ పథకాలు లేవు. నిరుద్యోగం తాండవిస్తోంది. నిరుద్యోగులకు హామీ ఇచ్చినట్లు కనీసం భృతిని అందించలేకపోయారు. ఎన్నికల హామీలలో అతి ముఖ్యమైనదైన రైతు రుణమాఫీ మరో పెద్ద వైఫల్యంగా మిగిలిపోయింది. అందుకే ఎన్నికలు ముంచుకొస్తున్న నేపథ్యంలో ఇపుడు చంద్రబాబు కేంద్రం సాయం చేయకపోతే సుప్రీంకోర్టుకు వెళతానని బీరాలు పలుకుతున్నారని, ఇది వైఫల్య స్వరం కాక మరేమిటని విమర్శకులు ప్రశ్నిస్తున్నారు.

దివిలో 'దివ్య' పథం

- ప్రపంచాన్ని ఆకర్షించిన విజయవాడ మహిళా పైలట్ దివ్య
- చిన్న వయసులో బోయింగ్ 777కు కమాండర్ బాధ్యతలు



గన్నవరం: ప్రపంచంలోనే అతి పిన్న వయసులోనే బోయింగ్ 777 విమానం నడిపిన తొలి మహిళా కమాండర్‌గా గుర్తింపు పొందిన యానీ దివ్య శుక్రవారం గన్నవరం విమానాశ్రయంలో ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ముంబై విమాన సర్వీస్ ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్నారు. దివ్య తండ్రి పఠాన్‌కోట్‌లో ఇండియన్ ఆర్మీలో ఉద్యోగిగా పనిచేశారు. ఆమె అక్కడే జన్మించారు. తండ్రి పదవీ విరమణ అనంతరం ఆమె కుటుంబం స్వస్థలమైన విజయవాడకు వచ్చి స్థిరపడింది. విజయవాడలోనే పాఠశాల విద్య పూర్తి చేసిన దివ్య 17 ఏళ్ల వయసులో ఉత్తరప్రదేశ్‌లోని ఇందిరాగాంధీ రాష్ట్రీయ ఉరన్ అకాడమీలో చేరి పైలట్ శిక్షణ పూర్తిచేసుకుంది. 19 ఏళ్లకే ఎయిరిండియాలో కెరీర్ ప్రారంభించింది. తర్వాత స్పెయిన్, లండన్‌లో బోయింగ్ 737 విమాన పైలెట్ ట్రైనింగ్ పూర్తిచేసుకుని 21 ఏళ్ల వయస్సులో అతిపెద్ద విమానం బోయింగ్ 777 నడపడం ప్రారంభించింది. అతి చిన్న వయసులో బోయింగ్ నడిపిన తొలి మహిళగా దివ్య ప్రపంచాన్ని ఆకర్షించారు. ఎయిరిండియాలో ఆమెకు ఉచిత ప్రయాణ సదుపాయం ఉన్నప్పటికి టికెట్ కొనుగోలు చేసి ముంబైకి వెళ్లడం అందరినీ ఆశ్చర్యపరిచింది.

ప్రత్యేక హోదాకు పాతరేశారు

- నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడి మాటల్లో చంద్రబాబు నాటకాలు తేటతెల్లం
- అంబటి రాంబాబు ఆగ్రహం



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో లేని జీడీపీని, లేని తలసరి ఆదాయాన్ని ఉన్నట్లుగా అంకెల గారడీ చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటున్నందుకే కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదా రావడం లేదని, విభజన హామీలు అమలు కాకపోవడానికి కూడా ఆయనే అడ్డంకి అని వైఎస్సార్ కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల మండలి (పీఏసీ) సభ్యుడు అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. విభజన చట్టంలోని ప్రతి అంశాన్ని అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదైతే... ప్రత్యేక హోదా గురించి చంద్రబాబు ఇప్పటివరకూ ఎలాంటి ప్రయత్నం చేయలేదని నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు రాజీవ్‌కుమార్ మాటల ద్వారానే తేటతెల్లం అయిందన్నారు. అంబటి శుక్రవారం హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రత్యేక హోదా అనేది రాష్ట్రం హక్కు అని, దాన్ని తీసుకు రావాల్సిన బాధ్యత చంద్రబాబుదేనని అంబటి చెప్పారు. ఇదే విషయాన్ని ప్రతిపక్షం, ప్రజలు బాబును పలు సందర్భాల్లో నిలదీశారన్నారు. విభజన చట్టంలోని అంశాలను చంద్రబాబు, మోదీ ఇద్దరూ కలిసి నెరవేర్చాలని డిమాండ్ చేశారు. విభజన చట్టం 2014లో ఆమోదం పొందగా... అందులోని అంశాలను కేంద్రం నెరవేర్చకపోతే తాము న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని చంద్రబాబు ఇవాళ విచిత్రమైన వ్యాఖ్య చేయడం విడ్డూరంగా ఉందని అంబటి ఎద్దేవా చేశారు. కేంద్రం నుంచి సాధించలేక న్యాయస్థానానికి వెళ్తామని చెప్పడం ఆయన వైఫల్యానికి నిదర్శనమని దుయ్యబట్టారు. అందరమూ కలిసి ప్రత్యేక హోదా కోసం పోరాటం చేయాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు.

తెలంగాణ

లక్ష్యసాధనపై దృష్టిపెట్టండి

- ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మంత్రి జగదీశ్‌రెడ్డి పిలుపు
- ప్రభుత్వమే మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తుంది: మంత్రి చందూలాల్
- జాతీయ ఎస్సీ, ఎస్టీ హబ్ సదస్సులో మంత్రులు



శుక్రవారం జాతీయ ఎస్సీ, ఎస్టీ హబ్ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి. చిత్రంలో మంత్రి చందూలాల్ తదితరులు

సాక్షి, హైదరాబాద్: 'కొత్తగా ఏదైనా పని ప్రారంభిస్తే దానికి ప్రతికూల అంశాలే ఎక్కువగా ఎదురవుతాయి. ప్రోత్సహించే వాళ్లకంటే విమర్శించే వాళ్లే చాలా మంది ఉంటారు. అలాంటి వాటిని పట్టించుకోకుండా లక్ష్యంపైనే దృష్టి పెట్టండి. శ్రమకు తగిన ఫలితం తప్పకుండా లభిస్తుంది'అని రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి జి.జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ ఎస్సీ, ఎస్టీ హబ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగిన సదస్సుకు ఆయన గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి అజ్మీరా చందూలాల్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు భారీ రాయితీలిచ్చి ప్రోత్సహిస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులు, గిరిజనులను ప్రోత్సహించేందుకు రూ.కోటి నుంచి రూ.5 కోట్ల వరకు రాయితీలిస్తున్నాయని వివరించారు.

బ్యాంకులతోనే ఇబ్బందులు...

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు కార్యక్రమాలు బ్యాంకులతో ముడిపడి ఉండటంతో లక్ష్యసాధన ఇబ్బందిగా మారుతోందని మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. స్వయం ఉపాధి యూనిట్లపై ప్రభుత్వం భారీగా రాయితీలిస్తోందని, కానీ అవన్నీ బ్యాంకులతో ముడిపడి ఉండటంతో ఔత్సాహికులు బ్యాంకుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారన్నారు. బ్యాంకుల నిబంధనల్లో మార్పులు రావాలని, ఆమేరకు ప్రభుత్వం ఆలోచన చేస్తోందని చెప్పారు. మంత్రి అజ్మీరా చందూలాల్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను అందుకోవాలని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వమే మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పిస్తోందని తెలిపారు.

తెలుగు రాష్ట్రాలు స్పందించడంలేదు

కేంద్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఈ (మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రెన్యూర్) ద్వారా ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు గతంలో ఎన్నడూ లేనంతగా భారీ మొత్తంలో రాయితీలిస్తోందని ఎంఎస్ఎంఈ సంచాలకుడు పీజీఎస్ రావు పేర్కొన్నారు. ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఖర్చు చేస్తోందని, కానీ వీటిని వినియోగించుకోవడంలో పలు రాష్ట్రాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలకు సమాచారం ఇచ్చినప్పటికీ స్పందించడం లేదని అన్నారు.

సినీ రంగాన్ని చొప్పిస్తే సహించం

ఎంపీ సుబ్బరామిరెడ్డికి కాకతీయ హెరిటేజ్ ట్రస్టు హెచ్చరిక

సాక్షి, హైదరాబాద్: కాకతీయ కళా వైభవం పేరుతో నటులను సన్మానిస్తే సహించబోమని కాకతీయ హెరిటేజ్ ట్రస్టు.. మాజీ ఎంపీ టి. సుబ్బరామిరెడ్డిని హెచ్చరించింది. ఈ పేరుతో స్థానిక కళలు, కళాకారుల పురోగతికి తోడ్పడితే స్వాగతిస్తామంది. శుక్రవారం కాకతీయ హెరిటేజ్ వ్యవస్థాపక సభ్యుడు పాపారావు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి సినిమా రంగం తీవ్ర నష్టం చేసిన సంగతి గుర్తించాలన్నారు. సినిమా సంస్కృతిని బుద్ధిస్ట్ హెరిటేజ్‌కు ముడిపెట్టే ప్రయత్నం చేయటం తగదన్నారు. ఇలాంటి చర్యలను ముందుగానే అడ్డుకోవాలన్నారు. రెండు రోజుల క్రితం సుబ్బిరామిరెడ్డి నగరంలోని శిల్పకళావేదికలో నటుడు మోహన్‌బాబును సన్మానించి బిరుదు ప్రదానం చేసిన విషయం తెలిసిందే.

పంట వేయకున్నా 'పెట్టుబడి'!

పెట్టుబడి సాయం పథకంపై సబ్‌కమిటీ ప్రతిపాదన

- సాగు యోగ్యమైన భూములన్నింటికీ వర్తింపు
- ఎక్కువ మంది రైతులకు ప్రయోజనం కలిగించేందుకే..
- ముఖ్యమంత్రికి చేరిన నివేదిక.. ఆమోదించగానే మార్గదర్శకాలు
- సాగు భూమిని నిర్ధారించేందుకు స్పెషల్ డ్రైవ్
- మే నెలలో రూ.6 వేల కోట్ల పంపిణీకి ఏర్పాట్లు

సాక్షి, హైదరాబాద్

రాష్ట్రంలో సాగుయోగ్య భూమి ఉన్న రైతులందరికీ పెట్టుబడి సాయం పథకాన్ని వర్తింపజేయాలని.. పంట వేసినా, వేయకున్నా కూడా సాయం అందజేయాలని మంత్రివర్గ ఉప సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఎక్కువ మంది రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అందజేసిన నివేదికలో పేర్కొంది. కొందరు రైతులకు సాయం అందించి, పంటలు వేయలేదని మరికొందరికి సాయం అందించకపోతే క్షేత్రస్థాయిలో విమర్శలు వ్యక్తమవుతాయని అందులో పేర్కొన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో సాగు యోగ్యమైన భూమి ఎంత అనేది నిర్ధారించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని వ్యవసాయశాఖ యోచిస్తున్నట్లు సమాచారం.

వ్యవసాయశాఖ నిర్ధారిస్తే చాలు..

రైతులకు పెట్టుబడి సాయం పథకం విధి విధానాలపై మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం కొద్దిరోజులుగా పలుమార్లు సమావేశాలు జరిపి కీలక ప్రతిపాదనలను సిద్ధం చేసింది. ఈ మేరకు నివేదికను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు సమర్పించింది. వాస్తవానికి రాష్ట్రంలో మొత్తం 1.42 కోట్ల ఎకరాల వ్యవసాయ భూములున్నట్లు ఇటీవలి భూప్రక్షాళనలో లెక్కతేలింది. ఈ భూముల్లో దాదాపు మూడు శాతం సాగు యోగ్యం కాని గుట్టలు, రాళ్లతో నిండి ఉన్నాయని అంచనా వేసింది. వాటిని మినహాయించి సాగు యోగ్యంగా ఉన్న భూములన్నింటికీ ఎకరానికి రూ.8 వేల చొప్పున పెట్టుబడి సాయం అందించాలని మంత్రివర్గ ఉప సంఘం ప్రతిపాదించింది. అయితే సాగు యోగ్యమైన భూముల్లో.. పంట వేసిన రైతులకే సాయం అందించాలా, పంట వేయని భూములకు సైతం ఇవ్వాలా అన్నదానిపై ఉప సంఘం తీవ్రంగా కసరత్తు చేసింది. ఎక్కువ మంది రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పంట వేసినా, వేయకున్నా సాగుభూమి అని వ్యవసాయ శాఖ నిర్ధారిస్తే సాయం అందించాల్సిందేనని సూచించింది.



పలు కారణాలతో పంటలు వేయక

చాలా మంది రైతులు సాగు యోగ్యమైన భూములు ఉన్నా కూడా.. వర్షాలు సరిగా కురవకపోవడంతో పలు పలు ఇతర కారణాల వల్ల పంటలు వేయకుండా ఉంటున్నారు. రైతులు గత రెండేళ్లలో ఇలా దాదాపు 30– 35 లక్షల ఎకరాల్లో పంటలు వేయలేదని వ్యవసాయ శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇలా పంటలు వేయని భూములకు సంబంధించి కూడా పెట్టుబడి సాయం అందించాలని ఉప సంఘం ప్రతిపాదించింది. కొందరు రైతులకు సాయం అందించి, పంటలు వేయలేదని మరి కొందరికి సాయం అందించకపోతే క్షేత్రస్థాయిలో విమర్శలు వ్యక్తమవుతాయని కూడా యోచించింది. ఈ ప్రతిపాదనలకు సీఎం ఆమోదం రాగానే.. మార్గదర్శకాలు ఖరారవుతాయని వ్యవసాయ శాఖ వెల్లడించింది.

స్పెషల్ డ్రైవ్‌తో గుర్తింపు

పెట్టుబడి సాయం కోసం సాగు యోగ్యమైన భూమిని గుర్తించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని వ్యవసాయ శాఖ యోచిస్తోంది. పథకం విధివిధానాలు ఖరారు కాగానే.. అన్ని మండలాల్లో వ్యవసాయ శాఖ, రెవెన్యూ సిబ్బంది సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు.

సాయానికి 'నగదు'కష్టం!



పెట్టుబడి సాయం తొలివిడతగా మే నెలలోనే ఎకరానికి రూ. 4 వేల చొప్పున అందజేయనున్నారు. ఇందుకోసం రూ.6 వేల కోట్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఆర్థిక శాఖను అప్రమత్తం చేసింది. అంత మొత్తాన్ని బ్యాంకుల్లో అందుబాటులో ఉంచాల్సి ఉంటుంది. అయితే దీనివల్ల 'నగదు'కొరత ఉత్పన్నమయ్యే అవకాశముందని ప్రభుత్వం భావిస్తోంది. 'నోట్ల రద్దు'పరిణామాలతో ఇప్పటికీ నగదు కొరత సమస్య వెంటాడుతోంది. బ్యాంకుల నుంచి డ్రా చేసిన నగదు తిరిగి బ్యాంకులకు చేరుకోవటం లేదని బ్యాంకర్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రైతులు పెట్టుబడి సాయం సొమ్మును తీసుకునేందుకు వీలుగా బ్యాంకుల్లో నగదును అందుబాటులో ఉంచాలని కేంద్రానికి, ఆర్‌బీఐకి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లోని బ్యాంకుల్లో నగదు ఉంచాలని కోరింది.

ట్రంపుత్తా



ఆడవాళ్లు ఫెమినిస్టులు కాదు. హ్యూమనిస్టులు. తను బాగుంటే సమాజం బాగుంటుందని తెలిసినవాళ్లు. సమాజం బాగుండాలంటే అధికారం తమ దగ్గర ఉండాలని తెలుసుకున్నవాళ్లు. ట్రంప్ ప్రమాణస్వీకారం చేసిన రోజు మొదలైన 'మహిళా మార్చ్'.. నేడు ఇంకో అడుగు వేయబోతోంది.

ఏడు ఖండాల్లో సూర్యుడివాళ ఎరుపెక్కడు. పింక్‌తో ప్రచండుడౌతాడు!

ఏడు సముద్రాల్లో నీరివాళ నీలివర్ణంలో ఉండదు. పింక్ పోటెత్తుతుంది!

ఏడు గగనాల్లో నిశి ఇవాళ మసకమసగ్గా ఉండదు. పింక్ పిండారబోసినట్లుంటుంది!

ఏడు లోకాల్లో గాలులివాళ, జ్వాలలివాళ, గొంతులివాళ.. అన్నీ పింక్‌లోనే ప్రతిఫలిస్తాయి. ప్రతిధ్వనిస్తాయి. ప్రతిఘటిస్తాయి. దడదడమంటూ పదఘటనలతో విశ్వగోళాల చుట్టూ పరిభ్రమిస్తాయి.

పింక్ నేడు పిడికిలి బిగిస్తుంది.

సమరశంఖం పూరిస్తుంది.

నరాలు ఉబికేలా నినదిస్తుంది.

ఎక్కడి నుంచి వస్తోంది ఇంత పింక్? గాలిలా, నేలలా, నింగిలా, నిప్పులా, నీటిలా.. పంచభూతాలనే పరుగులెత్తించేలా, నురగలు కక్కించేలా.. ఎక్కడి నుంచి ఫెటిల్లమనబోతోంది? విస్ఫోటించబోతోంది?

ఇంటింటి నుంచి!

అవును. ఇంటింటి పొగగొట్టాల నుంచి, మసిబారిన జీవిత ఘట్టాలనుంచి తోసుకుని, తోసుకుని ఆశలమేఘంలా కమ్ముకుని వీధిల్లోకి వస్తోంది. గుప్పెట నిండా నినాదాలను పట్టుకుని రాజ్యాల రహదారులపై కవాతు చేయడానికి వస్తోంది.

'పవర్ టు ద పోల్స్'.

'లుక్ బ్యాక్, మార్చ్ ఫార్వర్డ్'.

అందనిది అందుకుందాం.. అందలానికి అడుగులేద్దాం.

ఇదే లక్ష్యం. ఇదే గమ్యం. ది గ్రేట్ విమెన్ మార్చ్.

మహిళల భారీ ప్రదర్శన!

ముందుకు అడుగు వేయడానికి. పాలకుల్ని కడిగివేయడానికి.. మహా ప్రదర్శన.

ఈవెంట్ పేరు.. '2018 విమెన్స్ మార్చ్'.

ఈవెంట్ తీరు.. విప్లవోద్యమ హోరు.

• ❖ •

నిరుడు ఇదే రోజున...

ఇదే జనవరి 20న మొదలైన హోరు ఇది.

ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నాడు. ఆకాశంలోంచి పూలేం కురవలేదు! ఆకాశంలో సగమైన మహిళ నేత్రాలలోంచి అగ్ని కణాలు కురిశాయి. శతఘ్నులై అవి వైట్‌హౌస్ వైపు గర్జించాయి.

దిగిపో ట్రంప్. నువ్వు మాకిష్టం లేదు.

దిగిపో ట్రంప్. నీకు ఆడవాళ్లంటే గౌరవం లేదు.

దిగిపో ట్రంప్. పాలించే అర్హత నీకు లేదు.

ఎక్కడికి పోతాడు? ఎందుకు పోతాడు? యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా.. కోరికోరి ఎన్నుకున్నవాడే కదా ఆ ప్రెసిడెంట్.

ట్రంప్ దిగిపోవడం కాదు. మనమే ఎదిగిపోవాలి. వ్యూహం మారింది. మహిళలు ఏకం అయ్యారు. ఐదు లక్షల మంది మహిళలు ఒక థీమ్‌గా పింక్ కలర్ పుస్సీహ్యాట్స్ తలపై ధరించి వాషింగ్టన్ వీధుల్లోకి వచ్చారు.

వారి స్వరంలో అప్పుడిక ట్రంప్ లేదు! ట్రంప్‌ను అధ్యక్షుడిగా ఎన్నుకున్న అమెరికన్ సమాజం ఉంది. ఆ సమాజానికి లాగిపెట్టి ఒక్కటిస్తే చాలు.. ట్రంప్ దవడలు అదిరిపోతాయి.

మహిళల హక్కులు, వలసల హక్కులు, ఆరోగ్య హక్కులు, మాతృత్వపు హక్కులు, ప్రకృతి హక్కులు, స్వేచ్ఛా సమానత్వపు హక్కులు, కార్మిక హక్కులు..

ట్రంప్ ఇవన్నీ కత్తిరించబోతున్నాడని, 'అమెరికా ఫస్ట్' అనే కత్తి నూరుతున్నాడని ఎన్నికల ప్రచారంలోనే తేలిపోయింది.

ఆ హక్కుల్ని అమెరికా ప్రెసిడెంట్ నుంచి కాపాడుకోవాలి. అందుకు అధికారం సంపాదించుకోవాలి. ఆ అధికారాన్ని ఉద్యమంతో సాధించుకోవాలి. అదే.. 'పవర్ టు పోల్స్'.

ట్రంప్‌ని ఇంపీచ్ చెయ్యడం స్టేజ్ వన్ ఉద్యమం.

ట్రంప్‌లాంటి వ్యవస్థపై పోరాడటం స్టేజ్ టు ఉద్యమం.

2017లో స్టేజ్ వన్‌లో ఉన్న మహిళలు 2018లో స్టేజ్ టు లోకి వచ్చేశారు.

2019లో స్టేజ్ త్రీ మార్చ్.

2020లో అధికారం చేజిక్కించుకునే మార్చ్.

మార్చ్ ఒక్క అమెరికాలోనే కాదు. దాదాపుగా అన్ని దేశాలలో. అన్ని రంగాలలో. అన్ని పంథాలలో. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం అయితే.. జనవరి 20 అంతర్జాతీయ మహిళల ఐక్యతా దినోత్సవం అన్నంతగా మహిళలు ఏకం అయ్యారు. అవుతున్నారు. ఎటువైపు చూసినా మహిళలే. నిప్పులా మహిళ, ఉప్పెనలా మహిళ. నింగిలా మహిళ, ఫిరంగిలా మహిళ. వాయువులా మహిళ, విశ్వానికే ఆయువులా మహిళ.

> ఎటువైపు చూసినా మహిళలే.
> నిప్పులా మహిళ..
> ఉప్పెనలా మహిళ!
> నింగిలా మహిళ..
> ఫిరంగిలా మహిళ!
> వాయువులా మహిళ..
> విశ్వానికే ఆయువులా మహిళ.

2017లో జరిగింది.. 'లార్జెస్ట్ సింగిల్‌డే ప్రొటెస్ట్ ఇన్ యూ.ఎస్.హిస్టరీ'

ఇవాళ జరగబో తున్నది.. లార్జెస్ట్ సింగిల్ డే ప్రొటెస్ట్ ఇన్ ది వరల్డ్! ఈ నిరసనలకు 'మీ టూ', 'టైమ్స్అప్' ఉద్యమాలూ అజ్యం అయ్యాయి.

ఒక్కోదేశంలో ఒక్కో సమస్య ఉంది. అన్నిదేశాల్లోనూ ఉన్న సమస్య మానవహక్కుల సమస్య. వాటిపై మహిళలు ఫైట్ చేయబోతున్నారు. తమ కోసం మాత్రమే చేస్తున్న ఫైట్ కాదది. మొత్తం మానవజాతి సంక్షేమం కోసం చేయబోతున్నది. యూట్యూబ్, ఫేస్‌బుక్, ట్వీటర్ రెడీగా ఉన్నాయి. మేమున్నాం.. మీరు కానివ్వండని! మహిళలారా.. బిగిసిన మీ ఒక్క పిడికిలినీ వృథా కానివ్వం. మహిళలారా ఎలుగెత్తిన మీ ఒక్క గొంతునీ వృథా కానివ్వం. అడుగడుగునా.. మీ ఆశనీ, మీ శ్వాసనూ, మీ సమరాన్నీ, మీ నిరాయుధ ధర్మాగ్రహాన్నీ, మార్చింగ్‌లో మీ పాదాల కింద రేగిన ప్రతి ధూళికణాన్నీ క్యాప్చర్ చేసి చట్టసభల్లోకి పంపిస్తాం అని కెమెరాలతో రెడీగా ఉన్నాయి. మహిళా జయీభవ! విజయీభవ. లాలించిన తల్లీ.. పాలించు. పరిపాలించు. భువిలో దివిని సృష్టించు.

- మాధవ్

నేడు (2018 విమెన్స్ మార్చ్)

- యు.ఎస్‌లోని దాదాపు అన్ని రాష్ట్రాలతో పాటు.. గ్రీసు, స్పెయిన్, జర్మనీ, కెనడా, ఫ్రాన్స్, ఇటలీలో నేడు 'విమెన్స్ మార్చ్' జరుగుతోంది.
- ప్రపంచవ్యాప్తంగా 250 మహిళా ర్యాలీలు జరుగుతున్నాయి.
- యు.ఎస్.లో 'పవర్ టు ద పోల్స్' అనే థీమ్‌తో, మిగతా దేశాల్లో 'లుక్ బ్యాక్, మార్చ్ ఫార్వార్డ్' అనే థీమ్‌తో ఈ 'విమెన్స్ మార్చ్' జరుగుతోంది.
- 2017 మార్చ్‌కి కొనసాగింపుగా 2018 మార్చ్ జరుగుతోంది.

నాడు (2017 విమెన్స్ మార్చ్)

- ట్రంప్‌కు వ్యతిరేకంగా మొదలై, అధికారాన్ని చేజిక్కించుకునే దిశగా మలుపు తిరిగింది.
- శాంతియుతంగా, ఒక్క అరెస్టయినా లేకుండా ప్రదర్శన జరిగింది!
- హిల్లరీ క్లింటన్, హవాయీ మహిళ తెరెసా షూక్ చొరవతో 'మార్చ్' జీవం పోసుకుంది. ఫేస్‌బుక్ దానికి పురుడుపోసింది.
- మొదట ఈ ఉద్యమానికి అనుకున్న పేరు 'మిలియన్ విమెన్ మార్చ్'. తర్వాత 'విమెన్స్ మార్చ్' అయింది.

ఉద్యమంలో మనవాళ్లు

'విమెన్స్ మార్చ్', టైమ్స్అప్', 'మీ టూ'.. ఈ మూడూ.. మూడు అంతర్జాతీయ మహిళా ఉద్యమాలు. వీటిల్లోని ఏ ఉద్యమంలోనూ మనవాళ్లు లేరు. అలాగని తమకేం పట్టనట్లూ లేరు! బయటి నుంచి మద్దతు ఇచ్చారు. రాధికా ఆప్టే, కొంకణ సేన్, కంగనా రనౌత్, ప్రియాంకా చోప్రా, రీచా చద్దా ఎప్పటికప్పుడు ఈ మహిళా ఉద్యమాలను బలపరుస్తూనే ఉన్నారు. ఇవాళ జరుగుతున్న 'విమెన్స్ మార్చ్'.. అన్ని సమాజాలలో మంచి మార్పు తేవాలని వీరు ఆకాంక్షిస్తున్నారు.



• రాధికా ఆప్టే

• రీచా చద్దా

• కంగనా రనౌత్


• ప్రియాంక చోప్రా

• కొంకణ సేన్


ఇన్‌స్టాగ్రామ్‌లో ఆసిన్ పోస్ట్ చేసిన కూతురి చిట్టి పాదం

మురిపెం

ఆసిన్‌కి గత ఏడాది అక్టోబర్ 24న కూతురు పుట్టింది. భర్త రాహుల్ శర్మతో కలిసి ఆ తీపి కబురుని ఇన్‌స్టాగ్రామ్‌లో తన ఫ్యాన్స్‌తో పంచుకున్నారు ఆసిన్. అయితే కూతురు ఫొటో మాత్రం చూపించలేదు. ఆసిన్ పుట్టిన రోజు అక్టోబర్ 26. ఆ రోజుకి సరిగ్గా రెండు రోజుల ముందు ఆసిన్ తల్లి అయ్యారు. అందుకే, 'నా జీవితంలోనే ఇది నా బెస్ట్ బర్త్‌డే గిఫ్ట్' అని కూతురు గురించి చెప్పుకున్నారు ఆసిన్. మూణ్ణెలలు గడిచాయి. ఆసిన్ కూతురు ఎలా ఉంటుందో చూడాలన్న కుతూహలం ఫ్యాన్స్‌లో ఉండిపోయింది కానీ, వారి ఆశ నెరవేరలేదు. చివరికి నిన్న.. తల్లి ఇన్‌స్టాగ్రామ్‌లో కూతురు ప్రత్యక్షం అయింది. అయితే పూర్తిగా కాదు. అలాగని అసంపూర్తిగానూ కాదు. ఆర్టిస్టిక్‌గా. బొటనవేలికి వజ్రాల ఉంగరం తొడిగిన పాపాయి బుజ్జి పాదం ఒక్కటే ఆసిన్ పోస్ట్ చేశారు. 'ఇప్పుడు మేం ముగ్గురం. అంతకు మించి ఏమీ అడక్కండి' అని ఆ పోస్టుకి కామెంట్ పెట్టారు ఈ మాతృమూర్తి. ఆసిన్ కేరళ అమ్మాయి. ప్రస్తుతం ముంబైలోని తన సొంత ఇంట్లో ఉంటున్నారు. సినిమాలు దాదాపుగా మానేశారు. ఏడు భాషలను అనర్గళంగా మాట్లాడగలిగే ఆసిన్ ఇప్పుడు పాపాయే లోకంగా, ఆ పసిదానికి అర్థమయ్యే భాషను ప్రాక్టీస్ చేస్తున్నారు.


• ఆసిన్

చెట్టు నీడ

అడిగితే చాలదా!

ఇంటిని ఆఫీస్‌కి తెచ్చేయడంపై మగవాళ్లకేవో అభ్యంతరాలు ఉంటాయి. ఆఫీస్ గాంభీర్యం తగ్గుతుందని, ఆడపిల్లల సన్నటి గొంతులు విని కుర్చీలు, బల్లలు మాట వినకుండా నెత్తికెక్కి కూర్చుంటాయని! ఇది కరెక్ట్ కాదు. ఆడవాళ్లు అంతటా ఉండాలి. ప్రతి అనుకూలతలో, ప్రతి ప్రతికూలతలో... మగవాళ్లు ఉన్నట్లే ఆడవాళ్లూ ఉండాలి. ఉత్సాహంగా మేం చేస్తాం అని ముందుకు వచ్చినప్పుడు 'మీరా! ఇక్కడా!!' అంటూ నిరుత్సాహపరచడంలో బైటపడేది మహిళల బలహీనతకాదు, ఆధిక్య భావనలలోని దౌర్బల్యం.

ఉమన్ రిపోర్టర్‌ల ప్రెస్ కాన్ఫరెన్సులు అమెరికా అధ్యక్ష భవనానికి కొత్త! ''ఇక్కడ ఇంతవరకు ఇలాంటివి జరగలేదు మిసెస్ రూజ్వెల్ట్'' అన్నారు వైట్‌హౌస్ ప్రతినిధులు. ''కానీ నాకు వాళ్లతో తరచు మాట్లాడవలసిన అవసరం ఉంటుంది'' అన్నాను. న్యూయార్క్ వార్తాపత్రికల్లో పనిచేస్తున్న ఉమన్ రిపోర్టర్‌లకు ఆహ్వానాలు వెళ్లాయి.


ప్రెస్ కాన్ఫరెన్స్ మొదలైంది. ఎంత కాంతి ఈ అమ్మాయిల కళ్లలో! ఎంత కాన్ఫిడెన్స్! ఎన్ని ఆలోచనలు! చెప్పింది రాసుకోవడంలో వాళ్లకెలాంటి ఆసక్తీ లేదు. ఉన్న చోట ఉండిపోవడంలో వాళ్లకెలాంటి సంతృప్తీ లేదు. ప్రశ్నల మీద ప్రశ్నలు అడుగుతున్నారు. వైట్‌హౌస్ అంతా కలియ తిరుగుతున్నారు. స్త్రీల సంరక్షణ బాధ్యతల్లో ఒక అగ్ర రాజ్యం ప్రపంచ దేశాలకు ఎలా ఆదర్శప్రాయంగా ఉండాలనే విషయమై వారందరికీ స్పష్టమైన అభిప్రాయాలున్నాయి.

''వైట్ హౌస్‌లో మా ఫస్ట్ కాన్ఫరెన్స్ ఇంత హోమ్లీగా ఉంటుందనుకోలేదు'' అందొక అమ్మాయి.

''మేమ్, నాకైతే వెళ్లాలని లేదు. కానీ మా న్యూయార్క్ ఆఫీస్‌లో మీ ప్రెస్ కాన్ఫరెన్స్ విశేషాలను వెంటనే రిపోర్ట్ చెయ్యాలి. వైట్ హౌస్ పైన ఉన్న గదుల్ని చూడాలని ఉంది నాకు'' అంది.

నవ్వొచ్చింది నాకు. ''రేపు మీరంతా ఇక్కడికి లంచ్‌కి వస్తున్నారు. తక్కిన న్యూస్‌పేపర్ గాళ్స్‌ని కూడా మీ వెంట తీసుకురండి. అందరం కలిసే పైన ఉన్న గదులన్నీ చూద్దాం'' అన్నాను.


''కానీ మిసెస్ రూజ్వెల్ట్... అక్కడికెవ్వరినీ అధ్యక్ష భవనం అనుమతించదు'' అన్నారు మల్వీనా థామ్సన్.



ఆవిడ నా కార్యదర్శి. ''ఇది నా ఇల్లు కాదు మల్వీనా. ప్రజాభవనం. వారి భవనాన్ని వారు సందర్శించాలనుకుంటున్నారు. వారికా హక్కు ఉంది'' అన్నాను. అసలు హక్కుల వరకూ ఎందుకు? ఆడపిల్లలు నోరు తెరిచి అడిగినప్పుడు ఏ అనుమతి విధానాల ఉల్లంఘనైనా చట్టబద్ధం కాకుండా పోతుందా?!

(అమెరికా 32వ అధ్యక్షుడు రూజ్‌వెల్ట్ సతీమణి ఎలినార్ రూజ్‌వెల్ట్ స్వగతాలలోంచి చిన్న భాగం)

లవ్ డాక్టర్ నన్నడగొద్దు ప్లీజ్



ప్రియదర్శిని రామ్
లవ్ డాక్టర్

హాయ్ అన్నయ్యా! నేను ఒక అబ్బాయిని లవ్ చేస్తున్నాను. తను కూడా నన్ను లవ్ చేస్తున్నాడు. నన్ను బాగా చూసుకుంటాడు. కానీ 'అలా ఉండకు, ఇలా ఉండకు..' అని చెబుతుంటాడు. ఏమైనా అంటే.. ''నిన్ను నేను కాకపోతే ఇంకెవరు చూసుకుంటారు?'' అంటున్నాడు. నాకు తనంటే చాలా ఇష్టం. నన్ను ఇలా కంట్రోల్ చేస్తున్నాడు అని అనుకోవడం కరెక్టేనా? ప్లీజ్ నాకు చెప్పండి.

– చందన

సిస్టర్..!
నేను ఎలా చెప్పను...?
ఎలా చెప్పగలను...?
ఫ్యూచర్లో మనోడు కంట్రోల్ ఫ్రీక్ అవ్వడాన్ని..
నీకే తెలియాలి..!
నీలో ఎలాంటి మార్పు కోరుకుంటున్నాడో క్లియర్‌గా చెప్ప లేదు.

అయినా పెళ్లి కాక ముందు నీలో మార్పు కోరుకునే వాడు...
పెళ్లయ్యాక ఫార్పు కోరుకోకుండా ఉంటాడా???
'సార్ ఈ ఫార్పు అంటే ఏంటో?'
ఫుల్లు మార్పును ఫార్పు అంటారు నీలూ...!
'అంటే ప్రేమించిన అమ్మాయిని కాదనుకుని, ఇంకో అమ్మాయిని పెళ్లి చేసుకున్నట్టు కదా సార్???'
అబ్బా ఎంత తెలివిగా చెప్పావు నీలూ...! ప్రేమించినప్పుడు నచ్చినవాళ్లు, పెళ్లి చేసుకోవడానికి పనికి రాకపోతే.. పెళ్లిచేసుకోవడానికి నచ్చినవాళ్లు, పెళ్లయ్యాక పనికిరారేమో...!?
'సార్ నన్ను తికమక పెడుతున్నారు. మీరన్నది నేనేమి అనలేదనిపిస్తోంది. యాక్చువల్లీ మీరేమన్నారు..? నేనేమన్నాను సార్..?'
మళ్లీ చదువుకో అర్థమౌతుంది!

ప్రేమ, ఆకర్షణ, టీనేజ్ అనుబంధాల్లోని అయోమయం మిమ్మల్ని గందరగోళపరుస్తుంటే ప్లీజ్ ఈ అడ్రస్‌కు మాత్రం అస్సలు రాయకండి.
లవ్ డాక్టర్, సాక్షి ఫ్యామిలీ, సాక్షి టవర్స్, రోడ్ నంబరు 1, బంజారాహిల్స్, హైదరాబాద్-34. lovedoctorram@sakshi.com

కాసుకో సుడోకు

1	9			6			5	2
5		8		3		6		
2		7	1			9		
3						5	2	4
				1				
7	2	9						8
		6			7	2		5
		2		8		7		9
9	7			2			3	6

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా, నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరం లోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు

3	5	7	9	8	6	4	2	1
1	8	6	4	7	2	5	9	3
9	4	2	3	1	5	7	8	6
5	7	1	8	2	3	9	6	4
6	3	9	7	5	4	2	1	8
4	2	8	1	6	9	3	7	5
7	1	5	2	4	8	6	3	9
8	6	3	5	9	7	1	4	2
2	9	4	6	3	1	8	5	7

సినిమాల్లోకి కొడుకో.. కూతురో.. అల్లుడో... వస్తున్నారంటే పేరెంట్స్ చాలా హ్యాపీ. కానీ, అసలు పండగ అభిమానులదే. కొత్త తరం కొత్త తెరంగేట్రం కావాలనుకుంటారు కదా.

వారసులొస్తున్నారు



జాన్వీ, శ్రీదేవి

అభినయ సుందరి

అందం+అభినయం= శ్రీదేవి. ఫ్రమ్ సౌత్ టు నార్త్ శ్రీదేవికి ఉన్న క్రేజ్ ఏంటో తెలిసిందే. అందుకే వారసురాలిపై చాలా అంచనాలు ఉన్నాయి. శ్రీదేవి పెద్ద కుమార్తె జాన్వీ కపూర్ టీనేజ్‌లోకి వచ్చినప్పటి నుంచి 'ఇదిగో వస్తోంది.. అదిగో వస్తోంది' అని ఒకటే వార్తలు. ఇదిగో.. ఆ సమయం రానే వచ్చేసింది. మరాఠి సూపర్ హిట్ సినిమా 'సైరట్' రీమేక్ 'ధడక్' ద్వారా హీరోయిన్‌గా పరిచయం కానుంది జాన్వీ. ఇదే చిత్రం ద్వారా షాహిద్‌కపూర్ తమ్ముడు ఇషాన్ కట్టర్ కూడా హీరోగా పరిచయం కానున్నాడు. ఈ సినిమా జూలై 6న విడుదల కానుంది. తల్లిలానే జాన్వీ అభినయ సుందరి అనిపించుకుంటుందనే అంచనాలున్నాయి.

మెగా కల్యాణ్



చిరంజీవి, కల్యాణ్

మెగాస్టార్ చిరంజీవి వారసులుగా ఇప్పటికే పలువురు హీరోలు టాలీవుడ్‌లో జోరు కొనసాగిస్తున్నారు. తాజాగా మెగా ఫ్యామిలీ నుంచి ఆయన చిన్నల్లుడు కల్యాణ్ హీరో ఎంట్రీ ఖరారైంది. అల్లుడు కూడా అభిమానులకు వారసుడే కదా. ప్రస్తుతం కల్యాణ్ నటన, డ్యాన్స్, ఫైట్స్‌లో మెలకువలు నేర్చుకుంటున్నాడట. 'జతకలిసే' ఫేమ్ రాకేశ్ శశి ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. ప్రస్తుతం ప్రీ–ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలో సెట్స్‌పైకి వెళ్లనుంది.

అచ్చన్ పేరు నిలబెట్టే మగ



మోహన్‌లాల్, ప్రణవ్

సిక్స్‌టీ ప్లస్ ఏజ్‌లో వెయిట్ తగ్గడం అంటే మాటలా? కానే కాదు. కానీ మోహన్‌లాల్ చేస్తారు. సినిమా కోసం తగ్గుతారు. ఎందుకంటే సినిమా అంటే ప్యాషన్. అందుకే ఆయన్ను 'కంప్లీట్ యాక్టర్' అంటారు. మరి.. ఆయన కుమారుడు ప్రణవ్? తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకుంటాడని మలయాళ ప్రేక్షకులు ఫిక్స్ అయ్యారు. ఆల్రెడీ ప్రణవ్ చైల్డ్ ఆర్టిస్ట్‌గా 'ఒన్నమన్, పునర్జని' సినిమాల్లో కనిపించారు. 'పునర్జని' సినిమాకు ప్రణవ్ కేరళ స్టేట్ అవార్డ్ కూడా సాధించాడు. చిన్నప్పుడు అవార్డు కొట్టేశాడంటే.. హీరోగా వేరే చెప్పాలా? అచ్చన్ (నాన్న) పేరు నిలబెట్టే మగ (కొడుకు) అవుతాడని మోహనల్‌లాల్ ఫ్యాన్స్ అంటున్నారు. 'ఆది' అనే సినిమాతో ఈ నెల 26న హీరోగా స్క్రీన్‌పైకి రాబోతున్నాడు ప్రణవ్. 'పాపనాశం' 'లైఫ్ ఆఫ్ జోసుట్టీ' సినిమాలకు జీతు జోసెఫ్ దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేసిన ప్రణవ్ ఆయన డైరెక్షన్‌లోనే ఇంట్రడ్యూస్ కానుండటం విశేషం.

విక్రమ్ పుత్రుడు



విక్రమ్, ధ్రువ్

అంధుడు, మానసిక స్థితి సరిగ్గా లేని వ్యక్తి, మల్టిపుల్ డిజార్డర్... ఇలా వెరైటీ రోల్స్ ఏం చేయాలన్నా విక్రమ్ రెడీ. ఈయన టాలెంట్ సూపర్. మరి.. వారసుడు. తండ్రి టాలెంట్ కచ్చితంగా ఉంటుందని 'ధ్రువ్'పై ఇప్పటికే బోలెడన్ని అంచనాలు. ధ్రువ్ సన్నాఫ్ విక్రమ్ హీరోగా ఎంటర్ కాబోతున్నాడు. అది కూడా సాదాసీదా సినిమాతో కాదు. సెన్సేషనల్ హిట్ మూవీ 'అర్జున్‌రెడ్డి' తమిళ రీమేక్ ద్వారా ఎంట్రీ ఇవ్వనున్నాడు. దర్శకుడెవరో తెలుసా? ఎవరి పేరు చెబితే ఆర్టిస్టులకు మైండ్ బ్లాంక్ అయిపోతుందో అతగాడే. డైరెక్టర్ 'బాల'. ఆర్టిస్టులను నానా కష్టాలు పెడతాడన్న పేరు బాలాకి ఉంది. కానీ ఆర్టిస్టులకు వచ్చే 'పేరు' కూడా ఆ రేంజ్‌లోనే ఉంటుంది. అన్నట్లు.. బాల డైరెక్షన్‌లో చేసిన 'శివపుత్రుడు'కే విక్రమ్‌కు నేషనల్ అవార్డు వచ్చింది. ఆయన డైరెక్షన్‌లో చేసిన 'సేతు' ఆయనకు బోలెడంత పేరు తెచ్చింది. మరి.. ఈ డైరెక్టర్ చేతిలో పడ్డ ధ్రువ్ 'వర్మ'గా రెచ్చిపోతాడని ఊహించవచ్చు. అదేనండీ.. 'అర్జున్‌రెడ్డి' తమిళ రీమేక్‌కి 'వర్మ' అని టైటిల్ ఫిక్స్ చేశారు.

సూపర్ స్టార్ గ్రాండ్ డాటర్ ఎంట్రీ



కృష్ణ, జాహ్నవి, మంజుల

జాహ్నవి ఎవరనేగా మీ డౌట్. సూపర్‌స్టార్ కృష్ణ మనవరాలు, మంజుల కుమార్తె. మంజుల తొలిసారి దర్శకత్వం వహించిన చిత్రం 'మనసుకు నచ్చింది'. సందీప్ కిషన్, అమైరా దస్తూర్ జంటగా సంజయ్ స్వరూప్, పి.కిరణ్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 26న విడుదలకానుంది. ఈ సినిమా ద్వారా మంజుల కుమార్తె జాహ్నవి టాలీవుడ్‌కి బాలనటిగా పరిచయం అవుతోంది. తాతయ్య కృష్ణ, మేనమామ మహేశ్‌బాబు స్ఫూర్తితో జాహ్నవి బాగా యాక్ట్ చేసిందని ఇండస్ట్రీ టాక్.

నానమ్మ బాటలో మనవరాలు



సారా అలీఖాన్

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ మొదటి భార్య అమ్రితా సింగ్‌ల కుమార్తె సారా అలీఖాన్. చూడచక్కగా ఉంటుంది. హీరోయిన్‌కి కావాల్సిన లక్షణాలన్నీ ఉన్నాయి. 2014 నార్త్ ఇండియా ఉత్తరాఖాండ్‌లో వచ్చిన వరదల ఆధారంగా రూపొందుతున్న 'కేదార్‌నాథ్' సినిమా ద్వారా హీరోయిన్‌గా పరిచయం కాబోతోంది సారా. అభిషేక్ కపూర్ రూపొందిస్తున్న ఈ సినిమాలో సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ హీరోగా నటిస్తున్నారు. ఈ సినిమా డిసెంబర్‌లో విడుదల కానుంది. నానమ్మ షర్మిలా ఠాగూర్ అప్పట్లో పేరున్న కథానాయిక. మనవరాలు కూడా అంత పేరు తెచ్చుకుంటుందా? వెయిట్ అండ్ సీ.

శివానీ ఎంట్రీ షురూ



శివానీ

హీరో కాకముందు రాజశేఖర్ ఎవరు? విలన్. అంతకుముందు డాక్టర్. ఆ తర్వాతే యాక్టర్ అయ్యారు. కుమార్తె శివానీ కూడా తండ్రి పుట్‌స్టెప్స్‌నే ఫాలో అవుతున్నారు. భవిష్యత్తులో ఎంత పెద్ద హీరోయిన్ అయినా ఎడ్యుకేషన్ కంపల్సరీ కదా. అందుకే జీవితారాజశేఖర్ ముందు శివానీని ఎంబీబీఎస్ పూర్తి చేయమన్నారు. శివానీ కూడా స్టడీస్ కంప్లీట్ చేసింది. ఇప్పుడు యాక్టర్‌గా టాలెంట్ నిరూపించుకోవడానికి రెడీ అయ్యారు. హిందీ హిట్ మూవీ '2 స్టేట్స్' తెలుగు రీమేక్ ద్వారా శివానీ ఎంట్రీ షురూ అయింది. ఇక, షూటింగ్ మొదలుపెట్టడమే ఆలస్యం. వయసుకి తగ్గట్టు మంచి లవ్‌స్టోరీతో ఇంట్రడ్యూస్ కాబోతున్న శివానీ సక్సెస్ అయ్యే ఛాన్సెస్ ఎక్కువ. వెంకట్ కుంచం దర్శకత్వం వహించనున్న ఈ చిత్రంలో అడవి శేష్ హీరో.

డాడీ డైరెక్టర్.. సన్ హీరో



కమల్, విజయభాస్కర్

డైరెక్టర్ల పిల్లలు డైరెక్టర్లే అవ్వాలని రూలేం లేదు. హీరోలు కూడా అవుతారు. టి.కృష్ణ తనయుడు గోపీచంద్, రవిరాజా పినిశెట్టి తనయుడు ఆది పినిశెట్టి , పూరి జగన్నాథ్ తనయుడు ఆకాశ్ పూరి హీరోలైన విషయం తెలిసిందే. ఇప్పుడు దర్శకుడు కె.విజయభాస్కర్ తనయుడు కమల్ హీరోగా అరంగేట్రం చేయనున్నారు. విజయభాస్కర్ అనగానే 'నువ్వే కావాలి, మన్మథుడు, నువ్వు నాకు నచ్చావ్, జై చిరంజీవ, మల్లీశ్వరి' వంటి సినిమాలు గుర్తుకురాక మానవు. తండ్రి ఓ మంచి దర్శకుడైనా కొడుకుని మాత్రం కాళీ అనే ఓ కొత్త దర్శకుడి చేత ఎంట్రీ ఇప్పిస్తున్నారు. ప్రస్తుతం ప్రీ–ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. త్వరలో తన కుమారుడి ఎంట్రీని గ్రాండ్‌గా ప్రకటించనున్నారు విజయభాస్కర్.

భవిష్యత్తులో ఇటు సౌత్ అటు నార్త్‌లో మరికొందరు వారసులు రావడానికి రెడీ అవుతున్నారు. బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ ఎంట్రీ ఈ సంవత్సరం ఉంటుందని టాక్. అటు బాలీవుడ్‌లో సన్నీ డియోల్ కుమారుడు కరణ్ 'ఫల్ ఫల్ దిల్ కే పాస్' ద్వారా హీరోగా పరిచయం కానున్నాడు. ఈ చిత్రానికి సన్నీయే దర్శకత్వం వహించడం విశేషం. నటుడు వినోద్ మెహ్రా తనయుడు రోహన్ మెహ్రా కూడా 'బాజార్'తో పరిచయం కాబోతున్నాడు. సైఫ్ అలీఖాన్ హీరోగా రూపొందిన 'బాజార్'లో రోహన్ కీలక పాత్ర చేశాడు. షారుక్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ కూడా తెర మీద కనబడటానికి రెడీ అవుతున్నాడు.

● దేరంగుల జగన్, గౌతమ్ మల్లాది

రాశి ఫలాలు (సౌరమానం)



జన్మనక్షత్రం తెలియదా?
నో ప్రాబ్లమ్! మీ పుట్టినరోజు తెలుసా?
మీ పుట్టిన తేదీని బట్టి ఈవారం
(జనవరి 20 నుంచి 26 వరకు)
మీ రాశి ఫలితాలు

డా॥ మైలవరపు శ్రీనివాసరావు
జ్యోతిష్య పండితులు

మేషం
(మార్చి 21 - ఏప్రిల్ 19)

ఒక ఆటని ఆడే సందర్భాల్లో అన్నిసార్లూ మీకే గెలుపు ఉండదు. అవతలి వానికి కూడా మీ అన్ని లేకపోయినా ఏ ఒకటో రెండో మార్లు గెలుపు ఉంటుంది కదా! అలాగే ఇన్ని రోజుల నుండీ గెలుపుని పొందుతున్న మీకు ఈ వారం విజయమైతే, తీవ్ర ప్రయత్నం శ్రమల మీద మాత్రమే సిద్ధిస్తుంది. ఇదీ ఒకందుకు మంచిదే. ప్రయత్నం, పట్టుదల అనే వాటి ఆధారంగా విజయం లభిస్తే ఉండే ఆనందమే వేరు. పదిసార్లు ఆనందంగా గుర్తు చేసుకోవచ్చు. నిరాశ లేకుండా మరోమారు ప్రయత్నించే ఊహకి రావచ్చు బలంగా.

ఒకప్పుడెప్పుడో చేసిన వాగ్దానాన్ని ఇప్పుడు కార్యరూపంలో పెట్టలేని పక్షంలో వారింటికి వెళ్లిగాని, వారిని పిలిచి గాని ఉన్నదున్నట్టుగా చెప్పండి. వారిలో ఆశాలతని పెరగనీయకండి. మీరు మొగమాటం సంకోచం పడిన పక్షంలో ఈ తాడే ముందునాటికి పామై కాటేసే పరిస్థితి రావొచ్చు. అగ్ని శత్రు ఋణ వాగ్దాన భంగాలని ఎంత తొందరగా చెప్పుకుని పరిష్కరించుకుని ఒడ్డున పడితే అంత మంచిది... బుద్ధికీ, శారీరక ఆరోగ్యానికి కూడా.

పనులన్నీ విజయవంతమయ్యాయని మీరనుకుంటే కాదు. దానికి సంబంధించిన వ్యక్తులకి చూపించి 'ఆ మాటని అనిపించుకుని' విజయం సాధింపబడిందనే నిర్ణయానికి రండి. ఆత్మీయులూ కొందరు బంధుమిత్రులూ అనుకోకుండా వచ్చే సందర్భం గానూ తప్పనిసరి ఆడంబరాలకి పోవలసి వచ్చే కారణంగానూ జేబుని బరువుగా ఉంచుకోండి ఎప్పటికప్పుడు.

మీకు బాగా కలిసొస్తుందనే విషయం గమనిస్తున్న కొందరి దృష్టి మీ మీద ఉం(టుం)ది కాబట్టి, ఎచ్చులు (మిమ్మల్ని మీరు పొగుడు కోవడం అతిశయంగా పలకడం) మానడం ఎంతైనా మంచిది. మరీ బీద అరుపులు వద్దు గాని ప్రతిక్షణమూ నోరు తెరిచి మీ ఆనందాన్ని ప్రకటిస్తూ ఉండకండి.

లౌకిక పరిష్కారం - ఖర్చుల్ని నియంత్రించుకోండి. అలాగని పిసినారిగా వ్యవహరిస్తూ మిమ్మల్ని మీరు వెలితి చేసుకోకండి.

అలౌకిక పరిష్కారం - శివాలయానికి 121 మారేడు దళాలని సమర్పించుకోండి.

మిథునం
(మే 21 - జూన్ 20)

'ఇందరు ఇన్ని పనుల్ని బాధ్యతగా చేస్తున్నావు కదా! మరి నీకు పనులుండవా?' అని అడిగితే 'నా పనుల్ని మరొకరికి అప్పచెప్పానుగా!' అన్నాట్ట వెనకటికి ఒకడు. అలా మీరు మీ పనుల్ని మరొకరికి అప్పచెప్పి అందరి పనుల్నీ నెత్తికెత్తుకోవడం పూర్తిగా మానెయ్యండి. చుట్టూ ఉన్న మొక్కలకి నీళ్లన్నీ వెళ్తూంటే ప్రధాన వృక్షానికి ఎదుగుదల ఉండదు.

మీకుండే సహజమైన ఓర్పు మీకు రక్షణ కవచంగా పనిచేస్తుంది. దాన్ని కొనసాగించుకోండి. ఉద్యోగం మాత్రమే ప్రధానాదాయ మార్గంగా ఎంచుకోకుండా మరో ఆదాయ మార్గాన్ని కూడ ఎన్నుకోవడం మంచిది. మీకు ఆ నేర్పరితనం ఉంది. అయితే మీరు అలా చేసిన ప్రతిపనికీ ధర్మబద్ధంగా ఆదాయాన్ని అపేక్షించకండి తప్ప ఊరికే చేసిన సేవ గాలికెగిరిన పేలపిండితో సమానమే. వ్యక్తులకి కృతజ్ఞతా భావం కూడా ఉండదు – ముఖ్యంగా మీ విషయంలో.

మీరు, మీ జీవిత భాగస్వామీ ఉద్యోగాదుల రీత్యా వేరు వేరు ప్రదేశాల్లో గనుక ఉంటే, ప్రతి నిత్యం పలుకరించుకుంటూ ఉండండి. రోజూ చూసుకోవడం లేదా కనీసం మాట్లాడుకోవడం లేని పక్షంలో అనురాగం ఉండే అవకాశం తగ్గే సూచన ఉంది. (సౌహృదయం నాస్త్యపశ్యతః) ఇది పెద్దలు చెప్పిన మాటే. అయితే ప్రస్తుత దశలో మీకు ఈ తీరు నిత్య సంభాషణం అవసరం.

ఎప్పుడెప్పుడో వేసిన విత్తనాలు చెట్లుగా మారి నేటికి ఫలసాయానికొచ్చినట్లు ప్రస్తుతం ఏదేదో విధంగా ధనం పుష్కలంగా చేతికందే అవకాశముంది. అయితే ఋణాన్ని ఇయ్యడం, ఎంతటి అవసరమని చెప్పినా హామీ లేదా వాగ్దానం చేయడం ఎట్టి పరిస్థితుల్లోనూ మీకు మంచిది కాదు. ఇస్తాను ఇస్తానంటూ ఆశపెట్టకుండా ఆది నిష్ఠురమంటారే! – అలా ఇయ్యలేనని స్పష్టంగా చెప్పండి. ప్రస్తుత దశలో అదే మంచి సమాధానం.

లౌకిక పరిష్కారం - ఆదాయం బాగుంది కదా! అని ఋణాలియ్యకండి. ఆశతో, అలాగే అనవసర వస్తువులని కొనకండి.

అలౌకిక పరిష్కారం - గణపతికున్న 16 నామాలనీ (సుముఖశ్చైకదంతశ్చ ...) నిరంతరం పఠిస్తూ ఉండండి.

సింహం
(జూలై 23 - ఆగస్ట్ 22)

ఏ కార్యక్రమం కోసం విరాళాలని వసూలు చేశారో లేదా ఏ ఉద్దేశ్యాన్ని నెరవేరుస్తానని చెప్పి ప్రజాధనాన్ని పోగు చేస్తున్నారో, ఆ సొమ్ము కారణంగా అనవసర విరోధాలూ, తగాదాలూ మళ్లీ బాగా పెరిగే అవకాశముంది కాబట్టి, ఎప్పటికప్పుడు లెక్కలని చూపించేస్తూ ఉండడం మంచిది. పొరపాటున కూడా ఈ సొమ్ముని మీ వ్యక్తిగతమైన పాతబాకీలను తీర్చుకోవడానికి వినియోగించుకోవద్దు.

'ఋణార్ణవమ్' అనే ఓ మాట ఉంది సంస్కృతంలో. ఇక్కడి బాకీని తీర్చడం కోసం మరోచోట ఋణాన్ని తీర్చడమని అర్థం. అంతేకాదు, ఒకరికి తాకట్టు పెట్టిన ఆస్తినే మరొకరికి హామీగా చూపడం.. ఇటువంటివి.. మరేం ఫరవాలేదనే ధీమాతో చేయవచ్చు కాని తీవ్ర సంక్షోభంలో పడిపోయే అవకాశం ఉంది. పూర్తిగా ఈ తీరు పనుల్ని మానేయండి.

వ్యాపారంలో తీవ్రమైన పని ఒత్తిడి ఉండే కారణంగా చేయవలసిన పనుల్ని మర్చిపోతూ ఉండవచ్చు కాబట్టి భరించగలిగినంత జీతంతో ఓ వ్యక్తిని నియమించుకోవడం ఎంతైనా అవసరం. సకాలంలో చేయాల్సిన పనులు జాప్యమయ్యే అవకాశముంది కాబట్టి మరొకరి సహాయం ఎంతైనా అవసరం. సంపాదించిన స్థిరమైన ఆస్తుల విలువలు పెరిగిన కారణంగా ఆనందోత్సాహాలతో ఉంటారు. దానికి తోడుగా ఈ ఋణాలకి సంబంధించిన చిక్కుల్ని తీర్చుకున్న పక్షంలో మరింత సంతోషం మీది కాగలదు.

న్యాయస్థానంలో మీకు అనుకూలంగానే తీర్పు లభించే అవకాశముంది. అయినప్పటికీ సాహస కృత్యాలు సరికాదు. అన్నివిధాలా సరైనదనుకున్నప్పుడే ఆస్తిని కొనడం లేదా అమ్మడం మంచిది తప్ప చిక్కుల్ని పెట్టద్దు– చిక్కుల్లో పడవద్దు. శారీరక ఆరోగ్యవిషయంలో జాగ్రత్తని తీసుకోండి. సంతానానికి సంబంధించిన విద్య బాగా ఉండే కారణంగా ఆనందంతో ఉంటారు.

లౌకిక పరిష్కారం - ఇతరుల్ని చిక్కుల్లో పెట్టద్దు– మీరు చిక్కుల్లో పడద్దు. ధర్మబద్ధంగానే ఉండడం మంచిది.

అలౌకిక పరిష్కారం - లక్ష్మీగణపతి మంత్రాన్ని మననం చేసుకోవడం లేదా హోమం చేయించుకోవడం మంచిది.

వృషభం
(ఏప్రిల్ 20 - మే 20)

ఎవరో బాగా తెలిసిన వ్యక్తి అధికారిగా రావడమో లేక వ్యాపారంలో మంచి గిరాకీలు లభించడమో లేదా వృత్తికి సంబంధించిన కార్యాలన్నీ సాఫీగా సాగుతుండడమో అన్న కారణంగా మీరు మీ వృత్తి ఉద్యోగ వ్యాపార స్థలాలకి సక్రమంగా వెళ్లరు. సమయపాలన అసలు ఉండకపోవచ్చు కూడ. ఈ రెండూ సరికావని గమనించండి – ఇతరుల కళ్లు మీ మీద పనిచేస్తూ ఉన్నాయని గ్రహించండి. ఇప్పటికింకా మీ గురించి చాటుగా మాట్లాడుకుంటున్న స్థాయిలోనే మీ శత్రువులున్నారు గాని, మీరిలాగే ప్రవర్తిస్తే మీ గురించి కాగితాలు వేగంగా కదిలే పరిస్థితి వస్తుంది. జాగ్రత్తగా ఉండండి. 'ఏ ఇబ్బందీ లేదు కదా!' అనుకుంటూ మీకు విధేయతతో పనిచేస్తున్న మీ శరీరాన్ని మరింత శ్రమకి గురి చేయకండి. సకాలంలో నిద్ర, సరైన సమయానికి తిండినీ శరీరానికి అందిస్తూ శరీరంలోని ఏ అవయవమూ సమ్మెకి దిగకుండా ఉండేలా చేసుకోండి. తేలికపాటి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం మంచి పనే!

'నాకు అందరితో పరిచయం – ఇందరితో స్నేహం – ఎందరితోనే బంధుత్వం... ఉండగా నాకేమిటి?' అనుకోకండి. తన కంటె వేయిరెట్ల బలమున్న ఏనుగునీ, తన కంటె వంద రెట్ల ఎత్తులో ఎగురుతున్న పక్షినీ, తన కంటె పదుల రెట్ల లోతులో తిరుగుతున్న జలచరాన్నీ... ఇలా ఎవరినైనా మోసగించి బంధించి అవసరమైతే చంపి తినగల శక్తి మనుష్యజాతిది. వృత్తి ఉద్యోగ వ్యాపారాల్లో మీ స్థాయి ఎంతటిదైనా అహంకరించకండి. మాట తూలనాడకండి. వాగ్వివాదాలకి దిగకండి. అన్నిటికీ మించి ప్రతీకారబుద్ధి విడనాడండి. మీపై అధికారికి సూచనలనీ సలహాలనీ మానండి. ఇలా మీరు ప్రవర్తిస్తే గొప్ప ఆనందాన్ని పొందే వార్తని వినబోతారు. మంచి ఆశని పుట్టించే ఒక సందర్భం రాబోతోంది. చిన్నప్పటి ముసలి – పులి కంకణం కథని గుర్తు చేసుకుని సన్నగా నవ్వి సున్నితంగా తిరస్కరించండి తప్ప ప్రతిస్పందనని తీవ్రతరం చేయొద్దు.

లౌకిక పరిష్కారం - వృత్తి ఉద్యోగవ్యాపారాల్లో శత్రు బాధ ఎక్కువైన కారణంగా అత్యాశకి పోవద్దు – అజాగ్రత్తగా ఉండద్దు.

అలౌకిక పరిష్కారం - ఆంజనేయుని ద్వాదశ నామ స్తోత్రాన్ని (హనుమానంజనాసూనుః) రోజూ చదువుకోండి.

కర్కాటకం
(జూన్ 21 - జూలై 22)

చిల్లున్న సంచిలో ఎన్ని నాణేలని ఎన్ని వేస్తున్నా, ఇంటికొచ్చేసరికి ఖాళీ సంచి మాత్రమే మిగులుతుంది. మీరు ఎన్ని ప్రణాళికలు వేసుకుని శ్రమించి, ఇబ్బందులు రాకుండా ముందుచూపుతో ప్రణాళిక వేసుకుని సాధించిన సొమ్ము మీ జీవిత భాగస్వామీ, అలాగే సంతానం కారణంగా అనవసర వ్యయం ఏర్పడి ఊహించినంత నిలువ చేయలేకపోతారు. కుటుంబానికి మీరు పడుతున్న శ్రమని వాళ్లకి అర్థమయ్యేలా మిమ్మల్ని మీరు పొగుడుకోకుండా బాధ్యతతో చెప్పండి. తప్పక సత్ఫలితాలొస్తాయి.

వ్యాపారానికి సంబంధించిన లావాదేవీలు రాసుకున్న పుస్తకం కన్పడకపోవడం గాని, సొమ్ముని ఇవ్వయవలసిన బాకీదారుడు కన్పించకుండా, మాటకి అందకుండా ఎక్కడికో వెళ్లిపోయిన కారణంగా కొద్దిమొత్తంలో ధననష్టాన్ని పొందుతారు. దగ్గరి వారైన కారణంగా మాట జారలేకపోతారు. ఒకప్పుడు వారి సహాయాన్ని తీసుకున్న కారణంగా మీరు విరుచుకుపడ(లే)కపోవడం ఆ బాకీదారునికి కొండంత అండ అని గుర్తించాలి. కుటుంబంలో విద్యార్థి దశలో ఉన్నవారి చదువులు బాగానే ఉన్నా, వారి ప్రవర్తనని కొద్దిగా పరామర్శించి చూడాల్సిందే. మీలో వృత్తిపరంగా కాకుండా మరో తీరు నేర్పు కూడా ఉండే కారణంగా ఆ కళ ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవడానికి వెనుకాడకండి. గడ్డి కంటె దూదీ, దూది కంటే అప్పునడిగే చేయీ తేలిక అనే మాటని ఎప్పుడూ గుర్తుంచుకుని ప్రవర్తించండి. ధర్మబద్ధమైన ఆదాయం అవినీతిమయం కాదు గదా!

ముఖ్యంగా తేలికపాటి ఆరోగ్య పరీక్షలు తప్పకుండా మీకు అవసరం ముందు జాగ్రత్తకోసం. నిర్లక్ష్యం వద్దు.

లౌకిక పరిష్కారం - ఆరోగ్యపరీక్షని చేయించుకోండి. రూపాయి ఖర్చుతో వేయి రూపాయల్ని ఆదా చేసుకోవచ్చు.

అలౌకిక పరిష్కారం - ధన్వంతరి మంత్రాన్ని కానీ, సూర్యస్తోత్రాన్ని కానీ చదువుకుంటూ ఉండండి.

కన్య
(ఆగస్ట్ 23 - సెప్టెంబర్ 22)

ఎంత కష్టం వచ్చినా ధర్మబద్ధంగా నిలిచిన కారణంగా మీ మార్గాలన్నీ రాజమార్గాల్లా ఉంటూ చేపట్టిన ప్రతిపనీ విజయవంతంగా ముగుస్తుంది. మీరు అన్నిటా విజయాన్ని సొంతం చేసుకుంటున్న కారణంగా ఇతరులకి ఈర్ష్య ఉండడం అనేది వారి తప్పుకాదు. అది లోకసహజమైన విషయం. కాబట్టి వీలయినంతలో గుంభనగా ఉండడం, అతి ముఖ్యమైన వారికి యథాశక్తి సహకరించడం మంచిది.

మీ విజయ పరంపరని దృష్టిలో ఉంచుకుని ఒకప్పటి శత్రువులు మీ సంస్థల్లో భాగస్వాములు కావాలనే ఉద్దేశ్యంతో రావచ్చు. అలాగేనంటూ వాయిదా వేస్తూ సున్నితమైన మీ తిరస్కారభావాన్ని క్రియారూపంగా చెప్పండి తప్ప నేరుగా 'కుదరదు– వద్దు' అని అనకండి. కుటుంబ సభ్యులందరికీ 'గుంభన'తప్పదనే విషయాన్ని విడమరచి చెప్పండి.

వృద్ధులూ అనుభవజ్ఞులూ అయినవారు మీ ప్రవర్తనకి ఆకర్షింపబడి మీకు చేరువ అవుతారు. వారిని విశ్వసిస్తూ పనుల్లో లగువు బిగువులని గ్రహించి దూసుకుపొండి. అనుకూల ఫలితాలే లభిస్తాయి.

ఎప్పటినుండో పరిష్కారం నోచుకోని దీర్ఘకాలిక సమస్యల్లో ఒకదాన్ని తీసుకుని పరిష్కారదిశగా ప్రయత్నించండి. అవరోధాలు వాటంతట అవే తొలగిపోతాయి– అంతేగాక ఈ సందర్భంగా కొన్ని మంచి పరిచయాలు ఏర్పడతాయి. నిస్వార్థంగా మీకు సహాయపడే వ్యక్తులు మీకు అండగా నిలబడతారు కూడ.

మీరు ఉద్యోగస్థులైనట్లయితే మీ ప్రతిభని గుర్తిస్తూ ఓ పురస్కారం లభించవచ్చు. విద్య, వైద్యరంగాలకి చెందినవారికి మంచి అనుకూల కాలం ఇది. శత్రువులు చికాకుని కల్గించబోతే క్రియారూపంగా మౌనంగా ఎ దుర్కోండి తప్ప, వాగ్వివాదమూ దౌర్జన్య ప్రయత్నాలూ అస్సలు మంచిది కావు.

లౌకిక పరిష్కారం - మంచి జరుగుతుండడమంటే పల్లానికి ప్రయాణిస్తుండడం వంటిది. జాగ్రత్త మరింత అవసరం.

అలౌకిక పరిష్కారం - సామూహికంగా శ్రీ విష్ణుసహస్రనామాన్ని పఠించండి.

ఎనిమిది రకాల కేన్సర్లకు ఒకే రక్తపరీక్ష!

ప్రాణాంతక కేన్సర్ వ్యాధిని ఎంత తొందరగా గుర్తిస్తే మనం బతికే అవకాశం అంత ఎక్కువ ఉంటుంది. అందుకే ఒకే రక్త పరీక్ష ద్వారా దాదాపు ఎనిమిది రకాల కేన్సర్లను గుర్తించేందుకు జాన్ హాప్కిన్స్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు ఓ వినూత్నమైన పద్ధతిని అభివృద్ధి చేశారు. 'కేన్సర్‌సీక్' అని పిలుస్తున్న ఈ కొత్త పద్ధతి శరీర కణజాలాన్ని కోసి పరీక్షించడం (బయాప్సీ) కంటే ఎంతో సురక్షితమైన, కచ్చితమైన ఫలితాలిచ్చేది కూడా



అంటున్నారు వీరు. దాదాపు 90 శాతం మరణాలకు కారణమవుతున్న కేన్సర్లను కేన్సర్‌సీక్ ద్వారా గుర్తించవచ్చంటున్నారు నికోలస్ పాపాడోపౌలోస్. శరీరంలో కేన్సర్ కణాలు ఏర్పడితే... కొంత సమయం తరువాత వీటి తాలూకూ అవశేషాలు కొన్ని రక్తంలో తిరుగుతూ ఉంటాయి. కేన్సర్‌సీక్ ద్వారా ఇలాంటి డీఎన్ఏ ముక్కలను.. కేన్సర్ కణాలకు మాత్రమే పరిమితమైన కొన్ని రకాల ప్రొటీన్లను గుర్తిస్తారు. అండాశయ, కాలేయ, ఉదర, క్లోమ, ఆహారనాళం, ఊపిరితిత్తులు, రొమ్ములతో పాటు పెద్ద పేవు/మల ద్వార కేన్సర్ కణాలన్నింటిలో సామాన్యంగా కనిపించే ప్రొటీన్లు, డీఎన్ఏ ముక్కలను గుర్తించేందుకు తాము కొన్ని వందల జన్యువులు, దాదాపు 40 ప్రొటీన్ మార్కర్లను పరిశీలించామని ఈ పరిశోధనల్లో పాల్గొన్న శాస్త్రవేత్త జోషువా కోహెన్ తెలిపారు. ఇతర అవయవాలకు వ్యాప్తి చెందని దశలో కేన్సర్లు ఉన్న దాదాపు వెయ్యిమందిపై ఈ పరీక్ష నిర్వహించి చూశామని, అండాశయ కేన్సర్‌ను ఇది 98 శాతం కచ్చితత్వంతో గుర్తించగా... రొమ్ము కేన్సర్ విషయంలో ఫలితం 33 శాతం ఉందని వివరించారు. ఈ ఎనిమిది రకాల కేన్సర్లలో ఐదింటికి ఇప్పటివరకూ ఏ రకమైన పరీక్ష కూడా లేదని చెప్పారు.

గుండెజబ్బులకు నానో మందు!


గుండెజబ్బులతో బాధపడేవారికి నానో స్థాయి కణాలతో సరికొత్త మందును అభివృద్ధి చేశారు ఇటలీ, జర్మనీ శాస్త్రవేత్తలు. సైన్స్ ట్రాన్స్‌లేషనల్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురితమైన వివరాల ప్రకారం ఈ మందును ట్యాబ్లెట్ల రూపంలో



కాకుండా ఉబ్బస వ్యాధి మందుల్లా పీల్చుకోవాల్సి ఉంటుంది. దీనివల్ల మందు చాలా వేగంగా గుండెను చేరుకుని కార్డియోమయసైట్ కణాల ద్వారా గుండె పనితీరును మెరుగుపరుస్తుందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఎముకలు, పళ్లలో ఉండే కాల్షియం ఫాస్ఫేట్ నానో కణాలను ఉపయోగించుకుని మందును గుండెకు చేర్చడం ఇందులో కీలకమని వివరించారు. ఎలుకలపై ఈ మందును ప్రయోగించినప్పుడు మంచి ఫలితాలు వచ్చాయని, గుండె నుంచి రక్తం బయటకు పంప్ అయ్యే మోతాదు 17 శాతం వరకూ పెరిగిందని వివరించారు. మనుషుల మాదిరి ఊపిరితిత్తుల వ్యవస్థ ఉన్న పందులపై కొన్ని ప్రయోగాలు చేశామని, సంప్రదాయ పద్ధతుల కంటే చాలా వేగంగా మందు గుండెకు చేరడాన్ని గుర్తించామని చెప్పారు. నానో స్థాయి కణాలను పీల్చుకున్నప్పటికీ ఎలుకలు, పందుల గుండె కణజాలాల్లో ఎలాంటి దుష్ప్రభావాలూ కనిపించలేదు. మరిన్ని పరిశోధనలు చేసిన తరువాత ఈ మందును మానవుల్లోనూ పరీక్షించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

కాంక్రీట్ పగుళ్లు పూడిపోతాయి!

ఇళ్లు, భవనాలు.. ఆఖరుకు వంతెనలైనా సరే.. కాంక్రీట్ వాడినప్పుడు కొంతకాలం తరువాత పగుళ్లు ఏర్పడటం సహజం. వాటిని గమనించి సకాలంలో పూడిస్తే మంచిదే... లేదంటే నిర్మాణం మొత్తం కూలిపోయే ప్రమాదముంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు న్యూయార్క్‌లోని బింగ్‌హామ్‌టన్ యూనివర్శిటీ శాస్త్రవేత్తలు ఓ వినూత్న మార్గాన్ని కనుక్కొన్నారు. కాంక్రీట్‌కు ప్రత్యేక రకానికి



చెందిన ఫంగస్ (శిలీంధ్రం)ను చేరిస్తే.. పగుళ్లు వాటంతట అవే పూడిపోతాయని వీరు అంటున్నారు. కాంక్రీట్‌లో పగుళ్లు ఏర్పడినప్పుడు గాలి, నీరు అక్కడకు చేరుకుంటాయన్నది మనకు అనుభవమైన విషయం. కాంక్రీట్‌లో ఫంగస్ తాలూకూ గుడ్లు (స్పోర్స్), పోషకాలూ ఉన్నాయనుకోండి... గాలిలోని ఆక్సిజన్, నీరును ఉపయోగించుకుని ఎదుగుతాయి. పెరిగే క్రమంలో ఇవి కాల్షియం కార్బొనేట్ (నత్తగుల్లల పెంకు ఈ పదార్థంతోనే తయారవుతుంది)ను విడుదల చేస్తాయి. ఫలితంగా అక్కడి చీలిక కాస్తా పూడిపోతుంది. ఆక్సిజన్, నీరు అందదు కాబట్టి ఫంగస్ మళ్లీ నిద్రాణ స్థితికి చేరుకుంటుంది. అయితే తమ పరిశోధన ప్రస్తుతానికి ప్రారంభ దశలో మాత్రమే ఉందని, మరింత విస్తృత పరిశోధన తరువాత గానీ ఈ ఫంగస్ కాంక్రీట్‌ను అందరికీ అందుబాటులోకి తీసుకు రావడం సాధ్యం కాదని శాస్త్రవేత్తలు తెలిపారు.

సాక్షి ఫ్యామిలీ
సినిమా
హైదరాబాద్
శనివారం
20-1-2018

నువ్వుల్ నవ్వుల్

ఇది హేమంత ఋతువు...
ఆకలి, జీర్ణశక్తి ఎక్కువగా ఉండే ఋతువు...
శరీరానికి జీర్ణశక్తి అధికంగా ఉన్నప్పుడు తక్కువ శక్తినిచ్చే పదార్థాలు సరిపోవు.
అధిక జీర్ణశక్తికి అనుగుణంగా ఆహారం తీసుకోవాలి.
నూనెపదార్థాలు కలిగిన ఆహారం అందించాలి.
అలాగని నూనె నేరుగా తీసుకోవడం వల్ల ఎక్కువ ప్రయోజనం ఉండదు...
అధికంగా నూనె ఉండే నువ్వులను నేరుగా తీసుకోవడం వల్ల
జీర్ణశక్తి బావుంటుంది.
పోషకాలు, ఖనిజాలు అధికంగా అందుతాయి.
నువ్వులుంటే ఆనందాల పువ్వులు... ఆరోగ్యాల నవ్వులు...



నువ్వుల అన్నం

కావలసినవి: **బియ్యం** – అర కేజీ; **నువ్వులు** – 100 గ్రా.; **జీడి పప్పులు** – కొద్దిగా; **కిస్‌మిస్** – కొద్దిగా; **ఉల్లిపాయ** – 1; **వెల్లుల్లి** – 2 రేకలు; **పోపు కోసం:** పచ్చి మిర్చి – 4; **పచ్చి సెనగపప్పు** – టీ స్పూను; **మినప్పప్పు** – టీ స్పూను; **ఆవాలు** – టీ స్పూను; **జీలకర్ర** – టీ స్పూను; **ఎండు మిర్చి** – 4; **నెయ్యి** – తగినంత; **ఉప్పు** – తగినంత.

తయారి: ● ముందుగా బియ్యం శుభ్రంగా కడిగి తగినన్ని నీళ్లు జత చేసి ఉడికించాలి ● బాణలిలో నూనె లేకుండా నువ్వులు వేసి దోరగా వేయించి, చల్లారాక మిక్సీలో వేసి పొడి చేయాలి ● బాణలిలో నెయ్యి వేసి కరిగాక జీడి పప్పులు, కిస్‌మిస్ వేసి వేయించి తీసేయాలి ● అదే బాణలిలో పచ్చి సెనగపప్పు, మినప్పప్పు, ఆవాలు, జీలకర్ర, ఎండు మిర్చి వేసి వేయించాక ఉల్లి తరుగు జత చేసి దోరగా వేయించాలి ● ఒక పాత్రలో అన్నం వేసి పొడిపొడిగా చేయాలి ● నువ్వుల పొడి, వేయించిన డ్రైఫ్రూట్స్, వేయించిన పోపు, ఉప్పు వేసి బాగా కలపాలి ● టొమాటో పచ్చడితో తింటే రుచిగా ఉంటుంది.

నువ్వుల చపాతీ

కావలసినవి: **గోధుమ పిండి** – కప్పు; **క్రీమ్** – కప్పు; **గోరు వెచ్చటి పాలు** – 4 టేబుల్ స్పూన్లు; **తెల్ల నువ్వులు** – టేబుల్ స్పూను (నూనె లేకుండా బాణలిలో వేయించాలి); **నల్ల నువ్వులు** – టేబుల్ స్పూను; **నెయ్యి** – టీ స్పూను; **ఉప్పు** – తగినంత.

తయారి: ● ముందుగా ఒక పాత్రలో గోధుమ పిండి, క్రీమ్, నల్ల నువ్వులు, తెల్ల నువ్వులు, ఉప్పు వేసి బాగా కలపాలి ● పాలు జత చేస్తూ, చపాతీ పిండిలా కలిపి అర గంటసేపు పక్కన ఉంచాలి. (అవసరమనుకుంటే కొద్దిగా నీళ్లు జత చేయొచ్చు) ● పిండిని ఉండలుగా చేసుకుని, నెయ్యి అద్దుతూ చపాతీలా ఒత్తాలి ● స్టౌ మీద పెనం వేడయ్యాక ఒక్కో చపాతీని వేసి నేతితో కాల్చాలి ● క్యాలీఫ్లవర్ కూరతో తింటే రుచిగా ఉంటాయి.





సెసేమ్ క్రిస్ప్స్

కావలసినవి: **కోడి గుడ్డు** – 1 (తెల్ల సొన మాత్రమే); **పంచదార** – 30 గ్రా.; **మైదా పిండి** – 30 గ్రా.; **బటర్** – 20 గ్రా. (ఉప్పు లేని బటర్); **నువ్వులు** – 90 గ్రా. (దోరగా వేయించాలి); **నెయ్యి** – కొద్దిగా.

తయారి: ● ఒక పాత్రలో కోడిగుడ్డు తెల్ల సొన వేసి బాగా గిలకొట్టాలి ● పంచదార జత చేసి, కరిగే వరకు మరో మారు గిలకొట్టాలి ● కరిగించిన బటర్ జత చేయాలి ● జల్లించిన మైదా పిండి జత చేసి ఉండలు లేకుండా బాగా కలపాలి ● వేయించిన నువ్వులు జత చేయాలి ● బేకింగ్ ట్రేకి నెయ్యి పూయాలి ● కలిపి ఉంచుకున్న మిశ్రమాన్ని స్పూనుతో కొద్దికొద్దిగా దూరం దూరంగా పరచాలి ● ఫోర్క్ సహాయంతో గుండ్రంగా వచ్చేలా సరిచేయాలి ● 170 డిగ్రీల దగ్గర వేడి చేసి ఉంచుకున్న అవెన్‌లో ఉంచి సుమారు 10 నిమిషాల తరవాత తీసేయాలి ● మరో రెండు నిమిషాలు ఉందనగా సెసేమ్ క్రిస్ప్స్‌ను తిరగేయాలి ● రెండు నిమిషాలయ్యాక బయటకు తీసేయాలి ● కొద్దిగా చల్లారాక అందించాలి.



నువ్వుల పులుసు

కావలసినవి: **నువ్వులు** – 100 గ్రా. (బాణలిలో నూనె లేకుండా వేయించాలి); **ఉల్లికాడలు** – 2 (సన్నగా తరగాలి); **చింతపండు** – కొద్దిగా (నీళ్లలో నానబెట్టి, చిక్కగా పులుసు తీసి పక్కన ఉంచాలి); **ఉప్పు** – తగినంత; **పసుపు** – కొద్దిగా; **బెల్లం పొడి** – టేబుల్ స్పూను; **బియ్యప్పిండి** – టేబుల్ స్పూను; **పోపు కోసం:** **ఆవాలు** – అర టీ స్పూను; **జీలకర్ర** – అర టీ స్పూను; **ఎండు మిర్చి** – 5; **ఇంగువ** – చిటికెడు; **కరివేపాకు** – 2 రెమ్మలు; **కొత్తిమీర** – కొద్దిగా

తయారి: ● బాణలిలో నూనె కాగాక ఆవాలు, జీలకర్ర, ఎండు మిర్చి, ఇంగువ వేసి వేయించాలి ● ఉల్లికాడలు జత చేసి కొద్దిగా వేయించాలి ● చింతపండు పులుసు జత చేసి బాగా కలపాలి ● రెండు గ్లాసుల నీరు, ఉప్పు, పసుపు, నువ్వుల పొడి వేసి ఉడికించాలి ● బియ్యప్పిండిని చిన్న గ్లాసుడు నీళ్లలో ఉండలు లేకుండా కలిపి, ఉడుకుతున్న పులుసులో వేసి మరోమారు ఉడికించి దింపేయాలి ● అన్నంలోకి చాలా రుచిగా ఉంటుంది.

నువ్వుల స్వీట్ చట్నీ

కావలసినవి: **నువ్వులు** – 100 గ్రా.; **చింతపండు** – 100 గ్రా.; **బెల్లం పొడి** – 100 గ్రా.; **ఉప్పు** – తగినంత; **పోపు కోసం:** **ఎండు మిర్చి** – 20; **పచ్చి సెనగపప్పు** – టేబుల్ స్పూను; **మినప్పప్పు** – టేబుల్ స్పూను; **ఆవాలు** – టీ స్పూను; **జీలకర్ర** – టీ స్పూను; **ఇంగువ** – అర టీ స్పూను; **నువ్వుల నూనె** – 2 టేబుల్ స్పూన్లు

తయారి: ● ముందుగా బాణలిలో నూనె లేకుండా నువ్వులను దోరగా వేయించి తీసి చల్లారాక మిక్సీలో వేసి మెత్తగా పొడి చేయాలి ● అదే బాణలిలో కొద్దిగా నూనె వేసి కాగాక పచ్చి సెనగ పప్పు, మినప్పప్పు, ఆవాలు, జీలకర్ర, ఇంగువ, ఎండు మిర్చి వరుసగా వేసి వేయించి తీసేసి, చల్లారాక మిక్సీలో వేసి మెత్తగా పొడి చేయాలి ● చింతపండుకు కొద్దిగా నీళ్లు జత చేసి ఉడికించి, చల్లారాక చేతితో మెత్తగా చేసి, గింజలు, ఈనెలు పక్కకు తీసేయాలి ● ఒక పాత్రలో ఈ పదార్థాలన్నిటినీ వేసి బాగా కలిపాక, మిక్సీలో మరోమారు వేసి అన్నీ కలిసేవరకు మిక్సీ పట్టి తీసేయాలి ● బాణలిలో నువ్వుల నూనె వేసి గోరు వెచ్చనయ్యాక ఇంగువ వేసి కొద్దిగా వేడి చేసి, దింపేసి, తయారుచేసి ఉంచుకున్న పచ్చడిలో వేసి కలపాలి ● దోసెలు, ఇడ్లీలు, గారెలలో చాలా రుచిగా ఉంటుంది.



సేకరణ: వైజయంతి

నువ్వులలో ఔషధ గుణాలు...

- సూర్యుడు ధనుస్సు నుంచి మకరంలోకి ప్రవేశించే కాలం ఉత్తరాయణ పుణ్యకాలం. ఈ మాసంలో చలి వెనుకబడి నెమ్మదిగా వేడి పెరుగుతూ వస్తుంది. ఈ సమయంలో నువ్వులు తినడం ద్వారా వాతావరణంలో వచ్చే మార్పుల నుంచి శరీరాన్ని కాపాడుకోవచ్చు. మహారాష్ట్రలో 'తిల్ గుడ్' పేరుతో అందరూ ఒకరికి ఒకరు ఇచ్చి పుచ్చుకుంటారు. నువ్వులలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి.
- నువ్వుల ద్వారా లభించే క్యాల్షియమ్ పూర్తిగా జీర్ణమవుతుంది. వీటిలో 20 శాతం ప్రొటీన్లు ఉన్నాయి. నువ్వుల్లో ఉండే ఫైటో స్టెరాల్స్ వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ ఉత్పత్తి తగ్గుతుంది.



- నువ్వులు జీర్ణశక్తిని పెంచడంలోను, రక్తపోటును తగ్గించడంలోనూ ఉపయోగపడతాయి.
- నువ్వులలో యాంటీ ఆక్సిడెంట్లు, అనేక ఖనిజ లవణాలు అధికంగా ఉంటాయి. అవన్నీ క్యాన్సర్ రాకుండా నిరోధిస్తాయి.
- నువ్వులు ఎముకలను పటిష్ఠం చేయడం ద్వారా ఎముకలను గుల్లబరిచే ఆస్టియో పోరోసిస్ వ్యాధి రాకుండా కాపాడతాయి. కీళ్లను, రక్తనాళాలను శక్తివంతం చేసే లక్షణం నువ్వుల్లో ఎక్కువగా ఉంది.
- కాలేయపు పనితనాన్ని మెరుగుపరుస్తాయి.

తుల
(సెప్టెంబర్ 23 - అక్టోబర్ 22)

LIBRA

ఎందరు ఎదురైనా ఎన్ని చిక్కులు మీ వెంటబడినా మీ ఆత్మబలమే మీకు విజయాన్ని కలిగిస్తుంది. అదే మీకు శ్రీరామరక్షగా పరిణమిస్తుంది. ఆర్థికంగా మిశ్రమంగా ఉన్న కారణంగా వచ్చిన సంపాదన అనవసరమైన వ్యయం కారణంగా వెళ్లిపోతూ ఉంటుంది. ఉద్యోగం ఇంకా ప్రయత్న దశలో ఉండటం గాని, లేదా సంతృప్తి కరమైన వేతనం, రాను పోను సౌకర్యం లేనిది గాని అయ్యే కారణంగా మీరు ఉద్యోగం కా(లే)కపోవచ్చు. పోటీపరీక్షలకి ఈ విరామసమయాన్ని వెచ్చించుకుంటే సత్ఫలితాలుండగలవు.

అహంకారం అభిమానం అనుకోకుండా ఏ పనిని తలపెట్టినా పెద్దలకి చెప్పి వారి మార్గదర్శకత్వంలో మాత్రమే వెళ్లడం ఎంతైనా సరైన పని. ఇక ఉద్యోగాల్లో ఈ గమ్యాన్ని చేరుకోవాలి (టార్గెట్) వంటివి ఉన్నట్లయితే ఆలోచించి అంగీకరించాలి తప్ప, ధైర్యంతోనూ ధీమాతోనూ ఒప్పేసుకోవడం మంచిది కాదు. మీ కుటుంబ సమస్యల కారణంగా మీరు ఆ గమ్యాన్ని చేరుకోలేకపోవచ్చునని గమనించుకోండి.

ప్రభుత్వ అధికారులతో గాని మీ పైఅధికారులతో గాని ఎట్టి పరిస్థితుల్లోనూ వాగ్వివాదాలకి దిగద్దు. ఇది మీకు అనుకూల కాలం కాదు. అదే తీరుగా ఇతరుల గురించిన అభిప్రాయాలని కూడా వెల్లడించడం సరికాదు. ఎంతటి మిత్రులతోనైనా సరే మీ వ్యవహారాలని మాట్లాడటం ప్రస్తుతానికి సరికాదు.

తాత్కాలిక అనారోగ్యం వచ్చే అవకాశముంది కాబట్టి వీలు చూసుకుని ఆరోగ్య పరిరక్షణ కోసం తగు ప్రయత్నాలని ప్రారంభించండి. బంధువులెవరైనా తమ ఆస్తిని పర్యవేక్షిస్తూ ఉండవలసిందిగా లేదా తమ సొమ్ముని కొంత కాలంపాటు దాచి ఉంచవలసిందిగా మిమ్మల్ని అభ్యర్థిస్తే సున్నితంగా తిరస్కరించండి. మీ వ్యవహారాలు మీకు చాలు.

లౌకిక పరిష్కారం - పెద్దల మార్గదర్శకత్వంలో నడవండి.

అలౌకిక పరిష్కారం - మహాగణపతి మూలమంత్ర మననం లేదా గణపతి హోమం చేయించుకోవడం మంచిది.

ధనుస్సు
(నవంబర్ 22 - డిసెంబర్ 21)

SAGITTARIUS

ఆత్మాభిమానం కారణంగా వృత్తి ఉద్యోగాల్లో మీరు పైఅధికారులతో విరోధించే సూచనలున్నాయి. ప్రస్తుతానికి మీరు విరోధించిన కారణంగా నష్టం ఉండకపోవచ్చునేమో గాని, భవిష్యత్తులో వీటి పరిణామాలుండచ్చు కాబట్టి, వివాదాలకి దూరంగా ఉండడం మీ మానసిక ప్రశాంతత కోసం ఎంతైనా అవసరం – మంచిది కూడా.

ఎంతో గుంభనని పాటిస్తూ మీవద్ద ఉన్న సొమ్ముతో ఓ స్థిరమైన ఆస్తిని స్వతంత్రంగా కొనుక్కోవాలనే బలమైన ఊహ కలగచ్చు గాని, ఆ ఆస్తికి సంబంధించిన సాంకేతిక పరమైన, వ్యవహార పరమైన చిక్కులు మీకు తెలియనివి కాబట్టి గుంభనగా ఉండి కొనుక్కోవడం సరైన పనికాదు. ఈ దశలో మధ్యవర్తిని తీసుకోవడం మరింత సరికాదు.

నియమాలని అతిక్రమించి ప్రయాణాలు చేయడం గాని, నియమాలకి విరుద్ధంగా ఆస్తుల్ని కొనడం అమ్మడం గాని... ఇలా ఏదీ మంచిది కాదు – అది మీ వృత్తి, ఉద్యోగాల మీద ప్రభావాన్ని చూపించి మరింత అశాంతిని కలిగిస్తుంది. కాని పనిని చేయద్దు – అయిన పనిని విడువద్దు.

బంధువులూ మిత్రులూ ఆప్తులూ... ఇలా ఎవరో ఒకరి నుండి అప్పుగా కొంత కావాలంటూ, లేదా తమ సంస్థలో పెట్టుబడులు పెట్టవలసిందంటూ కొన్ని అభ్యర్థనలు మీ తల్లిదండ్రుల సిఫార్సులతో కూడా రావచ్చు. సున్నితంగా తిరస్కరించండి. మీ ఆదాయాలూ వ్యయాలూ అనుకున్న తీరులోనే ఉంటూ మీ ఆదాయం బాగా పెరుగుతుంది.

దానధర్మాలూ పుణ్యక్షేత్ర యాత్రలూ... వంటి వాటిని కొద్దికాలం వాయిదా వేసుకోండి. ఈ ఉన్న సొమ్ముని ఒక స్థిరమైన ఆస్తిగా మార్చుకునే ప్రయత్నం విజయవంతంగా ముగిశాక చేయవలసింది – కృతజ్ఞతల సమర్పణ కోసం భగవద్దర్శనం మాత్రమే కదా! – అప్పుడు వెళ్లండి తీర్థయాత్రకి.

లౌకిక పరిష్కారం - రుణాలనీయడమంటే మీ స్థిరమైన ఆస్తి కొనుగోలుకి మీకు మీరే అడ్డు తగులుతున్నట్లు.

అలౌకిక పరిష్కారం - లక్ష్మీ అష్టోత్తర శతనామాలని నిరంతరం పఠిస్తూ ఉండండి.

కుంభం
(జనవరి 20 - ఫిబ్రవరి 18)

AQUARIUS

వివాహ ప్రయత్నాలే గాని మీరు చేస్తూ ఉండినట్లయితే, వారి నుండి సమాచారం వస్తుందని మీరూ, మీ నుండి సమాచారం వస్తుందని వారూ అలా కాలాన్ని జాప్యం చేసుకుంటూ పోవడం కాకుండా, మీరే ముందుకి ఓ అడుగేసి (అహంభావానికి పోకుండా) అడిగెయ్యండి. ఇటో అటో తెగిపోతుందనుకోకండి. ఇది మీకు పూర్తి అనుకూల కాలం కాబట్టి మామిడి తోరణాన్ని కట్టుకోవచ్చు.

తల్లిదండ్రులలో లేక కుటుంబసభ్యులలో లోగడ చేసిన ఒకటి రెండు తప్పులకి అనుగుణంగా ఆర్థిక సమస్య ఏర్పడవచ్చు. మీ వ్యాపారం సక్రమంగానే నడిచే కారణంగా ఆ లోటుని పూడ్చడం మీకు పెద్ద సమస్య కా(బో)దు.

ఉద్యోగంలో మీకంటూ ఓ గుర్తింపు లేదని బాధపడద్దు. పదవిలో ఉన్నతి కాస్తా చేజారిందని దిగులు పడద్దు. కింది మెట్టు మీద ఉన్నవాడికి పడిపోతాననే భయం ఉండదు. గుర్తింపుకి వచ్చి పైమెట్టు మీద ఉన్నవాడికే ఎప్పుడు జారిపడతామో అనే భయం గుర్తించండి. కలిసి వస్తున్న ఈ కాలంలో మీకు ఏది జరిగినా అది మీకు అనుకూలమని గ్రహించండి తప్ప, మీ లౌకిక పరిజ్ఞానంతో నష్టపోయాననుకోకండి.

ఈ వారం మీ చెవుల్ని బంధు మిత్రుల నుండి బాగా కాపాడుకోండి. వివాహాల విషయంలో ఉద్యోగ వ్యాపార విషయాల్లో మీకు చెప్పడానికి సూచనలనీ సలహాలనీ సిద్ధం చేసుకుని రాబోతున్నారు. వింటే వినండి గాని మీదైన ఆలోచననే అమలు చేసుకోండి. మీ ఆలోచనకే విజయం తథ్యం.

ఎప్పుడో విరమించుకున్న విదేశీయానం తిరిగి చేయవలసిన పరిస్థితి రావచ్చు. ముందు వెనుకలాలోచించుకుని ఆ మీదట ఓ నిర్ణయానికి రండి – ముఖ్యంగా ఉద్యోగ వ్యాపారాల్లో వచ్చే ఇబ్బందుల్ని అంచనా వేసుకుని నిర్ణయించుకోండి.

లౌకిక పరిష్కారం - ఎవరి సూచనలూ సలహాలూ మీకనవసరం. మీ నిర్ణయం బాగానే ఉంటుంది.

అలౌకిక పరిష్కారం - శంకరునికి పుట్టతేనెతో అభిషేకాన్ని చేయించుకోండి.

వృశ్చికం
(అక్టోబర్ 23 - నవంబర్ 21)

SCORPIO

భాగవతంలో గజేంద్ర మోక్షణమనే ఓ ప్రసిద్ధ ఇతివృత్తం ఉంది. నీటిలో దిగిన ఏనుగు ముందు రెండు కాళ్లనీ మొసలి గట్టిగా పట్టుకుంది. ఏనుగు తన ప్రయత్నాన్ని తాను చేస్తుంటే, మొసలి తన వంతు ప్రయత్నాన్ని తానూ చేస్తే చివరికి భగవత్సహాయం కారణంగా ఏనుగు ఒడ్డుకి చేరింది. సరిగా మీ కథ ఇదే ఈ నడుస్తున్న దశాకాలంలో. మీ ప్రయత్నాన్ని మీరు విడనాడకండి ఎన్ని వ్యతిరేక ప్రయత్నాలు జరుగుతున్నా – ఎందరొచ్చి 'పట్టు విడిచివేయవలసిం'దని చెప్పినా. తప్పక భగవత్సహాయం ద్వారా విజయం మీకు చేకూరి మీ ప్రయత్నమే ధర్మబద్ధమని నిరూపించబడుతుంది. మీది ధర్మ విజయం (దైవ కారణంగా) అయినందున తిరిగి దానిమీద పునః పరిశీలనకి అవకాశమే ఉండదు. దైవం అనుకూలించేందుకై ఎంతగా దైవ ధ్యానాన్ని చేస్తారో అది మీ మీద ఆధారపడి ఉంది.

మీరు చేస్తున్న వృత్తి వ్యాపారాల్లో మీరాశించినంత ఫలితం ఉండకపోవచ్చు. నిరాశపడకండి. దట్టంగా మేఘం మనకి కనిపించినా వేగంగా వీచిన గాలికి అనుగుణంగా హర్షాన్ని మరోచోట కురిపించవచ్చు ఆ మేఘం. శని గ్రహంతో వచ్చే పరిస్థితులివే. ఊహించినది జరగకపోవడం, ఊహించనిది ఎదురుకావడం... ఇలా. అయితే శని అంతటి ఉత్తముడు లేడు. మంచినే చేస్తాడు. ఆనందంతో ఉండండి ఎదురుచూస్తూ.

కుటుంబానికి సంబంధించిన ఆస్తుల పంపకం వంటివి తెరమీదికి వచ్చే సూచనలున్నాయి. మీకు తోచిన ఆలోచనలని ధర్మబద్ధంగానూ సహేతుకంగానూ మొగమాటం లేకుండా మంచి అవగాహనతో చెప్పండి. అన్నీ అనుకూలంగానే సాగుతాయి. 'మీరెలా చేస్తే అలాగే!' అంటూ ప్రస్తుత నిర్వేద స్థితికి అనుగుణంగా మీరు మాట్లాడితే మీ గోతిని మీ ఎత్తుకి సరిపడినంత లోతుగా మీరే తవ్వవలసిందని ప్రత్యక్షంగా చెప్పుకున్నట్లే. మీ సంతానానికి ద్రోహం చేస్తున్నట్లే!

లౌకిక పరిష్కారం - ధర్మబద్ధంగా వ్యవహరించండి. నిర్భయంగా మాట్లాడండి.

అలౌకిక పరిష్కారం - శని మంచి చేయబోతున్నాడు కాబట్టి గ్రహరాజైన సూర్యానుగ్రహం కోసం శ్రీ విష్ణుసహస్ర నామం లేదా ఆదిత్య హృదయ స్తోత్రాన్ని విశేషంగా పఠించండి.

మకరం
(డిసెంబర్ 22 - జనవరి 19)

CAPRICORN

అనుకోకుండా బంధుమిత్రుల రాకలూ, ఏవేవో చిన్న చిన్న విందులూ కారణంగా సంతానం చదువు కొద్ది వెనుకబడే అవకాశముంది కాబట్టి వాళ్ల చదువుని ముఖ్యంగా భావించుకుంటూ ఎలా అయితే మంచిదో అలా నిర్ణయాన్ని తీసుకోండి తప్ప, తప్పనిసరిగా విందు వినోదాల్లో పాల్గొనవలసిందే అనుకోవద్దు. తాత్కాలికంగా అవతలివారు అపార్థపడినా ముందునాటికి అర్థం చేసుకోగలుగుతారు – బాంధవ్యం మైత్రీ దెబ్బతినదు.

వృత్తి వ్యాపార పరంగా లోగడ తీసుకున్న రుణాలని తీర్చే ప్రయత్నంలో భాగంగా ఆర్థికంగా శ్రమిస్తూ మొత్తానికి రుణ విముక్తులౌతారు. పరమానందాన్ని పొందుతారు. దూర భార ప్రయాణాలని మానెయ్యడం ఉత్తమం. ఎంతటి శ్రమకైనా ప్రస్తుతం మీ శరీరం తట్టుకోగలదు కాబట్టి కాలాన్ని సద్వినియోగం చేసుకుంటూ వ్యాపారాన్ని విస్తరింపజేయండి – ప్రతి క్షణాన్నీ సొమ్ము చేసుకుంటూ ముందుకు సాగండి. అనుకూలత ఉంది.

ఆప్తులైన ఒక ఆత్మీయుల కుటుంబ వ్యవహారంలో జోక్యం చేసుకోవలసిన అవసరం రాబోతోంది. కాదనవద్దు. తప్పక ఆ సమస్య మీ వల్లే పరిష్కరింపబడుతుంది కాబట్టి ధర్మబద్ధంగా వ్యవహరించి ఆ కుటుంబాన్ని ఒడ్డున వేయండి. ఈ పరిష్కార దశలో ఆర్థిక సహాయాన్ని మాత్రం పొరపాటున కూడా చేయకండి.

మీ దంపతిలో అన్యోన్యతాభావం ఉండే కారణంగానూ, ఇటు అటు అత్తమామలతో పొరపొచ్చాలు దాదాపుగా లేని కారణంగానూ ఈవారం సంతోషదాయకంగా ఉంటుంది.

లౌకిక పరిష్కారం - ఇతరుల విషయాల్లో జోక్యం చేసుకోవలసి వస్తే హద్దు మీరకండి – ధర్మం అనే గీతని దాటకండి.

అలౌకిక పరిష్కారం - అర్ధనారీశ్వర స్తోత్రం గాని శివాపరాధ క్షమాపణ స్తోత్రాన్ని గాని చదవండి.

మీనం
(ఫిబ్రవరి 19 - మార్చి 20)

PISCES

ఈ మధ్య కనిపిస్తున్న మీ ఎదుగుదల కారణంగా కొందరు బంధుమిత్రులు మీకు దూరం కావచ్చు లేదా కొందరు మరింత మీకు సన్నిహితులు కావడానికి తహతహలాడుతూ ఉండచ్చు. ఈ రెంటినీ పట్టించుకోకండి. మరింత చనువునీయవద్దు – చనువుని పెంచుకోనీయవద్దు. ఉండాల్సినంతలో ఉంటే చాలు – వస్తున్న బంధుమిత్రుల్లో గట్టి ధాన్యపు గింజలేవో తాలు ఏదో అర్థమైపోతుంది మీకు.

వివాహాది శుభకార్యాల విషయంలో ఆలోచించి మాత్రమే నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉంది. అవతలివారి నుండి ఏ సమాచారమూ రాకుండా మీ అంత మీరుగా ప్రయత్నించడం ప్రస్తుతానికి మంచిది కాదు – లోకువ అయ్యే పరిస్థితి కాబట్టి కొద్దిగా ఓపిక పట్టండి.

క్రయ విక్రయాలు జరిపిన ప్రతి లావాదేవీకీ సంబంధించిన పత్రాలని అతి భద్రంగా ఉంచుకోవడమే కాకుండా మీ జీవిత భాగస్వామికి కూడా వివరంగా అర్థమయ్యేలా చెప్పి ఉంచండి – అవసరమైన వేళ గుర్తు చేయడానికి పనికొస్తుంది ఈ ప్రయత్నం.

వ్యవహారాల విషయంలో అన్నదమ్ములూ అక్కచెల్లెళ్లూ అనే భేదం లేకుండా ఆప్తుడైన కుటుంబపు పెద్ద సమక్షంలో పరిష్కారం చేసుకోండి. ముసుగులో గుద్దులాటలా కాకుండా చెప్పదలిచిందాన్ని నిర్భయంగా చెప్పండి. వారి సమాధానాన్ని కూడా స్పష్టంగా చెప్పేయవలసిందని చెప్పండి తప్ప సాగదీత వద్దు.

ఆస్తికి సంబంధించిన లేదా వివాహానికి సంబంధించిన లేదా కుటుంబ విరోధాలకి సంబంధించిన మాటలకి ఎప్పుడూ ఒకరినే పెద్దగా ఎంచుకోండి తప్ప, ఒకసారి ఒకరూ మరొకసారి మరొకరూ... ఇలా ఏ మాత్రమూ సరికాదు.

లౌకిక పరిష్కారం - అసూయ పడేవారున్నారు కాబట్టి జాగ్రత్త

అలౌకిక పరిష్కారం - తులసీ ప్రదక్షిణాలని చేస్తూ అమ్మవారి స్తోత్రాన్ని పఠించుకుంటూ ఉండండి.

సినిమా
హైదరాబాద్
శనివారం
20-1-2018

కొత్త ప్రయాణం మొదలు



● నిజర్ షఫి, నాగచైతన్య, అనూ ఇమ్మాన్యుయేల్, మారుతి, సూర్యదేవర నాగవంశీ

వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు కథానాయకుడు నాగచైతన్య. వరుస హిట్లతో జోరు మీదున్నారు దర్శకుడు మారుతి. ఈ ఇద్దరూ జోరుగా కొత్త సినిమా మొదలుపెట్టారు. మారుతి దర్శకత్వంలో నాగచైతన్య హీరోగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న ఈ సినిమా శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఇందులో అనూ ఇమ్మాన్యుయేల్ కథానాయిక. ''కొత్త ప్రయాణం మొదలైంది. మీ అందరి ఆశీర్వాదాలు కావాలి'' అని మారుతి పేర్కొన్నారు. లవ్, యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా తెరకెక్కనుందని సమాచారం. ఈ చిత్రానికి 'శైలజారెడ్డి అల్లుడు' అనే టైటిల్ పరిశీలనలో ఉంది. రమ్యకృష్ణ, 'వెన్నెల' కిశోర్, కల్యాణీ నటరాజన్, శరణ్య, పృథ్వీ, రఘుబాబు, రాహుల్ రామకృష్ణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: నిజర్ షఫీ, సంగీతం: గోపీసుందర్, సమర్పణ: పీడీవీ ప్రసాద్.



కృష్ణంరాజు

ప్రభాస్ ఇప్పుడిప్పుడే నా మాట వింటున్నాడు

"సినిమాలను కావాలనే తగ్గించాను. మనసుకు నచ్చినవి, కథలో ప్రాధాన్యం ఉన్న పాత్రలనే చేస్తాను. ఈ ఏడాది రాజకీయాలకు 75 శాతం, సినిమాలకు 25 శాతం సమయాన్ని కేటాయించాలనుకున్నాను" అని కృష్ణంరాజు అన్నారు. నేడు ఆయన పుట్టినరోజు. ఈ సందర్భంగా ఈ రెబల్ స్టార్ పాత్రికేయులతో పలు విశేషాలు పంచుకున్నారు.

● నా తొలి సినిమా 'చిలుకా గోరింకా' 1966లో రిలీజ్ అయింది. ఈ ఏడాదితో నటుడిగా 50 వసంతాలు పూర్తి చేసుకున్నాను. ఈ సందర్భంగా చాలా గ్రాండ్‌గా ఫంక్షన్ చేయాలనుకుంటున్నాం. దాదాపు 30 ఏళ్లుగా నాతో ఉన్న నా అభిమానులను వారి కుటుంబ సమేతంగా సత్కరించబోతున్నాను. ఆ తర్వాత సినిమా వాళ్ల సమక్షంలో కూడా మంచి కార్యక్రమం చేస్తాం. కేవలం తెలుగు పరిశ్రమకు చెందిన వ్యక్తులు మాత్రమే కాకుండా అన్ని పరిశ్రమలకు చెందిన పెద్దలతో ఫంక్షన్ నిర్వహించబోతున్నాం.

● నేను వచ్చినప్పుడు సినిమా ఇండస్ట్రీ వేరు.. ఇప్పుడున్న ఇండస్ట్రీ వేరు. అప్పుడు తెలుగు సినిమా చాలా గౌరవప్రదంగా ఉండేది. నటీనటుల నటన సహజంగా ఉండేది. ఆ తర్వాత ఫైటింగ్ సినిమాలు వచ్చాయి. సినిమా అంటే ఫైట్సే అన్నట్లుగా పరిస్థితి మారింది. ఐదారేళ్లుగా మళ్లీ చక్కటి చిత్రాలు వస్తున్నాయి. ఇప్పుడు సక్సెస్ రేట్ పెరిగింది. అలాగే ప్రొడక్షన్ కాస్ట్ కూడా పెరిగింది.

● తెలుగు సినిమాను 'బాహుబలి' గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లింది. హాలీవుడ్ దృష్టి మన ఇండియన్ సినిమా మీద పడింది. 'బాహుబలి' లాంటి సినిమా మనమూ తీద్దాం అని చాలామంది ప్రయత్నం చేస్తున్నారు. ఐ వెల్‌కమ్ ఇట్. ఆ స్పోర్టీవ్ స్పిరిట్ కావాలి. ఎవరో అన్నారు 'ప్రతోడూ 'బాహుబలి' అంటున్నాడు అని'. ఏం తప్పేముంది? అనకూడదా? అది ఒక ఇన్‌స్పిరేషన్. ఒక పదిమంది ప్రయత్నిస్తే ఇద్దరైనా సాధిస్తారు కదా. దీని కోసం ఒక ఫోరమ్ (గ్లోబలైజేషన్ ఆఫ్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీ) ఏర్పాటు చేయదలుచుకున్నాము. డబ్బులుంటే సరిపోదు.. కొన్నిసార్లు టెక్నికల్ ఎక్విప్‌మెంట్ కూడా కావాల్సి వస్తుంది. దాన్ని వారికి సమకూర్చటం, వారికి సహాయం చేయటం కోసమే ఈ ఫోరమ్. ఇది సినిమా పరిశ్రమకు ఉపయోగపడితే నాకు చాలా సంతోషం. ప్రస్తుతం దీనిపై వర్కవుట్ చేస్తున్నాం. ఇండియాలో పెద్ద పెద్ద దర్శకులు, ప్రొడ్యూసర్స్‌తో సమావేశాలు జరుపుతాం.

● నా ఫస్ట్ సినిమానే ఎస్వీ రంగారావుగారితో, స్టార్ హీరోయిన్ కృష్ణకుమారితో చేశాను. ఆ సినిమాతో బాగా యాక్ట్ చేయగలడని నమ్మకం కలిగించాను. తర్వాత నెగటివ్ పాత్రలు వచ్చాయి అందులో కూడా మంచి పాత్రలు ఎన్నుకున్నాను. హీరోగా మారాక మంచి సినిమాలు చేయాలని సొంత బ్యానర్ స్టార్ట్ చేశాను. 'అమరదీపం, భక్త కన్నప్ప, మన ఊరి పాండవులు' తీస్తూ నన్ను నేను పెంచుకుంటూ, సినిమా ఇండస్ట్రీని ఒక కొత్త ఒరవడికి తీసుకురావటానికి ప్రయత్నం చేశాను.

● ప్రభాస్‌తో 'ఒక్క అడుగు' సినిమా లేదు. మా గోపీకృష్ణ బ్యానర్‌లో రాధా కృష్ణకుమార్ డైరెక్షన్‌లో చేయబోయే సినిమా ఏప్రిల్‌లో ప్రారంభం అవుతుంది. ప్రభాస్‌ని పెళ్లి గురించి అడిగితే ఇంతకు ముందు 'బాహుబలి' సినిమా తర్వాత అనేవాడు. ఇప్పుడు కొంచెం మెత్తపడ్డాడు. పెళ్లి ఆలోచనలో పడ్డాడు. ఇప్పుడిప్పుడే నా మాట వింటున్నాడు (నవ్వుతూ).

వర్మ తీస్తున్న 'జీయస్టీ' (గాడ్ సెక్స్ అండ్ ట్రూత్) చూసే ప్రేక్షకులు కొంతమంది ఉంటారు. అతని ఉద్దేశం ఏంటో మనకు తెలియదు కదా? సెన్సార్ ఉంటుంది. నా సినిమా చూడకపోతే చంపేస్తా అని ఆయనేం అనడం లేదు కదా. మీకు నచ్చితే చూడమంటున్నారు. వాళ్ల కోసం వాళ్లు సినిమా తీసుకునేవాళ్లు కొంతమంది ఉంటారు. వాళ్ల కోసం సినిమాలు చేస్తూ ఇండస్ట్రీ కోసం చేసే గోపీకృష్ణ మూవీస్ లాంటి బేనర్లూ ఉంటాయి. కేవలం ఇండస్ట్రీ కోసం సినిమా తీసేవాళ్లు ఎక్కువ కాలం ఉండరు. కనుమరుగైపోతారు.

చరిత్రను వక్రీకరించకూడదు

హిందీ చిత్రం 'పద్మావత్' విషయానికి వస్తే చరిత్రను వక్రీకరించారని రాజ్‌పుత్‌లు, సెన్సార్ వాళ్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. చరిత్ర తీసేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకొని తీయాలి. ఒక పాపులర్ క్యారెక్టర్ పేరు పెట్టి సినిమా తీస్తున్నప్పుడు చాలా కేర్‌ఫుల్‌గా ఉండాలి. నేను 'తాండ్ర పాపారాయుడు' తీశాను. అదీ చరిత్రే.. జాగ్రత్తగా తీశాం. వక్రీకరించలేదు.

మాస్ అమ్మా మాస్



● బోయపాటి శ్రీను, రిషి పంజాబీ, రామ్‌చరణ్, కియారా అద్వాని, డీవీవీ దానయ్య

రామ్‌చరణ్... మంచి మాస్ హీరో. బోయపాటి మంచి మాస్ డైరెక్టర్. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో మాస్ అమ్మా.. మాస్ అనేలా శుక్రవారం ఓ సినిమా మొదలైంది. డి.పార్వతి సమర్పణలో డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్.ఎల్.పి బ్యానర్‌పై దానయ్య డీవీవీ ఈ సినిమా నిర్మిస్తున్నారు. దానయ్య మాట్లాడుతూ– ''రామ్‌చరణ్, బోయపాటి కలయికలో సినిమా అనగానే అభిమానుల్లో, ప్రేక్షకుల్లో ఓ అంచనా ఉంటుంది. ఆ అంచనాలకు దీటుగా ఈ సినిమాను రూపొందిస్తాం. బోయపాటి అద్భుతమైన కథతో చరణ్‌ను సరికొత్తగా చూపించనున్నారు. మేకింగ్‌లో కాంప్రమైజ్ కాకుండా భారీ బడ్జెట్‌తో రూపొందిస్తాం. కియారా అద్వాని ఇందులో కథానాయిక. తమిళ నటుడు ప్రశాంత్, బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ నెలాఖరు వరకు మొదటి షెడ్యూల్ షూటింగ్ జరుపుతాం. ఫిబ్రవరిలో సెకండ్ షెడ్యూల్ ప్లాన్ చేస్తున్నాం'' అన్నారు. స్నేహ, హిమజ, ప్రవీణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి మాటలు: ఎం.రత్నం, సంగీతం: దేవిశ్రీప్రసాద్, కెమెరా: రిషి పంజాబీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వి.వై.ప్రవీణ్ కుమార్, కో–ప్రొడ్యూసర్: డి. కళ్యాణ్.

నిక్కచ్చిగా మాట్లాడితే నిందిస్తారు

ఇటీవల జరిగిన 'సౌత్ కాన్‌క్లేవ్ 2018' సదస్సులో 'సెక్సిజమ్ ఇన్ సినిమా', ఇండస్ట్రీలో ఉన్న మేల్ డామినేషన్, క్యాస్టింగ్ కౌచ్ వంటి సంచలనాత్మక విషయాల గురించి కథానాయికలు ప్రణీత, శ్రుతీ హరిహరన్ తమ అభిప్రాయాలు చెప్పారు.

హీరోయిన్స్... జస్ట్ ఐ-క్యాండీ: ప్రణీత

● సినిమా ఇండస్ట్రీలోనే కాదు జెండర్ డిస్క్రిమినేషన్ (లింగ వివక్ష) అనేది ఎక్కడైనా ఉంది. స్త్రీ ఎక్కడైనా చిన్న చూపుకు గురవుతోంది. సినిమాలో హీరోయిన్స్ నిర్ణయాలకు అసలు విలువ ఉండదు. నా ఫస్ట్ సినిమాలో నేను రూమ్‌లోకి పరిగెత్తుకొని వెళ్లే షాట్ ఉంది. కెమేరా యాంగిల్ నా కంట్రోల్‌లో లేదు. సీన్‌ను స్లో మోషన్‌లో తీశారు. అది అలా తీయదగ్గది కాదు. అంత చిన్న షాట్‌ను అలా తీసే సరికి నాకు చాలా సిగ్గుగా అనిపించింది. ● లక్కీగా నాకు క్యాస్టింగ్ కౌచ్ వంటి బ్యాడ్ ఎక్స్‌పీరియన్స్ లేదు. కానీ హీరోయిన్స్ తమ అభిప్రాయాన్ని నిక్కచ్చిగా చెబితే కచ్చితంగా విమర్శలకు గురవుతారు. పార్వతి (మలయాళ కథానాయిక) విషయాన్నే తీసుకోండి. కేవలం ఒక స్టార్ హీరో నటించిన సినిమాలోని అభ్యంతరకరమైన దృశ్యం గురించి పాయింట్ రైజ్ చేసినందుకే సోషల్ మీడియాలో విపరీతమైన విమర్శలకు గురయ్యారామె. అలాగే, ఓ సూపర్ స్టార్ సినిమా పోస్టర్‌ని పేరు చెప్పకుండా ఒక హీరోయిన్ విమర్శిస్తే.. ఆమె ఆ హీరో అభిమానుల ఆగ్రహానికి గురయ్యారు. ● కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్‌కు పాత్ర అనేది ఏం ఉండదు. కేవలం ఐ-క్యాండీ (కనువిందు)గా, గ్లామరస్‌గా, బబ్లీగా కనిపిస్తే చాలు అంటారు. బట్ ఇటువంటి సినిమాల ద్వారా వచ్చే పాపులారిటీని కాదనలేం. ముఖ్యంగా బి, సి సెంటర్స్‌కి చెందిన మేల్ ఆడియన్స్ హీరోయిన్లను గ్లామరస్‌గా చూడ్డానికి ఇష్టపడతారనుకుంటా. వాళ్లకు ఏం కావాలో అదే మేం చేస్తున్నాం.

నాతో పాటు చెప్పలుంటాయి అన్నాను: శ్రుతీ హరిహరన్

● సినిమాలో హీరోకి డాక్టర్, ఇంజనీర్, జర్నలిస్ట్ అని ఏదో ఒక ప్రొఫెషన్ ఉంటుంది. హీరోయిన్స్‌కు ఒక క్యారెక్టరైజేషన్ ఉండదు. కేవలం వారి అందచందాలను చూపించటానికే ఉపయోగపడతున్నారు. వారి శరీరం మీద సినిమా వ్యాపారం జరగడం విచారకరం. ● నా 18 ఏళ్ల వయస్సులోనే క్యాస్టింగ్ కౌచ్‌ని ఎదుర్కొన్నా. హీరోయిన్‌గా పరిచయం కాకముందు డ్యాన్సర్‌గా చేశా. అప్పుడు అభ్యంతరకర సంఘటనలు ఎదురైతే ఎలా హ్యాండిల్ చేయాలో అర్థం కాలేదు. మా కొరియోగ్రాఫర్‌ను అడిగితే 'హ్యాండిల్ చేయటం రాకపోతే వదిలేయ్ అన్నారు' దాంతో ఆ సినిమాను వదిలేశాను. ఆ తర్వాత ఒక బడా తమిళ ప్రొడ్యూసర్ నేను నటించిన కన్నడ చిత్రం రీమేక్ రైట్స్ తీసుకొని, నన్నే నటించమన్నారు. 'నాతో పాటుగా నలుగురు ప్రొడ్యూసర్స్ ఉన్నారు. మాకు కావాల్సిన విధంగా నిన్ను ఎక్స్‌చేంజ్ చేసుకోదలిచాం' అన్నారాయన. ఈసారి ఎలా డీల్ చేయాలో నాకో ఐడియా వచ్చింది. ''నాతో పాటు ఎప్పుడూ స్లిప్పర్స్ క్యారీ చేస్తుంటాను'' అని సమాధానం ఇచ్చాను. దాంతో 'ఈ అమ్మాయితో వర్క్ చేయటం చాలా కష్టం' అని న్యూస్ స్ప్రెడ్ చేశారు. నాకు ఆఫర్స్ రావటం తగ్గిపోయాయి.



● శ్రుతీ హరిహరన్



● ప్రణీత

ఫ్రెండ్లీ రిక్వెస్ట్



● భన్సాలీ, అక్షయ్

సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో రూపొందిన 'పద్మావత్', అక్షయ్‌కుమార్ హీరోగా తెరకెక్కిన 'ప్యాడ్‌మ్యాన్' చిత్రాల విడుదల తేదీగా ఈ నెల 25న ప్రకటించిన సంగతి తెలిసిందే. బాక్సాఫీస్ వద్ద క్లాష్ అయ్యి, కలెక్షన్స్‌ను షేర్ చేసుకోవడం కన్నా.. ఎవరికి వారు సోలోగా వస్తే బాగుంటుందని అక్షయ్‌కుమార్‌ను అడిగారట సంజయ్‌లీలా భన్సాలీ. అందుకు అక్షయ్ అంగీకరించారని, 'ప్యాడ్‌మ్యాన్' రిలీజ్‌ని వాయిదా వేశారని సమాచారం. ఫిబ్రవరి 9న ఈ చిత్రం విడుదల కానుందట.

రైటర్ అయినా నా డైరెక్షన్ అటువైపే



● విక్రమ్ సిరికొండ

''బై చాన్స్ రైటర్ అయ్యాను. నిజానికి దర్శకత్వమే ఆసక్తి. వీవీ వినాయక్‌గారు తీసిన 'ఠాగూర్' సినిమాతో అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ స్టార్ట్ చేశాను. డైరెక్టర్‌గా నా ఫస్ట్ సినిమా 'టచ్ చేసి చూడు' పట్ల ఫుల్ కాన్ఫిడెన్స్‌తో ఉన్నాను" అన్నారు విక్రమ్ సిరికొండ. రవితేజ హీరోగా ఆయన దర్శకత్వంలో లక్ష్మీ నరసింహా ప్రొడక్షన్స్ పతాకంపై బేబీ భవ్య సమర్పణలో నల్లమలుపు శ్రీనివాస్ (బుజ్జి), వల్లభనేని వంశీ నిర్మించిన చిత్రం 'టచ్ చేసి చూడు'. వచ్చే నెల మొదటి వారంలో సినిమాను రిలీజ్ చేయాలనుకుంటున్నారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో విక్రమ్ సిరికొండ చెప్పిన విశేషాలు...

● నిజం చెప్పే అబద్ధం సినిమా అని ఒక మహానుభావుడు అన్నారు. నా సినిమా చెప్పే నిజం బ్యాలెన్సింగ్ లైఫ్. ఒక డెడికేటెడ్ డ్యూటీ మైండెడ్ పోలీసాఫీసర్ పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ ఛాలెంజెస్‌ను బ్యాలెన్స్ చేయడం కోసం చేసే యుద్ధమే ఈ 'టచ్ చేసి చూడు'. యాక్షన్, లవ్, ఫ్యామిలీ ఎమోషన్స్, డ్రామా ఉంది. రవితేజది డ్యూయెల్ రోల్ కాదు. డిఫరెంట్ టైమ్ అండ్ బ్యాక్‌డ్రాప్‌లో సినిమా సాగుతుంది. పోలీసాఫీసర్‌గా రవితేజ చేసిన గత సినిమాలతో పోల్చినప్పుడు ఈ సినిమాలో ఆయన క్యారెక్టర్ కొంచెం ఎమోషనల్‌గా కూడా ఉంటుంది. మోడ్రన్ టెక్నాలజీని యూజ్ చేస్తూ నేరస్తులను ఎలా గుర్తించాడు? అనే సీన్స్ ఇంట్రెస్టింగ్‌గా ఉంటాయి.

● ఈ సినిమా కథ వక్కంతం వంశీది. నిర్మాత బుజ్జిగారు చెబితే, కథ విన్నాను. నచ్చింది. హీరో రవితేజ అని తెలిసింది. ఆల్రెడీ రవితేజతో 'మిరపకాయ్' సినిమా చేశా. వంశీ కథను నాకు అనుకూలంగా చేంజ్ చేసుకున్నాను. వంశీ కూడా హెల్ప్ చేశాడు. ఇందులో హీరోయిన్స్ రాశీ ఖన్నా, సీరత్ కపూర్ క్యారెక్టర్స్ స్ట్రాంగ్‌గా ఉంటాయి. ప్రీతమ్ అండ్ జామ్ 8 మంచి సంగీతం ఇచ్చాడు. రీ-రికార్డింగ్ మణిశర్మగారు చేస్తున్నారు.

● మాది హైదరాబాద్. బెంగళూరులో కెమికల్ ఇంజనీరింగ్ కంప్లీట్ చేశాను. ఫిల్మ్ కోర్స్ ఢిల్లీలో చేశాను.

● ఠాగూర్, సాంబ, బన్నీ చిత్రాలకు డైరెక్షన్ విభాగంలో వర్క్ చేశాను. 'కొంచెం ఇష్టం కొంచెం కష్టం' సినిమాతో రైటర్‌గా మారా.



● సన్నీ లియోన్

● కొలతలు ఇస్తున్న సన్నీ

సన్నీ.. ఓ మైనపు బొమ్మ!

హాట్ స్టార్ సన్నీ లియోన్‌కు విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు. ఇది వరకు ఖుష్బూ, నమితకు అభిమానులు పెట్టినటువంటి పాలరాతి విగ్రహం అనుకుంటే మీరు పొరబడ్డట్టే. ఇది మైనపు బొమ్మ. దీనిని ఏర్పాటు చేస్తున్నది అభిమానులు కాదండీ.. లండన్‌కు చెందిన 'మేడమ్ తుస్సాడ్స్ వ్యాక్స్ మ్యూజియం' వాళ్లు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మేడమ్ తుస్సాడ్స్ మ్యూజియంలో సన్నీ లియోన్ మైనపు బొమ్మ ఏర్పాటు చేయడానికి సన్నాహాలు మొదలయ్యాయి. సన్నీ బొమ్మకు కావాల్సిన కొలతలను ఇటీవలే ముంబైలో తీసుకున్నారు. ఈ వాక్స్ స్టాచ్యూ సన్నీ లియోన్‌ని పోలి ఉండటం కోసం దాదాపు 200పైగా కొలతలు, కొన్ని ఫొటోగ్రాఫ్‌లు కలెక్ట్ చేసుకున్నారు తుస్సాడ్స్ బృందం. ఈ మైనపు బొమ్మతో సన్నీ లియోన్ 'అమితాబ్ బచ్చన్, అనిల్‌కపూర్, కరీనా కైఫ్, కరీనా కపూర్ వంటి స్టార్స్‌తో పాటుగా ఢిల్లీ తుస్సాడ్స్ వాక్స్ స్టాచ్యూ లిస్ట్‌లోకి చేరిపోతారు. ''ఇది చాలా థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ అండ్ వెరీ గ్రేట్‌ఫుల్ టూ మేడమ్ తుస్సాడ్స్. కొలతలు తీసుకోవటం చాలా మెమొరబుల్ ఎక్స్‌పీరియన్స్. నన్ను నేను చూసుకోవటానికి చాలా ఎగ్జైటెడ్‌గా ఉన్నాను. నా ఫ్యాన్స్ రియాక్షన్ తెలుసుకోవడానికి ఎదురు చూస్తున్నాను'' అని పేర్కొన్నారు సన్నీ లియోన్. ఈ మైనపు బొమ్మని ఈ ఏడాది చివర్లో ఏర్పాటు చేయనున్నారు.

రైట్ రైట్ అధ్యక్షా



● మహేశ్, భవ్యశ్రీ శ్వేతారెడ్డి

మాజీ ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్ తన జీవితకథను తెరపైకి తీసుకొస్తున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తూ, నిర్మిస్తోన్న సినిమా 'బగ్గిడి గోపాల్'. ఉపశీర్షిక 'రైట్ రైట్ టు అధ్యక్షా'. మహేశ్ హీరోగా, భవ్యశ్రీ, శ్వేతారెడ్డి హీరోయిన్లుగా అర్జున్‌కుమార్ దర్శకత్వంలో రూపొందుతోంది. తొలి సన్నివేశానికి తెలంగాణ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ ప్రతాని రామకృష్ణగౌడ్ కెమెరా స్విచ్చాన్ చేయగా మాజీ గవర్నర్ రోశయ్య క్లాప్ ఇచ్చారు. నిర్మాత సాయి వెంకట్ గౌరవ దర్శకత్వం వహించారు. బగ్గిడి గోపాల్ మాట్లాడుతూ– ''సామాన్య ఆర్టీసీ కండక్టర్ అయిన నేను ఎమ్మెల్యేగా ఎలా ఎదిగాను? అన్నది తొలి భాగంలో, ఆకలి తెలిసినవాడు ఎమ్మెల్యే అయితే ప్రజలకు ఎలా సేవ చేస్తాడు? శాసనసభలో ఎదుర్కొన్న సవాళ్లు, కొందరివల్ల నా ఫ్యామిలీ ఎలాంటి ఇబ్బందులకు గురైంది? అనేది రెండో పార్ట్‌లో చూపిస్తాం'' అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: ఎ.ప్రవీణ్ కుమార్, సంగీతం: జయసూర్య.

సాక్షి రియల్టీ

శనివారం 20-1-2018



శుభఘడియలు

26, శుక్రవారం: మాఘ శు.దశమి, కృత్తిక నక్షత్రంలో .ప.1.33 నుంచి 2.43 వరకు క్రయవిక్రయాలు, అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లు.

హైదరాబాద్ రియల్టీలోకి రూ.940 కోట్ల పీఈ పెట్టుబడులు!

2016తో పోలిస్తే 30 శాతం క్షీణత.. దేశంలోకి రూ.42,800 కోట్ల నిధులు

2004 తర్వాత దేశీయ రియల్టీ రంగంలోకి ప్రైవేట్ ఈక్విటీ (పీఈ) పెట్టుబడులు రికార్డు స్థాయిలోకి చేరాయి. 2017లో స్థిరాస్తి రంగంలోకి రూ.42,800 కోట్ల పీఈ నిధులొచ్చాయి. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనల సరళీకరణ, జీఎస్టీ అమలు, రీట్స్ నిబంధనల రూపకల్పన వంటివే ఇందుకు కారణమని కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ నివేదిక తెలిపింది. 2016తో పోలిస్తే 17 శాతం, 2008తో పోలిస్తే 52 శాతం వృద్ధి.



సాక్షి, హైదరాబాద్

పెద్ద నోట్ల రద్దు, రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) అమలుతో దేశంలో నివాస విభాగం ఒక్కసారిగా కుదేలైంది. దీని ప్రభావం పీఈ నిధులపైన కూడా పడింది. అందుకే 2016లో రూ.21,870 కోట్ల పీఈ నిధులను ఆకర్షించిన నివాస విభాగం 2017 నాటికి 29 శాతం క్షీణతతో 15,600 కోట్లకు పడిపోయింది. ఆఫీసు విభాగం మాత్రం ఏడాది కాలంలో మూడింతల వృద్ధిని నమోదు చేసింది. 2017లో ఆఫీసు విభాగంలోకి రూ.13,200 కోట్ల పెట్టుబడులొచ్చాయి. 2016లో ఇది రూ.3,980 కోట్లుగా ఉంది.

ఏడాదిలో రికార్డు స్థాయికి పారిశ్రామిక విభాగం..

2016లో ఒక్క పీఈ డీల్ కూడా జరగని పారిశ్రామిక రంగంలో 2017లో ఏకంగా 6,540 కోట్ల పీఈ నిధులొచ్చాయి. మిక్స్‌డ్ యూజ్ విభాగం 320 కోట్ల నుంచి 4,240 కోట్ల వృద్ధిని సాధించింది. ఆతిథ్య రంగం 1,240 కోట్ల నుంచి 380 కోట్లకు, రిటైల్ 6,300 కోట్ల నుంచి 2,860 కోట్లకు పడిపోయాయి.

హైదరాబాద్‌లో తగ్గిన పీఈ..

నగరాల వారీగా పీఈ నిధుల జాబితాను పరిశీలిస్తే.. ముంబై, చెన్నై మినహా అన్ని నగరాలూ క్షీణతలో ఉన్నాయి. 2016లో రూ.1,340 కోట్ల పీఈ నిధులను ఆకర్షించిన హైదరాబాద్.. 2017 నాటికి 30 శాతం క్షీణతతో రూ.940 కోట్లకు పడిపోయింది. పుణె రూ.1,860 కోట్ల నుంచి రూ.1,450 కోట్లకు తగ్గింది. అత్యధికంగా ముంబై పీఈ నిధులను ఆకర్షించింది. 2016లో రూ.10,590 కోట్ల పెట్టుబడులు రాగా.. 2017 నాటికివి 41 శాతం వృద్ధితో రూ.15,000 కోట్లకు పెరిగాయి. చెన్నైలో 149 శాతం వృద్ధితో రూ.120 కోట్ల నుంచి 2,970 కోట్లకు చేరాయి. ఇక ఢిల్లీ–ఎన్‌సీఆర్‌లో రూ.9,390 కోట్ల నుంచి రూ.4,380 కోట్లకు, బెంగళూరు రూ.6,340 కోట్ల నుంచి రూ.5,170 కోట్లకు తగ్గాయి. అయితే 2017లో పీఈ నిధులను సమీకరించిన నగరాల వారీగా చూస్తే మాత్రం ముంబై తర్వాత ఢిల్లీ–ఎన్‌సీఆర్, బెంగళూరులే నిలిచాయి.

2018లోనూ ఆఫీసు, పారిశ్రామిక రంగమే!

లాజిస్టిక్ రంగానికి మౌలిక రంగ హోదా దక్కడంతో ఇన్వెస్టర్లు గిడ్డంగులు, పారిశ్రామిక రంగం మీద దృష్టిసారించారు. నిలకడైన రిటర్న్స్, రీట్స్ అందుబాటులోకి రానుండడంతో సంస్థాగత పెట్టుబడిదారులు ఆఫీసు విభాగంపై ఫోకస్ పెట్టారు. 2018లోనూ ఆఫీసు, పారిశ్రామిక రంగాల్లో దేశీయ పెట్టుబడిదారులతో పోలిస్తే విదేశీ ఇన్వెస్టర్ల డిమాండ్ ఎక్కువగా ఉండే అవకాశముంది.

– అన్షుల్ జైన్, కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ ఇండియా ఎండీ



నాణ్యమైన నిర్మాణాలకే ప్రాధాన్యం

సాక్షి, హైదరాబాద్: ఆధునిక సదుపాయాలు లేకపోయినా ఫర్వాలేదు. ఆట స్థలాలకు స్థానం కల్పించకున్నా ఇబ్బంది లేదు. విస్తీర్ణం తక్కువైనా నో ప్రాబ్లమ్. అందుబాటు ధర.. నిర్మాణంలో నాణ్యత ఉంటే చాలు.. నగరంలో ఇల్లు కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఓ ప్రాపర్టీ పోర్టల్ సర్వే తెలిపింది. సామాన్య, మధ్యతరగతి కొనుగోలుదారులను దృష్టిలో పెట్టుకొని అందుబాటు ప్రాజెక్ట్‌లను నిర్మించాలని సూచించింది.

మన దేశంలోని నగరాలు, పట్టణాల్లో సుమారు 3 కోట్ల దాకా ఇళ్ల అవసరమవుతాయని సర్వే చెబుతోంది. దీంతో బడా డెవలపర్లూ అందుబాటు గృహాల వైపు దృష్టిసారించారు. ఆర్థిక మాంద్యం కారణంగా ప్రవాస భారతీయులు, ఐటీ ఉద్యోగుల కొనుగోళ్లు ఆశించిన స్థాయిలో లేవు. దీంతో తక్కువ విస్తీర్ణ ఇళ్లకు, స్థానిక కొనుగోలుదారులకు అందుబాటు ఇళ్లకు శ్రీకారం చుట్టాయి.

- నగరానికి చెందిన పలు నిర్మాణ సంస్థలు అందుబాటు ధరల్లో ఇళ్లను నిర్మించడం మొదలుపెట్టాయి. ఉప్పల్, కూకట్‌పల్లి, మియాపూర్, చందానగర్ వంటి ప్రాంతాల్లో రూ.25 లక్షల్లోపు ఫ్లాట్లు కొనేవారు బోలెడుమంది ఉన్నారు. కానీ, ఈ తరహా నిర్మాణాలు చేపట్టేవారి సంఖ్య తక్కువగా ఉంది. నేటికీ హైదరాబాద్ నిర్మాణ రంగం ఐటీ ఉద్యోగుల కొనుగోళ్ల మీదే ఆధారపడి ఉంది. ఇతర నగరాలతో పోలిస్తే నగరంలో రేట్లు తక్కువగా ఉండటం. పెట్టుబడి కోణంలో ఆలోచించేవారు, స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవాలనుకునే వారు నగరం వైపు దృష్టిసారిస్తున్నారు.

వంటింటికి వన్నె

సాక్షి, హైదరాబాద్: ఒకప్పుడు వంట గదిలో వెండితో చేసిన పాత్రలు, గ్లాసులుండటం దర్పానికి సంకేతం. మరి నేడో.. వంట గదిలో విలువైన లోహపు సామగ్రిని పక్కకు తోస్తూ క్రిస్టల్ వేర్స్ రంగప్రవేశం చేశాయి. వీటిని బహుమతులుగానూ ఇవ్వటం స్టేటస్ సింబల్‌గా మారింది. దీంతో ప్రస్తుతం వంట గది మరింత వన్నెలద్దుకుంటోంది.

ఫ్రాన్స్, ఇంగ్లండ్, జర్మనీ, చైనా, ఇటలీ, రష్యాలకు చెందిన పలు భిన్నమైన క్రిస్టల్ వేర్స్‌ని అమ్మకానికి సిద్ధం చేశారు వ్యాపారులు. చెకోస్లోవియా, రష్యా కంపెనీలైతే ఇంటిని అలంకరించుకునే క్రిస్టల్ వస్తువులను తయారుచేస్తున్నాయి. ఈ కంపెనీలు తయారుచేస్తున్న భారీ షాండ్లీయర్లు కొనుగోలుదారుల్ని విశేషంగా ఆకర్షిస్తున్నాయి కూడా.

జాగ్రత్తలు అవసరం..: డిటర్జెంట్స్, ఆమ్లాలు, స్ప్రేలను క్రిస్టల్ వస్తువులపై ఉపయోగించరాదు. ఎందుకంటే రసాయనాలు క్రిస్టల్ వస్తువుల కాంతిని, పారదర్శకతను తగ్గిస్తాయి. గోరువెచ్చని నీటితో మాత్రమే వీటిని శుభ్రం చేయాలి. నిమ్మరసం తగలరాదు. కాలక్రమంలో క్రిస్టల్ వస్తువులు లేత గులాబీ రంగులోకి మారడాన్ని రోజ్ చిప్పింగ్ అంటారు.

రూ.55 లక్షలకే 267 గజాల్లో విల్లా!



సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్‌లో సొంతిల్లు అదీ ఇండిపెండెంట్ హౌస్, విల్లా అంటే మామూలు విషయం కాదు. కోట్లు వెచ్చించక తప్పదు. కానీ, నగరంలోని అపార్ట్‌మెంట్ ధరకు ఏకంగా ప్రీమియం విల్లాలను అందిస్తోంది చీడెల్లా హౌజింగ్. ప్రాజెక్ట్ విశేషాలను సంస్థ ఎండీ నాగమణేశ్వర్ గుప్తా 'సాక్షి రియల్టీ'తో పంచుకున్నారు.

- పటాన్‌చెరు–శంకర్‌పల్లి వెళ్లే మార్గంలోని బానూరులో 34 ఎకరాల్లో లైఫ్ స్టయిల్ డ్రీమ్ హోమ్స్ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నాం. హెచ్ఎండీఏ అనుమతి పొందిన ఈ వెంచర్‌లో మొత్తం 360 విల్లాలుంటాయి. ఇప్పటికే 220 విల్లాల నిర్మాణం పూర్తయింది కూడా. 180 గజాల్లో 900 చ.అ.ల్లోని విల్లా ధర రూ.40 లక్షలు, 267 గజాల్లో 1,232 చ.అ.ల్లోని విల్లా ధర రూ.55 లక్షలు, 333 గజాల్లో 1,550 చ.అ.ల్లోని విల్లా ధర రూ.65 లక్షలు.

బానూరులో లైఫ్ స్టయిల్ డ్రీమ్ హోమ్స్

- ఈ ప్రాజెక్ట్‌లో 30 వేల చ.అ.ల్లో వాణిజ్య సముదాయాన్ని నిర్మించాం. దీన్ని కార్యాలయాలు, బ్యాంక్, స్కూలు, ఆసుపత్రి వంటి వాటికి కేటాయిస్తాం. 18 వేల చ.అ.ల్లో క్లబ్ హౌస్‌తో పాటూ స్విమ్మింగ్‌పూల్, జిమ్, ఫంక్షన్ హాల్ వంటివి కూడా ఉంటాయి. ఆయా నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

విల్లాల మధ్యలో ఓపెన్ ప్లాట్లు..

తూర్పు వైపు విల్లాలు, పశ్చిమం వైపు ఓపెన్ ప్లాట్లు ఉండడమే లైఫ్ స్టయిల్ డ్రీమ్ హోమ్స్ ప్రాజెక్ట్ ప్రత్యేకత. ఇందులో 180, 267, 333 గజాల్లో మొత్తం 120 ప్లాట్లుంటాయి. ధర గజానికి రూ.13,500. ఇప్పటికే 70 శాతం అమ్మకాలు పూర్తయ్యాయంటే ప్రాజెక్ట్ నిర్మాణం, స్థానిక అభివృద్ధి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.



- నందిగామలో రాయల్ ప్రైడ్ పేరిట 18 ఎకరాల లే అవుట్‌ను అభివృద్ధి చేస్తున్నాం. ఇందులో 290 ప్లాట్లుంటాయి. ధర గజానికి రూ.10 వేలు. నర్సాపూర్ రోడ్‌లోని అన్నారంలో 9 ఎకరాల్లో మరో లే అవుట్‌ను ప్రారంభించనున్నాం. హెచ్ఎండీఏ అనుమతి పొందిన ఈ వెంచర్‌ను వచ్చే నెల మొదటి వారంలో ప్రారంభించనున్నాం.
- అక్టోబర్ నాటికి 80 ఎకరాల్లో మరో 2–3 వెంచర్‌లను అభివృద్ధి చేయాలని లక్ష్యించాం. ఇప్పటివరకు బెంగళూరు హైవేలోని కొత్తూరు, గండిమైసమ్మ ప్రాంతాల్లో 40 ఎకరాల్లో 4 ప్రాజెక్ట్‌లను పూర్తి చేశాం.



ఉగాండాలో ఉన్న ఏకైక రేడియోథెరపీ యంత్రమిది. గతంలో ఉన్న మెషీన్ పాడవడంతో, రెండేళ్ల తరువాత ఈ కొత్త కోబాల్ట్ 60 యంత్రాన్ని ఏర్పాటు చేశారు. దేశంలోని కేన్సర్ పేషంట్లకే కాదు.. రేడియోథెరపీ సదుపాయం లేని ఉత్తర ఆఫ్రికా దేశాల్లోని కేన్సర్ రోగులకు కూడా కంపాలాలోని ఈ మెషీన్ ఒక్కటే దిక్కు.

ఎన్‌ఎస్‌జీ డీజీగా సుదీప్ లఖ్టాకియా



న్యూఢిల్లీ: అత్యంత ప్రముఖుల వ్యక్తిగత భద్రత బాధ్యతలు చేపట్టే నేషనల్ సెక్యూరిటీ గార్డు(ఎన్‌ఎస్‌జీ) డైరెక్టర్ జనరల్(డీజీ)గా సీనియర్ ఐపీఎస్ అధికారి సుదీప్ లఖ్టాకియా నియమితులయ్యారు. ఈయన నియామకాన్ని ప్రధాన మంత్రి మోదీ అధ్యక్షతన ఉన్న క్యాబినెట్ నియామకాల కమిటీ శుక్రవారం ఆమోదించింది. ప్రస్తుతం ఎన్‌ఎస్‌జీ డీజీగా ఉన్న ఎస్పీ సింగ్ ఈనెల 31వ తేదీన పదవీ విరమణ చేయనుండగా కేంద్రం తాజా నియామకం చేపట్టింది. 1984 బ్యాచ్ తెలంగాణ క్యాడర్ ఐపీఎస్ అధికారి అయిన లఖ్టాకియా ప్రస్తుతం సీఆర్‌పీఎఫ్ స్పెషల్ డీజీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈయన ఈ ఏడాది జూన్‌లో పదవీ విరమణ చేయనున్నారు.'బ్లాక్ క్యాట్స్' గా పిలిచే ఎన్‌ఎస్‌జీ గుర్‌గావ్‌లోని మనేసర్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తుంది.

ఆధార్ సీడింగ్‌తో ఇక ఒక్కటే పీఎఫ్ ఖాతా

కోల్‌కతా: పీఎఫ్ ఖాతాతో ఆధార్ సీడింగ్ పూర్తయితే ఒక వ్యక్తికి ఒకటి కన్నా ఎక్కువగా ఉన్న ఖాతాలను తొలగించడం సులభమవుతుందని ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ(ఈపీఎఫ్‌ఓ) తెలిపింది. ఆధార్, బ్యాంకు ఖాతాలతో అనుసంధానం వల్ల బహుళ పీఎఫ్ ఖాతాలను గుర్తించి తొలగించడానికి వీలవుతుందని అడిషనల్ సెంట్రల్ పీఎఫ్ కమిషనర్ సిన్హా శుక్రవారం తెలిపారు. కోల్‌కతాలో పీఎఫ్ ఫండ్ నిర్వహణపై నిర్వహించిన సదస్సు సందర్భంగా స్థానిక పీఎఫ్ కమిషనర్ నవేందు రాయ్ మాట్లాడారు. సార్వత్రిక ఖాతా సంఖ్యను ఆధార్‌తో అనుసంధానం చేయడం వల్ల ఉద్యోగులు కొత్త సంస్థకు తమ పీఎఫ్ ఖాతాను బదిలీచేయనవసరం లేదని, అది ఆటోమేటిక్‌గా బదిలీ అవుతుందన్నారు.గడువు ముగియక ముందే ఖాతా నుంచి నగదు ఉపసంహరణకు స్వీయ ధ్రువీకరణ విధానాన్ని ప్రారంభించామని తెలిపారు.

'హెచ్-1బీ'లను పనిచేసుకోనివ్వండి

వాషింగ్టన్: అమెరికాలో హెచ్-1బీ వీసాదారుల జీవిత భాగస్వాములు కూడా చట్టబద్ధంగా ఉద్యోగాలు చేసుకునే విధానాన్ని కొనసాగించాలని టెక్ కంపెనీలు అమెరికా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. యాపిల్, ఫేస్‌బుక్, గూగుల్, మైక్రోసాఫ్ట్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఐటీ ఇండస్ట్రీ కౌన్సిల్, సాఫ్ట్‌వేర్ అలియన్స్‌లు ఈ మేరకు సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్‌కు లేఖ రాశాయి. గ్రీన్‌కార్డు కోసం ఎదురుచూస్తున్న హెచ్-1బీ వీసాదారుల భార్యలు లేదా భర్తలు అమెరికాలో పనిచేయడానికి వీలు కల్పించే హెచ్-4 విధానాన్ని కొనసాగించాలని అందులో కోరారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ, వ్యాపారాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్న ఈ విధానాన్ని అలాగే కొనసాగించాలని లేఖలో పేర్కొన్నారు.అమెరికాలో ఉద్యోగం కోల్పోయే వారు ఇతర దేశాలకు వలసపోతారని, దాని వల్ల ఇక్కడి కంపెనీలకు అనవసర ఖర్చులు పెరిగిపోతాయని హెచ్చరించారు.

బెల్లందూర్ చెరువులో మళ్లీ మంటలు



బెంగళూరు: కాలుష్యమయంగా మారిన బెల్లందూర్ చెరువులో మరోసారి మంటలు చెలరేగాయి. దాదాపు వెయ్యి ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ చెరువు నీటి నుంచి శుక్రవారం ఉదయం దట్టమైన పొగలు, మంటలు వస్తుండటంతో చుట్టుపక్కల నివాస ప్రాంతాల వారు ఆందోళన చెందారు. వెంటనే దగ్గర్లోని రక్షణశాఖ కార్యాలయ సిబ్బంది 5వేల మంది రంగంలోకి దిగి మంటలను ఆర్పేశారు. బెంగళూరు నుంచి వెలువడే మురుగు నీటిలో 60 శాతం వరకు బెల్లందూర్ చెరువులోనే కలుస్తుంది. దీంతోపాటు పెద్ద మొత్తంలో రసాయనాలు, భవన శిథిలాలు కలుస్తుండటంతో 2015 మే, 2016 ఆగస్టులో కూడా చెరువులో మంటలు చెలరేగాయి.

మీ ముఖాకృతి ఎవరికుందో తెలుసుకోవచ్చు!

న్యూఢిల్లీ: మీ ముఖాకృతిని పోలిన కళాఖండాలు, చిత్రాలు ఎక్కడున్నా చూపిస్తామని టెక్నాలజీ దిగ్గజం గూగుల్ చెబుతోంది. ఇందుకోసం 'గూగుల్ ఆర్ట్ అండ్ కల్చర్' యాప్‌ను శుక్రవారం భారత్‌లో అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇటీవల విడుదలైన ఈ యాప్ పాపులర్‌అయ్యిందని, ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా 3 కోట్ల కుపైగా యూజర్లు డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపింది. ఈ యాప్‌లో కొత్తగా 'ప్లాట్‌ఫామ్‌లో వినియోగదారుని సెల్ఫీతో సరిపోలే చిత్రాలు, కళాఖండాలను చూపించండి' అనే అప్‌డేట్‌ను చేర్చినట్లు వెల్లడించింది. ఈ యాప్ ద్వారా సెల్ఫీ తీసుకుని అప్‌లోడ్ చేస్తే.. కంప్యూటర్ విజన్ టెక్నాలజీ సాయంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న మ్యూజియంలలో మీ ముఖాకృతిని పోలిన కళాఖండాలను, చిత్రాలను చూపిస్తుందని పేర్కొంది.

తల్లిని కాబోతున్నా : న్యూజిలాండ్ ప్రధాని



వెల్లింగ్టన్: ప్రధాని పదవిలో ఉండగా ఓ బిడ్డకు జన్మనిచ్చిన నేతల జాబితాలో న్యూజిలాండ్ పీఎం జసిందా అర్డెన్ (37) చేరనున్నారు. అక్టోబర్‌లో జరిగిన ఎన్నికల్లో గెలిచి ప్రధాని బాధ్యతలు చేపట్టిన అర్డెన్ 'ఈ ఏడాది జూన్‌లో నేను బిడ్డకు జన్మనివ్వబోతున్నా' అని శుక్రవారం ప్రకటించారు. భర్త క్లార్క్ గేఫోర్డ్‌తో కలిసి ఈ విషయాన్ని ఆమె వెల్లడించారు. 'ఈ జూన్‌లో మేం మా తొలి బిడ్డకు స్వాగతం పలకనున్నాం. ఈ విషయం మీతో పంచుకోవటం ఆనందంగా ఉంది' అని తెలిపారు. తను ఆరు వారాలు సెలవు తీసుకుంటానని ఆ సమయంలో ఉప ప్రధాని పీటర్స్ ఇంచార్జ్‌గా వ్యవహరిస్తారనిపేర్కొన్నారు. బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లేయర్, పాక్ దివంగత ప్రధాని బెనజీర్ భుట్టో కూడా పదవిలో ఉండగానే సంతానం పొందారు.

దినకరన్ కొత్త పార్టీ ఏర్పాటులో అవరోధాలు

కరూర్: శశికళ నేతృత్వంలో తాము కొత్తగా పార్టీని ఏర్పాటు చేసేందుకు సాంకేతిక అవరోధాలున్నాయని ఏఐఏడీఎంకే బహిష్కృత నేత టీటీవీ దినకరన్ తెలిపారు. అయితే, ప్రస్తుతం ఉన్న ఏఐఏడీఎంకే(అమ్మ)పేరును మద్రాస్ హైకోర్టు అంగీకరిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండబోవని తెలిపారు. తాము మరో పార్టీని ప్రకటించిన పక్షంలో.. తమ పక్షంలోకి చేరిన 18 మంది ఏఐఏడీఎంకే తిరుగుబాటు ఎమ్మెల్యేలు కొత్త పార్టీ ఎమ్మెల్యేలుగా గుర్తింపు పొందలేరన్నారు. మద్రాస్ హైకోర్టు ఏఐఏడీఎంకే(అమ్మ) పార్టీని గుర్తించిన పక్షంలో ఆ 18 మంది ఎమ్మెల్యేలు కూడా ఈ పార్టీకి చెందిన వారిగానే గుర్తింపుపొందుతారన్నారు. ఇటీవలి ఆర్కేనగర్ ఉప ఎన్నికల్లో ఏఐఏడీఎంకే(అమ్మ) పార్టీ తరపున టీటీవీ దినకరన్ పోటీ చేసి గెలుపొందిన విషయం విదితమే.

దివ్యాంగుల కోసం మరో 100 వెబ్‌సైట్లు

న్యూఢిల్లీ: దివ్యాంగుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన దాదాపు 100 వెబ్‌సైట్లను కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి థావర్‌చంద్ గెహ్లాట్ ప్రారంభించారు. దీంతో తమ శాఖ 'వెబ్‌సైట్ యాక్సెసిబిలిటీ ప్రాజెక్టు' కింద దివ్యాంగుల కోసం రూపొందించిన వెబ్‌సైట్ల సంఖ్య 917కు చేరుకుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. దివ్యాంగులు సమాజంలో ఒక భాగమని మిగతా వారితో సమానంగా వారు వ్యవహరించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందన్నారు.

ఏకకాలంలో ఎన్నికలు!

పార్లమెంటు, అసెంబ్లీలకు పండుగలా ఎన్నికలు జరగాలి

- ఒక్కరోజుతో ఆ క్రతువు ముగిసిపోవాలి
- విమర్శలను పట్టించుకుంటే ముందుకెళ్లలేం
- దేశంలో నెలకొన్న కుల రాజకీయాలు ప్రమాదకరం
- జీ న్యూస్ ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ



జీ న్యూస్ ఇంటర్వ్యూలో మాట్లాడుతున్న ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: పార్లమెంట్, అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహించాలన్న ప్రతిపాదనను ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి గట్టిగా సమర్థించారు. దేశవ్యాప్తంగా కొంతకాలంగా నెలకొన్న కుల రాజకీయాలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. శుక్రవారం జీ న్యూస్ చానెల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో.. తనపై వస్తున్న విమర్శలు, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుతీరుపైనా తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టారు. పలు అంశాల్లో తనపై వచ్చిన విమర్శలకు ఎప్పుడూ భయపడలేదన్నారు. '2019 ఎన్నికల గురించి ఆలోచించి సమయం వృథా చేసుకోను. 125 కోట్ల మంది ప్రజల గురించే నేను ఆలోచిస్తాను' అన్నారు. జీఎస్టీ, నోట్ల రద్దుతోపాటు తమ ప్రభుత్వం ఎన్నో ప్రజోపయోగ పథకాలను అమలుచేస్తోందన్నారు.

హోళీ పండగలా..

'ఎన్నికలు పండుగలా ఉండాలి. ఉదాహరణకు హోళీ పండుగ రోజు చల్లుకున్నట్లు రంగులు చల్లుకోవాలి. అవసరమైతే బురద కూడా చల్లుకోవాలి. అది ఆ ఒక్క రోజు వరకే. ఆ తర్వాత వచ్చే ఏడాది వరకూ ఆ విషయం మరిచిపోతాం. ప్రస్తుతం దానికి భిన్నంగా.. దేశంలో ఎప్పుడూ ఎన్నికల వాతావరణమే కనిపిస్తోంది. ఒక ఎన్నిక పూర్తవగానే మరొకటి మొదలవుతోంది. ప్రతీ ఐదేళ్లకోసారి ఒకేసారి పార్లమెంటు, అసెంబ్లీ, మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్ని ఒక నెల లేదా కొంత వ్యవధిలో పూర్తి చేస్తే భారీగా డబ్బు, వనరులు, శ్రమను ఆదా చేయగలం' అని మోదీ చెప్పారు. విమర్శలకే సమయమంతా వృథా అవుతోందన్నారు.

యంత్రాంగమంతా ఎన్నికల్లోనే

ప్రస్తుత ఎన్నికల విధానంలో ప్రతీ ఏడాది 100, 150, 200 రోజులపాటు భారీ ఎత్తున భద్రత బలగాలు, అధికారులు, రాజకీయ యంత్రాగం ఎన్నికలకే అంకితమవుతున్నారని ప్రధాని అసంతృప్తి వ్యక్తం చేశారు. 'మనం ఎన్నికల్ని ఒకేసారి నిర్వహిస్తే అతి పెద్ద భారం నుంచి దేశానికి విముక్తి లభిస్తుంది' అని అభిప్రాయపడ్డారు. 'ఇది ఒక పార్టీకో, ఒక వ్యక్తికో సంబంధించింది కాదు. దేశ ప్రయోజనాల కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాలి' అని పేర్కొన్నారు.

విమర్శలను పట్టించుకోను.. కానీ!

జీడీపీ తగ్గినపుడు తనపై వచ్చిన విమర్శలను అసలు పట్టించుకోలేదని మోదీ తెలిపారు. 'విమర్శలకు ఎప్పుడూ భయపడొద్దు. అదే ప్రజాస్వామ్య బలం. ప్రతి అంశాన్నీ విశ్లేషించుకోవాలి. మంచి పని చేసినపుడు ప్రశంసించాలి. లోపాలు కనిపించినపుడు విమర్శించాలి. కానీ కొన్ని సార్లు విమర్శలు పరిధి దాటిపోతున్నాయి. ఆరోపణలు ఎక్కువవుతున్నాయి. దేశం ఇంకా జీడీపీ, వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికాభివృద్ధి, స్టాక్ మార్కెట్ గురించి చర్చించటం గొప్ప విషయం' అని మోదీ పేర్కొన్నారు. కుల రాజకీయాలు ఎంతో ప్రమాదకరమని, ఇది దేశాన్ని పీడించటం దురదృష్టకరమన్నారు.

నోట్లరద్దు, జీఎస్టీలు మాత్రమే కాదు..

నోట్లరద్దు, జీఎస్టీ మాత్రమే కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలు కాదని.. ఆర్థిక ఏకీకరణ, మరుగుదొడ్ల నిర్మాణం, పేదలకు వంటగ్యాస్ కనెక్షన్లు, ఎల్‌ఈడీ బల్బుల పంపిణీ, గ్రామీణ విద్యుదీకరణ, యూరియా సరఫరా, పేదలకు ఉచిత బీమా.. ఇలాంటి చాలా అంశాల్లో తమ ప్రభుత్వం పురోగతి సాధించిందని తెలిపారు. ఉద్యోగ కల్పనపై మాట్లాడుతూ.. '70 లక్షల మంది పీఎఫ్‌కోసం దరఖాస్తు చేసుకున్నారు. 10 కోట్ల మంది యువత ముద్ర యోజన కింద రుణాలు తీసుకుని సొంత వ్యాపారాలు మొదలుపెట్టారు. మిగిలిన చోట్ల కూడా ఉద్యోగ కల్పన జరుగుతోంది' అని మోదీ వెల్లడించారు.

ఎప్పుడైనా ఒకే తీరు

వచ్చే ఏడాది ఎన్నికల సందర్భంగా ప్రజలను ఊరించే బడ్జెట్ ఉంటుందన్న వార్తలపై స్పందిస్తూ.. 'అభివృద్ధి ఒక్కటే మా ప్రభుత్వ లక్ష్యం. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ మా మంత్రం. అది మొదటి బడ్జెట్ అయినా ఐదో బడ్జెట్ అయినా.. ఎన్నికలున్నా, లేకున్నా ఒకే విధంగా వ్యవహరిస్తాం' అని పేర్కొన్నారు.

సామాన్యుడిని.. అదే నా బలం

అంతర్జాతీయస్థాయి నేతలకు స్వాగతం పలుకుతూ ఆలింగనం చేసుకోవటాన్ని ప్రధాని సమర్థించుకున్నారు. చేతులు కలుపుకుని కుడి, ఎడమలు చూసుకోవాలనే ప్రొటోకాల్ తెలియని, దాపరికం తెలియని సామాన్యుడినని ఆయన పేర్కొన్నారు. ఇదే తన బలంగా మారిందన్నారు. 'నా స్నేహశీలత, నిష్కపటత్వమే ప్రపంచ దేశాల అధినేతలకు నచ్చింది. ప్రతికూలతను అవకాశంగా మార్చుకోవటమే నా మనస్తత్వం. నేను ప్రధానిగా ఎన్నికవగానే.. చాలా మంది నాకు గుజరాత్ బయట ఏముందో తెలియదని విమర్శించారు. ఏమీ తెలియకపోవటమే నాకు బలంగా మారింది. ప్రపంచదేశాల సరసన నిలబడినపుడు నేను నరేంద్ర మోదీ అనే విషయం మరిచిపోతాను. 125 కోట్ల ప్రజల ప్రతినిధిగానే భావించుకుంటాను' అని మోదీ పేర్కొన్నారు.

ఆ 20 మంది అనర్హులే: ఈసీ

ఆప్ ఎమ్మెల్యేలపై రాష్ట్రపతికి సిఫార్సు

- ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన ఆప్
- మోదీ రుణం తీర్చుకున్నారని సీఈసీ జోతిపై ఆప్ ఆరోపణ





ఆప్ ఎమ్మెల్యేలు కైలాష్, అల్కాలాంబా

న్యూఢిల్లీ: ఢిల్లీలో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వానికి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. లాభదాయక పదవుల్లో కొనసాగినందుకు ఆ పార్టీకి చెందిన 20 ఎమ్మెల్యేల్ని అనర్హులుగా ప్రకటించాలని రాష్ట్రపతికి కేంద్ర ఎన్నికల సంఘం సిఫార్సు చేస్తూ గట్టి షాకిచ్చింది. ఒకపక్క ఎమ్మెల్యేలుగా ఉంటూనే మరోవైపు పార్లమెంటరీ కార్యదర్శులుగా కొనసాగారని.. ఈ నేపథ్యంలో వారిపై చర్యలు సమంజసమేనని సిఫార్సుల్లో ఈసీ పేర్కొంది. మరోవైపు ఈసీ సిఫార్సుల్ని సవాలు చేస్తూ అనర్హత జాబితాలోని ఏడుగురు ఎమ్మెల్యేలు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఈసీ సిఫార్సులపై మధ్యంతర ఉత్తర్వులిచ్చేందుకు కోర్టు నిరాకరించింది. 20 మంది ఎమ్మెల్యేలు అనర్హతకు గురైనా కేజ్రీవాల్ సర్కారుకు ప్రస్తుతానికి ఎలాంటి ముప్పు లేదు. 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీలో ఆప్‌కు 65 మంది ఎమ్మెల్యేల బలముంది.

ఎమ్మెల్యేల్ని అనర్హులుగా ప్రకటించాలని శుక్రవారం ఉదయం ఎన్నికల సంఘం తన అభిప్రాయాన్ని రాష్ట్రపతికి పంపింది. మార్చి 13, 2015 నుంచి సెప్టెంబర్ 8, 2016 వరకూ ఆ ఎమ్మెల్యేలు పార్లమెంటరీ కార్యదర్శులుగా లాభదాయక పదవుల్లో ఉన్నారని, అందువల్ల వారిని శాసన సభ్యులుగా అనర్హులుగా ప్రకటించవచ్చని ఈసీ స్పష్టం చేసినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఆప్ ఈసీ సిఫార్సుల్ని ఢిల్లీ హైకోర్టులో సవాలు చేసింది. అయితే మధ్యంతర ఉత్తర్వులకు తిరస్కరించిన హైకోర్టు.. ఎమ్మెల్యేల అనర్హతపై తుది నివేదికను రాష్ట్రపతికి పంపారా? అన్న విషయంపై జనవరి 22 లోగా సమాధానం చెప్పాలని ఈసీని ఆదేశించింది.

రాజ్యాంగ పదవిని జోతి తాకట్టు పెట్టారు

ఈసీ నిర్ణయంపై ఆప్ తీవ్ర స్థాయిలో మండిపడింది. 'నరేంద్ర మోదీ గుజరాత్ సీఎంగా ఉన్న హయాంలో ఏకే జోతి ముఖ్య కార్యదర్శిగా ఉండేవారు. అనంతరం ప్రధాన కార్యదర్శి అయ్యారు. సోమవారం ఆయన పదవీ విరమణ చేస్తున్నారు. అందువల్ల మోదీ రుణం తీర్చుకోవాలని కోరుకుంటున్నారు. మీరు రాజ్యాంగ పదవిని తాకట్టు పెడుతున్నారు' అని ఆప్ ప్రతినిధి సౌరభ్ ఆరోపించారు. ఈసీ ఎమ్మెల్యేల వాదనను వినలేదని ఆయన చెప్పారు. అధికారంలో కొనసాగేందుకు ఆప్ ప్రభుత్వానికి ఎలాంటి నైతిక హక్కు లేదని, సీఎం పదవి నుంచి కేజ్రీవాల్ వైదొలగాలని బీజేపీ, కాంగ్రెస్‌లు డిమాండ్ చేశాయి. ఎప్పుడు ఎన్నికలు జరిగినా పోటీకి సిద్ధమని ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు మనోజ్ తివారీ చెప్పారు. ఎమ్మెల్యేలు, మంత్రులు అధికారాన్ని అనుభవిస్తూ.. విదేశీ ప్రయాణాలతో జల్సా చేస్తున్నారని ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ మాకెన్ ట్వీట్ చేశారు.

బీజేపీకి వ్యతిరేకంగా కమల్ కూటమి?

సాక్షి, చెన్నై: ప్రముఖ సినీ నటుడు కమల్‌హాసన్ పార్టీ ఏర్పాటుచేయక ముందే కూటమిపై దృష్టి పెట్టారు. బీజేపికి వ్యతిరేకంగా దక్షిణాది రాష్ట్రాల్లోని లౌకికవాద పార్టీలను ఏకం చేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఓ వార పత్రికలో కాలం రాస్తూ వస్తున్న ఆయన తాజాగా శుక్రవారం వెలువడిన సంచికలో బీజేపీకి వ్యతిరేకంగా కొత్త ప్రత్యామ్నాయంపై స్పందించారు. ద్రావిడం ఒక్క తమిళనాడుకే పరిమితం కాదని, ఇది దేశవ్యాప్తంగా ముడిపడి ఉన్న పదమని కాలమ్‌లో కమల్ వివరించారు. దక్షిణ భారతం అంతా ఒకే ద్రావిడం అన్న పదానికి కట్టుబడక తప్పదన్నారు. దక్షిణాది రాష్ట్రాల సీఎంలు కేసీఆర్, విజయన్, సిద్ధరామయ్య తదితరులు ద్రవిడులేనన్నారు. ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని, అందరితో తన ఆలోచనలను పంచుకోవాల్సి ఉందని, ఇది భవిష్యత్తులో సత్ఫలితాలివ్వడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. దక్షిణ భారతంలోని లౌకిక వాదులంతా ఐక్యంగా ముందడుగు వేయడానికి సిద్ధంకావాలన్నారు.

సయీద్‌పై అమెరికా కన్నెర్ర

- సయీద్‌పై విచారణ జరగాల్సిందే..
- పాక్ ప్రధాని వ్యాఖ్యలపై మండిపాటు



వాషింగ్టన్: ముంబై ఉగ్రదాడుల సూత్రధారి, ఉగ్ర సంస్థ జమాతుద్ దవా చీఫ్ హాఫీజ్ సయీద్‌ను వెనకేసుకొచ్చే ప్రయత్నం చేసిన పాక్ ప్రధాని వ్యాఖ్యలపై అమెరికా మండిపడింది. సయీద్ ఉగ్రవాదేనని స్పష్టం చేసిన అమెరికా.. చట్టప్రకారం అతనిపై అభియోగాలు మోపి పూర్తిస్థాయి విచారణ జరపాల్సిందేనంది. ' భద్రతామండలి ఉగ్రవాదుల జాబితాలో సయీద్ పేరుంది. 2008 ముంబై దాడుల్లో సయీద్ పాత్ర కీలకమని మేం విశ్వసిస్తున్నాం. జమాతుద్ దవా (జేయూడీ) లష్కరే సంస్థలో భాగమే. గృహనిర్బంధం నుంచి సయీద్‌ను విడుదల చేయటంపై పాక్ ప్రభుత్వానికి నిరసనను స్పష్టంగా తెలియజేశాం' అని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి హీతర్ నార్ట్ చెప్పారు. గురువారం ప్రముఖ పాకిస్తాన్ చానెల్ జియో టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పాక్ ప్రధాని అబ్బాసీ.. సయీద్‌ను 'సాబ్, సర్' అని సంబోధించారు. 'పాక్‌లో సయీద్ సర్‌పై కేసుల్లేవు' అని అన్నారు. సయీద్‌పై చర్యలు తీసుకోవటంలో పాకిస్తాన్ చిత్తశుద్ధిని చాటుకోవాలని భారత్ సూచించింది. పసలేని కారణాలు చూపుతూ తప్పించుకునే ప్రయత్నాలను మానుకోవాలని పేర్కొంది. సయీద్‌పై అభియోగాలు మోపాలంటూ అమెరికా వ్యాఖ్యానించిన నేపథ్యంలో భారత్ ఈ విధంగా స్పందించింది.

'డోక్లాం'పై భారత్ మాట్లాడొద్దు

సైనికులు, ప్రజల సౌకర్యార్థమే నిర్మాణాలు: చైనా



బీజింగ్: వివాదాస్పద సరిహద్దు ప్రాంతమైన డోక్లాంలో నిర్మిస్తున్న మౌలిక వసతులను చైనా సమర్థించుకుంది. అవి చట్టబద్ధమేనని, తమ సైన్యం, అక్కడ నివసిస్తున్న ప్రజల సౌకర్యార్థమే వాటిని చేపడుతున్నట్లు స్పష్టం చేసింది. ఈ విషయంలో భారత్ వ్యాఖ్యలు చేయకూడదని కోరింది. చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి లూ కాంగ్ బీజింగ్‌లో మీడియాతో మాట్లాడుతూ డోక్లాంలోని తమ మిలటరీ కాంప్లెక్స్‌కు సంబంధించిన ఉపగ్రహ చిత్రాలు మీడియాలో వచ్చిన సంగతి తన దృష్టికి వచ్చినట్లు అంగీకరించారు. తమ సైనికులు, డోక్లాంలో నివసిస్తున్న ప్రజల కోసమే చైనా అక్కడ మౌలిక వసతుల కల్పనను చేపడుతోందని అన్నారు. సరిహద్దుల్లో గస్తీ చేయడానికి, సైనికులు, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికే రోడ్డు నిర్మాణం వంటి మౌలిక వసతులను నిర్మించామని తెలిపారు. చైనా సొంత భూభాగంపైనే తన సార్వభౌమాధికారాన్ని వినియోగించుకుంటోందని అన్నారు.

ప్రతిష్టంభనతో సంబంధాలకు పరీక్ష

'డోక్లాంలో మేము చేపడుతున్న నిర్మాణాలు సక్రమం, సమర్థనీయమే. భారత్ తన భూభాగంలో చేపడుతున్న నిర్మాణాలపై చైనా వ్యాఖ్యానించదు. అలాగే మా ప్రాంతంలోని నిర్మాణాలపై భారత్ స్పందించకూడదు. చికెన్ నెక్ కారిడార్‌లో చైనా రోడ్డు నిర్మాణ పనులను భారత్ అడ్డుకోవడం వల్ల ఇరు దేశాల సంబంధాలకు పెద్ద పరీక్ష ఎదురైంది' అని కాంగ్ పేర్కొన్నారు. మరోవైపు, డోక్లాంలో పరిస్థితిని నిరంతరం పరిశీలిస్తున్నామని, చైనా చేపడుతున్న నిర్మాణాలపై వెలువడిన కథనాలు అవాస్తవమని భారత విదేశాంగ శాఖ కొట్టిపారేసింది. డోక్లాంలో యథాతథ స్థితిలో ఎలాంటి మార్పు లేదని ప్రకటించింది.

'మొదటి' మహిళలకు నేడు పురస్కారాలు

జాబితాలో సింధు, సానియా, మిథాలీ, గాయని చిత్ర

సాక్షి, న్యూఢిల్లీ: వివిధ రంగాల్లో విశేష కృషి చేసి అరుదైన విజయాలు నమోదు చేసిన మహిళలను కేంద్రం పురస్కారాలతో సత్కరించనుంది. క్రీడా, వైద్య, ఆరోగ్య, రక్షణ, విమానయాన, పరిశ్రమ, సినీ రంగాల్లో సాధించిన విజయాలను గుర్తించి మొత్తం 112 మంది మహిళలను కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ అవార్డులకు ఎంపిక చేసింది. రాష్ట్రపతి భవన్‌లో శనివారం నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి చేతులమీదుగా వీరంతా అవార్డులను అందుకోనున్నారు. ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించిన తొలి మహిళ పీవీ సింధు, ప్రపంచ టెన్నిస్ డబుల్స్ ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ స్థానం సాధించిన మొదటి భారత క్రీడాకారిణి సానియా మిర్జా, ప్రపంచ మహిళా క్రికెట్‌లో తొలిసారిగా 6000 పరుగులు పూర్తిచేసిన తొలి మహిళా క్రికెటర్‌గా మిథాలీ రాజ్, ఒలింపిక్ పతకం గెలిచిన మొదటి భారత వెయిట్ లిఫ్టర్ కరణం మల్లీశ్వరీ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ (సీఐఐ) తొలి మహిళా అధ్యక్షురాలు, శోభన కామినేని, బ్రిటీష్ పార్లమెంటు ద్వారా హౌస్ ఆఫ్ కామన్స్ గౌరవాన్ని పొందిన తొలి భారతీయ గాయకురాలు కేఎస్ చిత్ర, హైదరాబాద్‌కు చెందిన తొలి మహిళా మ్యూజిక్ టెక్నీషియన్ సాజిదా ఖాన్ పురస్కారాలు అందుకోనున్నారు.



పీవీ సింధు



మిథాలీ రాజ్

షట్‌డౌన్.. అమెరికా!

- సెనెట్‌లో వినిమయ బిల్లును వ్యతిరేకిస్తున్న డెమొక్రాట్లు
- బిల్లులో 'స్వాప్నికుల' భద్రతకు పట్టు

అమెరికా చరిత్రలో మరోసారి 'గవర్నమెంట్ షట్‌డౌన్' చోటు చేసుకోనుందా? ప్రభుత్వ కార్యాలయాలన్నీ మూతపడనున్నాయా? వినిమయ బిల్లును అమెరికన్ సెనెట్ ఆమోదించకుంటే అదే నిజం కాబోతోంది. అమెరికా కాలమానం ప్రకారం శుక్రవారం అర్ధరాత్రితో 'వినిమయ బిల్లు' గడువు ముగుస్తోంది. ఆ లోపు కొత్త వినిమయ బిల్లును ప్రతినిధుల సభ, సెనెట్‌తో కూడిన కాంగ్రెస్ ఆమోదించకపోతే ప్రభుత్వ వార్షిక లావాదేవీలు స్తంభించిపోతాయి. అంటే అత్యవసర ఖర్చులు మినహా మిగతా ప్రభుత్వ కార్యకలాపాలకు నగదు ప్రవాహం నిలిచిపోతుంది. రిపబ్లికన్ల మద్దతు పూర్తిగా ఉన్న ప్రతినిధుల సభ ఇప్పటికే బిల్లును 230-197 తేడాతో ఆమోదించింది. అయితే స్వాప్నికుల(డీమర్ల) భద్రతకు ఎలాంటి ప్రతిపాదనలు లేకపోవడంతో బిల్లును డెమొక్రాట్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కొంతమంది రిపబ్లికన్లు కూడా వారికి మద్దతిస్తున్నారు.

షట్‌డౌన్ అంటే..

ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ ఖర్చులకు సంబంధించి వినిమయ బిల్లులో వేటిని చేర్చాలి.. ఎంత కేటాయింపులు చేయాలన్న దానిపై అమెరికన్ కాంగ్రెస్‌లో విభేదాలు కొనసాగితే ఈ ప్రతిష్టంభన ఏర్పడుతుంది. వినిమయ బిల్లు ఆమోదం పొందకపోతే రోజువారీ వ్యవహారాలకు అవసరమైన నిధులు నిలిచిపోయి షట్‌డౌన్ మొదలవుతుంది. అవసరమైన నిధుల విడుదలను కాంగ్రెస్ తిరస్కరించడం వల్ల కొన్ని మినహా ప్రభుత్వ కార్యాలయాల్ని పూర్తిగా మూసివేస్తారు. అత్యవసర విభాగాలు(రక్షణ వ్యవహారాలు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ, ఎఫ్‌బీఐ వంటివి) మినహా అధిక శాతం ప్రభుత్వ సర్వీసులు నిలిచిపోతాయి. షట్‌డౌన్ సమయంలో 40 శాతం ప్రభుత్వ ఉద్యోగులకు వేతనం లేని సెలవు ప్రకటిస్తారు.

ఎందుకీ షట్‌డౌన్..!

తల్లిదండ్రుల వెంట అమెరికాకు వచ్చిన పిల్లల్ని(స్వాప్నికులు) తిప్పి పంపకుండా.. వారి పరిరక్షణకు తీసుకునే చర్యల్ని బిల్లులో చేర్చాలని డెమొక్రాట్లు పట్టుబడుతున్నారు. ప్రస్తుతం అమెరికాలో వీరి సంఖ్య దాదాపు 7 లక్షల వరకూ ఉంది. అయితే వలస విధానం భిన్న అంశమని, దీనిపై తర్వాత నిర్ణయం తీసుకోవచ్చని అధ్యక్షుడు ట్రంప్, రిపబ్లికన్ సభ్యులు వాదిస్తున్నారు. ఒబామా హయాంలో స్వాప్నికులకు తాత్కాలికంగా చట్టబద్ధ హోదా కల్పించినా, ట్రంప్ అధికారంలోకి వచ్చాక ఆ విధానంలో మార్పులు తీసుకొచ్చారు. వీరికి చట్టపరంగా లభిస్తోన్న భద్రతను తొలగించేందుకు గత సెప్టెంబర్‌లో చర్యలు ప్రారంభించారు.



వారానికి రూ. 42 వేల కోట్ల నష్టం

షట్‌డౌన్ వల్ల అమెరికా ప్రభుత్వానికి ఒక్కో వారానికి దాదాపు 6.5 బిలియన్ డాలర్ల(దాదాపు రూ. 42 వేల కోట్లు) నష్టమని 'ఎస్ అండ్ పీ గ్లోబల్' విశ్లేషకులు అంచనా వేశారు. 1981 నుంచి ఇంతవరకూ అమెరికాలో 12 సార్లు 'గవర్నమెంట్ షట్‌డౌన్' పరిస్థితులు చోటుచేసుకున్నాయి. బిల్ క్లింటన్ హయాంలో అత్యధికంగా 1995 డిసెంబర్ నుంచి 1996 జనవరి వరకూ 21 రోజులు షట్‌డౌన్ కొనసాగింది.

– సాక్షి నాలెడ్జ్ సెంటర్

ఆస్ట్రేలియా గ్రూప్‌లో భారత్‌కు చోటు

న్యూఢిల్లీ: క్షిపణి సాంకేతికత నియంత్రణ కూటమి (ఎంటీసీఆర్), వాసెనార్ గ్రూప్‌లలో స్థానం దక్కించుకున్న భారత్‌కు శుక్రవారం జీవ, రసాయనిక ఆయుధాల నియంత్రణ సంస్థ అయిన ఆస్ట్రేలియా గ్రూప్‌లోనూ చోటు దక్కింది. జీవ, రసాయనిక ఆయుధాలను అభివృద్ధి చేసుకోకుండా.. వీటి తయారీకి అవసరమైన పరికరాలు, ముడిపదార్థాలు, సాంకేతిక వ్యాప్తిని వ్యతిరేకించే దేశాలను సమన్వయం చేసే, సామరస్యపూర్వక ఎగుమతుల నియంత్రణను పర్యవేక్షించే స్వచ్ఛంద సంస్థగా ఆస్ట్రేలియా గ్రూప్ (ఏజీ) పనిచేస్తోంది. అణ్వాయుధ నిరాయుధీకరణ లక్ష్యాలను చేరుకోవటం, అంతర్జాతీయ భద్రతలో ఈ సభ్యత్వం పరస్పర ప్రయోజనకారిగా ఉంటుందని భారత విదేశాంగ ప్రతినిధి రవీశ్ కుమార్ పేర్కొన్నారు. ఏజీలో సభ్యత్వం భారత విశ్వసనీయత మరింత పెరిగేందుకు దోహదపడుతుందన్నారు. 2016లో ఎంటీసీఆర్‌లో, గతేడాది వాసెనార్ గ్రూప్‌లో భారత్ సభ్యత్వం పొందిన సంగతి తెలిసిందే.

దరఖాస్తు చేశారా?

- ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో కమిషన్డ్ ఆఫీసర్ పోస్టులకు నిర్వహించే ఏఎఫ్‌సీఏటీ, ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ, మెటియొరాలజీ బ్రాంచ్ ప్రవేశాలకు చివరి తేదీ: జనవరి 23, వెబ్‌సైట్: afcat.cdac.in
- పీజీసీఐఎల్‌లో 48 డిప్లొమా, జూనియర్ ఆఫీసర్ ట్రైనీ పోస్టులకు చివరి తేదీ: జనవరి 25, వెబ్‌సైట్: www.powergridindia.com
- ఇండియన్ నేవీలో 108 పీసీ, ఎస్సెస్సీ ఆఫీసర్ పోస్టులకు చివరి తేదీ: జనవరి 25, వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in

మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన చిరునామా
సాక్షి ఎడ్యుకేషన్ డెస్క్,
సాక్షి దినపత్రిక,
రోడ్ నంబర్-1, బంజారాహిల్స్,
హైదరాబాద్-34. ఈ-మెయిల్
sakshieducation@gmail.com

ఎస్‌బీఐలో 8301 జూనియర్ అసోసియేట్ పోస్టులు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) జూనియర్ అసోసియేట్ (కస్టమర్ సపోర్ట్ అండ్ సేల్స్) పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఖాళీల వివరాలు..

- **రెగ్యులర్ ఖాళీలు:** 7200 (అన్ని వర్గాలు కలిపి)
- **బ్యాక్‌లాగ్ ఖాళీలు:** 1101 (ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు మాత్రమే)
- **మొత్తం:** 8301

తెలుగు రాష్ట్రాల్లో ఖాళీలు..

- **అమరావతి సర్కిల్ పరిధి:** 400
- **హైదరాబాద్ సర్కిల్ పరిధి:** 110 (బ్యాక్‌లాగ్ విభాగంలో 145 ఎస్సీ కేటగిరీ ఖాళీలు ఉన్నాయి).
- **గమనిక:** అభ్యర్థులు ఏదైనా ఒక రాష్ట్రానికి మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. ❖ **అర్హత:** 2018 జనవరి 1 నాటికి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి బ్యాచిలర్ డిగ్రీ లేదా కేంద్ర ప్రభుత్వం గుర్తించిన తత్సమాన విద్యార్హత ఉండాలి. 2018 జనవరి 1 నాటికి ఇంటిగ్రేటెడ్ డ్యూయల్ డిగ్రీ (ఐడీడీ) పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ❖ **వయసు:** 2018 జనవరి 1 నాటికి 20–28 ఏళ్లు. (1990 జనవరి 2 – 1998 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి). ఎస్సీ, ఎస్టీలకు 5 ఏళ్లు; ఓబీసీలకు 3 ఏళ్లు; పీడబ్ల్యూడీ అభ్యర్థులకు 10 ఏళ్ల పాటు గరిష్ట వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. వీరితో పాటు ప్రభుత్వం గుర్తించిన ఇతర మినహాయింపు వర్గాలకు నిబంధనల మేరకు వయో సడలింపు ఉంది.
- **ఎంపిక ప్రక్రియ:** ఎంపిక ప్రక్రియలో మొత్తం 3 దశలుంటాయి. ఇందులో భాగంగా మొదట ప్రిలిమినరీ ఆన్‌లైన్ టెస్ట్ ఉంటుంది. ఇందులో నిర్దేశిత మార్కులు సాధించిన వారికి ఆన్‌లైన్‌లో మెయిన్ పరీక్ష నిర్వహిస్తారు. ఇందులోనూ కటాఫ్ మార్కులు సాధించిన అభ్యర్థులకు తుదిగా తాను ఎంచుకున్న అఫిషియల్/ స్థానిక భాష సంబంధిత పరీక్ష ఉంటుంది. దీనిలో రాష్ట్ర అధికార భాషను రాయడం, మాట్లాడటం, అర్థం చేసుకునే నైపుణ్యాలను పరీక్షిస్తారు. పదో తరగతి/ ఇంటర్‌లో సదరు సబ్జెక్టును చదివి ఉంటే ఎటువంటి భాష ప్రావీణ్య పరీక్షలు లేకుండానే ఎంపిక చేస్తారు.
- **ప్రిలిమినరీ ఎగ్జామినేషన్:** ఆన్‌లైన్ విధానంలో 100 మార్కులకు ఉంటుంది. ప్రశ్నలు మల్టిపుల్ చాయిస్ విధానంలో ఉంటాయి. పరీక్ష సమయం 60 నిమిషాలు. ప్రతి కేటగిరీ నుంచి ఖాళీలకు 10 రెట్ల మందిని మెయిన్ పరీక్షకు ఎంపిక చేస్తారు.
- **మెయిన్:** పరీక్ష ఆన్‌లైన్ విధానంలో ఉంటుంది. ప్రశ్నలను మల్టిపుల్ చాయిస్ విధానంలో ఉంటాయి. మొత్తం 190 ప్రశ్నలు 200 మార్కులకు ఉంటుంది. సమయం 2.40గం.
- ప్రిలిమినరీ, మెయిన్ పరీక్షల్లో సబ్జెక్ట్‌వైజ్‌గా ప్రత్యేకంగా సెక్షనల్ సమయం ఉంటుంది. రుణాత్మక మార్కులు ఉంటాయి. తుది ఎంపికలో ప్రిలిమ్స్‌లో సాధించిన మార్కులను పరిగణలోకి తీసుకోరు.

ముఖ్య సమాచారం

- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది:** 2018 ఫిబ్రవరి 10
- **ఫీజు:** ఎస్సీ, ఎస్టీ, ఎక్స్‌సర్వీస్ కేటగిరీ అభ్యర్థులకు దరఖాస్తు ఫీజు రూ.100; జనరల్, ఓబీసీ అభ్యర్థులకు రూ.600.
- **ప్రిలిమ్స్ టెస్ట్:** 2018 మార్చి/ ఏప్రిల్
- **మెయిన్ పరీక్ష:** 2018 మే 12 ❖ **వెబ్‌సైట్:** www.sbi.co.in/career

ఎగ్జామ్ ఇన్ఫో

నేటి కార్పొరేట్ యుగంలో ప్రతి రంగంలోనూ న్యాయ నిపుణుల అవసరం అధికమవుతోంది. వివాదాల సంఖ్య పెరుగుతుండటం, చట్టాలు, నేరాలు రోజురోజుకూ సంక్లిష్టంగా మారుతూ ఉండటమే ఇందుకు కారణం. దేశంలోని ప్రముఖ లా యూనివర్సిటీల్లో న్యాయవాద కోర్సుల్లో ప్రవేశానికి వీలు కల్పించే కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్)- 2018 నోటిఫికేషన్ వెలువడింది. ఆ వివరాలు..



క్లాట్-2018
కామన్ లా అడ్మిషన్ టెస్ట్

దేశంలోని 19 జాతీయస్థాయి న్యాయ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలకు నిర్వహించే ప్రవేశ పరీక్ష కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్). క్లాట్ 2018ను కోచిలోని నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ అడ్వాన్స్డ్ లీగల్ స్టడీస్ నిర్వహిస్తోంది. ఈ పరీక్ష ద్వారా తెలుగు రాష్ట్రాల్లోని నల్సార్ విశ్వవిద్యాలయం (హైదరాబాద్), దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ (విశాఖపట్నం) ల్లోనూ ప్రవేశాలు పొందొచ్చు.

కోర్సులు - అర్హతలు

యూజీ ప్రోగ్రామ్స్ – ఐదేళ్ల లా (ఎల్ఎల్‌బీ) కోర్సులు:

- **అర్హతలు:** 10+2 లేదా తత్సమాన పరీక్షలో జనరల్, ఓబీసీ, పీహెచ్‌సీ అభ్యర్థులు 45 శాతం మార్కులతో; ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 40 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి. మార్చి/ఏప్రిల్‌లో ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయనున్న వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. గరిష్ట వయో పరిమితి లేదు.
- **పీజీ ప్రోగ్రామ్ –(ఎల్ఎల్ఎం):** జనరల్, ఓబీసీ, పీహెచ్ సీ అభ్యర్థులు కనీసం 55 శాతం మార్కులతో; ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులతో ఎల్ఎల్ బీ/ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎల్ఎల్‌బీ (ఆనర్స్) లేదా తత్సమాన కోర్సులో ఉత్తీర్ణులై ఉండాలి. అర్హత కోర్సు ఫైనలియర్ పరీక్షలు రాయబోతున్న వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. గరిష్ట వయోపరిమితి లేదు.

అండర్ గ్రాడ్యుయేషన్

- **పరీక్ష విధానం:** ఇది ఆన్‌లైన్ పరీక్ష. దీన్ని 200 మార్కులకు నిర్వహిస్తారు. మొత్తం 200 ప్రశ్నలుంటాయి. ఒక్కో ప్రశ్నకు ఒక్క మార్కు ఉంటుంది. నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి తప్పు సమాధానానికి 1/4 మార్కుల కోత విధిస్తారు. రెండు గంటల సమయం అందుబాటులో ఉంటుంది.

విభాగం	ప్రశ్నలు	మార్కులు
ఇంగ్లిష్	40	40
జీకే అండ్ కరెంట్ అఫైర్స్	50	50
ఎలిమెంటరీ మ్యాథ్స్	20	20
లీగల్ ఆప్టిట్యూడ్	50	50
లాజికల్ రీజనింగ్	40	40
మొత్తం	200	200

ప్రిపరేషన్

- **ఇంగ్లిష్:** ఇంగ్లిష్ భాషపై ప్రాథమిక అవగాహన, గ్రామర్, వొకాబ్యులరీ, పదాల వాడుక, కాంప్రెహెన్షన్, సెంటెన్స్ ఫార్మేషన్, సెంటెన్స్ కరెక్షన్‌పై పట్టు సాధించాలి.
- **జీకే అండ్ కరెంట్ అఫైర్స్:** సమకాలీన అంశాలపై ముఖ్యంగా న్యాయ వ్యవస్థలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, మార్పులు, కొత్త చట్టాలు, కేసులు, భారతదేశ చరిత్ర, రాజ్యాంగ రూపకల్పన, తాజా సవరణలపై అవగాహన పెంపొందించుకోవాలి. దినపత్రికలు, మేగజైన్స్, పీరియాడికల్స్ చదవాలి.
- **ఎలిమెంటరీ మ్యాథ్స్:** 6–10వ తరగతి మ్యాథ్స్ పుస్తకాల్లోని అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలి. ప్రాథమిక సూత్రాలు, శాతాలు, నిష్పత్తులు, టైం అండ్ వర్క్, టైం అండ్ డిస్టెన్స్, లాభ నష్టాలు, వర్గ మూలాలు తదితర అంశాలపై పట్టు సాధించాలి.
- **లీగల్ ఆప్టిట్యూడ్:** ఇందులో న్యాయశాస్త్ర సంబంధ ప్రశ్నలుంటాయి. కాబట్టి చట్టాలు, తాజా పరిణామాలు, లీగల్ టెర్మినాలజీపై అవగాహన తప్పనిసరి.
- **లాజికల్ రీజనింగ్:** ఇందులో ప్యాసేజ్ ఆధారితంగా, అసెర్షన్ అండ్ రీజనింగ్ విధానంలో ప్రశ్నలుంటాయి. కోడింగ్, డీ కోడింగ్, డైరెక్షన్, అనాలజీ, సిరీస్, సీటింగ్ అరేంజ్‌మెంట్ తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను ప్రాక్టీస్ చేయాలి.

పోస్ట్ గ్రాడ్యుయేషన్

- **పరీక్ష విధానం:** ప్రశ్నపత్రంలో 150 ప్రశ్నలకు 150 మార్కులుంటాయి. నెగెటివ్ మార్కింగ్ ఉంది. ప్రతి తప్పు జవాబుకు 1/4 మార్కు కోత విధిస్తారు. మల్టిపుల్ చాయిస్ విధానంలో ప్రశ్నలుంటాయి. పరీక్ష సమయం రెండు గంటలు. కాన్‌స్టిట్యూషన్ లా, జ్యురిస్‌ప్రుడెన్స్, క్రిమినల్ లా, ఇంటర్నేషనల్ లా, ఐపీఆర్ (లా సబ్జెక్టులు) తదితర విభాగాల నుంచి ప్రశ్నలుంటాయి.

విభాగం	ప్రశ్నలు	మార్కులు
కాన్‌స్టిట్యూషన్ లా	50	50
జ్యురిస్‌ప్రుడెన్స్	50	50
లా సబ్జెక్టులు	50	50
మొత్తం	150	150

ప్రవేశాలు కల్పించే విద్యాసంస్థలు

1. నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ – బెంగళూరు.
2. నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా – హైదరాబాద్.
3. నేషనల్ లా యూనివర్సిటీ – భోపాల్.
4. వెస్ట్ బెంగాల్ నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ జ్యురిడికల్ సైన్సెస్ – కోల్‌కతా.
5. నేషనల్ లా యూనివర్సిటీ – జోధ్‌పూర్.
6. హిదయతుల్లా నేషనల్ లా యూనివర్సిటీ – రాయ్‌పూర్.
7. గుజరాత్ నేషనల్ లా యూనివర్సిటీ – గాంధీనగర్.
8. డాక్టర్ రామ్ మనోహర్ లోహియా నేషనల్ లా యూనివర్సిటీ – లక్నో.
9. రాజీవ్‌గాంధీ నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లా – పాటియాలా.
10. చాణక్య నేషనల్ లా యూనివర్సిటీ – పాట్నా.
11. నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ అడ్వాన్స్డ్ లీగల్ స్టడీస్ – కోచి.
12. నేషనల్ లా యూనివర్సిటీ ఒడిశా–కటక్.
13. నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ స్టడీ అండ్ రీసెర్చ్ ఇన్ లా – రాంచీ.
14. నేషనల్ లా యూనివర్సిటీ అండ్ జ్యుడీషియల్ అకాడమీ– గువాహటి.
15. దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివ ర్సిటీ– విశాఖపట్నం.
16. తమిళనాడు నేషనల్ లా స్కూల్ – త్రిచీ.
17. మహారాష్ట్ర నేషనల్ లా యూనివర్సిటీ – ముంబై.
18. మహారాష్ట్ర నేషనల్ లా యూని వర్సిటీ – నాగ్‌పూర్.
19. మహారాష్ట్ర నేషనల్ లా యూనివర్సిటీ – ఔరంగాబాద్.

కెరీర్

యూజీ, పీజీ లా కోర్సులు పూర్తి చేసిన వారు.. పేటెంట్ హక్కుల పర్యవేక్షణ, కాపీరైట్, పబ్లిషింగ్ సంస్థలు, ఎన్‌జీఓలు, కార్పొరేట్ సంస్థల్లో లాఆఫీసర్లుగా, లీగల్ అడ్వైజర్లుగా, ఎగ్జిక్యూటివ్‌లుగా, ట్రెయినీ లా ఆఫీసర్లుగా ఉద్యోగాలు సొంతం చేసుకోవచ్చు. వీటితోపాటు సొంతగా ప్రాక్టీస్ చేసుకోవడం, లా అసోసియేట్స్‌లో పనిచేయడం, సీనియర్ న్యాయవాదుల వద్ద ట్రైనీలుగా పనిచేయొచ్చు. అలాగే ప్రభుత్వ ఉద్యోగం పొందొచ్చు.

క్లాట్ ముఖ్య తేదీలు

- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో.
- **దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ అభ్యర్థులకు రూ.4000, ఎస్సీ, ఎస్టీలకు రూ.3500
- **దరఖాస్తు ప్రారంభ తేదీ:** జనవరి 1, 2018.
- **చివరితేదీ:** మార్చి 31, 2018.
- **అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్‌కు చివరితేదీ:** మే 12, 2018
- **పరీక్ష తేదీ:** మే 13, 2018 (ఆదివారం, మధ్యాహ్నం 3–5 వరకు).
- **ఫలితాల వెల్లడి:** మే 31, 2018.
- **వెబ్‌సైట్:** www.clat.ac.in



బులెటిన్ బోర్డ్

సి-డాక్ నోయిడాలో 53 ఖాళీలు

నోయిడాలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్(సీ–డీఏసీ: సి–డాక్)... 53 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టు–ఖాళీలు:** ప్రాజెక్ట్ మేనేజర్(పీఎం)–3; ప్రాజెక్ట్ ఇంజనీర్(పీఈ)–39; ప్రాజెక్ట్ సపోర్ట్ స్టాఫ్(పీఎస్ఎస్)–11.
- **వేతనం:** పీఎం–రూ.64,000; పీఈ–రూ.31,000; పీఎస్ఎస్–రూ.13,500. ❖ **అర్హతలు:** సంబంధిత పోస్టులు, విభాగాలను అనుసరించి పీహెచ్‌డీ/ ఎంఈ/ఎంటెక్/బీఈ/ బీటెక్/ఎంసీఏ/డిగ్రీ/డిప్లొమా. అలాగే నిబంధనల మేర ఉద్యోగానుభవం, మార్కుల శాతం తదితరం ఉండాలి.
- **వయస్సు:** దరఖాస్తు గడువు ముగిసే నాటికి పీఎంకు 50 ఏళ్లు; పీఈ–37 ఏళ్లు; పీఎస్ఎస్‌కు 35 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్లు వర్తిస్తాయి. ❖ **ఎంపిక:** సంబంధిత పోస్టులను అనుసరించి ఆన్‌లైన్ ఎగ్జామ్+ ఇంటర్వ్యూ/ ఇంటర్వ్యూ.
- **దరఖాస్తు రుసుం:** రూ.500; ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ కేటగిరీలకు ఫీజు లేదు. ❖ **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్.
- **చివరి తేదీ:** జనవరి 31, 2018. ❖ **వెబ్‌సైట్:** www.cdac.in

ఎయిమ్స్ రాయ్‌పూర్‌లో 51 ఖాళీలు

ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో ఉన్న ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఏఐఐఎంఎస్).. కాంట్రాక్టు పద్ధతిలో 51 బోధన ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టు–ఖాళీలు:** ప్రొఫెసర్–28;అడిషనల్ ప్రొఫెసర్–23.
- **వేతనం:** ప్రొఫెసర్–రూ.2,20,000; అడిషనల్ ప్రొఫెసర్–2,00,000.
- **విభాగాలు:** అనస్థీసియాలజీ, బర్న్స్ అండ్ ప్లాస్టిక్ సర్జరీ, కార్డియోథెరసిస్ సర్జరీ, డెర్మటాలజీ, ఎండోక్రినాలజీ అండ్ మెటబాలిజం, గ్యాస్ట్రోఎంట్రాలజీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, మెడికల్ ఆంకాలజీ/హెమటాలజీ, న్యూనటాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ, న్యూరోసర్జరీ, న్యూక్లియర్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్ సర్జరీ, పీడియాట్రిక్స్, ఫిజికల్ మెడిసిన్ అండ్ రిహాబిలిటేషన్, సైకియాట్రీ, పల్మనరీ మెడిసిన్, రేడియో థెరపీ, సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ, సర్జికల్ ఆంకాలజీ, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ అండ్ బ్లడ్ బ్యాంక్, యురాలజీ.
- **అర్హతలు:** వివిధ ప్రభుత్వ మెడికల్ కళాశాలు, జాతీయ సంస్థల్లో సంబంధిత విభాగాల్లో ప్రొఫెసర్/అడిషనల్ ప్రొఫెసర్/అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పనిచేసి రిటైర్ అయినవారు అర్హులు.
- **వయసు:** 70 ఏళ్ల లోపు ఉండాలి.
- **ఎంపిక:** ఇంటర్వ్యూ. ❖ **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్.
- **దరఖాస్తు చేరడానికి చివరి తేదీ:** ఫిబ్రవరి 12, 2018.
- **వెబ్‌సైట్:** www.aiimsraipur.edu.in

Current Affairs

INTERNATIONAL

Haj Pilgrimage via Sea route
Saudi Arabians approved India's proposal to revive option of Haj pilgrimage through sea route to Jeddah. Saudi Arabia Haj minister Dr. Mohammed Bentin and India's Union Minister Mukhtar Abbas Naqvi, who is on the Saudi Arabia visit, have signed bilateral annual Haj 2018 agreement in Makkah. Muslim women from India for first time will go to Haj without Mehram, male companion. The practice of ferrying Haj pilgrims between Mumbai and Jeddah by waterways was stopped from 1995.

Ecuador Gives Assange Citizenship
Ecuador has granted citizenship to Julian Assange, the founder of Wikileaks. He has been living in the Ecuadorian embassy in London since 2012, when he was faced with extradition to Sweden for allegedly sexually assaulting two women. Ecuador has sought to give Assange diplomatic status, but Britain has rejected the request. Diplomatic immunity would allow him to leave the embassy without the possibility of being arrested for jumping bail in 2012.

NATIONAL

Gender gap widening in opening accounts
According to World Bank latest report, the gender gap in opening accounts in Pradhan Mantri Jan Dhan Yojana is widening. The gap is about 10%. The paper titled 'Making It Easier To Apply For A Bank Account: A Study of the Indian Market (2017)' put the number of women applying for accounts at 63%, against 73% for men. The largest gap was recorded in Madhya Pradesh, with 21% less women applying for accounts under the scheme.

e-Sansad and e-Vidhan Legislatures proposed
The Government has proposed rolling out of e-Sansad in Parliament and e-Vidhan in State Legislatures to digitize and make their functioning paperless. Parliamentary Affairs Minister inaugurated the 18th All India Whips' Conference on 7th January in Udaipur, Rajasthan and will considered rolling out of e-Sansad and e-Vidhan in Parliament and State Legislatures.

CSO forecasts GDP growth at 6.5%



Matunga Railway station enters into Records
The Matunga suburban station on the Central Railway of Mumbai division has figured in the Limca Book of Records 2018 for having an all-woman staff. The achievement comes six months after Matunga became the first railway station in the country to be run by an all-woman staff. A team of 41 women staffers at the station includes personnel from the RPF, commercial and operating departments.

BILATERAL

Indonesia and India call for ending state sponsorship of terrorism
India and Indonesia, called on all countries to stop providing state sponsorship of terrorism. Both the countries indirectly pointed Pakistan and also emphasized that countries should prevent their territories being used for establishing terrorist safe havens. The fifth Joint Commission between India and Indonesia was held on 5th January, it was co-chaired by External Affairs Minister Sushma Swaraj, participated by Indonesian Minister Retno Marsudi.

Call for deeper cooperation: The 5th Round Table of Association of Southeast Asian Nations (ASEAN) India Network of Think Tanks in Jakarta was held in which Sushma Swaraj attended. She said that India wants to evolve a regional architecture based on the twin principles of shared security and shared prosperity in South-East Asian region and India stresses on enhancing maritime security, trade and investment, education and cultural heritage among the grouping of ASEAN.

ECONOMY

CSO forecasts GDP growth at 6.5% in current fiscal
The Central Statistics Office (CSO) estimated GDP (Gross Domestic Product) growth rate for 2017-18 at 6.5 per cent. The GVA, or Gross Value Added for the current fiscal was projected at 6.1 per cent. GVA is GDP minus net taxes. The annual growth rate for the fiscal 2016-17 was 7.1 per cent. The growth rate in per capita income is estimated at 5.3 per cent during 2017-18, as against 5.7 percent in the previous year.

Gujarat tops logistics performance index
Gujarat has topped the logistics index chart, an indicator of the efficiency of logistical services necessary for promoting exports in particular and economic growth in general. Union Minister for Commerce & Industry Suresh Prabhu released the report in New Delhi on 8th January. Among 22 states, Gujarat is followed by Punjab, Andhra Pradesh, Karnataka and Maharashtra on the index. The ranking is based on the analysis of perception with regard to eight parameters, including infrastructure, services, regulatory process and safety of cargo.

SCIENCE AND TECHNOLOGY

India's fastest computer Pratyush unveiled
India on 8th January unveiled Pratyush, an array of computers that can deliver a peak power of 6.8 petaflops. It is the fourth fastest supercomputer in the world dedicated to weather and climate research, and follows machines in Japan, USA and the United Kingdom. It will also move an Indian supercomputer from the 300s to the 30s in the Top500 list. With the new system, it would be possible to map regions in India at a resolution of 3 km and the globe at 12 km.

SPORTS

Aanchal Thakur wins
Aanchal Thakur made history by winning India's first-ever international medal in skiing in Turkey. She clinched bronze in the Alpine Ejder 3200 Cup organised by Federation International Ski Race. She won the medal in the slalom race category.

PERSONS IN NEWS

Sivan: Rocket scientist K. Sivan, currently Director of the Vikram Sarabhai Space Centre, is to be the next Secretary of the Department of Space, and Chairman of the Space Commission and the Indian Space Research Organisation (ISRO), with a term of three years.

T.S. Tirumurti: Diplomat T.S. Tirumurti, the India's High Commissioner to Kuala Lumpur was appointed as Economic Relations Secretary in the External affairs Ministry on 5th January.

Sunny Verghese: Singapore-based Indian-origin businessman Sunny Verghese has been appointed as the Chairman of the Geneva-based World Business Council for Sustainable Development. Verghese, Co-Founder and the CEO of Singapore's agri-business group Olam International Limited, is the first World Business Council for Sustainable Development (WBCSD) Chair from the agri-sector.



Rajendra Sharma
Current Affairs Faculty,
Hyderabad

సాక్షి బిజినెస్
శనివారం 20-1-2018
WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
251 ▲	78 ▲
35,512	10,895

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30కి)

సూచీ	విలువ	మార్పు
నాస్‌డాక్	7,316	▲ 20
డోజోన్స్	25,974	▼ 44
ఎఫ్‌టీఎస్ఈ 100	7,731	▲ 30
డాక్స్	13,434	▲ 153
షాంఘై	3,489	▲ 14
నికాయ్	23,808	▲ 45

• అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

	కరెన్సీ		• కొనుగోలు	• అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	64.45	64.58
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	89.91	90.09
€	యూరో	ఎస్‌బీఐ	79.27	79.43
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	58.35	58.47
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	51.88	51.99
S$	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	49.01	49.11
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	15.40	18.26
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	15.76	18.43
¥	చైనా యువాన్	థామస్‌కుక్	7.04	11.42

రిలయన్స్ రికార్డు లాభం

రూ.9,423 కోట్లు, 25% జూమ్

- ఒక క్వార్టర్‌లో అత్యధిక లాభం ఇదే
- పెట్రోకెమికల్స్‌లో రికార్డు మార్జిన్ల తోడ్పాటు
- ఆదాయం రూ.1,09,905 కోట్లు; 30.5 శాతం వృద్ధి
- తొలిసారి నికర లాభాల్లోకి జియో



న్యూఢిల్లీ: దేశీ కార్పొరేట్ అగ్రగామి రిలయన్స్ ఇండస్ట్రీస్ (ఆర్‌ఐఎల్) లాభాల్లో రికార్డుల మోత మోగించింది. ఈ ఏడాది మూడో త్రైమాసికంలో (2017–18, క్యూ3) కంపెనీ కన్సాలిడేటెడ్ నికర లాభం రూ.9,423 కోట్లకు ఎగబాకింది. ఒక క్వార్టర్‌లో కంపెనీ ఇంత భారీస్థాయి లాభాన్ని ఆర్జించడం ఇదే తొలిసారి. క్రితం ఏడాది ఇదే కాలంలో వచ్చిన లాభం రూ.7,533 కోట్లతో పోలిస్తే 25.1 శాతం దూసుకెళ్లింది. ప్రధానంగా పెట్రో కెమికల్స్ వ్యాపారంలో రికార్డు స్థాయి రాబడులు, టెలికం అనుబంధ సంస్థ రిలయన్స్ జియో తొలిసారిగా లాభాల్లోకి రావడం కంపెనీకి కలిసి వచ్చింది. ఇక కంపెనీ మొత్తం ఆదాయం క్యూ3లో రూ.1,09,905 కోట్లుగా నమోదైంది. కిందటేడాది ఇదే క్వార్టర్‌లో ఆదాయం రూ.84,189 కోట్లు. దీంతో పోలిస్తే 30.5 శాతం వృద్ధి చెందింది. స్టాండ్ అలోన్ ప్రాతిపదికన (ప్రధానమైన పెట్రోకెమికల్స్, రిఫైనింగ్, ఆయిల్ అండ్ గ్యాస్ వ్యాపారాలు) కూడా కంపెనీ క్యూ3 నికర లాభం రికార్డు స్థాయిలో రూ.8,454 కోట్లుగా నమోదైంది. క్రితం ఏడాది ఇదే క్వార్టర్‌తో పోలిస్తే 5 శాతం పెరిగింది.

జీఆర్‌ఎం జోరు...

డిసెంబర్ త్రైమాసికంలో రిలయన్స్ స్థూల రిఫైనింగ్ మార్జిన్ (జీఆర్‌ఎం) 11.6 డాలర్లుగా నమోదైంది. ఒక్కో బ్యారెల్ ముడిచమురును శుద్ధి చేసి పెట్రో ఉత్పత్తులుగా మార్చడం ద్వారా ఆర్జించే రాబడిని జీఆర్‌ఎంగా వ్యవహరిస్తారు. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఇది 10.8 డాలర్లుగా ఉంది. ఈ ఏడాది రెండో త్రైమాసికంలో (క్యూ2) జీఆర్‌ఎం 12 డాలర్లు.

ఇతర ముఖ్యాంశాలు...

- క్యూ3లో పెట్రోకెమికల్స్ వ్యాపారం స్థూల లాభం రికార్డు స్థాయిలో రూ.5,753 కోట్లకు ఎగిసింది. గతేడాది క్యూ3లో స్థూల లాభం రూ.3,326 కోట్లు మాత్రమే.
- ముడిచమురు రిఫైనింగ్, మార్కెటింగ్ వ్యాపారంలో స్థూల లాభం స్వల్ప తగ్గుదలతో రూ.6,194 కోట్ల నుంచి రూ.6,165 కోట్లకు చేరింది. ఇక క్యూ2తో పోలిస్తే 7% తగ్గింది.
- చమురు–గ్యాస్ వ్యాపారంలో స్థూల నష్టం రూ.291 కోట్లకు చేరింది. క్రితం ఏడాది క్యూ3లో స్థూల నష్టం రూ.295 కోట్లుగా ఉంది.
- రిటైల్ వ్యాపారం స్థూల లాభం రూ.231 కోట్ల నుంచి రూ.487 కోట్లకు రెట్టింపయింది. దేశంలో ఈ రంగానికి సంబంధించి అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న కంపెనీగా రిలయన్స్ రిటైల్ నిలుస్తోందని ఆర్‌ఐఎల్ పేర్కొంది. ఆదాయం రెట్టింపు స్థాయిలో రూ.8,688 కోట్ల నుంచి రూ.18,798 కోట్లకు ఎగబాకింది. అయితే, ఈ విభాగంలో ఇప్పటివరకూ ఇంకా నికర లాభం నమోదుకాలేదు. కాగా, క్యూ3లో కంపెనీ కొత్తగా 72 విభిన్న స్టోర్లను ప్రారంభించింది. దీంతో మొత్తం స్టోర్ల సంఖ్య దేశవ్యాప్తంగా 750 నగరాల్లో 3,751కి చేరింది.
- 2017 డిసెంబర్ చివరినాటికి రిలయన్స్ మొత్తం రుణ భారం రూ.2,13,206 కోట్లుగా ఉంది. 2016 డిసెంబర్ నాటికి రుణ భారం రూ.2,14,145 కోట్లు.
- ఇక కంపెనీ వద్ద నగదు నిల్వలు రూ.77,014 కోట్ల నుంచి రూ.78,617 కోట్లకు పెరిగాయి.
- రిలయన్స్ షేరు శుక్రవారం 1% లాభంతో రూ.929కు చేరింది. మార్కెట్లో ట్రేడింగ్ ముగిశాక కంపెనీ ఫలితాలు వెలువడ్డాయి.

వారెవ్వా... జియో!

ఆర్‌ఐఎల్ టెలికం అనుబంధ సంస్థ రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. కంపెనీ వాణిజ్య పరంగా కార్యకలాపాలను ప్రారంభించిన రెండో త్రైమాసికంలోనే నికర లాభాలను కళ్లజూసింది. ఈ ఏడాది క్యూ3లో జియో తొలిసారిగా రూ.504 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న మొబైల్ డేటా (4జీ) నెట్‌వర్క్‌గా జియో నిలుస్తోందని... తమ మొత్తం వినియోగదారులు డిసెంబర్ చివరినాటికి 16.01 కోట్లకు పెరిగారని ఆర్‌ఐఎల్ పేర్కొంది. 2016 సెప్టెంబర్‌లో 4జీ సేవలను ఆరంభించిన జియో.. ఉచిత ఆఫర్లతో దేశీ టెలికం రంగంలోని పోటీ కంపెనీలకు ముచ్చెమటలు పట్టించింది. వాణిజ్య పరంగా(బిల్లింగ్) సేవలను మాత్రం ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో మొదలుపెట్టింది. క్యూ2లో నికర నష్టం రూ.271 కోట్లుగా ఉంది. ఇక కంపెనీ ఆదాయాలు 11.9% పెరిగి రూ.6,879 కోట్లకు చేరాయి.



> “పెట్రోకెమికల్స్ వ్యాపారంలో విస్తరణ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయడం, టెలికం విభాగమైన రిలయన్స్ జియో తొలిసారి నికర లాభాన్ని ఆర్జించడం మూడో త్రైమాసికంలో కీలక మైలురాళ్లుగా నిలిచాయి. రిఫైనింగ్ వ్యాపారంలో వరుసగా 12 క్వార్టర్ల పాటు రెండంకెల రిఫైనింగ్ మార్జిన్లను సాధించడం కూడా కంపెనీ అద్భుత నిర్వహణ పనితీరు, పటిష్టమైన మూలాలకు అద్దం పడుతోంది. పెట్రోకెమికల్స్ రంగంలో మేం వెచ్చించిన భారీస్థాయి పెట్టుబడుల ఫలాలే ఈ రికార్డు లాభాలకు మూల కారణం. ఇక జియో సాధించిన పటిష్టమైన ఫలితాలు గమనిస్తే... ఈ వ్యాపారంలో బలంగా వేళ్లూనుకున్నామన్నది తేటతెల్లమవుతుంది. సంస్థ సామర్థ్యం, తగిన వ్యూహాత్మక నిర్ణయాలే జియో జోరుకు నిదర్శనం.”
>
> – ముకేశ్ అంబానీ, రిలయన్స్ సీఎండీ

మెర్సిడెస్.. బీఎస్-6 ‘ఎస్ క్లాస్’



ముంబై: జర్మనీకి చెందిన ప్రముఖ వాహన తయారీ కంపెనీ ‘మెర్సిడెస్ బెంజ్’ తాజాగా బీఎస్–6 నిబంధనలకు అనువుగా ఉన్న ‘ఎస్ క్లాస్’ కారును మార్కెట్లో ఆవిష్కరించింది. కంపెనీ దీన్ని దేశీయంగా పుణె తయారీ కేంద్రంలో తయారు చేసింది. కేంద్ర ప్రభుత్వం 2020 ఏప్రిల్ నాటికి బీఎస్–6 నిబంధనలను అమల్లోకి తేనుంది. అంటే దాదాపు రెండేళ్ల ముందుగానే కంపెనీ బీఎస్–6 నిబంధనలకు అనువైన కారును రూపొందించడం విశేషం. ఎస్ క్లాస్ డీజిల్ సెడాన్ కారును రానున్న ఆటో ఎక్స్‌పోలో ప్రదర్శిస్తామని, దీని ధరను, ఎప్పుడు వాణిజ్య పరంగా అందుబాటులోకి తీసుకువచ్చేది త్వరలో ప్రకటిస్తామని మెర్సిడెస్ బెంజ్ ఇండియా ఎండీ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ రొనాల్డ్ ఫోల్గర్ తెలిపారు. దేశీ తొలి బీఎస్–6 వాహనాన్ని తామే రూపొందించామని చెప్పారాయన. కంపెనీ మరోవైపు ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నుంచి సెంట్రల్ మోటార్ వెహికల్ రూల్‌కు సంబంధించిన కాంప్లియెన్స్ సర్టిఫికేట్‌ను అందుకుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి హాజరయ్యారు.

విమానాల్లోనూ మొబైల్, ఇంటర్నెట్!

కొన్ని షరతులతో ఇవ్వొచ్చు: ట్రాయ్

న్యూఢిల్లీ: దేశీ విమాన ప్రయాణికులకిది శుభవార్తే. టెలికం రెగ్యులేటర్ ట్రాయ్... తాజాగా ఇన్–ఫ్లైట్ కనెక్టివిటీపై తన ప్రతిపాదనలను నివేదిక రూపంలో విడుదల చేసింది. ఇందులో... శాటిలైట్, టెరిస్ట్రియల్ నెట్‌వర్క్ ద్వారా దేశీ విమాన ప్రయాణంలో మొబైల్ కనెక్టివిటీ, ఇంటర్నెట్ సేవల్ని అనుమతించాలని సిఫార్సు చేసింది. కొన్ని షరతులు కూడా విధించింది.

- విమానం 3,000 మీటర్లకన్నా ఎత్తులో ఉన్నపుడు మాత్రమే వాటిలో మొబైల్ కమ్యూనికేషన్ సర్వీసులను అనుమతించాలి. టేకాఫ్, ల్యాండింగ్ సమయాల్లో ఈ సేవలుండకూడదన్న మాట.



- విమాన ప్రయాణం సమయంలో మొబైల్ ఫోన్లను ఎయిర్‌ప్లేన్ మోడ్‌లో ఉంచినప్పుడే వై–ఫై సర్వీసులను అందించాలి.



- ఇన్–ఫ్లైట్ కమ్యూనికేషన్స్ (ఐఎఫ్‌సీ) సర్వీస్ ప్రొవైడర్ అనే కొత్త విభాగాన్ని ఏర్పాటు చేయాలి. ఐఎఫ్‌సీ సర్వీస్ ప్రొవైడర్ ప్రయాణికులకు సేవలందించాలంటే తప్పకుండా టెలికం విభాగం (డాట్) వద్ద నమోదు చేసుకొని ఉండాలి.
- ఐఎఫ్‌సీలో వై–ఫై ద్వారా ఇంటర్నెట్ సేవలు అందించడం, మొబైల్ కమ్యూనికేషన్ ఆన్‌బోర్డ్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఎంసీఏ) అనే విభాగాలుండాలి.

ట్రాయ్ గతేడాది సెప్టెంబర్‌లో ఇన్‌ఫ్లైట్ కనెక్టివిటీపై చర్చా పత్రాన్ని విడుదల చేసింది. వచ్చిన అభిప్రాయాలను క్రోడీకరించి ఇప్పుడు తాజాగా నివేదికను విడుదల చేసింది. ట్రాయ్ సిఫార్సులు అమల్లోకి వస్తే విమాన ప్రయాణ సమయంలో మొబైల్స్, ఇంటర్నెట్‌ను ఉపయోగించుకోవచ్చు. భద్రతా కారణాలరీత్యా మన దేశంలో విమానాల్లో మొబైల్స్, ఇంటర్నెట్ వినియోగాన్ని అనుమతించడం లేదు.

హెచ్‌సీఎల్ లాభం రూ. 2,194 కోట్లు

6 శాతం వృద్ధి • రూ.2 మధ్యంతర డివిడెండ్

న్యూఢిల్లీ: ఐటీ దిగ్గజం హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ డిసెంబర్ త్రైమాసికంలో రూ.2,194 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో నమోదైన రూ.2,070 కోట్లతో పోలిస్తే ఇది 6 శాతం అధికం. మరోవైపు, మొత్తం ఆదాయం 8.4 శాతం వృద్ధితో రూ.11,814 కోట్ల నుంచి రూ.12,808 కోట్లకు పెరిగింది. సంస్థ.. ఒకో షేరుకు రూ.2 చొప్పున డివిడెండ్ ప్రకటించింది. ఈ త్రైమాసికంలో పటిష్టమైన పనితీరు కనపర్చగలిగామని హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ప్రెసిడెంట్ సి.విజయకుమార్ ఈ సందర్భంగా చెప్పారు. సీక్వెన్షియల్‌గా 3.3 శాతం మేర, వార్షిక ప్రాతిపదికన 11.2 శాతం మేర వృద్ధి సాధించగలిగామని తెలియజేశారు. ఈ ఆర్థిక సంవత్సరం గైడెన్స్‌కి సంబంధించి ఆదాయం కనిష్ట స్థాయిలో ఉన్నా... ఆదాయం, మార్జిన్లపరంగా ముందస్తు అంచనాలను అందుకోగలమన్నారు. కరెన్సీ మారక విలువ యథాతథ స్థితిలోనే కొనసాగిన పక్షంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఆదాయం 10.5– 12.5 శాతం మేర, ఆపరేటింగ్ మార్జిన్ 19.5– 20.5 శాతం శ్రేణిలో ఉండగలదంటూ జూలైలో కంపెనీ గైడెన్స్ ఇచ్చింది.



కొత్తగా 20 డీల్స్..: డిసెంబర్ త్రైమాసికంలో 20 డీల్స్ కుదుర్చుకున్నట్లు విజయకుమార్ చెప్పారు. క్లయింట్లంతా ఐటీకి మరింత ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో వచ్చే ఆర్థిక సంవత్సరం మరింత ఆశావహంగా ఉండగలదని అభిప్రాయపడ్డారు. క్యూ3లో ఆర్థిక సేవల విభాగం ఆదాయాలు 11%, తయారీ 21%, లైఫ్‌సైన్సెస్.. హెల్త్‌కేర్ విభాగం సుమారు 10%, రిటైల్ 13% మేర పెరిగాయి. ఈ త్రైమాసికంలో నికరంగా 251 మంది ఉద్యోగులను తీసుకోవడంతో మొత్తం సిబ్బంది సంఖ్య 1,19,291కి చేరింది. బీఎస్ఈలో శుక్రవారం హెచ్‌సీఎల్ టెక్ షేరు 0.30% పెరిగి రూ. 958 వద్ద క్లోజయ్యింది.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లాభం 20% అప్

క్యూ3లో రూ. 4,643 కోట్లు

- 24% పెరిగిన నికర వడ్డీ ఆదాయం



ముంబై: నికర వడ్డీ ఆదాయం పెరగటంతో డిసెంబర్ త్రైమాసికంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు లాభంలో 20% వృద్ధి నమోదైంది. రూ. 4,643 కోట్లకు పెరిగింది. క్యూ3లో నికర వడ్డీ ఆదాయం రూ.8,309 కోట్ల నుంచి 24% వృద్ధితో రూ.10,314 కోట్లకు పెరగ్గా, నికర వడ్డీ మార్జిను 4.3 శాతంగా ఉన్నట్లు బ్యాంకు తెలిపింది. మొండిబాకీలకు సంబంధించిన ప్రొవిజనింగ్ దాదాపు రెట్టింపై రూ.716 కోట్ల నుంచి రూ.1,351 కోట్లకు పెరిగాయి. నికర నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ) 0.32% నుంచి 0.44%కి ఎగిశాయి. డిపాజిట్లు 10% వృద్ధితో రూ. 6.99 లక్షల కోట్లకు చేరగా, రుణాలు 27.5% పెరుగుదలతో రూ.6.31 లక్షల కోట్లకు చేరాయి. ఆదాయం గణనీయంగా పెరిగినప్పటికీ.. ప్రొవిజనింగ్‌ను కూడా పెంచాల్సి రావడం వల్ల కొంత ప్రభావం పడినట్లు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు డిప్యూటీ ఎండీ పరేశ్ సుఖ్తాంకర్ తెలిపారు. రాబోయే రోజుల్లో ఇటు డిపాజిట్ అటు రుణాలపై వడ్డీ రేట్లు కొంత పెరిగే అవకాశాలున్నాయని చెప్పారు.

లాభాలు పెంచి చూపడం వాస్తవమే..: గత ఆర్థిక సంవత్సరం లాభాలు పెంచి చూపడం వాస్తవమేనని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అంగీకరించింది. ఒక నిర్దిష్ట ఖాతాకు సంబంధించి జరిపిన కేటాయింపుల రైట్‌బ్యాక్‌తో కలిపి లాభం వాస్తవానికి రూ.14,028 కోట్లే కాగా రూ.14,550 కోట్లుగా చూపించినట్లు పేర్కొంది. అయితే, కొన్ని ఖాతాల విషయంలో డైవర్జెన్స్ (ఆర్‌బీఐ మదింపు చేసినదానికి, బ్యాంకు చూపిన దానికి మధ్య వ్యత్యాసం) దీనికి దారి తీసిందని పరేశ్ తెలిపారు. ఆర్‌బీఐ మదింపులో గతేడాది మార్చి ఆఖరు నాటికి మూడు ఖాతాల వర్గీకరణలో తేడాలున్నట్లు వెల్లడైనట్లు బ్యాంకు వివరించింది. గత ఆర్థిక సంవత్సరం మొత్తం మీద రూ.793 కోట్ల మేర డైవర్జెన్స్ ఉన్నట్లు బ్యాంకు పేర్కొంది. బీఎస్ఈలో శుక్రవారం బ్యాంకు షేరు 1% లాభంతో రూ.1,951 వద్ద ముగిసింది.

కోటక్ బ్యాంక్ లాభం రూ.1,624 కోట్లు



ముంబై: ప్రైవేట్ రంగంలోని కోటక్ మహీంద్రా బ్యాంక్ ఈ ఆర్థిక సంవత్సరం అక్టోబర్–డిసెంబర్ క్వార్టర్లో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ.1,624 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే క్వార్టర్లో సాధించిన నికర లాభంతో పోలిస్తే 28 శాతం వృద్ధి సాధించామని బ్యాంకు జాయింట్ ఎండీ దీపక్ గుప్తా చెప్పారు. అనుబంధ సంస్థలు– బ్రోకరేజ్, వాహన ఫైనాన్స్‌లు మంచి పనితీరు చూపించడంతో ఈ స్థాయి లాభాలు సాధ్యమయ్యాయన్నారు.

4.2 శాతంగా నికర వడ్డీ మార్జిన్..

స్టాండలోన్ ప్రాతిపదికన నికర వడ్డీ ఆదాయం 17 శాతం వృద్ధితో రూ.2,394 కోట్లకు, ఇతర ఆదాయం 14 శాతం వృద్ధితో రూ.1,040 కోట్లకు చేరుకున్నాయి. దీంతో నికర లాభం 20 శాతం వృద్ధితో రూ.1,053 కోట్లకు ఎగసింది. నికర వడ్డీ మార్జిన్ 0.3 శాతం తగ్గి 4.2 శాతానికి చేరిందని గుప్తా తెలియజేశారు. బ్రోకరేజ్ వ్యాపారం లాభం రూ.154 కోట్లకు, వాహన రుణాలిచ్చే కోటక్ మహీంద్రా ప్రైమ్ నికర లాభం రూ.148 కోట్లకు, ఐ–బ్యాంకింగ్ విభాగం లాభం ఆరు రెట్లు పెరిగి రూ.36 కోట్లకు ఎగిశాయని వివరించారు. ఈ క్యూ2లో 2.47 శాతంగా ఉన్న స్థూల మొండి బకాయిలు 2.31 శాతానికి తగ్గాయని, అలాగే నికర మొండి బకాయిలు 1.26 శాతం నుంచి 1.09 శాతానికి తగ్గాయని గుప్తా తెలిపారు. అయితే కేటాయింపులు రూ.226 కోట్లకు పెరిగాయన్నారు. ఆర్థిక వ్యవస్థలో బ్యాంక్‌లు కీలకమని, అందుకని ఈ రంగంలో వంద శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (ఎఫ్‌డీఐ) అనుమతించడం సరైన చర్య కాదని ఆయన అభిప్రాయపడ్డారు. బీఎస్ఈలో కోటక్ షేర్ 1% లాభంతో రూ.1,060 వద్ద ముగిసింది.

విప్రో లాభం 8% డౌన్

క్యూ3లో రూ. 1,931 కోట్లు • రూ. 1 మధ్యంతర డివిడెండ్

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో దేశీ ఐటీ దిగ్గజం విప్రో నికర లాభం కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన 8.4 శాతం క్షీణించింది. రూ.1,931 కోట్లుగా నమోదైంది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం ఇదే వ్యవధిలో సంస్థ నికర లాభం రూ.2,110 కోట్లు. మరోవైపు ఆదాయం సైతం రూ.13,688 కోట్ల నుంచి స్వల్పంగా తగ్గి రూ.13,669 కోట్లకు పరిమితమైంది. కీలకమైన ఐటీ సేవల విభాగం ఆదాయాలు డాలర్ల రూపంలో 2.013 బిలియన్లుగా నమోదయ్యాయి. అంతకు ముందు త్రైమాసికంతో పోలిస్తే పెద్ద మార్పు లేకపోయినా.. వార్షిక ప్రాతిపదికన మాత్రం 5.8 శాతం మేర పెరిగాయి. అయితే, మూడో త్రైమాసికానికి విప్రో స్వయంగా ఇచ్చిన ఆదాయాల గైడెన్స్‌ను అందుకోలేకపోవడం గమనార్హం. క్యూ3లో ఆదాయం 2.014 – 2.054 బిలియన్ డాలర్ల దాకా ఉండొచ్చని విప్రో గతంలో గైడెన్స్ ఇచ్చింది. ఒక క్లయింట్ ఖాతాకు సంబంధించి 49.7 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 317.5 కోట్లు) ప్రొవిజనింగ్ చేయాల్సి రావడం వల్ల ఐటీ సేవల మార్జిన్‌పై ప్రభావం పడి 14.8 శాతానికి పరిమితమయిందని విప్రో పేర్కొంది. ప్రొవిజనింగ్ చేయని పక్షంలో మార్జిన్ మరింత అధికంగా 17.2 శాతం స్థాయిలో ఉండేదని తెలిపింది.



మార్చి క్వార్టర్‌కి 2,073 మిలియన్ డాలర్ల గైడెన్స్..: రాబోయే త్రైమాసికంలో ఐటీ సర్వీసుల విభాగం ఆదాయాలు 2,033 – 2,073 మిలియన్ డాలర్ల మేర ఉండగలవని అంచనా వేస్తున్నట్లు విప్రో తెలిపింది. బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా (బీఎఫ్ఎస్ఐ) విభాగాలతో పాటు హెల్త్‌కేర్ విభాగంలోను పనితీరు మెరుగుపర్చుకుంటున్నామని విప్రో సీఈవో ఆబిదాలి జెడ్ నీముచ్‌వాలా తెలిపారు. ఈ ప్రభావం వచ్చే త్రైమాసికం అంచనాల్లో ప్రతిఫలిస్తోందన్నారు. ప్రస్తుతం కంపెనీ ఆదాయంలో 25 శాతం వాటా డిజిటల్ విభాగానిదే ఉంటోంది. డిసెంబర్ చివరి నాటికి కంపెనీ సిబ్బంది సంఖ్య 1.62 లక్షలు. బీఎస్ఈలో విప్రో షేరు ధర 0.74% పెరిగి రూ.328.45 వద్ద ముగిసింది.

పీడబ్ల్యూసీపై సెబీ నిషేధం ఎత్తివేతకు శాట్ నో!

ముంబై: ఆడిట్ సంస్థ– ప్రైస్ వాటర్‌హౌస్ కూపర్స్‌కు శుక్రవారం సెక్యూరిటీస్ అప్పీలేట్ ట్రిబ్యునల్ (శాట్) నుంచి స్వల్ప ఊరట లభించింది. 2017–18కి సంబంధించి ఇప్పటికే ఎస్సైన్‌మెంట్లు తీసుకున్న ప్రస్తుత క్లయింట్లకు సేవలు కొనసాగించడానికి ప్రైస్ వాటర్‌హౌస్, దాని నెట్‌వర్క్ విభాగాలకు శాట్ అనుమతి ఇచ్చింది. అయితే కొత్త క్లయింట్ల ఆడిట్‌కు సంబంధించి సెబీ విధించిన నిషేధాన్ని ఎత్తివేయడానికి మాత్రం శాట్ నిరాకరించింది. కేసు తదుపరి విచారణను ఫిబ్రవరి 13వ తేదీకి వాయిదా వేసింది.

ఐఎస్‌బీ ఎగ్జిక్యూటివ్ బోర్డు చైర్మన్‌గా హరీష్ మన్వానీ



హైదరాబాద్: ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) ఎగ్జిక్యూటివ్ బోర్డు కొత్త చైర్మన్‌గా హరీష్ మన్వాని ఎంపికయ్యారు. ఈయన ప్రస్తుతం హెచ్‌యూఎల్ నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా ఉన్నారు. శుక్రవారం ముంబయిలో ప్రస్తుత చైర్మన్ ఆది గోద్రేజ్ అధ్యక్షతన జరిగిన ఎగ్జిక్యూటివ్ బోరుడ సమావేశంలో మన్వానీ నియామకంపై నిర్ణయం తీసుకున్నారు. ఈయన ఈ బాధ్యతలను ఏప్రిల్‌లో స్వీకరిస్తారు. 2011 ఏప్రిల్ నుంచీ ఆది గోద్రేజ్ ఐఎస్‌బీ ఎగ్జిక్యూటివ్ బోర్డు చైర్మన్‌గా కొనసాగుతున్నారు. 42 దేశాలలో 8600 మంది ఐఎస్‌బీ పూర్వ విద్యార్థులు ఉన్నారని గోద్రేజ్ చెప్పారు. ఐఎస్‌బీకి గుర్తింపును ఇనుమడింపచేసేందుకు కృషిచేస్తానని మన్వానీ పేర్కొన్నారు.

పిల్లలకు ఏం కావాలన్నా... అద్దెకే!

బెడ్లు, ఆట వస్తువులు, బ్యాగుల వంటివెన్నో

- 3 నెలల్లో సేవలు ఆరంభిస్తున్న రెంటికిల్
- ప్రస్తుతం లైఫ్ స్టయిల్, ఇతరత్రా ఉపకరణాలు
- ఏడాదిలో బెంగళూరు, ముంబై, పుణెలకు విస్తరణ
- రూ.26 కోట్ల నిధుల సమీకరణ పూర్తి
- ‘స్టార్టప్ డైరీ’తో రెంటికిల్ కో–ఫౌండర్ వినీత్ చావ్లా





రెంటికిల్ ఫౌండర్లు అమిత్, చావ్లా (కుడి నుంచి ఎడమకు)

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: కార్లు, బైకులు అద్దెకు తీసుకోవడం మనకు తెలుసు. ఈ మధ్య ఇంట్లోకి కావాల్సిన బెడ్లు, వాషింగ్ మిషన్, టీవీ, ఎలక్ట్రానిక్స్ వంటివీ అద్దెకిస్తున్నారు. కానీ, పిల్లల ఉత్పత్తులు, వృద్ధుల ఉపకరణాలు ఎవరైనా అద్దెకిస్తున్నారా? ఇదిగో... ‘రెంటికిల్’ పని ఇదే. పిల్లల మంచాలు, పరుపులు, ఆట వస్తువులు, బ్యాగులు.. వృద్ధులకవసరమైన చేతికర్రలు, వీల్ చెయిర్ల వంటివి అద్దెకిచ్చేందుకు రెడీ అవుతోందీ సంస్థ. మరిన్ని వివరాలు రెంటికిల్ కో–ఫౌండర్ వినీత్ చావ్లా ‘స్టార్టప్ డైరీ’తో పంచుకున్నారు.

‘‘ముంబై వర్సిటీలో ఎంబీఏ చేశాక ఒరిఫ్లేమ్ కాస్మొటిక్స్‌లో మార్కెటింగ్ డైరెక్టర్‌గా చేరా. తర్వాత గోద్రెజ్, వర్ల్‌పూల్, ఫ్యూచర్ గ్రూప్స్‌ల్లో వివిధ హోదాల్లో పనిచేశా. తరవాత హాంకాంగ్‌కు చెందిన వినాలైట్ గ్రూప్‌కు ఇండియా సీఈఓగా బాధ్యతలు స్వీకరించా. అన్ని చోట్లా నాకు ఎదురైన అనుభవమే రెంటికిల్ స్టార్టప్‌కు పునాది వేసింది. ఉద్యోగ రీత్యా వేర్వేరు నగరాల్లో, దేశాల్లో ఉండేటపుడు ప్రతిచోటా ఇంట్లోకి వస్తువులు కొనడం, వాటిని ట్రాన్స్‌పోర్ట్ చేయడానికి శ్రమతో పాటూ డబ్బూ వృథా అయ్యేది. దీనికి పరిష్కారంగానే అమిత్ సోదితో కలిసి రూ.30 లక్షల పెట్టుబడితో 2015 నవంబర్‌లో గుర్గావ్ కేంద్రంగా రెంటికిల్.కామ్‌ను ప్రారంభించాం.

150 రకాల కేటగిరీల్లో ఉత్పత్తులు..

ప్రస్తుతం లైఫ్ స్టయిల్, హోమ్ అప్లియెన్సెస్, ఎలక్ట్రానిక్స్ వంటి 150 విభాగాలకు చెందిన ఉత్పత్తులున్నాయి. పడక మంచాలు, పరుపులు, వార్డ్‌రోబ్, డ్రెస్సింగ్, డైనింగ్ టేబుల్, లైట్లు, సోఫా, టీవీ, ఫ్రిజ్, వాటర్ ప్యూరిఫయర్లు, మైక్రో ఓవెన్, వాషింగ్ మిషన్ ఇలా ఇంటికి అవసరమైన ప్రతి ఒక్క వస్తువూ అద్దెకు తీసుకోవచ్చు. వీటిలో ఫర్నీచర్ను మేమే సొంతగా ఢిల్లీలోని మా కేంద్రంలో తయారు చేస్తున్నాం. గృహోపకరణాల్ని కొని నిల్వచేస్తున్నాం. మిగిలిన ఉత్పత్తుల కోసం సంబంధిత తయారీ సంస్థలతో ఒప్పందం చేసుకున్నాం. మార్చి నాటికి పిల్లలు, వృద్ధులకు అవసరమైన ఉత్పత్తులతో పాటు, జిమ్ ఉపకరణాలను కూడా అద్దెకిస్తాం.

హైదరాబాద్ వాటా 30 శాతం..

రెంటికిల్ వెబ్‌సైట్‌లోకి లాగినయ్యాక.. కావాల్సిన వస్తువులను ఎంపిక చేసుకోవాలి. ఆ తర్వాత పాన్, ఆధార్ నంబర్లతో పాటూ బ్యాంక్ స్టేట్‌మెంట్ వంటి వివరాలివ్వాలి. కేవైసీ పూర్తయ్యాక.. 5–7 రోజుల వ్యవధిలో ఉత్పత్తులు ఉచితంగా ఇంటికి డెలివరీ అవుతాయి. రిటర్న్స్ కూడా అంతే! అద్దె నెలకు సంబంధిత వస్తువు ధరలో 2–3 శాతం వరకుంటుంది. మా మొత్తం వ్యాపారం, ఆర్డర్లలో హైదరాబాద్ వాటా 30 శాతం వరకూ ఉంది.

రూ.26 కోట్ల నిధుల సమీకరణ..

ప్రస్తుతం హైదరాబాద్, ఢిల్లీ, గుర్గావ్, నోయిడాలో సేవలందిస్తున్నాం. అక్కడ గిడ్డంగులూ ఉన్నాయి. వచ్చే నెలలో బెంగళూరులో... ఈ ఏడాది ముగిసేలోగా ముంబై, పుణె నగరాల్లో సేవలు ఆరంభిస్తాం. ఇప్పటివరకు 10 వేల మంది మా సేవలను వినియోగించుకున్నారు. ‘ఓయో’ రూమ్స్‌లో వాడే వస్తువులన్నీ మా దగ్గర అద్దెకు తీసుకున్నవే. ప్రస్తుతం నెలకు 1,500 ఆర్డర్లు, రూ.5 లక్షల వ్యాపారాన్ని చేస్తున్నాం. 60 మంది ఉద్యోగులున్నారు. 2 నెలల క్రితం ఈక్విటీ రూపంలో రూ.26 కోట్ల నిధులను సమీకరించాం. సింగపూర్‌కు చెందిన వీసీ సంస్థ థింక్యూవేట్, సీఎక్స్ పార్టనర్‌కు చెందిన అజయ్ రెలాన్ ఈ పెట్టుబడులు పెట్టాయి. ఈ ఏడాది చివర్లో మరో విడత నిధులను సమీకరిస్తాం’’ అని చావ్లా వివరించారు.

అద్భుతమైన స్టార్టప్‌ల గురించి అందరికీ తెలియజేయాలనుకుంటే startups@sakshi.comకు మెయిల్ చేయండి..

ఫిబ్రవరిలో వాణిజ్య వస్త్ర ప్రదర్శన

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: భారత వస్త్ర తయారీదారుల సంఘం (ఏఎంఐ) హైదరాబాద్‌లో వాణిజ్య ప్రదర్శనను నిర్వహిస్తోంది. హైటెక్స్‌లో ఫిబ్రవరి 6 నుంచి 9 వరకు ఇది జరుగనుంది. జోనల్ ట్రేడ్ ఫెయిర్‌ను ఏఎంఐ నిర్వహించడం ఇదే తొలిసారి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ నుంచి విక్రేతలు, తయారీదార్లు హాజరవుతారు. ముంబైకి చెందిన 135 బ్రాండ్లు దీన్లో పాల్గొంటున్నాయి. రూ.50 కోట్ల మేర లావాదేవీలు జరుగుతాయన్న అంచనాలున్నట్లు ఏఎంఐ ప్రతినిధి నిఖిల్ పురియా తెలిపారు.




నిత్యావసరాల ధరలు (హోల్‌సేల్/క్వింటాల్‌కు)

సరుకు	ధర
పత్తి (వరంగల్, వ్యాపారస్తులు)	రూ.4,675 (కనిష్టం), రూ.5,110 (గరిష్టం)
మిర్చి (వరంగల్, తేజ)	రూ.4,500 (కనిష్టం), రూ.9,350 (గరిష్టం)
పసుపు (నిజామాబాద్, కొమ్ము)	రూ.4,200 (కనిష్టం), రూ.7,647 (గరిష్టం)
ఉల్లి (కర్నూలు)	--, --
చక్కెర (చెన్నై)	రూ.3,550
బియ్యం (కరీంనగర్)	3,800 (హెచ్‌ఎంటీ)
కందిపప్పు (చెన్నై)	రూ.7,200
సుబాబులు (కృష్ణా)	రూ.4,400 (టన్నుకు)
ఆయిల్ పామ్ (పశ్చిమ గోదావరి)	--











బులియన్ రూ.లలో

ముంబై			
బంగారం (99.9, 10గ్రా)	30,175	▲	120
బంగారం (99.5, 10గ్రా)	30,025	▲	120
వెండి (కిలో)	38,885	▼	5
హైదరాబాద్			
బంగారం (24 క్యారెట్లు)	30,640	▲	30
బంగారం (22 క్యారెట్లు)	28,650	▲	30
వెండి(కిలో)	39,115	▼	150
ప్రొద్దుటూరు			
బంగారం (24 క్యారెట్లు)	30,650	▲	50
బంగారం (22 క్యారెట్లు)	28,380	▼	30
వెండి(కిలో)	39,900	▼	100

కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్/100కు రూ.లలో) 20-1-2018

విశాఖ	412-00
చిత్తూరు	403-00
వరంగల్	404-00
ముంబై	447-00
చెన్నై	410-00
విజయవాడ	412-00
గోదావరి	412-00
నమక్కల్	395-00
19-1-2018 ఫామ్ ధర...	
హైదరాబాద్	402-00
రిటైల్ (ఒక గుడ్డుకు)	4.60
బెంగళూరు	405-00
ఢిల్లీ	425-00

ఏడో వారమూ లాభాలే..

కలసివచ్చిన జీఎస్‌టీ రేట్ల కోత

- తొలిసారిగా 10,900 దాటేసిన నిఫ్టీ (ఇంట్రాడే)
- మూడో రోజూ కొత్త శిఖరాలకు స్టాక్ సూచీలు
- ఇంట్రాడే, ముగింపులో రికార్డులు
- 251 పాయింట్లు పెరిగి 35,512కు సెన్సెక్స్
- 77 పాయింట్లు పెరిగి 10,895కు నిఫ్టీ



స్టాక్ మార్కెట్లో రికార్డుల హోరు కొనసాగుతోంది. శుక్రవారం..వరుసగా మూడో రోజు స్టాక్ సూచీలు ఇంట్రాడేలోనూ, ముగింపులోనూ కొత్త రికార్డులు సృష్టించాయి. ఇంట్రాడేలో నిఫ్టీ తొలిసారిగా 10,900 పాయింట్లపైకి ఎగబాకింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐటీసీ వంటి బ్లూ చిప్ కంపెనీల క్యూ3 ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉండడం, ప్రభుత్వం 29 వస్తువులు, 54 కేటగిరీల సేవలపై జీఎస్‌టీ రేట్లను తగ్గించడంతో కొనుగోళ్ల జోరు పెరిగింది. ప్రపంచ మార్కెట్లు లాభాల్లో ఉండడం, ముడి చమురు ధరలు శాంతించడం సానుకూల ప్రభావం చూపించాయి.

ఉదయం బీఎస్‌ఈ సెన్సెక్స్ 251 పాయింట్ల లాభంతో 35,512 పాయింట్ల వద్ద, ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 78 పాయింట్ల లాభంతో 10,895 పాయింట్ల వద్ద ముగిశాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 282 పాయింట్ల లాభంతో 35,542 పాయింట్ల వద్ద, నిఫ్టీ 90 పాయింట్ల లాభంతో 10,907 పాయింట్ల గరిష్ట స్థాయిలను తాకింది. ఇవి ఆయా సూచీలకు ఆల్‌టైమ్ హై రికార్డ్ స్థాయిలు. బ్యాంక్ నిఫ్టీ కూడా జీవిత కాల గరిష్ట స్థాయి వద్ద ముగిసింది.

ఇక వారం పరంగా చూస్తే, వరుసగా ఏడో వారమూ స్టాక్ మార్కెట్ లాభాల్లో ముగిసింది. సెన్సెక్స్ 919 పాయింట్లు. నిఫ్టీ 213 పాయింట్లు చొప్పున పెరిగాయి. ఈ వారం ఐదు ట్రేడింగ్ సెషన్లలో నాలుగు సెషన్లలో స్టాక్ సూచీలు రికార్డ్ స్థాయిల్లో ముగిశాయి. ఇక ఈ ఏడాది మొత్తం 15 ట్రేడింగ్ సెషన్లలో 9 సెషన్లలో స్టాక్ సూచీలు ఆల్ టైమ్ హై రికార్డులను సృష్టించాయి.

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్‌ఈ	5,498
ఎన్‌ఎస్‌ఈ (ఈక్విటీ)	33,321
ఎన్‌ఎస్‌ఈ (డెరివేటివ్స్)	7,56,950
ఎఫ్ఐఐ	988
డీఐఐ	210

సూచీల ఆల్‌టైమ్ హై...

సూచీ	ఇంట్రాడే	ముగింపు
సెన్సెక్స్	35,542	35,512
నిఫ్టీ	10,907	10,895

అంబర్ ఐపీఓ...అదరహో..!

అంబర్ ఎంటర్‌ప్రైజెస్ ఐపీఓకు అనూహ్య స్పందన లభించింది. బ్రాండెడ్ కంపెనీలకు ఏసీలు తయారు చేసే ఈ కంపెనీ ఐపీఓ 165 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబయింది. రూ.855-859 ప్రైస్‌బాండ్‌తో ఈ నెల 17న ప్రారంభమైన ఈ ఐపీఓ శుక్రవారం ముగిసింది. ఈ ఐపీఓ ద్వారా ఈ కంపెనీ రూ.600 కోట్లు సమీకరించనుంది. కంపెనీ ఈ మంగళవారమే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.179 కోట్లు సమీకరించింది. ఈ నెల 30న ఈ షేర్లు స్టాక్ మార్కెట్లో లిస్టయ్యే అవకాశాలున్నాయి. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్లకు కేటాయించిన వాటా 176 రెట్లు, సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు కేటాయించిన వాటా 522 రెట్లు, రిటైల్ ఇన్వెస్టర్ల వాటా 11 రెట్లు చొప్పున ఓవర్ సబ్‌స్క్రైబయ్యాయి.

'గెలాక్సీ' ఐపీఓ ధర రూ.1,470-1,480

గెలాక్సీ సర్ఫెక్టాంట్స్ సంస్థ తన ఐపీఓ ధరల శ్రేణిని రూ.1,470-1,480గా నిర్ణయించింది. ఐపీఓ ఈ నెల 29న ప్రారంభమై 31న ముగుస్తుంది. ఐపీఓలో భాగంగా కంపెనీ 63,31,674 షేర్లను జారీ చేయనుంది. ఈ ఐపీఓ ద్వారా 937 కోట్లు సమీకరించాలని కంపెనీ యోచిస్తోంది. చర్మ, కేశ, కాస్మోటిక్స్, టాయిలెట్, డిటర్జెంట్ ఉత్పత్తులకు అవసరమైన ముడిపదార్థాలను ఈ కంపెనీ తయారు చేస్తోంది. వీటిని కెవిన్‌కేర్, కాల్గేట్ పామోలివ్, డాబర్ ఇండియా, హెంకెల్, హిమాలయ, లారియల్, ప్రాక్టర్ అండ్ గ్యాంబుల్, రెకిట్ బెన్‌కిసర్, ఆయుర్ హెర్బల్స్, జ్యోతి ల్యాబొరేటరీస్, యూనీలీవర్ తదితర సంస్థలకు సరఫరా చేస్తోంది.

ఐటీసీ లాభం రూ.3,090 కోట్లు



న్యూఢిల్లీ: సిగరెట్లు, వినియోగ వస్తువుల తయారీ సంస్థ ఐటీసీ... ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక కాలంలో రూ.3,090 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే క్వార్టర్‌లో సాధించిన నికర లాభం రూ.2,647 కోట్లతో పోలిస్తే 17 శాతం వృద్ధి సాధించామని ఐటీసీ తెలిపింది. అయితే గత క్యూ3లో రూ.14,258 కోట్లుగా ఉన్న మొత్తం ఆదాయం ఈ క్యూ3లో రూ.10,579 కోట్లకు తగ్గింది. మొత్తం వ్యయాలు రూ.10,304 కోట్ల నుంచి రూ.6,362 కోట్లకు తగ్గాయి. సిగరెట్ల అమ్మకాలపై ఒత్తిడి, వ్యవసాయ వ్యాపారంలో ట్రేడింగ్ అవకాశాలు పరిమితంగా ఉండటం వంటి ప్రతికూల పరిస్థితులున్నప్పటికీ, ఈ క్యూ3లో నిలకడైన పనితీరును కనబరిచామని కంపెనీ సంతృప్తి వ్యక్తం చేసింది. ఆర్థిక ఫలితాల నేపథ్యంలో బీఎస్‌ఈలో ఐటీసీ షేర్ 0.3 శాతం పెరిగి రూ.274 వద్ద ముగిసింది.

ఐడీఎఫ్‌సీ బ్యాంక్ లాభం 24 శాతం డౌన్



న్యూఢిల్లీ: ప్రైవేట్ రంగ ఐడీఎఫ్‌సీ బ్యాంక్ నికర లాభం ఈ ఆర్థిక సంవత్సరం డిసెంబర్ క్వార్టర్లో ఏకంగా 24 శాతం తగ్గింది. గత క్యూ3లో రూ.191 కోట్లుగా ఉన్న నికర లాభం ఈ క్యూ3లో రూ.146 కోట్లకు పరిమితమయినట్లు ఐడీఎఫ్‌సీ బ్యాంక్ తెలిపింది. నికర వడ్డీ, ఇతర ఆదాయాలు, నిర్వహణ లాభాలు చాలా తక్కువగా ఉన్నాయంటూ... కాకపోతే కేటాయింపులు కూడా తక్కువగా ఉండటం వల్లే ఈ స్థాయిలో నికర లాభం సాధించినట్లు ఐడీఎఫ్‌సీ బ్యాంక్ తెలియజేసింది. మొత్తం ఆదాయం రూ.2,585 కోట్ల నుంచి 3 శాతం తగ్గి రూ.2,514 కోట్లకు చేరింది. స్థూల మొండి బకాయిలు 7.03 శాతం నుంచి 5.62 శాతానికి, నికర మొండి బకాయిలు 2.57 శాతం నుంచి 2.52 శాతానికి తగ్గాయి. క్యూ2లో రూ.2,001 కోట్లుగా ఉన్న స్థూల మొండి బకాయిలు ఈ క్యూ3లో రూ.2,777 కోట్లకు, నికర మొండి బకాయిలు రూ.805 కోట్ల నుంచి రూ.1,206 కోట్లకు పెరిగాయి. ఫలితాల నేపథ్యంలో బీఎస్‌ఈలో ఐడీఎఫ్‌సీ బ్యాంక్ 0.7 శాతం లాభంతో రూ.58.60 వద్ద ముగిసింది.

ఐసీఎస్ఐ వైస్ ప్రెసిడెంట్‌గా అహ్లాదరావు



వి.అహ్లాదరావు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసీఎస్ఐ) వైస్ ప్రెసిడెంట్‌గా 2018 సంవత్సరానికిగాను తెలుగు రాష్ట్రాలకు చెందిన వి.అహ్లాదరావు ఎన్నికయ్యారు. కార్పొరేట్ లా విభాగంలో ఆయనకు 20 ఏళ్ల అనుభవం ఉంది. ప్రెసిడెంట్‌గా మక్రంద్ లెలె ఎన్నికయ్యారు.

హైదరాబాద్ ఛాప్టర్‌కు కవితా రాణి: ఐసీఎస్ఐ హైదరాబాద్ ఛాప్టర్ ఛైర్‌పర్సన్‌గా కవితారాణి శాఖమూరి ఎన్నికయ్యారు. గడిచిన ఏడేళ్లుగా ఛాప్టర్ మేనేజింగ్ కమిటీ సభ్యురాలిగా ఉన్న కవితారాణికి కంపెనీ సెక్రటరీగా 14 ఏళ్ల అనుభవం ఉంది. వైస్ ఛైర్మన్‌గా రాహుల్ జైన్, కార్యదర్శిగా కె.పి.సి.రావు ఎన్నికయ్యారు. ఇక కమిటీ సభ్యులుగా ఆర్.వెంకటరమణ, మహదేవ్ తిరునగరి, ఐసాక్ రాజ్, రవి కుమార్ మండవిల్లి ఎన్నికయ్యారు. ఈ కార్యవర్గం శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చింది.

ఎన్‌ఎస్‌ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ADANI PO	433.45	416.25
AMBUJA C	268.6	275.65
ASIAN PA	1189.9	1188.25
AXIS BAN	590.25	584.8
BAJAJ AU	3210.4	3201.2
BAJAJ FI	1701.9	1660.7
BHARTI A	497.9	495
BOSCH LI	19976.15	19903.7
BHARAT P	477.3	470.25
CIPLA LT	602.75	603.65
COAL IND	284	283.05
EICHER M	28009.45	27954.4
GAIL (IN	468.75	468.5
HCL TECH	958.3	954.25
HDFC LTD	1901.25	1896.8
HDFC BAN	1952.2	1934.3
HERO MOT	3589.75	3593.35
HINDALCO	258	253.9
HIND.petrol	416.2	411.75
HIND.unilever	1362.45	1356.95
INDIABUL	1301.8	1243.7
ICICI BA	353.6	346.15
INDUSIND	1684	1680.1
BHARTI I	346.05	343.8
INFOSYS	1143.45	1152.7
INDIAN O	385.95	378.05
ITC LTD	274.55	273.4
KOTAK MA	1060.55	1046.5
LARSEN &	1371.45	1360.8
LUPIN LI	924.1	921.05
MAHINDRA	765.4	759.25
MARUTI S	9323.95	9368.7
NTPC LTD	172.75	172.15
OIL AND	193.7	194.1
POWER GR	196.1	197
RELIANCE	931.3	919.7
STATE BA	309.25	303.25
SUN PHAR	572.1	576.7
TATA MOT	418.05	418.95
TATA STE	753	751.75
TATA CON	2959.3	2918.2
TECH MAH	552.9	552.65
ULTRATEC	4300	4408.65
UPL LIMI	802.35	800.5
VEDANTA	331.65	326.7
WIPRO LT	328.95	325.35
YES BANK	349.35	341.2
ZEE ENTE	600.35	595.85
నిఫ్టీ నెక్స్ట్ ఫిఫ్టీ		
ABB INDI	1585.85	1541.9
ACC LIMI	1829.5	1839
ASHOK LE	121.05	120.9
BAJAJ FI	4973.05	4922.6
BANK OF	165.4	162.35
BHARAT E	172.75	171.1
BHEL	97.55	97.45
BRITANNI	4684.45	4631.5
CADILA H	441.55	437.6
COLGATE	1150.95	1159.2
CONTAINE	1473.65	1439.1
CUMMINS	903.3	906.2
DABUR IN	363.8	364.65
DLF LIMI	249.3	250.2
AVENUE S	1144.35	1135.45
EMAMI LI	1262.25	1261.15
GLAXOSMI	2473.6	2473.25
GLENMARK	624.3	625.75
GODREJ C	1050.95	1035.15
GLAXOSMI	6641.4	6625.65
HAVELLS	547.6	552.1
HIND.zinc	299.35	308.3
ICICI PR	429.7	412.45
IDEA CEL	102.3	101.1
INTERGLO	1210.6	1191.3
JSW STEE	282.1	279.8
LIC HOUS	562	551.85
MARICO L	314.1	311
UNITED S	3713.95	3683.5
MOTHERSO	382.3	378.8
MRF LTD	69156	68804.45
NHPC LTD	29.85	29.45
NMDC LTD	146.4	143.8
ORACLE F	4094.05	4026.65
OIL INDI	374.65	376
PIRAMAL	2793.95	2758.7
PETRONET	237.05	235.85
POWER FI	120.2	119.25
P&G HYGI	9415.9	9394.3
PIDILITE	890.35	893.2
PUNJAB N	176.4	170.5
RURAL EL	156.45	152.95
STEEL AU	93.3	92.3
SHREE CE	18354.6	18421.6
SIEMENS	1299.35	1297.4
SHRIRAM	1428	1456.3
SUN TV N	1050.2	1039
TATA POW	92.2	90.6
TITAN CO	891.45	885.85
TORRENT	1430.5	1430.9

బీఎస్‌ఈలో ఏపీ,టీఎస్ స్టాక్స్

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
AditSpin	9.52	10
Alphageo	895.9	907.35
Alu Flouride	129.1	128.95
Amar Raja Bat	824.3	832.4
And Bank	56.4	55.7
And Cemen	13.12	13.39
And Paper	364.55	357.95
And Petro	64.7	63.05
Anjani Portl	246	242.15
Aries Agro Ltd	227.05	231.2
Aurobindo Ph	644	645.85
Avantel Soft	475	499.75
Avanti Feeds	2459.6	2433.55
AvonOrg	17.8	18.59
BN Rathi Sec	48	48.5
Balaji Amin	699.4	691.35
Bambino Agro	307	310.55
Baron Info	0.33	0.33
Bartronics	14.7	14.65
Bhagira Chem	329.8	321
Bhagya Nag	44.15	44.3
Bhagya Wood	28.85	29.05
Brilliant Sec	16.14	16.98
CIL Securi	36.25	35.1
Color Chip	43.6	43.65
Combat Drugs	27.4	27.4
Cont Coffee	293	287.15
CoroFert	572.8	556.6
Cosboard Ind	43.5	43.4
Country Club	17.2	16.75
Cubex Tub	26.65	27.5
Cybermate	3.7	3.76
DR Reddy	2487.5	2465.65
Danlaw Tec	84	85
DecCement	611	603.6
Divi's Lab	1092.5	1086.9
Dolphin Medi	1.82	1.85
Dredgin Corp	748.55	762.55
Empee Sugars	4.61	4.81
Everest Org	152.3	160.3
Fortune Info	100	103.95
Four Soft	106.75	96.95
GMR Ferro	3.61	3.78
GMR Infra	22.65	22.75
GVK Power	22.05	23.1
Galada Tele	6.78	6.48
Gati Corpn	137.4	139.4
Gayatri Bio	10.3	9.88
Gayatri Proj	218.3	213.45
Gayatri Sugrs	10.6	10.34
Gennex Lab	4.95	5.06
GodavDru	38.85	37.95
Goldstn Tele	215.55	213.55
Goldstone Tech	17.1	17.95
Granules (I)	135.9	136.05
HBL Nife Pow	63.9	64.3
HYDIndus	1657	1536.65
Heritage Food	803.95	804.05
Hifco Marwel	40.5	42.1
HindFlurocarb	15.62	14.89
ICSA Ltd	5.52	5.81
IDL Industrs	615.25	623.55
IQMS Soft	15.15	15.25
IVRCL Infras	5.84	5.99
Incap	116.45	116.45
IndoNationl	923.95	943.55
Infotech En	653.1	580.95
Innaredy Com	5.52	5.81
Invinex Lab	110.65	108.5
JSTL	51.2	52.85
KCP LTD	148.5	150.15
KNR Constructio	300.6	306.8
Kabsons Indu	10.1	9.99
KakatiCem	384.3	391.6
Kallam Spg	23	22.7
Karan Woo-sn	1.44	1.38
Kernex Micro	57.05	60.05
Krebs Bio	151.45	146.85
LGS Global	7.02	7.28
LancoIndus	397.35	396.5
Lokesh Mach	71.1	70.8
Lotus Choc	46.05	41.9
MIC Elec	9	9.07
Madhucon Proje	33.5	33.75
Maytas Infra	47.85	48.75
Mold-tek	71.05	71.8
Moldtek Plastic	353.05	337.5
Moschip Semi	40.4	40.8
NCLInd	282.2	279.25
NETTLINX	87.8	89.55
NMDC Ltd	146.2	143.85
NagarAgrich	56.6	57.15
NagarAgrite	8.31	7.98
NagarConst	126.3	123.2
Natco Pharma	1025	1005.75
Nava Bh Ventur	165	167.4
Neha Inter	8.17	8.7
Neocure Ther	4.75	4.67
Neuland Lab	878.25	873.8
Nihar Info Glo	14.5	14.5
Nile	947.15	968.4
Oil Country	54.4	54.15
Ortin labs	23.5	24.5
PL Enterpri	2.85	2.9
Padmalaya Tele	6	5.98
Pankaj Poly	19.3	20.3
Panyam Cemen	61.2	61.55
Peeti Securt	9.78	10.29
PennInd	63.65	64.9
Phytochem I	72	70.4
Pitti Lamin	98	96.15
Pokarna	231	227
Prajay Engs	17.1	16.73
PremiExpl	442.4	444.2
Prism Cement	142.1	139.5
Rain Industries	432.45	419.1
Raj Packagin	41.7	40.25
Ram Informat	40.8	40
Reg.Ceramic	7.65	8.05
Restile Cer	8.42	8.95
Roopa Indus	15	14.43
SS Organics	7.35	7
Sagar Cem	1047.8	1070.8
Sai Wires(I)	1.97	2.01
Samkrg Pist	338.5	340.6
Sampre Nutri	83	85.5
SangInd	133	135.55
Satvah. Ispat	31.3	31.8
Saven Techno	23	23.6
Sibar Auto	14.63	13.94
Softpro Sys	6.2	6.07
South Bio Tech	4.61	4.4
SrRayAlk	71.35	70.6
Srinivasa Ship	87.4	88.2
Starchik Sp	22.85	23.3
Sujana Metal	1.67	1.66
Sujana Towers	4.94	4.94
Sujana Univers	1.11	1.16
Surana Strip	2.32	2.3
Surana Tele	6.2	6.04
Suryachakra Pow	1.6	1.62
Suryalata Sp	178.75	178.4
SuvarCem	171.8	176.25
Suven Pharma	198.6	200.45
TCI Finance	27.05	27.3
Taj Gvk Hotel	185.65	181.9
Tanla Solutions	39.2	38.8
Trans Biotek	2.53	2.49
Transport Co	285.55	279.4
Trendy Knit	0.29	0.28
Usher Agro	8.55	8.88
VBC Ferro	53.55	51
VST Indus	3100	3030.4
Vamshi Rubb	52.5	52.8
Viceroy Hotels	19	19.15
VijayGrowth	12.87	13.54
VijayTextil	53	54.55
Vimta Labs	174.45	173.4
Virat Crane	46	45.8
Virinchi Con	130.8	130.4
VisakaInd	769.85	773.9
Vision Tech	2.04	2.04
Vista Pharma	47	47
Vivimed Labs	94.95	96.2
Vjil Consult	19.4	18.5
ZenoTech Lab	48.5	48.7

రివర్స్ పంపింగ్ విజయవంతం

టెయిల్‌పాండ్‌లోని నీరు సాగర్ జలాశయంలోకి పంపింగ్

నాగార్జునసాగర్: రివర్స్ పంపింగ్ ద్వారా విద్యుదుత్పాదన ప్రక్రియ విజయవంతమైంది. నాగార్జునసాగర్ నీటిని గురువారం అర్ధరాత్రి రివర్సిబుల్ టర్బైన్ల ద్వారా తిరిగి జలాశయంలోకి పంపుతూ అధికారులు విద్యుదుత్పాదన చేశారు. సాగర్ డ్యాం ప్రధాన విద్యుదుత్పాదన కేంద్రం ద్వారా నీటిని వదులుతూ టెయిల్ పాండ్ జలాశయాన్ని పూర్తిస్థాయి నీటిమట్టానికి చేర్చారు. ఇదే టర్బైన్లను వెనక్కి తిప్పి ఆ నీటిని సాగర్ జలాశయంలోకి పంప్ చేశారు. ఒకేసారి 10 నిమిషాల్లో 700 మెగావాట్ల విద్యుత్‌ను గ్రిడ్‌కు అందించారు. విద్యుత్ డిమాండ్ లేని సమయంలో ఈ నీటిని జలాశయంలోకి తోడిపోస్తారు. ఈ సమయంలోనూ విద్యుదుత్పాదన జరుగుతుంది.

✦ మిర్చి ధర రూ.10,100

ఖమ్మం వ్యవసాయం: ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం మిర్చి ధర గరిష్టంగా రూ.10,100 పలికింది. వారం వ్యవధిలో ధర ఏకంగా రూ.వెయ్యి వరకు పెరిగింది. ప్రస్తుతం ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు 15 వేల బస్తాల మేర మిర్చి అమ్మకానికి వస్తోంది. వ్యాపారుల లక్ష్యానికి ఈ సరుకు ఎంతమాత్రం సరిపోవటం లేదు. ఎగుమతి వ్యాపారులకు ఆర్డర్లు ఉన్నప్పటికీ మార్కెట్‌లో సరుకు లభ్యం కావటం లేదు. దీంతో కొందరు వ్యాపారులు ధర పెంచుతున్నారు.

కరువుదీరా గోదావరి నీళ్లు

కాళేశ్వరంతో కల సాకారం: హరీశ్‌రావు

- జూలై నాటికి కొండపోచమ్మసాగర్ వరకు..
- అక్కడి నుంచి గొలుసుకట్టు చెరువులు నింపుతామని వెల్లడి

సాక్షి, సిద్దిపేట

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే తెలంగాణకు కరువుదీరా గోదావరి నీళ్లు వస్తాయని భారీ నీటిపారుదల శాఖ మంత్రి టి.హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి అయితే తెలంగాణ ప్రజల కల సాకారం అయినట్టేనని చెప్పారు. శుక్రవారం సిద్దిపేట జిల్లాలో నిర్మిస్తున్న కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ నుంచి దిగువ ప్రాంతానికి నీళ్లను మళ్లించే కాల్వలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులను అడిగి కాల్వల నిర్మాణాల పరిస్థితి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ గోదావరి నది నుంచి 600 మీటర్ల ఎత్తులో ఉన్న మల్లన్నసాగర్ వరకు నీటిని తరలించేందుకు యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని చెప్పారు. 90 కిలోమీటర్లకు పైగా సొరంగ మార్గం ద్వారా టన్నెల్ పనులు ముమ్మరంగా చేస్తున్నారని, పనులు దాదాపు పూర్తి కావస్తున్నాయన్నారు. దీనికి తోడు రంగనాయకసాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ల నిర్మాణం పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఇందుకు అనుగుణంగా కాల్వల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆదేశించారు. పనులు పూర్తయితే వచ్చే జూలై నాటికి గోదావరి నీళ్లు రిజర్వాయర్ వరకు అక్కడి నుంచి గొలుసుకట్టు చెరువులను నింపుతామని చెప్పారు.


మోటారు సైకిల్‌పై వెళ్తూ కాల్వల నిర్మాణం పనులు పరిశీలిస్తున్న మంత్రి హరీశ్

క్రీడలకు పెద్దపీట

క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేటలో జరుగుతున్న జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ మండలంలో క్రీడా మైదానాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలోనే తెలంగాణ నుంచి పలువురు క్రీడాకారులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చి ఉత్తమ బహుమతులు పొందారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా 29 రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులను కలసి అభినందనలు తెలిపారు.



ఆదివాసీల డిమాండ్‌పై స్పష్టత ఉంది

నాగోబా దర్బార్‌లో మంత్రి జోగు రామన్న

సాక్షి, ఆదిలాబాద్: ఆదివాసీల డిమాండ్‌పై ప్రభుత్వానికి స్పష్టత ఉందని అటవీ, పర్యావరణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో నాగోబా జాతర సందర్భంగా శుక్రవారం నిర్వహించిన దర్బార్‌లో రామన్న మాట్లాడారు. రాజ్యాంగబద్ధంగా హక్కులను అమలు చేసే విషయంలో సీఎం కేసీఆర్ ప్రణాళికలు చేస్తున్నారని తెలిపారు. ఆదివాసీ, లంబాడీల మధ్య తలెత్తిన వివాదం సున్నితమైందని, ప్రభుత్వం తరఫున సీఎస్, డీజీపీలు ఇరువర్గాలతో చర్చించారని వివరించారు. నాగోబా దర్బార్‌లో ఆదివాసీలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని, శాంతియుతంగా ఉద్యమాలు నిర్వహించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఎంపీ గోడం నగేశ్ మాట్లాడుతూ మేడారం జాతర తర్వాత మలి విడత చర్చలు జరిపి, వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలు, ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో సీట్లు, ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు తదితర అంశాలలో ఆదివాసీలకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ వి.శోభారాణి, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్, మంచిర్యాల జిల్లా కలెక్టర్, ఇన్‌చార్జి ఐటీడీఏ పీవో ఆర్వీ కర్ణన్, ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ విష్ణు ఎస్.వారియర్ తదితరులు పాల్గొన్నారు.


జోగు రామన్నకు వినతిపత్రం అందజేస్తున్న ఆదివాసీలు


కేస్లాపూర్‌లో నాగోబా జాతర సందర్భంగా కిక్కిరిసిన జనాలు

ఎస్టీ జాబితా నుంచి తొలగించాల్సిందే..

దర్బార్ సందర్భంగా ప్రభుత్వం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి ఆదివాసీల నుంచి అర్జీలు స్వీకరించింది. సాధారణంగా దర్బార్‌లో ఆదివాసీలు తాము ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించి అర్జీలు అందజేస్తారు. కానీ, ఈసారి లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే ఏకైక డిమాండ్‌తో అర్జీలు అందజేయడం గమనార్హం. దర్బార్ వేదికపై నుంచి ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ ఇదే డిమాండ్‌ను ప్రధానంగా ప్రస్తావించారు.

పోటెత్తిన కేస్లాపూర్

దర్బార్ సందర్భంగా తెలంగాణతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి జాతరకు తరలివచ్చిన ఆదివాసీలతో కేస్లాపూర్ పోటెత్తింది. పరిసరాల్లో ఎక్కడ చూసినా జనమే కనిపించారు. ఈ నెల 16న ప్రారంభమైన నాగోబా జాతర శుక్రవారం దర్బార్‌తో అధికారికంగా ముగిసింది. మరో రెండు, మూడు రోజులపాటు ఆదివాసీలు నాగోబాను దర్శించుకుంటారు.

సమగ్ర విద్యా విధానం అవసరం

ఏబీవీపీ జాతీయ కార్యదర్శి సునీల్



నల్లగొండ టూటౌన్: సమగ్ర నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేసేందుకు ఏబీవీపీ కృషి చేస్తోందని ఆ సంఘం జాతీయ సంఘటన కార్యదర్శి సునిల్ అంబేకర్ అన్నారు. నల్లగొండలో ఏబీవీపీ 36వ రాష్ట్ర మహాసభలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. సభలకు 31 జిల్లాల నుంచి 1500 మంది ప్రతినిధులు హాజరయ్యారు. అంబేకర్ మాట్లాడుతూ నక్సలైట్లను ఎదురొడ్డి, సవాళ్లను ఎదుర్కొని నల్లగొండలో రాష్ట్ర మహాసభలను నిర్వహించడం అభినందనీయమన్నారు. తెలంగాణలో మొదటి అమరుడు ఏచూరి శ్రీనన్న అని, ఆయన ఆశయాల కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.

దేవాదుల గ్యాప్ ఆయకట్టు పనులకు రూ.17.58 కోట్లు

సాక్షి, హైదరాబాద్: దేవాదుల ప్రాజెక్టుల కింద గ్యాప్ ఆయకట్టును పూడ్చటానికి అవసరమైన పనులు చేపట్టేందుకు ప్రభుత్వం రూ.17.58 కోట్లు కేటాయించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిధులతో రామప్ప చెరువు నుంచి వంగపల్లి చెరువు మీదుగా ములుగు ఘణపూర్ చెరువు వరకు ఫీడర్ ఛానల్ పనులు చేపడతారు. వీటి వల్ల 30 వేల ఎకరాల గ్యాప్ ఆయకట్టుకు నీరందించేందుకు వీలు కలుగుతుంది. భూగర్భజలాల పెంపునకుగాను రీచార్జ్ షాఫ్ట్‌లు నిర్మించేందుకు వీలుగా రూ.6.20 కోట్లు కేటాయిస్తూ మరో ఉత్తర్వు జారీ చేశారు.

గూడ్స్ రైలు ఢీకొని ముగ్గురి మృతి

- పట్టాలు దాటుతుండగా ప్రమాదం
- కామారెడ్డి రైల్వేస్టేషన్‌లో ఘోరం


సర్వేంద్ర మృతదేహం


మృతిచెందిన బాలవ్వ


నవ్య(ఫైల్)

కామారెడ్డి క్రైం: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొన్న సంఘటనలో ముగ్గురు మరణించారు. ఈ దుర్ఘటన కామారెడ్డి రైల్వేస్టేషన్‌లో శుక్రవారం జరిగింది. మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామానికి చెందిన బాలు, ఉమలకు ఒక్కగానొక్క కుమారుడు సర్వేంద్ర (04) ఉన్నాడు. కామారెడ్డి జిల్లా లింగంపేటకు చెందిన బాలవ్వ.. సర్వేంద్రకు అమ్మమ్మ. ఇటీవలే ఝాన్సీలింగాపూర్‌కు వచ్చిన బాలవ్వ కుటుంబ సభ్యులతో కలసి తిరిగి లింగంపేటకు వెళ్లేందుకు ఉదయం 9 గంటలకు కాచిగూడ-మన్మాడ్ రైలులో కామారెడ్డి రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. లింగంపేట వెళ్లేందుకు కొత్తబస్టాండ్ వైపు వెళ్లడానికి బాలవ్వ, సర్వేంద్ర రైలుపట్టాలు దాటేందుకు కలసి ప్రయత్నించారు. ఈ క్రమంలో నిజామాబాద్ నుంచి హైదరాబాద్ వైపు వేగంగా వస్తున్న గూడ్స్ రైలు వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాలవ్వ (60)కు తీవ్ర గాయాలుకాగా, సర్వేంద్ర అక్కడికక్కడే మరణించాడు. బాలవ్వను కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించారు. కొద్దిసేపటికే ఆమె కూడా మరణించింది. కాగా, ఇదే ఘటనలో భిక్కనూరు మండలం తిప్పాపూర్ గ్రామానికి చెందిన బోయిని నవ్య (19) అనే విద్యార్థిని కూడా మృత్యువాత పడింది. ఆమె రోజూ రైలులో తిప్పాపూర్ నుంచి కామారెడ్డి వస్తోంది. శుక్రవారం కూడా రైలు దిగి కళాశాలకు వెళ్లేందుకు పట్టాలు దాటుతూ ప్రమాదానికి గురై మరణించింది. సంఘటన స్థలాన్ని ఎస్పీ శ్వేత, రైల్వే, పట్టణ పోలీసులు పరిశీలించి, వివరాలు సేకరించారు. గూడ్స్ రైలు రాకను గమనించకపోవటం వల్లే ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు.



ప్రేమజంట ఆత్మహత్య


నజ్మీన్, భరత్ (ఫైల్)

ఖానాపురం(నర్సంపేట): ప్రేమను పెద్దలు కాదంటారేమోనని ఓ ప్రేమజంట ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన వరంగల్ రూరల్ జిల్లా నర్సంపేటలో గురువారం రాత్రి జరిగింది. ఖానాపురం మండలం బుధరావుపేటకు చెందిన షేక్ మహబూబీ-సలీంపాషా కుమార్తె నజ్మీన్(23) వరంగల్‌లోని ఓ కళాశాలలో పీజీ పూర్తి చేసింది. దుగ్గొండి మండలం రేకంపల్లికి చెందిన కొలుగూరి భాస్కర్-నిర్మల కుమారుడు కొలుగూరి భరత్(25) డిగ్రీ పూర్తి చేశాడు. భరత్ నర్సంపేటలోని మేనమామల వద్ద ఉంటూ కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ నడుపుతున్నాడు. నజ్మీన్ ఆ ఇనిస్టిట్యూట్‌లో చేరడంతో ఇద్దరి మధ్య పరిచ యం ఏర్పడి ప్రేమకు దారి తీసింది. ఈ క్రమంలో నజ్మీన్‌కు ఈ నెల 22న నిశ్చితార్థం చేయాలని తల్లిదండ్రులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 17న నజ్మీన్ ఇనిస్టిట్యూట్‌కు వచ్చింది. ఇద్దరు కలసి పురుగుల మందు తాగారు. భరత్ మేనమామకు ఫోన్ చేసి 'ప్రేమించిన అమ్మాయి తో వివాహం జరిగేలా లేదు.. అందుకే ఆత్మహత్య చేసుకుంటున్నా'అని చెప్పాడు. వారు వచ్చేసరికి అపస్మారస్థితిలో ఉన్న ఇద్దరినీ స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం నజ్మీన్‌ను వరంగల్ ఆస్పత్రికి తరలించగా, స్థానిక ఆస్పత్రిలో భరత్ గురువారం మృతి చెందాడు. వరంగల్ ఆస్పత్రిలో నజ్మీన్ చనిపోయింది. ఏ మందు తాగితే త్వరగా చనిపోతామో ఇంటర్నెట్‌లో వెతికి తాగినట్లు తెలుస్తోంది.

✦ గేట్‌మన్‌కు మూడేళ్ల జైలు

భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ దుర్ఘటనపై రైల్వేకోర్టు తీర్పు

కాజీపేట రూరల్: పదేళ్ల క్రితం జమ్మికుంట వద్ద స్కూల్ బస్సును భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టిన ఘటనలో గేట్‌మన్‌కు మూడేళ్ల మూడు నెలల జైలుశిక్ష విధిస్తూ శుక్రవారం రైల్వేకోర్టు తీర్పు చెప్పింది. 2008 డిసెంబర్ 5న జమ్మికుంట వద్ద స్కూల్ బస్సును భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టింది. ఈ ఘటనలో విద్యార్థి నిషాంత్ మృతి చెందగా, మరో 30 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. ఈ కేసులో గేట్‌మన్ బిల్ల కృష్ణమూర్తిపై నేరం రుజువైనందున జైలుశిక్షతోపాటు రూ.1,300 జరిమానా చెల్లించాలని, మృతుడి తల్లిదండ్రులకు రూ.లక్ష నష్టపరిహారం చెల్లించాలని మేజిస్ట్రేట్ తీర్పు చెప్పినట్లు కాజీపేట రైల్వే పోలీసులు చెప్పారు.



అనీశ్ గిరితో ఆనంద్ గేమ్ 'డ్రా'

ప్రతిష్టాత్మక టాటా స్టీల్ చెస్ మాస్టర్స్ టోర్నమెంట్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్ నాలుగో 'డ్రా' నమోదు చేశాడు. నెదర్లాండ్స్ గ్రాండ్‌మాస్టర్ అనీశ్ గిరితో శుక్రవారం జరిగిన ఆరో రౌండ్ గేమ్‌లో నల్లపావులతో ఆడిన ఆనంద్ కేవలం 20 ఎత్తుల్లో 'డ్రా'గా ముగించాడు. నెదర్లాండ్స్‌లోని విక్ ఆన్ జీ పట్టణంలో 14 మంది గ్రాండ్‌మాస్టర్ల మధ్య జరుగుతున్న ఈ టోర్నీలో... ఆరో రౌండ్ తర్వాత ఆనంద్ నాలుగు పాయింట్లతో అనీశ్ గిరి, సో వెస్లీ (అమెరికా)లతో కలిసి సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నాడు.

యువ భారత్ తడాఖా

జింబాబ్వేపై పది వికెట్లతో ఘనవిజయం • అండర్-19 ప్రపంచకప్



భారత కుర్రాళ్ల సెల్ఫీ

కుర్రాళ్లు గర్జిస్తున్నారు. అండర్-19 ప్రపంచకప్‌లో అజేయంగా దూసుకెళ్తున్నారు. ఆసీస్‌పై 100 పరుగులతో జయభేరి మోగించిన యువ భారత్... వరుస మ్యాచ్‌ల్లో పపువా న్యూ గినియా, జింబాబ్వేలను 10 వికెట్లతో చిత్తు చేసింది. గ్రూప్ 'బి'లో ఎదురు లేని జట్టుగా అగ్ర స్థానంలో నిలి చింది. ఈనెల 26న జరిగే క్వార్టర్ ఫైనల్లో బంగ్లాదేశ్‌తో భారత్ తలపడనుంది.

మౌంట్ మాంగని (న్యూజిలాండ్): ఐసీసీ అండర్-19 ప్రపంచకప్‌లో కోచ్ రాహుల్ ద్రవిడ్ మార్గదర్శనంలో యువ భారత్ అజేయంగా దూసుకెళ్తోంది. ఇప్పటికే క్వార్టర్స్ చేరిన పృథ్వీ షా బృందం వరుసగా మూడో విజయంతో గ్రూప్'బి'లో అజేయంగా నిలిచి అగ్రస్థానాన్ని దక్కించుకుంది. శుక్రవారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో భారత అండర్-19 జట్టు 10 వికెట్ల తేడాతో జింబాబ్వేను చిత్తు చేసింది. టాస్ నెగ్గి మొదట బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే 48.1 ఓవర్లలో 154 పరుగుల వద్ద ఆలౌటైంది. మిల్టన్ శుంబా (59 బంతుల్లో 36; ఒక సిక్స్) టాప్ స్కోరర్. మధెవెరె (30; 3 ఫోర్లు), కెప్టెన్ రోచ్ (31; ఫోర్, సిక్స్) రాణించారు. భారత బౌలర్లు అనుకూల్ రాయ్ (4/20), అభిషేక్ వర్మ (2/22), అర్ష్‌దీప్ సింగ్ (2/10) జింబాబ్వేను దెబ్బతీశారు. ఒకదశలో జింబాబ్వే 110/3 స్కోరుతో పటిష్టంగానే కనిపించింది. అయితే లెఫ్టార్మ్ స్పిన్నర్లు అనుకూల్, అభిషేక్‌లు తిప్పేయడంతో 44 పరుగుల వ్యవధిలోనే చివరి 7 వికెట్లు కోల్పోయింది. తర్వాత 155 పరుగుల సునాయాస లక్ష్యాన్ని భారత్ కేవలం 21.4 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా ఛేదించింది. ఓపెనర్లు శుభ్‌మాన్ గిల్ (59 బంతుల్లో 90 నాటౌట్; 14 ఫోర్లు, 1 సిక్స్), హార్విక్ దేశాయ్ (73 బంతుల్లో 56; 8 ఫోర్లు, 1 సిక్స్) అజేయ అర్ధసెంచరీలతో కదంతొక్కారు. శుభ్‌మాన్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కింది. ఇప్పటికే ఆస్ట్రేలియా, పపువా న్యూగినియాలపై గెలుపొందిన భారత్... ఈనెల 26న జరిగే క్వార్టర్ ఫైనల్లో బంగ్లాదేశ్‌తో తలపడనుంది.

బెంబేలెత్తించిన రాల్స్‌టన్ (7/15)



రాల్స్‌టన్

క్రికెట్ కూన పపువా న్యూ గినియా (పీఎన్‌జీ)పై ఆస్ట్రేలియా జూలు విదిల్చింది. తమ చివరి లీగ్‌లో ఆసీస్ 311 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. మొదట 8 వికెట్లకు 370 పరుగులు చేసిన ఆస్ట్రేలియా... తర్వాత పీఎన్‌జీని 24.5 ఓవర్లలో 59 పరుగులకే కుప్పకూల్చింది. ఆసీస్ బౌలర్ జాసన్ రాల్స్‌టన్ (7/15) నిప్పులు చెరిగాడు. టోర్నమెంట్ చరిత్రలో ఏడు వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా రికార్డులకెక్కాడు. అంతకుముందు ఆసీస్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్ మెక్‌స్వీని (156; 18 ఫోర్లు, 4 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కెప్టెన్ జాసన్ జస్‌కీరత్ సింగ్ సంఘా (88; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు), పరమ్ ఉప్పల్ (61; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు. గ్రూప్ 'బి'లో భారత్‌తో పాటు ఆస్ట్రేలియా క్వార్టర్ ఫైనల్ చేరింది. గ్రూప్ 'డి'లో శ్రీలంకపై 3 వికెట్ల తేడాతో గెలిచిన పాకిస్తాన్ కూడా క్వార్టర్ ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకుంది.

ఒస్టాపెంకో ఇంటిముఖం



ఒస్టాపెంకో

- ఏడో సీడ్‌కు షాక్ ఇచ్చిన కొంటావీట్
- ప్రిక్వార్టర్స్‌లో వొజ్నియాకి, స్వితోలినా
- ఆస్ట్రేలియన్ ఓపెన్ టోర్నీ

మెల్‌బోర్న్: మహిళల సింగిల్స్ విభాగంలో మరో సంచలనం నమోదైంది. గతేడాది ఫ్రెంచ్ ఓపెన్ చాంపియన్, ఏడో సీడ్ జెలెనా ఒస్టాపెంకో (లాత్వియా) మూడో రౌండ్‌లోనే వెనుదిరిగింది. 32వ సీడ్ అనెట్ కొంటావీట్ (ఎస్తోనియా) 6-3, 1-6, 6-3తో ఒస్టాపెంకోను ఓడించి ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో తొలిసారి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. గంటా 53 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో కొంటావీట్ ఆరు ఏస్‌లు సంధించి, ఏడు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. తన సర్వీస్‌ను ఎనిమిదిసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను తొమ్మిదిసార్లు బ్రేక్ చేసింది. మరోవైపు రెండో సీడ్ కరోలిన్ వొజ్నియాకి (డెన్మార్క్), నాలుగో సీడ్ స్వితోలినా (ఉక్రెయిన్) కూడా ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించారు. మూడో రౌండ్‌లో వొజ్నియాకి 6-4, 6-3తో కికి బెర్టెన్స్ (నెదర్లాండ్స్)ను ఓడించగా... స్వితోలినా 6-2, 6-2తో తన దేశానికే చెందిన 15 ఏళ్ల యువ సంచలనం, క్వాలిఫయర్ మార్టా కోస్ట్యుక్‌పై విజయం సాధించింది.

నాదల్ హవా...

పురుషుల సింగిల్స్‌లో టాప్ సీడ్, ప్రపంచ నంబర్ వన్ రాఫెల్ నాదల్ తన జోరు కొనసాగిస్తూ ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టాడు. మూడో రౌండ్‌లో నాదల్ 6-1, 6-3, 6-1తో దామిర్ జుమ్‌హుర్ (బోస్నియా అండ్ హెర్జెగోవినా)ను చిత్తుగా ఓడించాడు. మూడో సీడ్ దిమిత్రోవ్ (బల్గేరియా), ఆరో సీడ్ మారిన్ సిలిచ్ (క్రొయేషియా), పదో సీడ్ కరెనో బుస్టా (స్పెయిన్) కూడా ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నారు. దిమిత్రోవ్ 6-3, 4-6, 6-4, 6-4తో 30వ సీడ్ రుబ్లేవ్ (రష్యా)పై, సిలిచ్ 7-6 (7/4), 6-4, 7-6 (7/4)తో హారిసన్ (అమెరికా)పై, కరెనో బుస్టా 7-6 (7/4), 4-6, 7-5, 7-5తో 23వ సీడ్ గైల్స్ ముల్లర్ (లక్సెంబర్గ్)పై గెలిచారు. మరో మ్యాచ్‌లో 17వ సీడ్ నిక్ కిరియోస్ (ఆస్ట్రేలియా) 7-6 (7/5), 4-6, 7-6 (8/6), 7-6 (7/5)తో 15వ సీడ్ జో విల్‌ఫ్రైడ్ సోంగా (ఫ్రాన్స్)ను బోల్తా కొట్టించాడు. 3 గంటల 51 నిమిషాలపాటు జరిగిన మరో మూడో రౌండ్ మ్యాచ్‌లో ఆంద్రియా సెప్పి (ఇటలీ) 6-3, 7-6 (7/4), 6-7 (3/7), 6-7 (5/7), 9-7తో ఇవో కార్లోవిచ్ (క్రొయేషియా)పై విజయం సాధించాడు.

ప్రిక్వార్టర్స్‌లో బోపన్న, దివిజ్ జోడీలు

పురుషుల డబుల్స్‌లో రోహన్ బోపన్న (భారత్)-వాసెలిన్ (ఫ్రాన్స్)... దివిజ్ శరణ్ (భారత్)-రాజీవ్ రామ్ (అమెరికా) జంటలు ప్రిక్వార్టర్ ఫైనల్లోకి చేరాయి. రెండో రౌండ్‌లో బోపన్న-వాసెలిన్ 6-2, 7-6 (7/3)తో మాయెర్ (అర్జెంటీనా)-సుసా (పోర్చుగల్)లపై... దివిజ్-రాజీవ్ 4-6, 7-6 (7/4), 6-2తో ఫాగ్నిని (ఇటలీ)-గ్రానోలెర్స్ (స్పెయిన్)లపై గెలుపొందారు.

బీసీసీఐ పన్ను బకాయిలు
రూ. 860 కోట్లు



న్యూఢిల్లీ: అత్యంత ధనవంతమైన క్రికెట్ బోర్డుగా గుర్తింపు ఉన్న భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఆదాయపు పన్ను (ఐటీ) శాఖకు రూ. 860 కోట్లు బకాయి పడింది. సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) కార్యకర్త సుభాష్ అగర్వాల్ దరఖాస్తుకు స్పందించిన ఐటీ శాఖ బీసీసీఐ పన్ను చెల్లింపు వివరాలను వెల్లడించింది. ఈ ఏడాది జనవరి 9వ తేదీ వరకు బీసీసీఐ చెల్లించాల్సిన మొత్తం ఆదాయపు పన్ను రూ. 1325.31 కోట్లు. అయితే ఇందులో (2014-15 అసెస్‌మెంట్ ఇయర్) రూ. 864.78 కోట్లు ఇదివరకే చెల్లించింది. ఇంకా రూ.460.52 కోట్లు బకాయి పడింది. దీనికి 2015-16 అసెస్‌మెంట్ ఇయర్‌కు సంబంధించిన పన్ను రూ. 400 కోట్లు కలపడంతో మొత్తం పన్ను బకాయి రూ. 860. 52 కోట్లకు చేరిందని ఐటీ వర్గాలు వెల్లడించాయి. బకాయి మొత్తాలను రాబట్టుకునేందుకు సంప్రదింపులు జరుగుతున్నాయని ఐటీ శాఖ సమాచార కమిషనర్ బిమల్ జుల్కా తెలిపారు.

రెండో వన్డేలోనూ ఇంగ్లండ్‌దే విజయం

బ్రిస్బేన్: వరుసగా రెండో వన్డేలోనూ ఆసీస్‌కు ఇంగ్లండ్ చేతిలో ఓటమి ఎదురైంది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 4 వికెట్లతో గెలిచి ఐదు వన్డేల సిరీస్‌లో 2-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. తొలుత ఆసీస్ 9 వికెట్లకు 270 పరుగులు చేసింది. ఫించ్ (106; 9 ఫోర్లు, 1 సిక్స్) వరుసగా రెండో మ్యాచ్‌లోనూ సెంచరీ సాధించాడు. ఇంగ్లండ్ ఆరు వికెట్లు కోల్పోయి 274 పరుగులు చేసి విజయం సాధించింది. బెయిర్ స్టో (60; 9 ఫోర్లు), హేల్స్ (57; 7 ఫోర్లు, 1 సిక్స్) 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' జో రూట్ (46 నాటౌట్), బట్లర్ (32 బంతుల్లో 42; 5 ఫోర్లు), వోక్స్ (27 బంతుల్లో 39; 5 ఫోర్లు, 1 సిక్స్) తలోచేయి వేశారు. మూడో వన్డే ఆదివారం సిడ్నీలో జరుగనుంది.

బంగ్లాదేశ్ చేతిలో శ్రీలంక చిత్తు

ఢాకా: ముక్కోణపు వన్డే సిరీస్‌లో శ్రీలంక రెండో పరాజయం చవిచూసింది. బంగ్లాదేశ్‌తో శుక్రవారం జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లో శ్రీలంక 163 పరుగుల తేడాతో ఓడింది. వన్డే చరిత్రలో బంగ్లాదేశ్‌కు ఇదే అతిపెద్ద విజయం కావడం విశేషం. తొలుత బంగ్లాదేశ్ 7 వికెట్లకు 320 పరుగులు చేసింది. తమీమ్ (84; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), షకీబుల్ (67; 7 ఫోర్లు), రహీమ్ (62; 4 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. లంక 32.2 ఓవర్లలో 157 పరుగులకే కుప్పకూలింది.

న్యూజిలాండ్ క్లీన్‌స్వీప్

వెల్లింగ్టన్: పాకిస్తాన్‌తో జరిగిన చివరిదైన ఐదో వన్డేలో న్యూజిలాండ్ 15 పరుగులతో గెలిచి 5-0తో సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. మొదట కివీస్ 7 వికెట్లకు 271 పరుగులు చేసింది. గప్టిల్ (100; 10 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీ సాధించాడు. అనంతరం పాకిస్తాన్‌ను 49 ఓవర్లలో 256 పరుగులకు ఆలౌటైంది. రెండు జట్ల మధ్య మూడు టి20 మ్యాచ్‌ల సిరీస్ 22న మొదలవుతుంది.







22 నుంచి పులుల గణన



సాక్షి, హైదరాబాద్: దేశవ్యాప్తంగా ఈ నెల 22 నుంచి 29 వరకు జరగనున్న పులులు, జంతు గణన ఆధారంగా కేంద్ర ప్రభుత్వం అటవీ సంరక్షణకు చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర అటవీ శాఖ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. రాష్ట్రంలో తొలిసారి జరగనున్న సర్వేను పక్కాగా చేపట్టాలని క్షేత్రస్థాయి ఉద్యోగులు, సిబ్బందికి సూచించారు. శుక్రవారం సచివాలయంలో సర్వేపై అటవీ అధికారులు, సిబ్బందితో ఆ శాఖ ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గణన సందర్భంగా అటవీ, జంతువుల ఆవాసానికి నష్టం జరగకుండా చూడాలని, అదే సమయంలో సమగ్ర అటవీ సమాచారం నమోదు అయ్యేలా చూడాలని అటవీ శాఖ ప్రధాన సంరక్షణాధికారి పీకే ఝా సూచించారు. శాకాహార, మాంసాహార జంతువులు, అటవీ ప్రాంతంలో ఉన్న వృక్ష జాతులు, మొక్కల వివరాలతో పాటు, అడవుల్లో మానవ ఆవాసాలు, పెంపుడు జంతువులు, పశు సంపద సంచారాన్ని కూడా నమోదు చేయనున్నారు. సమావేశంలో పీసీసీఎఫ్ (వైల్డ్ లైఫ్) డాక్టర్ మనోరంజన్ భాంజా, వైల్డ్ లైఫ్ ప్రత్యేకాధికారి శంకరన్, అదనపు అటవీ సంరక్షణాధికారులు పృధ్వీరాజు, లోకేశ్ జైస్వాల్, డోబ్రియల్, సునీల్ కుమార్ గుప్తా, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.







రథసప్తమికి ముఖ గుర్తింపు కెమెరాలతో నిఘా

టీటీడీ సీవీఎస్వో ఆకే రవికృష్ణ

సాక్షి, తిరుమల: తిరుమలలో ఈనెల 24న రథసప్తమిరోజు ముఖ గుర్తింపు కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నామని, మొత్తం 600 మంది సిబ్బందితో భక్తులకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడతామని టీటీడీ సీవీఎస్వో ఆకే రవికృష్ణ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రథసప్తమిరోజు ఏడు వాహనాలపై స్వామివారు మాడ వీధుల్లో విహరిస్తారన్నారు. భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వాహన సేవలు వీక్షించేలా భద్రతా ఏర్పాట్లు చేపడతామని చెప్పారు. ఫేస్ ట్యాగర్ అనే సంస్థ సహకారంతో 200 మంది భద్రతా సిబ్బందికి ఫేస్ రికగ్నిషన్ సెక్యూరిటీ యాప్‌పై శిక్షణ ఇప్పిస్తామన్నారు. దర్శనం, గదులు, లడ్డూ దళారులు, జేబుదొంగల ఫొటోలను ఈ యాప్‌లో పొందుపరిచామన్నారు. ఇలాంటివారిని ఫొటో తీస్తే ఈ యాప్ ద్వారా గతాన్ని తెలుసుకోవచ్చని చెప్పారు. మాడ వీధుల్లోని 11 గేట్ల నుంచి భక్తులను గ్యాలరీల్లోకి అనుమతిస్తామన్నారు. తిరుమలలో మొదటి దశలో జరుగుతున్న సీసీటీవీల ఏర్పాటు పనులు ఫిబ్రవరి మొదటివారంలో పూర్తవుతాయని సీవీఎస్వో వివరించారు. మీడియా సమావేశంలో వీఎస్వోలు రవీంద్రారెడ్డి, సదాలక్ష్మి, ఏవీఎస్వోలు, విఐలు పాల్గొన్నారు.





రైల్వే కార్మిక సమస్యలపై

కేంద్రం మొండి వైఖరి

ద.మ.రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య



బాధిత కుటుంబసభ్యులకు చెక్కును అందజేస్తున్న మర్రి రాఘవయ్య

హైదరాబాద్: రైల్వే కార్మికుల సమస్యలపట్ల కేంద్రం మొండివైఖరి కనబరుస్తోందని ఎన్.ఎఫ్.ఐ.ఆర్, దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య అన్నారు. శుక్రవారం ఇక్కడ లాలాగూడ వర్క్‌షాప్ ఎస్సీఆర్ఈఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సౌత్ ఇన్‌స్టిట్యూట్‌లో 20వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్మికులు భారీ ర్యాలీగా ఇన్‌స్టిట్యూట్‌కు చేరుకున్నారు. రాఘవయ్య మాట్లాడుతూ 7వ వేతన కమిషన్‌లో రైల్వే కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని విచారం వ్యక్తం చేశారు. రైల్వేలోని రెండున్నర లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయకుండా కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్రం ఓ వైపు 'మేకిన్ ఇండియా' అంటూనే రైల్వేను ప్రైవేటీకరించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. అప్రెంటీస్‌లకు ఉద్యోగాలిచ్చే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, వర్క్‌షాప్‌లో పనిచేసే ఇంజనీర్లు, సూపర్‌వైజర్లు, వర్కర్లకు ఇన్సెంటివ్స్, బోనస్‌లను పెంచాలని డిమాండ్ చేశారు. లాలాగూడ వర్క్‌షాప్‌లో పనిచేస్తూ ప్రమాదవశాత్తు మృతిచెందిన కార్మికుడి కుటుంబసభ్యులకు సంఘ్ ఆధ్వర్యంలో రూ.2 లక్షల చెక్కు అందజేశారు. కార్యక్రమంలో సంఘ్ జోనల్ ప్రెసిడెంట్ ప్రభాకర్ ఆంద్రూ, సెక్రటరీ ఎం.జి.అరుణ్‌కుమార్, సంఘ్ ప్రతినిధులు సాంబశివరావు, హేమంత్‌కుమార్, నర్సింగ్‌రెడ్డి, మోహన్‌రావు, హైమరాజన్, గుణాకర్, బుచ్చాగౌడ్, ముస్తఫా, రమణ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

✦ రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

సాక్షి, హైదరాబాద్: రద్దీ దృష్ట్యా హైదరాబాద్–కాకినాడ, నర్సాపూర్–సికింద్రాబాద్ మధ్య ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు దక్షిణమధ్య రైల్వే సీపీఆర్వో ఎం.ఉమాశంకర్‌కుమార్ శుక్రవారం తెలిపారు. నర్సాపూర్–సికింద్రాబాద్ (07255) ప్రత్యేక రైలు ఈ నెల 21న సాయంత్రం 6 గంటలకు నర్సాపూర్‌లో బయలుదేరి మర్నాడు ఉదయం 4.30కు సికింద్రాబాద్ చేరుకుంటుంది. హైదరాబాద్–కాకినాడ (07001) ప్రత్యేక రైలు ఈ నెల 25న సాయంత్రం 6.50కి హైదరాబాద్‌లో బయలుదేరి మర్నాడు ఉదయం 7.10కి కాకినాడ చేరుకుంటుంది.

● గజల్ శ్రీనివాస్ బెయిల్ కేసు 23కు వాయిదా

సాక్షి, హైదరాబాద్: లైంగిక వేధింపుల ఆరోపణల కేసులో నిందితులు గజల్ శ్రీనివాస్, పార్వతి వేర్వేరుగా దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్ల విచారణ ఈ నెల 23కు వాయిదా పడింది. ఆయన బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం నాంపల్లి కోర్టులో విచారణకు రాగా న్యాయవాది వాయిదా కోరడంతో అందుకు న్యాయమూర్తి అనుమతిచ్చారు. ఈ నెల 22తో గజల్ శ్రీనివాస్ రిమాండ్ ముగియనుండటంతో అదేరోజు ఆయనను కోర్టుకు హాజరుపరచనున్నారు.



Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director, on behalf of Jagati Publications Limited, Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034,
Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Survey No. 127, Plot No. 12, Mallapur Village, Nacharam, Medchal District. Editor: V. Murali, Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.